13-3Pg1exHMNWJQEBVGT.qxd:13-3Pg1exHMNWJQEBVGT.qxd 1/1/02 7:00 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
13-3-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 42 పేజీలు: 16 వెల: 6.50

బాండ్ల వివరాల జాబితా సుప్రీంకు ఇచ్చిన ఎస్‌బిఐ 2లో
హర్యానా సిఎం ఖట్టర్ రాజీనామా
కొత్త సిఎంగా నాయిబ్ సింగ్ సైనీ 5లో

## 43 మందితో కాంగ్రెస్ రెండో జాబితా

### బరిలో ముగ్గురు మాజీ సిఎంల కుమారులు



**న్యూఢిల్లీ, మార్చి 12:** లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల రెండోజాబితాను కాంగ్రెస్ హైకమాండ్ విడుదలచేసింది. నాలుగురాష్ట్రాలకు సంబంధించి 43 మంది అభ్యర్థు లజాబితాను విడుదలచేసింది. అస్సాం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్; ఉత్తరాఖండ్, డామన్‌దీప్ పరిధిలోని అభర్థుల జాబితాను మంగళవారం వెల్లడించింది. వీరిలోముగ్గురు మాజీ సీఎంల కుమారులున్నారు. వారిలోప్రముఖ భావితరం నాయకులు గౌరవ్ గగోయ్, వైభవ్ గెహ్లోత్, నకుల్‌నాథ్‌లున్నారు. వైభవ్ గెహ్లోత్ రాజస్థాన్‌లోని జాలోర్ స్థానంనుంచి పోటీచేస్తారు. గత ఎన్నికల్లో ఆయన జోధ్‌పూర్‌నుంచి పోటీ చేసి కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌చేతిలో ఓటమి పాలయ్యారు. రాష్ట్ర మాజీ పోలీస్‌చీఫ్ హరిష్‌మీనా టోంక్ సవాయి మదోపూర్‌ఖంచి పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీప్రకటించింది. బిజెపి నుంచి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన రాహుల్‌కస్వా చురు నియోజక్వర్గంనుంచి బ్రిజేంద్ర ఓలా ఝుంఝునునుంచి రాజస్థాన్‌లో పోటీచేయనున్నట్లు పార్టీ హైకమాండ్ రెండో జాబితాను ప్రకటించింది. లోక్‌సభలో డిప్యూటి నేతగా ఉన్న గౌరవ్ గగోయ్ జోర్హాట్ స్థానం నుంచి పోటీలో ఉన్నారు. గతంలో కాలిబార్ నియోజ కవర్గంనుంచి పోటీ చేసిన ఆయన ఈసారి జోర్హాట్‌కు మారారు. కోలిబార్ నియోజకవర్గం కజిరంగాలో విలీనం అయింది. అందువల్లనే గగోయ్ జోర్హాట్‌కు బదలీ అయానయరని చెపుతున్నారు. ఆయన తండ్రి తరుణ్ గగోయ్ సొంత నియోజకవర్గం జోర్హాట్. అలాగే మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్ కుమారుడు నకుల్‌నాథ్ చింద్వారా నుంచే పోట ీచేస్తున్నారు. తండ్రి కమల్‌నాథ్ మాత్రం తాను పోటీ చేయడంలేదని ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లోని సిధి నియోజకవర్గం నుంచి కమలేశ్వర్‌పటేల్, మాండ్లా ఎస్టీ స్థానం నుంచి ఓంకార్‌సింగ్ మార్కమ్‌లు కూడా ఎంపికయ్యారు.

కాంగ్రెస్ పట్టుతో ఉన్న రాజస్థాన్ గత ఎన్నికల్లో బిజెపిచేతిలో ఓటమి పాలయింది. పార్టీపరంగా పదిమంది అభ్యర్థులను ప్రకటించారు. జలోర్ నుంచి వైభవ్ గహ్లోత్, మాజీ పోలీస్ చీఫ్ హరిష్ మీనా టోంక్ సవాయి మాధోపూర్, రాహుల్ కస్వా చురు, బ్రిజేంద్ర ఓలా ఝుంఝును నుంచి పోటీచేస్తారని ఎఐసిసి ప్రకటించింది.

# అడుగడుగునా అభివృద్ధి



మంగళవారం విజయవాడలో కృష్ణా కరకట్టను ప్రారంభించిన సిఎం జగన్

### విజయవాడలో రూ.369.89 కోట్లతో నిర్మించిన కృష్ణానది కరకట్టను ప్రారంభించిన సిఎం జగన్

### కృష్ణా జలవిహారం పార్కు కూడా ప్రారంభం

### పేదలకు చెందిన స్థలాల క్రమబద్ధీకరణ, శాశ్వత భూహక్కు పట్టాల పంపిణి

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత అయిదేళ్ళగా ప్రతి అడుగులో అభివృద్ధిని చూపిస్తూ ముందుకు సాగుతున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఎన్నికల సమయంలో చేయగలిగిన వాగ్దానాలనే చేసాం,చిత్తశుద్ధితో వాటిని అమలు చేసామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ కృష్ణలంక వాసులకు కష్ణానది ముంపు కష్టాలకు శాశ్వత పరిష్కారంగా రూ.369.89 కోట్లతో ప్రభుత్వం రిటైనింగ్ వాల్‌ను నిర్మించింది.దీని వలన 80వేల మంది ప్రజలకు ముంపు నుంచి విముక్తి లభిస్తోంది. రిటై నింగ్ వాల్‌కు సమీపంలో రివర్‌ప్రంట్ పార్కును నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.12,4 కోట్లతో నిర్మిస్తున్నారు.ఈ రివర్ వ్యూ పార్క్‌లో మోడ్రన్ ఎంట్రీ ప్లాజా,వాకింగ్ ట్రాక్,ఓపెన్ జిమ్, చిన్నారులకు ఆటస్థలం,గ్రీనరీతో సుందరంగా పార్కును తీర్చిది ద్దారు.రిటైనింగ్ వాల్‌ను,రివర్ ఫ్రంట్ పార్కు మొదటి దశను సీఎం జగన్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు.పార్కుకు జలవిహార్‌గా నామకరణం చేసారు.విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని పేదలకు ఇచ్చిన పట్టాలకు శాశ్వత హక్కులు కల్పించి లబ్ధిదారులకు అందజేసారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కృష్ణమ్మ వరద ముంపుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరుగుతున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మించాలన్న ఆలోచన గతంలో ఎవరు చేయలేదన్నారు. రూ.369 కోట్లతో 2.2 కిలో మీటర్లు మే వాల్ నిర్మాణం జరిగిందన్నారు. రూ.12లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా భయంలేదన్నారు. గోడ వెంబడి ఆహ్లాదకరమైన రివర్ ఫ్రాంట్ ఏర్పాటు చేసామన్నారు.కృష్ణలంక వాసుల ముంపు కష్టాలకు శాశ్వత పరిష్కారం ఇప్పుడు లభిస్తోందన్నారు.ప్రభుత్వం ఒక పనిచేస్తామని ప్రజలకు వాగ్దానం చేస్తే అమలు జరిగేంతవరకు విశ్రమించేది లేదన్నారు.కృష్ణలంక దిగువ ప్రాంత ప్రజలు వరదల సమయంలో ఎటువంటి ఇబ్బందులు పడ్డారో తాను స్వయంగా చూసాన న్నారు. ఈ రిటైనింగ్‌వాల్ నిర్మాణం ఎన్ని ఇబ్బందులున్న పూర్తి చేయాలనుకున్నాము,చేసామన్నారు.దేవుని చల్లని దీవేన, అన్న చెప్పిన పనిచేస్తాడన్న ప్రజల నమ్మకం వలన ఇది సాధ్యమైం దన్నారు.ఈ గోడ వెంబడిగా నిర్మించిన పార్కు ఎంతో ఆహ్లాదకరమైన వాతావ రణాన్ని ఇస్తోందన్నారు.ఈ అందమైన ఉద్యావనం భవిష్యత్తులో మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుందన్నారు.ఈ రోజు విజయ వాడలో మంచి కార్యక్రమాలు జరిగిస్తూ, మీ అందరి చిక్కటి చిరున వ్వుల మధ్య ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.ఈ రోజు మన నగరంలో 31,866 మందికి పట్టాలకుసంబంధించి రకరకాల కేట గిరిల్లో ఉన్న ఈ పట్టాలను క్రమబద్ధీకరించి, ప్రజలందరికి మంచి చేస్తూ వీటికి సంబంధించి రకరకాల కేటగిరిల్లో ఉన్న పట్టాలను >>2



మంగళవారం రాజస్థాన్‌లోని పోఖ్రాన్ వద్ద రక్షణ పరికరాలను తిలకిస్తున్న ప్రధాని మోదీ

# రక్షణ రంగంలో భారత్ నిరుపమానం

### మన సైనిక పాటవం ఆత్మనిర్భర్ భారత్‌కు నిదర్శనం: ప్రధాని మోడీ

### పోఖ్రాన్‌లో అత్యాధునిక రక్షణ సాధనాలను పరిశీలించిన ప్రధాని

**జైసల్మేర్,(రాజస్థాన్), మార్చి 12:** పోఖ్రాన్‌లో భారత్ నిర్వహించిన అణుపరీక్షలు ఆత్మనిర్భర్‌భారత్‌కు నిదర్శనమని ప్రధానిమోడీ పేర్కొన్నారు. గగనతలంలో యుద్ధవిమానాల గర్జనలు, భారత్ శక్తి విన్యాసాల్లో కనిపిస్తున్న వివిధ శకటాలు కూడా ఆత్మనిర్భర్‌భారత్, మేడ్‌ఇన్ ఇండియా కార్యాచరణలకు నిదర్శనంగా నిలుస్తాయని, రక్షణరంగపరంగా ప్రపంచంలోని ఏదేశం కూడా భారత్‌కు సాటిరాదని ప్రధాని అన్నారు. రక్షణరంగంలో కూడా భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోందన్నారు. సుమారు 50 >>2

17న చిలకలూరిపేట సభకు ప్రధాని 2లో

# విశ్వసనీయతే వైఎస్సార్సీకి ఊపిరి



### ప్రజల కలలను సాకారం చేసే దిశగా కృషి
### మన లక్ష్యాలు నేరవేరుతున్నాయి: పార్టీ 14వ వ్యవస్థాపక దినోత్సవంలో సిఎం జగన్

**విజయవాడ.మార్చి12,ప్రభాతవార్త:** నమ్మకం, విశ్వసనీయత,నైతిక విలువలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఊపిరి అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.దేవుని దయ,ప్రజల దీవెనతో మన కలలు సాకారమవుతున్నాయన్నారు.ప్రజలకు సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుందన్నారు.ప్రజలు మనల్ని నము మ్మతున్నారు, మనం వారికి మంచిని చేస్తున్నామన్నారు. విశ్వసనీయత,విలువల పునాదులపై వైఎస్సా ఆర్ కాంగ్రెస్ పురుడు పోసుకుందని ఆయన పునరుదా ్ఘటించారు.ఎక్స్ (ట్విటరు)వేదికగానుపార్టీ కార్యాలయం నుం చి విడుదల చేసిన సమాచార ప్రకటనలో సీఎం జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంచుమించు అయిదేళ్ళ తమ ప్రభుత్వ పాలనలో ప్రజా సంకల్పయాత్రల్లో భాగంగా ఏ వాగ్దానాలనైతే ఇచ్చామో,వాటిని అమలు చేసామన్నారు. ప్రజల కలలను సాకారం చేసే దిశలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ప్రజాభ్యుదయం.అభ్యున్నతి కీలకంగా చేపట్టి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు.రాష్టం సర్వతో ముఖాభివృద్ది కోసం కొన్ని రంగాలపై దృష్టి సారించామన్నారు. మనల్ని మన ప్రజలు నమ్ముడమే కాకుండా జాతీయ స్దాయిలో ఇతర రాష్టాలు మన కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. సీఎం జగన్ వైఎస్సా ఆర్ కాంగ్రెస్ పార్టీ 14వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలు,ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అప్పుడే పార్టీ 13ఏళ్ళ మైలు రాయికి విజయవంతంగా చేరకుందంటే సంతోషంగా ఉందన్నారు. ఈ 14 ఏళ్ళ ప్రయాణంలో కష్టసుఖాల్లో తన తోడుగా ఉన్నవారికి కృతజ్ఞతలు తెలిపారు. కోవిడ్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొని కేంద్రం ప్రశంసలు పొందామన్నారు,కోవిడ్ విపత్కర పరిపివేళ నిత్యావసరాలు కిసాన్ రైలు ద్వారా రవాణా చేసామన్నారు.రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు,రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. పేద, బడుగు,బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు. పేదలకు ఇళ్ళపథకంలో భాగంగా రూ.28,084 కోట్లను ఇళ్ళ నిర్మాణం కోసం వెచ్చించామన్నారు. రూ.23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు.ఆ దిశలో చర్యలను ప్రభుత్వం దృష్టిపెట్టి ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు. ఇందులో భాగంగానే అత్యంత ఆధునీక.మౌలిక సదుపాయాలతో జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణం జరుగుతుందన్నారు.వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.94,877కోట్లను 7.93కోట్లు మందికి అందించామన్నారు.రైతు భరోసా కింద ఇప ్పటి వరకు రూ.13,101కోట్లు అందించినట్లు చెప్పారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉప్న అన్ని ప్రాజెక్టులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడిఉందన్నారు. 7.2లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీటిపా రుదల సౌకర్యం కల్పించడంతో పాటు మరో 23.5 లక్షల ఎకరాలు స్థిరీకరించేందుకు పోవల >>2

### వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్సీ
# వంశీకృష్ణ యాదవ్‌పై అనర్హత వేటు



**విజయవాడ, మార్చి12, ప్రభాతవార్త:** విశాఖకు చెందిన వైకాంగ్రెస్ పార్టీ రెబల్ ఎమ్మెల్సీ చెన్ను బోయిన వంశీకృష్ణ యాదవ్‌పై శాసనమండలి ఛైర్మన్ కె మోషేన్ రాజు అనర్హత వేటు వేసారు. ఆ మండలి ఛైర్మన్ ఉత్తర్వులు జారీ చేసారు. ఉత్తర్వులను అనుసరించి వంశీకృష్ణ ఎంఎల్‌సీ స్దానం ఖాళీ అయినట్లు అయింది.పార్టీ ఫిరా యింపుల నిరోధక చట్టం నిబంధనల మేరకకు ఆయనపై అనర్హత వేటు వేసినట్లు మండలి ఛైర్మన్ నోటిఫికేషన్‌లో స్పష్టం చేసారు.విశాఖ నుంచి స్దానిక సంస్దల కోటాలో వైకాంగ్రెస్ పార్టీ ఎన్నికైన వంశీకృష్ణ కల్యాణ్ సమక్షంలో జనసేన చేరారు.దీనిపై వైకాంగ్రెస్ మండలి సభ్యులు ఛైర్మన్‌కు ఫిర్యాదు చేసారు.మరో ఎంఎల్‌సీ సి. రామచంద్రయ్యపైన మోషన్ రాజు నిర్ణయం ప్రకటించాల్సి ఉంది.

# డిఎస్సీ కొత్త షెడ్యూలు
# 30 నుంచి నెల రోజులు

### మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** రాష్ట్రంలో 6100 ఉపాధ్యాయుల నియామకం కోసం ప్రకటించిన డీఎస్సీ-2024 షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.ఆయన మీడియాకు మంగళవారం విడుదలచేసిన ప్రకటనలో డీఎస్సీ-2024 పరీక్ష కోసం ఫిబ్రవరి25వ తేది వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించామన్నారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్‌ను అనుసరించి ఈ నెల15వ తేదిన డీఎస్సీ ప్రారంభం కావాల్సి ఉందన్నారు.పలు కారణాల వలన ఈ పరీక్షలను మార్చి 30వ తేది నుంచి ఏప్రిల్ 30వ తేది వరకు నిర్వహిస్తున్నామన్నారు.మొత్తం 14 రోజుల పాటు రెండు సెషన్స్‌ల పరీక్షలను నిర్వహించేలా టైంటెబుల్‌ను రూపొందిస్తున్నా మన్నారు. డీఎస్సీ పరీక్షకు సిద్ధమవుతున్న వారు షెడ్యూల్ మార్పును గమనించాలన్నారు.సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు(ఎస్జీటీ) అర్హతలను మార్చడం, టెట్ పరీక్షకు మధ్యన తగిన సమయం ఇవ్వడం తదితర కారణాల వల్ల షెడ్యూల్‌లో మార్పులు అనివార్యమన్పి స్తోందన్నారు. సెంటర్లును ఎంపిక చేసుకోవడానికి మార్చి 20 నుంచి వెబ్ ఆప్షన్లు ద్వారా అభ్యర్దులకు అవకాశం కల్పిస్తామన్నారు. హాల్ టిక్కెట్లు మార్చి25వ తేది నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. అభ్యర్దులు అందరు నూతన షెడ్యూల్ ద్వారా లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. పరీక్షల ఫలితాలు అనుకున్నట్లు వచ్చే విద్యాసంవత్సరం ప్రయోజనాలకు వీలుగా వెల్లడవుతాయన్నారు.అత్యంత కట్టుదిట్టంగా ఈ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.



13-3pg2exHMNWJQE.qxd:13-3pg2exHMNWJQE.qxd 1/1/02 6:44 AM Page 1





మంగళవారం విజయవాడలో పేదలకు క్రమబద్ధీకరించిన ఇళ్ల పట్టాలు అందజేస్తున్న సీఎం జగన్

# అడుగడుగునా అభివృద్ధి

>> రెగ్యులరైజ్ చేసి ప్రజలందరికి మంచి చేస్తూ వీటికి సంబంధించిన సంపూర్ణహక్కులు ఆ కుటుంబాలకు ఇచ్చే ఒక మంచి కార్యక్రమానికి ఈ రోజు శ్రీకారం చూడుతున్నామన్నారు. ఇందులో 22 ఏ కింద పూర్తి హక్కులు లేక రిజిస్ట్రేషన్ చేయడానికి ఇబ్బంది పడే పరిస్థితుల్లో ఉన్న దాదాపు 21వేల మంది,విజయవాడ సెంట్రల్,వెస్ట్,ఈస్ట్ అన్ని చోట్లకు సంబంధించి 16 కాలనీలకు సంబంధించి ఇవ్వన్ని మేలు జరిగే కార్యక్రమం జరుగుతుంది.,దీనికి సంబంధించి దేవినేని అవినాష్ చెబుతున్నాడు, భ్రమరాంబపురంలో ఏ మాదిరిగా స్మశాన స్థలం పెద్ద సమస్యగా ఉండి ఇబ్బందికర పరిస్థితుల్లో క్రమబద్దీకరణ అవ్వక అక్కడే ఇళ్ళు కట్టుకుని దశాబ్దాలుగా ఉంటున్నప్పటికి ఇళ్ళు అమ్ముకునే స్వేచ్ఛలే ఇబ్బంది పడే పరిస్థితుల గురించి చెప్పాదన్నారు. వాటన్నింటిని పరిష్కరిస్తు న్నామని, క్రమబద్దీకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. మొత్తంగా 31866 పట్టాలను ఒక పక్కన క్రమ బద్దీకరిస్తూ, రూ.239 కోట్లుకు సంబంధించిన రకరకాల ప్రాంతాల్లో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు సంబంధించిన పౌండేషన్ స్టోన్ కుడా ఈ రోజు వేయడం జరిగిందన్నారు,దీని వలన మురికి నీళ్ళు మన ఇంటి పక్కన రాకుండా వాటిని నీట్‌గా ట్రిట్మ చేసేపి సీవేజ్ ట్రిట్మెంట్ ప్లాన్స్‌ను 5 ప్రాంతాల్లో తీసుకొచ్చి ఫౌండేషన్ స్టోన్స్ రూ.239కోట్లుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయన్నారు.ఇప్పుడు కరకట్ట వాల్‌ను మీరు చూస్తున్నారు.ఇటువైపున,అటువైపున ఈ రెండు కరకట్టగోడలు దాదాపు రూ.500కోట్లుతో కట్టడమే కాకుండా కృష్ణలంక ముంపును అడ్డుకుంటామన్నారు,చరిత్రలో ఎన్నడు లేని విధంగా మీ బిడ్డ పాలనలో విజయవాడలో రూ.400కోట్లుపై చిలుకు ఖర్చు పెట్టి అంబేద్కర్ పార్కును కుడా మీ అందరి కళ్ళ ఎదుటే ఫౌండేషన్ స్టోన్‌వేయడం, ప్రారంభించడం కుడా చేసారు.ఇంతకు ముంది విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు పోవాలంటే ఒక్క ఫ్లైవోవరు కుడా పూర్తిగాని పరిస్థితి నుంచి ఈ రోజు ఈ 58 నెలల కాలంలోనే ఆ పెండింగ్‌లో ఉన్న ఫ్లైవో వరు పూర్తి చేయడమే కాకుండా మరో రెండు ఫ్లైవోవర్లు అదే రోడ్డులో కన్పిస్తాయన్నారు. కనకదుర్గమ్మ ఫ్లైవోవరు కుడా కలుపుకుంటే ఇంకో ఫ్లైవోవరు ,ఇవన్ని మన కళ్ళెదుట యుద్ధప్రతిపాదికన ఈ ప్రాజెక్టులు పూర్తయిన పరిస్థితులు కుడా కేవలం 58 నెలల కాలంలోనే కనిపిస్తాయన్నారు.ఔటర్ రింగ్ రోడ్డు, కాజా నుంచి చిన్న అవుటుపల్లికు గుంటూరు ట్రాఫిక్ అంతా విజయవాడ నుంచి పోవాల్సిన అవసరం లేకుండా అటు నుంచి అటే ట్రాఫిక్ పోయేటట్టుగా ఆ ప్రాజెక్ట కుడా అయిపోవచ్చిందన్నారు.రెండు నెలల్లో ప్రారంభించే విధంగా పనులు జరుగుతున్నాయన్నారు. గతంలో వాగ్దానాలు చేసే వాళ్ళు మళ్ళీ ఎన్నికలు వచ్చేవరకు వాటి ఊసు ఎత్తే వాళ్ళుకారు,మనం పాదయాత్ర,ఎన్నికల ప్రచారం సందర్భంలో ఏమైతే వాగ్దానాలు చేసామో వాటన్నింటిని అమలు చేసామన్నారు. విజయవాడ నగరాన్ని అత్యంత సుందరంగా ప్రపంచ దృష్టిని ఆకర్షించే దిశలో తీర్చిదిద్దు తున్నామన్నారు.రాబోయే రోజుల్లో ఇక్కడ అనేక విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ నగరానికి మనం మంచి చేసామన్నారు.అభివృద్ధి చేసి చూపించామన్నారు. జాతీయ స్థాయిలో విజయవాడ నగరం ఎంతో గుర్తింపును పొందిందన్నారు.విద్యానగరంగా విజయవాడ తన కున్న గుర్తింపును మరింతగా బలపర్చుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తోంది. నగరం నిశ్చబ్దంగా అభివృద్ది చెందుతుందన్నారు.నగర పాలక సంస్థ అనేక విధాలుగా తీర్చిదిద్దుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు.మున్సిపల్ శాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి, తూర్పు నియోజకవర్గం వైకాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి దేవినేని అవినాష్, ఎమ్మెల్యు మల్లాది విష్ణు,వెల్లంపల్లి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, మేయర్ రాయన భాగలక్ష్మి, పోలీస్ కమీషనర్ కాంతి రాణా తాతా, ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, మొండితోక అరుణ్‌కుమార్,రహుల్లా, కల్పలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ రంగంలో భారత్ నిరుపమానం

>> నిమిషాలపాటు సాగిన వివిధ రక్షణరంగ సామగ్రి భారత్ స్వయం చోదకశక్తికి నిదర్శనంగా నిలిచింది. ఎల్సీఏ తేజాస్, ఎఎల్‌హెచ్ ఎంకె-5, యుద్ధట్యాంకు అర్జున్, కె-9, వజ్రా, ధుష్, షారంగ్, ఆర్టిలరీ గన్ వ్యవస్థలన్నింటినీ ఇక్కడ విన్యాసాల్లోప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీతోపాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కూడా పాల్గొన్నారు. అలాగే పినాక వంటి ఉపగ్రహ వ్యవస్థ, డ్రోన్ల వంటివాటిని కూడా ఈ విన్యాసాల్లో సైనికులు, ఆర్మీ సిబ్బంది ప్రదర్శించారు.

# 17న చిలకలూరిపేట సభకు ప్రధాని

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన ఖరారైనట్లు బిజెపి వర్గాలు వెల్లడించాయి.ఈ నెల 17న చిలకలూరిపేటలో జరిగే ఉమ్మడి బహిరంగ సభను భారీ ఎత్తున నిర్వహించేందుకు బిజెపి,టీడీపీ. జనసేన కూటమి ఏర్పాట్లు చేస్తున్నాయి.ప్రధాని మోదీ ఈ సభకు హాజరు కానున్నారు.టీడీపీ అధినేత చంద్రబాబుకు ప్రధాని నరేంద్రమోడీ కార్యాలయం సమాచారం పంపినట్లు తెలిపారు. ఈ సభ ద్వారా ఒకే వేదికపైకి మోడీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ రానున్నారు.ఇక పొత్తు తరువాత నిర్వహిస్తున్న ఈ తొలి బహిరంగ సభ కావడంతో బిజెపి, టీడీపీ, జనసేన దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.పెద్దపార్టీగా తెలుగుదేశం పార్టీ ఎక్కువ బాధ్యత తీసుకుని, పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు కార్యచరణను రూపొందించింది. సభను విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన మూడు పార్టీల ముఖ్యనేతలతో 13 కమిటీలు ఏర్పాటు చేసారు.ఈ సభ ఏర్పాట్లుపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో సమీక్షను నిర్వహించారు. ఇందుకు సంబంధించి చంద్రబాబు నివాసంలో జరిగిన ఈ సమీక్షకు కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# విశ్వసనీయతే వైఎస్సార్సీకి ఊపిరి

>> వరం ప్రాజెక్టుకు సంబంధించి డయాఫ్రం వాల్ విషయంలో సాంకేతిక అంశాలను గుర్తించి పనులు చురుగ్గా ప్రారంభించామన్నారు.పేదల కోసం ప్రభుత్వం రేషన్ డోర్ డెలవరిని ప్రారంభించిందన్నారు.ఇందు కోసం రూ.830కోట్లు వ్యయం చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి 9260 మొబైల్ వాహనాలను సిద్దం చేయడం జరిగిందన్నారు.రాష్ట్రం పెట్టుబడిదా రులకు, పర్యాటకులకు అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా ఉండబోతుందన్నారు.

# మంత్రి అమర్నాథ్‌కు గాజువాక కేటాయింపు

## వైఎస్సార్సీ 12వ జాబితా

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన సభకు మరి కొద్ది రోజుల్లో జరిగే సార్వత్రిక ఎన్నికలో పోటీ చేసే మరో ఇద్దరు అసెంబీ నియోజకవర్గా అభ్యర్దులతో 12వ జాబితాను వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రకటించింది. ప్రస్తుతం అనకాపల్లి ఎంఎల్‌ఏగా ఉన్న మంత్రి గుడివాడ అమర్నాధ్‌కు విశాఖ గాజువాక అభ్యర్ధిత్వాన్ని ఇచ్చింది.ఆ మేరకు అధికారికంగా మంగళవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ జాబితాను అనుసరించి చిలకలూరిపేట (అసెంబ్లీ) అభ్యర్ధిగా కావటి మనోహర్‌నాయుడును నియమించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి ఈ ఎంపికలు జరిగాయి. ఇక కర్నూలు మేయర్‌గా సత్య నారాయణమ్మను ఎంపిక చేసారు.బీవీ రామయ్యను కర్నూలు పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా ప్రకటించడంతో కర్నూలు మేయర్‌గా సత్యనారాయణమ్మను నియమించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-138

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 138 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా మృతి చెందిన వివరాలు నమోదు కాలేదు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,31,700కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,97,114మంది కోలుకోగా 1076 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,510కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా,80,27,241 మంది వరకు కోలుకున్నారు.1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,577కి చేరింది. అందులో 68,45,461మంది కోలుకు న్నారు. 72,103మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,971కి చేరింది. అందులో 40,55,493మంది కోలుకున్నారు.40,398మంది మరణించారు.



మంగళవారం గుజరాత్ లోని సబర్మతి ఆశ్రమంలో గాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ప్రధాని మోడీ

# అమరావతి అసైన్డ్ భూముల కేసు

## చంద్రబాబును నిందితుడుగా చేర్చిన సిఐడి

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** అమరావతి రాజధాని ప్రాంతంలో ఎసైన్డ్ భూముల కొనుగోలు ఆరోపణలతో సీఐడీ 2020లో నమోదు చేసిన కేసులో టీడీపీ అధినేత చంద్రబాబును నిందితుడిగా పేర్కొంటూ విజయవాడ ఏసీబీ కోర్టులో సీఐడీ నేరాబియోగపత్రం దాఖలు చేసింది.దానిని పరిశీలించాలని ఏసీబీ కోర్టు ఏవోను ఆదేశిస్తూ న్యాయాధికారి ఉత్తర్వులు ఇచ్చారు. ఎసైన్డ్ భూముల కొనుగోళ్ళలో అక్రమాలు జరిగాయంటూ యల్లపాటి ప్రసాద్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో 2020 ఫిబ్రవరి 27న పలువురిపై సీఐడీ కేసు నమోదు చేసింది.ఇదే వ్యవహారంపై నల్లూరు రవికిరణ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా 2020మార్చి3న మరో కేసు నమోదు చేసి పలువురిని నిందితులుగా పేర్కొంది.2022లో మాజీ మంత్రి నారాయణను నిందితుల జాబితాలో చేర్చింది. సీఐడీ కేసుల్ని రద్దు చేయాలంటూ నారాయణ హైకోర్టును ఆశ్రయించారు.సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ నిబంధనల్ని పాటించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.ఈ కేసు ప్రస్తుతంవిచారణలో ఉంది.ఈ కేసులో సీఐడీ తాజా చంద్రబాబును 40వ నిందితుని పేర్కొంది. మరో 22మందిని నిందితులుగా చేర్చాలని ఏసీబీ కోర్టులో సీఐడీ డీఎస్పీ మెమో దాఖలు చేసారు.చంద్రబాబుతోపాటు నారాయణ,తుళ్ళూరు మండలఅప్పటి తహసీల్దార్ సుధీర్‌బాబు, రామకృష్ణహౌసింగ్ ప్రైవేటులిమిటెడ్‌సంస్థ ఎండీ కేపీవి అంజనీకుమార్‌ను ప్రధాన నిందితులుగా పేర్కొన్నారు.

# యువత చూపు అమెరికా వైపు!

## 20-23లో 35 శాతం పెరుగుదల

**వాషిగ్టన్,మార్చి 12:** భారతీయ యువత తమ ఉజ్వల భవిష్యత్తుకోసం తొలి ప్రాధాన్యత కోసం అమెరికానే ఎంచుకుంది.తమ కలలను సాకారం చేసుకునేందుకు ఏటా లక్షల మంది భారతీయ యువత విదేశీబాట పడుతున్నారు. వీరంతా తమ ఉజ్వల భవిష్యత్తుకోసం తొలి ప్రాధాన్యంగా అమెరికానే ఎంచుకుంటున్నారు. అక్కడి ప్రతిష్టాత్మక యూనివర్సిటీల్లో సీటు పొందేందుకు తల్లిదండ్రులు తమ ఆస్తులు అమ్మేందుకు వెనకాడటం లేదు. ఇలా అగ్రరాజ్యంలో అడుగు పెడుతోన్న వారి సంఖ్య దశాబ్దికాలంలో 8రెట్లు పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. కేవలం 2022-23 విద్యాసంవత్సరంలోనే వీరి సంఖ్య 35 శాతం పెరిగింది. మరే దేశం కూడా భారతీయ విద్యార్థులను ఈ స్థాయిలో ఆకట్టుకోలేకపోతోందని ఇందుకు పలు కారణాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు.భారత్‌లో ప్రముఖ విశ్వవిద్యాలయాల్లోసీటు సాధించడం కంటే అమెరికాలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో అడ్మిషన్ పొందడం సులువుగా మారింది. ఇక్కడి యూనివర్సిటీల్లో ప్రవేశాల ఆమోదం రేట 0.2శాతంగా ఉండగా అమెరికాలో పేరు గాంచిన హార్వర్డ్ యూనివర్సిటీ (3శాతం) ,మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీల్లో (4శాతం) అధికంగా ఉండటం గమనార్హం. సైన్స్, మ్యాథ్స్, ఇంజినీరింగ్ విభాగాల్లో ఎక్కువ మంది ఉన్నత విద్యనభ్యసిస్తుండగా..యూజీ ప్రోగ్రామ్‌ల వైపు భారత్ మధ్యతరగతి యువత ఆసక్తి చూపడం క్రమంగా పెరుగుతోంది. దాదాపు 15 లక్షల మంది భారతీయ విద్యార్థులు విదేశాల్లో చదువుతున్నట్లు అంచనా.వీరిలో కెనడా,ఆస్ట్రేలియా బ్రిటన్ దేశాల వైపు అధికంగా చూస్తున్నప్పటికీ అగ్రరాజ్యంతో పోల్చితే తక్కువే. కేవలం అమెరికాలోనే ప్రస్తుతం 2,29,000 మంది చదువుతున్నారు. ఒక్క 2022-23 విద్యా సంవత్సరంలోనే ఈ సంఖ్య 35 శాతం పెరగడం గమనార్హం. ఆమెరికా యూనిర్సిటీల్లో ఇప్పటి వరకు చైనా విద్యార్థులే అధికశాతం ఉండగా.. తాజాగా భారత్ ఆ స్థానాన్ని భారత్ ఆస్థానాన్ని అధిగమించేలా దూసుకెళ్తోంది. గత నాలుగేళ్లుగా యనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, దల్లాస్‌లలో చైనా విద్యార్థుల సంఖ్య 1200 నుంచి 400లు పడిపోగా.. భారతీయ విద్యార్థుల సంఖ్యమాత్రం 3,000నుంచి 4,4000లకు పెరగడం స్పష్టమవుతోంది.అంతర్జాతీయ విద్యార్థుల తాకిడి భారీగా ట్యూషన్ ఫీజులు వసూలు చేసే అమెరికా కాలేజీలకు ఆర్థిక వనరులుగా మారుతోంది. దీంతో భారత్‌లోని టైర్ 3 పట్టణాలపై దృష్టి పెడుతోన్న అమెరికా విద్యా సంస్థలు విదేశాల్లో చదవాలనుకునే విద్యార్థులకు చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నాచి వివిధ కార్యక్రమాల ద్వారా భారత్‌తో మరింత పెంచుకుంటున్నాయి.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:12/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 612984
2nd Prize Rs.7000/- 85217
3rd Prize Rs.3500/-
22120 23344 34545 38477 46439
49660 81765 89606 95133 95163
4th Prize Rs.200/-
0096 2697 4229 4825 5362 6473 6856
7016 7899 9047
5th Prize Rs.100/-
0166 2093 2630 2814 3199 3364 3820
4445 6825 7440
6th Prize Rs.50/-
0062 1244 2382 3613 5624 7218 9130
0102 1273 2400 3707 5671 7223 9180
0187 1379 2516 3766 5701 7238 9511
0190 1417 2600 3784 5869 7506 9742
0263 1431 2649 3900 6227 7660 9820
0444 1469 2749 4128 6354 7732 9826
0463 1562 2867 4199 6377 7733 9857
0741 1614 2965 4324 6563 7824 9863
0781 1902 3001 4631 6759 8328 9934
0789 1959 3004 4852 6773 8334 9954
0877 2019 3032 4854 6905 8446
0976 2039 3209 5222 7008 8719
1078 2052 3341 5390 7048 8726
1098 2055 3377 5428 7100 8794
1194 2251 3400 5518 7177 9009

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 434147
2nd Prize Rs.7000/- 12140
3rd Prize Rs.3500/-
17108 17896 41389 47508 55245
67917 75762 76256 77638 97116
4th Prize Rs.200/-
1791 2901 2903 2995 3486 4432 4654
6473 6896 7021
5th Prize Rs.100/-
0126 0896 1173 1924 3584 4799 5545
5708 7197 9061
6th Prize Rs.50/-
0016 2343 3594 5121 6058 7478 9343
0061 2786 3625 5349 6087 7818 9413
0071 2801 3861 5472 6145 7981 9489
0274 2884 3873 5634 6398 8046 9517
0306 2921 4042 5658 6505 8067 9577
0352 3018 4182 5730 6512 8101 9651
0542 3081 4261 5736 6541 8208 9690
0807 3123 4265 5763 6672 8213 9736
0965 3169 4388 5835 6785 8442 9844
1322 3206 4499 5851 6835 8561 9947
1809 3312 4553 5897 7136 8657
1881 3354 4596 5941 7149 8706
2133 3416 4615 5955 7289 8871
2200 3543 4667 6048 7430 8885
2276 3558 4904 6053 7473 9022

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:12/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 186755
2nd Prize Rs.7000/- 06008
3rd Prize Rs.3500/-
04114 06750 16506 36011 43251
44057 50140 64848 69866 79343
4th Prize Rs.200/-
0338 1607 1619 6292 7400 7582 7713
8033 8635 9454
5th Prize Rs.100/-
0149 2061 2094 5692 5824 6465 6918
7839 9853 9913
6th Prize Rs.50/-
0114 2136 3574 5311 6763 8119 9485
0142 2180 3658 5323 7031 8184 9579
0154 2306 3848 5396 7117 8306 9613
0360 2393 4116 5469 7188 8316 9643
0394 2431 4393 5546 7258 8537 9645
0466 2563 4413 5708 7290 8751 9646
0744 2588 4553 5769 7342 8767 9685
0861 2617 4566 5818 7386 8851 9817
0873 2695 4576 5850 7406 9007 9868
0928 2871 4698 5881 7472 9033 9951
0979 2872 4759 5997 7699 9117
0984 2904 4898 6103 7722 9233
1046 3025 4947 6296 7892 9293
1136 3126 5162 6441 7958 9379
1849 3305 5206 6645 7984 9467

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 541233
2nd Prize Rs.7000/- 78569
3rd Prize Rs.3500/-
13576 14878 15959 21650 36205
42816 49425 55479 88664 96935
4th Prize Rs.200/-
0729 2005 3127 4765 5252 5637 5957
7179 8521 9048
5th Prize Rs.100/-
0382 2467 2534 3453 4387 5116 7499
8973 9421 9713
6th Prize Rs.50/-
0007 1807 3267 4529 5978 7637 8660
0119 1828 3354 4839 6167 7709 8947
0136 1940 3494 4944 6192 7758 9021
0370 2104 3560 4970 6273 7889 9093
0374 2117 3562 5086 6319 7905 9436
0647 2126 3681 5138 6541 8045 9624
0738 2157 3703 5165 6563 8146 9672
0750 2575 3849 5346 6609 8220 9745
1061 2626 3955 5401 6710 8312 9749
1075 2967 4058 5467 6738 8313 9790
1436 2991 4252 5611 7051 8386
1443 3020 4430 5670 7069 8397
1674 3105 4458 5671 7498 8460
1747 3191 4477 5842 7510 8470
1773 3239 4493 5877 7525 8477

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:12/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 264349
2nd Prize Rs.7000/- 79859
3rd Prize Rs.3500/-
10592 19853 37956 53874 55534
59314 63454 69144 80838 85125
4th Prize Rs.200/-
2176 2262 2564 5921 6116 6213 6704
6735 7008 8619
5th Prize Rs.100/-
0817 1428 1957 2724 3479 4086 4150
4525 7433 9699
6th Prize Rs.50/-
0020 1829 3565 5063 5773 7132 8857
0133 1839 3648 5093 5944 7143 8861
0292 1877 3696 5103 5965 7486 8921
0443 1929 3966 5129 6148 7504 9026
0450 2073 4014 5235 6163 7576 9069
0539 2254 4050 5249 6438 7589 9166
0598 2404 4066 5384 6577 8066 9257
0643 2518 4182 5389 6614 8115 9567
0647 2706 4347 5483 6691 8136 9587
0681 2725 4474 5599 6800 8143 9750
0881 2944 4617 5612 6803 8353
0932 3019 4649 5613 6846 8431
1058 3366 4764 5632 7023 8502
1374 3430 4946 5654 7049 8545
1766 3491 5019 5770 7083 8593

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 725915
2nd Prize Rs.7000/- 33348
3rd Prize Rs.3500/-
02328 17094 24980 25907 40646
46412 59775 60558 73783 74742
4th Prize Rs.200/-
0737 1085 1306 3320 4046 5628 7809
7834 8428 9389
5th Prize Rs.100/-
0229 1337 1573 1843 3263 3588 4860
6584 7612 7893
6th Prize Rs.50/-
0158 1830 3023 4925 5651 7445 9083
0246 1847 3038 4937 5662 7628 9300
0353 1858 3063 4975 5726 7861 9324
0402 1862 3132 4996 6199 7970 9537
0409 2030 3212 5066 6559 8012 9581
0532 2065 3329 5109 6619 8195 9691
0650 2076 3383 5110 6650 8285 9781
1043 2288 3406 5159 6663 8375 9796
1078 2319 3577 5189 6725 8491 9938
1272 2348 3596 5302 6919 8515 9967
1454 2515 3610 5329 6987 8707
1535 2613 3936 5444 7010 8890
1574 2687 3971 5450 7092 8951
1738 2703 4718 5553 7196 8968
1817 2979 4793 5642 7338 9050

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:12/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 356169
2nd Prize Rs.7000/- 98316
3rd Prize Rs.3500/-
01141 02216 27884 61813 62085
62481 72037 81815 84132 86287
4th Prize Rs.200/-
1531 2261 2845 2976 3019 3488 4369
6934 7664 8716
5th Prize Rs.100/-
0000 0322 1723 3614 4358 5289 6501
6626 7354 7784
6th Prize Rs.50/-
0062 1424 2753 3921 5045 6532 8865
0231 1465 2909 3983 5292 6916 8959
0264 1504 2918 4000 5394 7045 9042
0384 1518 2956 4026 5479 7400 9297
0395 1525 3220 4098 5520 7407 9386
0422 1981 3524 4223 5538 7452 9467
0777 2076 3671 4254 5596 7666 9606
0881 2094 3692 4341 5845 7679 9661
0999 2130 3738 4520 5995 7836 9668
1050 2200 3749 4521 5999 7845 9882
1126 2276 3803 4614 6001 8121
1247 2346 3842 4657 6103 8604
1331 2348 3878 4727 6207 8676
1341 2701 3879 4809 6460 8805
1364 2734 3895 4845 6500 8854

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 625709
2nd Prize Rs.7000/- 73841
3rd Prize Rs.3500/-
06878 08179 10348 13544 14514
35016 59229 61918 91525 92210
4th Prize Rs.200/-
0855 0971 2073 3043 4458 5497 5621
5957 6845 8957
5th Prize Rs.100/-
1239 3087 3116 7061 7217 7867 8137
8172 8879 9396
6th Prize Rs.50/-
0136 2434 3487 5653 7231 8648 9561
0164 2543 3617 5721 7268 8691 9570
0186 2574 3705 5726 7437 8727 9766
0216 2716 4221 5902 7487 8760 9835
0227 2863 4332 6005 7497 9112 9885
0458 2897 4375 6073 7528 9121 9926
0598 2916 4441 6128 7720 9136 9953
0653 2973 4583 6273 7768 9245 9956
0761 2992 4587 6421 7782 9247 9978
1005 3060 4606 6507 7828 9249 9992
1039 3086 4617 6746 7964 9263
1164 3167 4685 6813 7965 9339
1245 3172 5069 6841 8243 9386
1425 3441 5612 7091 8423 9395
2046 3468 5639 7183 8601 9451

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:12/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 725788
2nd Prize Rs.7000/- 65830
3rd Prize Rs.3500/-
01693 07063 18781 22501 30342
52829 66710 94330 95286 95529
4th Prize Rs.200/-
0468 0572 0739 0765 1940 3599 5993
6396 8757 8893
5th Prize Rs.100/-
0581 1072 1783 2223 2331 3388 4928
6080 7065 9553
6th Prize Rs.50/-
0155 1501 2843 4724 5845 7659 9178
0188 1521 2945 4803 5910 7707 9330
0228 1537 3132 4854 6188 7788 9390
0245 1651 3182 4879 6336 7792 9401
0271 1748 3375 4925 6590 8040 9559
0619 1985 3387 4943 6649 8068 9653
0648 2028 3590 4958 6732 8144 9690
0714 2059 3689 5262 6816 8246 9712
0749 2110 3894 5296 6991 8366 9775
1019 2136 4104 5311 7025 8736 9898
1045 2300 4179 5331 7038 8747
1199 2391 4398 5357 7124 8760
1227 2466 4616 5468 7274 8826
1261 2534 4671 5579 7352 8931
1340 2673 4708 5795 7620 9174

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 434647
2nd Prize Rs.7000/- 53708
3rd Prize Rs.3500/-
24788 31374 45124 48713 65278
69014 73666 77159 85549 88231
4th Prize Rs.200/-
0481 4170 5734 6010 6690 6917 7296
7551 8800 8834
5th Prize Rs.100/-
0291 0994 1259 3072 3774 4452 7114
8774 8840 8938
6th Prize Rs.50/-
0002 1727 3153 4426 6342 7575 9294
0180 1858 3237 4498 6418 7669 9502
0252 1863 3290 4642 6546 7900 9568
0470 1915 3352 4643 6556 7952 9571
0476 2272 3473 4799 6717 8025 9580
0667 2293 3482 4887 7030 8093 9591
1049 2451 3730 4941 7040 8264 9746
1078 2461 3780 4996 7044 8279 9768
1080 2527 3784 5083 7062 8306 9815
1094 2577 3802 5166 7098 8412 9941
1174 2590 3925 5200 7140 8602
1192 2785 4142 5389 7269 8767
1247 2815 4199 5500 7282 8788
1386 2859 4227 5596 7437 9164
1431 3152 4388 5667 7520 9242

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:12/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 948282
2nd Prize Rs.7000/- 83870
3rd Prize Rs.3500/-
15464 26823 37129 37651 48820
59582 61534 72592 83218 94555
4th Prize Rs.200/-
2456 3928 5159 5214 5319 6758 6770
6927 9319 9385
5th Prize Rs.100/-
0874 0898 1873 2715 3186 5824 5960
7002 8178 8221
6th Prize Rs.50/-
0021 1291 3246 5201 5975 7189 8913
0047 1440 3264 5227 6046 7355 9121
0053 1650 3276 5229 6054 7390 9398
0069 1932 3404 5311 6154 7672 9470
0168 1984 3890 5410 6172 7790 9489
0197 2294 3990 5484 6218 7816 9679
0271 2302 4188 5505 6510 7859 9704
0339 2481 4201 5541 6551 7984 9714
0618 2517 4308 5589 6755 8073 9773
0641 2677 4396 5622 6871 8409 9850
0719 2702 4421 5707 6931 8481
0725 2704 4470 5714 7047 8548
1039 2983 4700 5797 7060 8551
1120 2989 4805 5815 7102 8583
1162 3128 5186 5955 7164 8741

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 647895
2nd Prize Rs.7000/- 58678
3rd Prize Rs.3500/-
14603 25848 36570 47541 58234
69971 71170 82889 93612 93772
4th Prize Rs.200/-
0496 0838 0953 1601 3694 3724 4099
7233 8120 8960
5th Prize Rs.100/-
0333 3061 3783 4118 4367 6560 7281
7846 7978 9708
6th Prize Rs.50/-
0070 1275 3190 4728 5766 7461 8860
0140 1277 3247 4810 5839 7520 8917
0271 1292 3443 4978 6157 7615 9016
0306 1405 3552 5095 6187 7851 9070
0390 1452 3571 5108 6536 7875 9127
0427 1768 3637 5138 6829 8002 9170
0517 1774 3722 5297 7157 8134 9352
0817 1912 3896 5317 7169 8240 9428
0894 2065 3993 5408 7174 8298 9941
0905 2081 4098 5410 7188 8507 9969
0908 2296 4160 5418 7244 8523
0997 2377 4168 5563 7324 8604
1150 2381 4180 5603 7355 8779
1166 2635 4242 5615 7405 8783
1191 3020 4325 5703 7426 8830

# బాండ్ల వివరాల జాబితా సుప్రీంకు ఇచ్చిన ఎస్‌బిఐ

## 15 కల్లా ఇసి వెబ్‌సైట్‌లోకి

**న్యూఢిల్లీ, మార్చి 12:** సుప్రీం కోర్టుస్పష్టమైన ఆదేశాలు జారీచేయడంతో భారతీయ స్టేట్‌బ్యాంకు ఎన్నికల బాండ్ల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదించింది. దీనితో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకల్లా ఎన్నికల సంఘం తన వైబ్‌సైట్‌లో ఈవివరాలన్నింటినీ పొందుపరచాలి. సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఎన్నికల సంఘం కూడా పనిచేయాల్సి ఉంటుంది. బ్యాంకు ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇందుకు సంబంధించి కోర్టు ఉత్తర్వులు పాటించినట్లుగా చెపుతూ ఎలాంటి పిటిషన్ దాఖలుచేయలేదు. అయితేబుధవారం ఇందుకు సంబంధించి పిటిషన్ వేస్తామని ఎస్‌బిఐ వర్గాలు తెలిపాయి. సుప్రీంకోర్టు ముందురోజే ఎస్‌బిఐకి అల్టిమేటమ్ ఇస్తూ 24గంటల్లోపు వివరాలను ఎన్నికల సంఘానికి అందచేయాలని, ఎన్నికల సంఘం కూడా ఆ బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లో ప్రకటించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతోపాటు బ్యాంకు ఆదేశాలు పాటించకుంటే కోర్టుధిక్కారం కింద పరిగణించాల్సి ఉంటుందని జస్టిస్ డివై చంద్రచూడ్‌తోకూడిన ధర్మాసనం వెల్లడించింది. ఉద్దేశ్యపూర్వకంగానే కోర్టు ఉత్తర్వులు అమలుచేయడంలేదని, కోర్టుధిక్కారం విచారణచేస్తామని హెచ్చరించారు. తొలుత జూన్30వ తేదీవరకూ గడువు కోరినప్పటికీ గత 26 రోజులుగా ఏంచేస్తున్నట్లని సుప్రీంకోర్టు తీవ్రంగా మందలించింది. బ్యాంకు కోరిన గడువు సార్వత్రిక ఎన్నికలు ముగిసేంత వరకూ కోరింది.

ఎస్బీఐ ముంబయి బ్రాంచ్‌లో ఉన్న సీల్డ్‌కవర్‌ను తెరిచి ఇవ్వడానికి ఇంత గడువు దేనికని 24 గంటల్లో అందచేయాలని హెచ్చరించడంతో బ్యాంకు కదలక తప్పలేదు. గతనెలలోనే సుప్రీంకోర్టు ఎన్నికల బాండ్ల వ్యవస్థ చట్టవిరుద్ధమని, రాజ్యాంగ వ్యతిరేకమని సమాచార హక్కును కూడా కూడా ఉల్లంఘిస్తోందని సుప్రీం బెంచ్ బాండ్ల వ్యవస్థను రద్దుచేయాలని తీర్పునిచ్చింది. అలాగే ఎస్‌బిఐ ఈ బాండ్ల వివరాలను ఈనెల 6వ తేదీలోపు ప్రకటించాలని కోరింది. ఎన్నికల సంఘం కూడా 13వ తేదీకల్లా వెబ్‌సైట్‌లో పొందుపరచాలని కోరింది.

# ఏకకాలంలో అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికలు జరగాలి

## జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీల విజ్ఞప్తి

**శ్రీనగర్, మార్చి 12:** జమ్ముకాశ్మీర్‌కేంద్ర పాలితప్రాంతంలో లోక్‌సభ ఎన్నికలు నిర్వహణకు సన్నద్ధతపై కేంద్ర ఎన్నికల సంఘంప్రతినిధిబృందం రాజకీయ పార్టీల అభిప్రాయాలను సేకరిస్తోంది. అసెంబ్లీతో కూడిన కేంద్ర పాలితప్రాంతంగా ఉన్న జమ్ముకాశ్మీర్‌లో ఇతర రాష్ట్రాలతోపాటే ఎన్నికలు నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలను ఎన్నికల కమిషనర్‌ప్రతినిధిబృందం పరిశీలనచేస్తోంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్‌కుమార్, ఇతర ఎన్నికల అధికారులు శ్రీనగర్ ఇతర ప్రాంతాల్లో మూడోరోజులపాటు పర్యటించారు. నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి, బిజెపి, సిపిఎం, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీఇతర అధికారులతో కూడా చర్చలుజరిపారు.ఎన్‌సీ నేత నాసిర్ అస్లామ్ వాని మాట్లాడుతూ ఎన్నికలసంఘం పర్యటనను స్వాగతించారు. లోక్‌సభతోపాటు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధతపై చర్చించడం సంతోషకర పరిణామం అన్నారు. పదేళ్లుగా జమ్ముకాశ్మీర్‌ప్రజలు ప్రజాస్వామ్య హక్కులను నష్టపోతు న్నారని, కమిషన్ తమ వాదనను ఎంతో ఓర్పుతో విన్నదన్నారు. పిడిపి నేత గులామ్ నబీ లోనే హం జూరా మాట్లాడుతూ తమ పార్టీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించాలని కోరు తోందని అన్నారు. ఇదే అంశం ఎన్నికలసంఘానికి తెలిపినట్లు చెప్పారు. రాజకీయ పార్టీలతో సమావేశం తర్వాత ఎన్నికలసంఘం ప్రతినిధులు జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో సమగ్ర సమావేశం నిర్వహించారు. ఏర్పాట్లను సమీక్షించారు. ఆతర్వాత జమ్ముకాశ్మీర్ సిఇఒ పికె పోల్ ఇతర నోడల్ అధికారులు, రాష్ట్రపోలీస్ అధికారులతో చర్చలుజరిపారు. బుధవారం కూడా జమ్ములో ఇదేవి ధంగా సమీక్షచేస్తారని ఎన్నికల సంఘం ప్రకటించింది. లోక్‌సభతోపాటే జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు కూడా నిర్వహించాలని కోరుతున్నట్లురాజకీయ పార్టీలు ఇప్పటికే పట్టుబడుతున్న తరుణంలోఎ న్నికలసంఘం పర్యటనప్రాధాన్యత సంతరించుకుంది.

## వారం - వర్జ్యం

తేది: 13-03-2024,బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
చవితి రా 1:26 , అశ్విని సా 6:24
వ,ము 02:45 -4:13, 2) వ తె 3:24-4:54
దు:మ 12:02 - 12:50,
శుభసమయం ఉ.7:40-8:00,
రాహుకాలం - మ . 12:00-1:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** పనుల్లో జాప్యం జరిగినా పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు. వస్త్ర లాభం.

**వృషభ:** దూరప్రాంతాల నుంచి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.ధనలాభం పొందుతారు.

**మిథునం:**అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు.మౌనంగా ఉండటం మంచిది. సంగీతం ఆకర్షిస్తుంది.

**కర్కాటకం:** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు . పోటీ పరీక్షలో జాగ్రత్త అవసరం.

**సింహం:** మిత్రుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.

**కన్య:** ముఖ్యమైన పనులు సకాలలో పూర్తి చేస్తారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**తుల :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**వృశ్చికం:**ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు:** సంతాన సమస్యల నుండి బయటపడతారు. కాంట్రాక్టులు పొందుతారు.

**మకరం :**దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. కాంట్రాక్టులు పొందుతారు.

**కుంభం:**ముఖ్యమైన వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. పోటీ పరీక్షలో జాగ్రత్త అవసరం.

**మీనం :**సంతానంతో కలిసి ఆనందంగా గడుపుతారు. కీళ్ల నొప్పులు బాధిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

13-3Pg3exHMNWJQEKCP.qxd OK:13-3Pg3exHMNWJQEKCP.qxd 1/1/02 7:24 AM Page 1



# నీ ఓటు నీ భవిష్యత్తు.. ప్రజాస్వామ్యంలో ఓటే బలమైన ఆయుధం

## ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలి... కృషీవల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్ వీరరాఘవులు



ఓటు విలువను తెలియజేస్తున్న కెసీఎఫ్‌పీ కంపెనీ చైర్మన్ వీరరాఘవులు

**అంబాజీపేట,మార్చి 12,ప్రభాతవార్త.** ప్రజాస్వామ్యంలో ఓటే బలమైన ఆయుధమని,ఓటు మన భవిష్యత్‌కు మంచి పునాదులు వేయడంతో పాటు,నీతివంతమైన నాయకులను ఎన్నుకునే అవకాశం కల్పిస్తుందని కృషీవల కోకోనట్ ఫార్మర్స్,ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్ గణపతి వీరరాఘవులు అన్నారు.అంబాజీపేట కేసీఎఫ్‌పీ కంపెనీ కార్యాలయంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాలతో కార్మిక,పరిశ్రమలశాఖ సహకారంతో కృషీవల కోకోనట్ ఫార్మర్స్,ప్రొడ్యూసర్స్ కంపెనీ ఆద్వర్యంలో 'నీ ఓటు నీ భవిష్యత్.. ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం' అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కంపెనీ సీఈఓ అడ్డాల గోపాలకృష్ణ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిశ్రమ కేంద్రం జనరల్ మేనేజరు పి.కె.పి.ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక సంస్థల నుండి చట్టసభల వరకు మంచి వ్యక్తులను ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశాన్ని ప్రజాస్వామ్యం మనకు కల్పించిం దన్నారు. ఓటుకు వెలకట్టి వక్రమార్గంలో చట్టసభలకు ఎన్నికైన వ్యక్తులు మనకు మంచి పరిపాలన అందించలేరన్నారు.ఓటును అమ్ము కుంటే మనల్ని మనమే అమ్ముకున్నట్లని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే తత్వాన్ని కోల్పో తామన్నారు. ఓటును వినియోగించుకోవడం ప్రతీ పౌరుని హక్కుఅని,అది అవకాశవాదులకు వరంగా మారకుండా చూసుకోవాల్సి భాద్యత మనందరిపై ఉందని ప్రసాద్ అన్నారు.తహాశీల్దారు జె.విమలా కుమారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉందని,18ఏళ్ళు నిండిన యువతకు ఓటు హక్కును కల్పించేందుకు పోలింగ్ బూత్‌ల వారీగా ప్రత్యేక క్యాంప్‌లను నిర్వహించామన్నారు.గ్రామీణ ప్రాంతాలలో 70 నుండి 80 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని,పట్టణ ప్రాంతాలలో నివాశముండే ఎక్కువశాతం విద్యావంతులు, ఉద్యోగులు,పారిశ్రామికవేత్తలు,వ్యాపారవేత్తలు పోలింగ్ దేను హాలీ డేగా వినియోగించు కుంటున్నారని, దాంతో పట్టణాలలో 50 శాతం ఓటింగ్ కూడా నమోదు కావడంలేదని పలువురు వక్తలు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమాజానికి మంచి మార్గం చూపాల్సిన విద్యావంతులే ఓటింగ్‌కు దూరంగా ఉండడం ప్రజాస్వామ్యానికి మంచిదికాదన్నారు.ఓటు హక్కు వినియోగంను ఎక్కువశాతం మంది విద్యావంతులే దుర్వినియోగం పరుస్తున్నారని. వారికే అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ఓటును వినియోగించుకునేలా చేయాలన్నారు. అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా ఓటు వేసే విదానాన్ని తహాశీల్దారు విమలాకుమారి ట్రైల్‌రన్ నిర్వహించారు.కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్,వీవీప్యాడ్‌లు పని చేసే విదానాన్ని వివరించారు. పోలింగ్ బైత్‌లో ట్రైల్‌రన్ నిర్వహిస్తారని పోటీలో ఎంతమంది అభ్యర్థులుంటే అందరిచేతా ఒక్కొక్కరు 50 ఓట్లు వేయిస్తారని,అన్నీ సమానంగా వస్తేనే పోలింగ్ మొదలుపెడతారన్నారు.మన ఓటు ఏ గుర్తుపై వేసామో ఆ గుర్తు బ్యాలెట్ స్క్రీన్‌పై ఏడు సెకండ్ల పాటు కనిపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట లేబర్ కమీషనర్ టి.నాగలక్ష్మి,కృషీవల కంపెనీ వైస్ చైర్మన్ దొంగ నాగేశ్వరరావు,డైరెక్టర్లు మాకిరెడ్డి వి.ఎన్.ఎస్.పూర్ణిమ,ఉప్పుగంటి బాస్కరరావు,అరిగెల బలరామమూర్తి,బొంతు గంగాధరరావు,నాగాబత్తుల వెంకట సుబ్బారావు, చిన్నం బాల విజయారావు,రవణం రాము, గూడాల ఫణి,సుంకర గణపతిరావు,క్రాప నాగ భూషణం, ఏడిద నాగబాబు,డిప్యూటీ తహశీల్దారు నాగ పద్మలక్ష్మి,వీఆర్వోలు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే వారిని చట్టం వదిలి పెట్టదు

## - ఏపి సిఎం జగన్



**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** ఆడబిడ్డల గౌరవ ప్రతిష్టలకు,మర్యాదలకు భంగం కలిగించే వారిని చట్టం వదిలిపెట్టదని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.సోషల్ మీడియా ట్రోలింగ్స్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న తెనాలికి చెందిన గీతాంజలి అంశం సీఎం జగన్ తీవ్రంగా స్పందించారు.గీతాంజలి ఇటీవల సీఎం జగన్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ద్వారా తమ కుటుంబానికి కలిగిన ప్రయోజనాన్ని వివరిస్తూ నేరుగా మీడియా సమావేశాల్లో మాట్లాడారు.దీంతో ఒక రాజకీయ పార్టీకి చెందిన సోషల్‌మీడియాకు చెందిన యువకులు నందిగామ,విజయవాడ కేంద్రాలుగా ఆమె అనుచిత పదజాలంతోను ,చిత్రాలతోను ట్రోలింగ్‌లు పెట్టారు.అత్యంత జుగుప్సకరంగా ఉన్న ఈ ట్రోలింగ్స్‌కు గీతాంజలి మానసిక క్షోభకు లోనయి ఆత్మహత్య చేసుకుంది.ఈ ఘటనపై అధికార పార్టీ నేతలు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.దాంతో ఆయన తీవ్రంగా స్పందించారు.కొంత భావోద్వేగానికి గురయ్యారు.ఈ ఘటన తనను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.ఈ ఘటనల్లో నిందితులను వదిలిపెట్టకూడదని పోలీసులను,సైబర్ క్రైమ్‌ను ఆదేశించారు.గీతాంజలి కుటుంబానికి ఆయన రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు.ఆమె కుటుంబానికి అండగా ఉంటామని వెల్లడించారు. ఈ ఘటనకు బాధ్యులను తక్షణం గుర్తించి అరెస్ట్ చేయాలన్నారు.

# తిరుమల సమాచారం

## తెప్పోత్సవాలకు ముస్తాబవుతున్న పుష్కరిణి

### - పటిష్టంగా తెప్ప నిర్మాణం - పలు ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,మార్చి 12ప్రభాతవార్త:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి వేసవి తాపం నుండి ఉపశమనం కోసం సాయం సంధ్యవేళ ఐదురోజులు తెప్పలపై విహరించడం ఆనవాయితీ. ఈనెల 20వతేదీ నుండి 24వతేదీ వరకు ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో రోజుకో ఉత్సవమూర్తి అలంకారంలో స్వామివారు తెప్పలపై అదిరోహించి పవిత్ర పుష్కరిణిలో విహరిస్తారు. ఐదురోజులు జరిగే తెప్పోత్సవాలులో మొదటిరోజు 20వతేదీ బుధవారం సాయంత్రం సీతాలక్ష్మణసమేత శ్రీరామ చంద్ర మూర్తిగా ఆలయం నుండి వెలుపలకు వచ్చి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఊరేగుతూ పుష్కరిణిలోని తెప్పపై వేంచేపు చేస్తారు. ఇక్కడ ఆలయ అర్చకులు, జియ్యంగార్లు కర్పూర హారతులిచ్చి భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలిస్తారు. తొలిరోజు మూడుచుట్లు పుష్కరిణిలో స్వామివారు తెప్పపై "లాహిరి -హిరిలో" అంటూ విహరించి భక్తులను కటాక్షిస్తారు. రెండవరోజు 21వతేదీ గురు -ారం సాయ ంత్రం రుక్మిణీదేవి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవ మూర్తులు తెప్పపై అధిరోహిస్తారు. రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణి నీటిపై మూడుప్రదక్షిణలు చేస్తారు. మూడవ రోజు నుండి వరుసగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై విహరిస్తారు. మూడవరోజు నాలుగు ప్రదక్షణలు, నాల్గవరోజు ఐదు చుట్లు, చివరిరోజు 24వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై వేంచేపుచేసి ఏడుచుట్లు పుష్కరిణిలో విహరిస్తూ భక్తులకు అభయమిస్తారు

. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే ఆర్జిత బ్రహ్మో త్సవం, సహస్ర దీపాలం కారసేవలను టిటిడి రద్దుచేసింది. కాగా తిరుమలలో మార్చి -లలో జరగనున్న వార్షిక తెప్పోత్సవాలకు సంబంధించి ఇప్పటికే ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీ చేసింది. గృహస్థభక్తులు ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుని ఈ తెప్పోత్సవాల్లో పాల్గొనే భాగ్యం కల్పించారు.

## ఆన్‌లైన్‌లో జూన్ నెల ఆర్జితసేవ టిక్కెట్లు

### -19న ఎలక్ట్రానిక్ డిప్,22న వర్చువల్‌గా పంపిణీ

**తిరుమల,మార్చి 12ప్రభాతవార్త:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న జూన్‌నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జిత సేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. రానున్న జూన్ నెల ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో ఈనెల 19వతేదీ మంగళవారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 21వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జిత సేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు వర్చువల్ కోటా తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తోంది. ఇక ఆర్జితసేవల టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేయనుంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు దివ్యాంగులకు సంబంధించిన దర్శనాల కోటాను 23వతేదీ సాయంత్రం 3గంటలకు విడుదల చేస్తోంది.

## సామాన్యభక్తులకు తిరుపతిలోనే వసతి

### - నిర్మాణాల దిశగా అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాలు

**ప్రభాతవార్త, తిరుమల:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రతిరోజూ దేశవిదేశాల నుండి లక్షమందివరకు భక్తులు తరలివస్తున్నారు. వస్తున్న భక్తులకు వసతి సౌకర్యం మెరుగ్గా కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కూడా అవసరమైన ప్రణాళికలు రూపొందించుకుంటోంది. ఆ దిశగా వసతి సముదాయాలు నిర్మించేందుకు వడివడిగా అడుగులేస్తోంది. శేషాచలం కొండల్లో సప్తగిరులపై ఇక నూతన నిర్మాణాలు,భవనాల కట్టడాలు నిర్మించడం నిషేధం విధించిన నేపథ్యంలో తిరుపతిలో భక్తులకు అధునాతన సౌకర్యాలతో చక్కటి వసతి కల్పించేందుకు ముందుకు వచ్చింది. ఇందుకోసం తిరుపతి రైల్వేస్టేషన్‌కు ఆనుకునే ఉన్న టిటిడి ఉచితసత్రాలు గోవిందరాజస్వామి, కోదండరామస్వామి సత్రాల భవనాలను పూర్తిగా పడగొట్టి వాటి స్థానంలో సుమారు 400కోట్ల రూపాయలతో అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాలను నిర్మించాలని ఆలోచన చేశారు. దీనిపై టిటిడి ధర్మకర్తలమండలి సమావేశంలోనూ కీలకంగా చర్చించి ఆమోదించారు. తిరుపతిలో ఈ సత్రాలు ఎప్పుడో 70సంవత్సరాల క్రిందట నిర్మించడంతో పాతవి కావడం, కొన్ని గదులు, ప్రాంతం బాగా దెబ్బతినడంతో ఆ స్థానంలో కొత్తవి నిర్మించేందుకు టిటిడి సుముఖత చూపింది. ఒకేచోట దాదాపు 8వేలమంది భక్తులకు వసతి కల్పించేందుకు వసతిసముదాయాలు నిర్మించడం నిజంగా భక్తులకు వసతి కొరత తీరుతుందని భావిస్తున్నారు. పాతసత్రాలను పడగొట్టే పనులు మొదలయ్యాయి. త్వరగా పాతభవనాలను పడగొట్టి కొత్తవసతి సముదాయాల నిర్మాణాలకు పనులు చేపట్టే దిశగా కార్యాచరణ మొదలైంది.



**- రెండు బ్లాక్‌లుగా అచ్యుతం,శ్రీపథం:** తిరుపతిలో టిటిడి నిర్మించనున్న అచ్యుతం,శ్రీపథం వసతి సముదాయాలను రెండు బ్లాక్‌లుగా ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. 7.04లక్షల చదరపు అడుగుల స్థలంలో 8 అంతస్థులతో నిర్మాణం చేపట్టనున్న వసతిసముదాయాల్లో మొదటి బ్లాక్‌లో రిసెప్షన్ కౌంటర్లు, ఎస్ఎస్‌డి టోకెన్లు కౌంటర్లు, రెండు రెస్టారెంట్లు, అన్నప్రసాదం ,యాత్రికులకు డార్మిటరీలు, సూట్‌గదులు, 540గదులు వరకు ఉండనున్నాయి. రెండవ బ్లాక్‌లోనూ ఇదే తరహాలో నిర్మాణం కానుంది. దాదాపు 8,200మంది భక్తులు వసతి పొందేలా ఈ నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ పనులు మొదలైతే మూడేళ్ళలో భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి యోచన.



# ప్రాణహాని ఉంది, రక్షణ కల్పించండి

## సిబిఐ కోర్టులో దస్తగిరి పిటిషన్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి సీబీఐ కోర్టులో ప్రొటెక్షన్ పిటిషన్ దాఖలు చేసారు.తనకు ప్రాణ హానీ ఉందని,అందువలన రక్షణ కల్పించేలా ఆదేశాలు ఇవ్వాలని ఆయన తన పిటిషన్‌లో అభ్యర్ధించారు,తన కుటుంబానికి ఏపీ సీఎం జగన్,ఆయన సతీమణి భారతీ, అవినాష్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి ,ఆయన కుమారుడు చైతన్యరెడ్డి నుంచి ప్రాణ హాని ఉందని పిటిషన్ దాఖలు చేసారు.సీబీఐ కోర్టు విచారణ చేపట్టనుంది. ఇక దస్తగిరే హైకోర్టులో అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలని మరో పిటిషన్ వేసారు.దస్తగిరి అప్రూవర్ పిటిషన్‌పై కోర్టులో వాదనలు ముగిసాయి. తనను నిందితునిగా కాకుండా సాక్షిగానే పరిగణించాలని పిటిషన్‌ను దస్తగిరి సీబీఐ కోర్టులో వేసారు. ఈ పిటిషన్‌ను విచారించిన సీబీఐ కోర్టు తీర్పు రిజర్వు చేసింది.

# ప్రతి ఉద్యోగి ఆరోగ్య సంరక్షణతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత

## - జిజియూలో మెడ్ యునైటెడ్ ఆసుపత్రి ప్రారంభం

## - చైతన్య సంస్థల చైర్మన్ చైతన్య రాజు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 11, ప్రభాతవార్త :** తమ విద్యా సంస్థలలో పనిచేసే ప్రతీ ఉద్యోగి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జిజియు)లో మెడ్ యునైటెడ్ ఆసుపత్రిని చైతన్య సంస్థల చైర్మన్ గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్ కెవివి సత్యనారాయణ రాజు చైతన్య రాజు సోమవారం ప్రారంభించారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం గైట్ విద్యా సంస్థలో ప్రాంగణంలో జిజియు ప్రో ఛాన్సలర్‌లు కె.శశికిరణ్ వర్మ, కే.రవికిరణ్ వర్మ, గైట్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కె.లక్ష్మీ శశివర్మ పాల్గొన్న సమావేశంలో చైతన్య రాజు మాట్లాడుతూ ఆధునిక పరికరాలు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు మెడ్ యునైటెడ్ ఆసుపత్రి బలం అని చెప్పారు. తమ సంస్థలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగి ఆరోగ్య సంరక్షణతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కూడా అధిక ప్రాధాన్యతనిస్తూ ఇక్కడ దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిజియు ఉద్యోగులు, విద్యార్థులు విద్యార్థులతో పాటు ఇతరులు కూడా ఈ ఆసుపత్రి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమలాపురంలోని కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.రవికిరణ్ వర్మ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ ప్రోత్సహించి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ యునైటెడ్ ఆసుపత్రిని ప్రారంభించినట్లు చెప్పారు. ఈ ఆసుపత్రిలో టెలి మెడిసిన్ సదుపాయం అందుబాటులోకి తెచ్చామన్నారు. రోగులు తమ ఆరోగ్య సమస్యలపై అనుభవజ్ఞులైన వైద్యుల సలహాలను టెలిమెడిసిన్ ద్వారా పొందవచ్చని చెప్పారు.భవిష్యత్తులో మరిన్ని వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని రవికిరణ్ వర్మ ప్రకటించారు. జిజియు ప్రో ఛాన్సలర్ శశికిరణ్ వర్మ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎవరైనా అనుకోకుండా అనారోగ్యం బారిన పడితే ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మేడ్ యునైటెడ్ ఆసుపత్రిని చైర్మన్ చైతన్య రాజు జనరల్ వార్డును, శశికిరణ్ వర్మ ఫార్మసీని, రవికిరణ్ వర్మ కన్సల్టేషన్ గదులను, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ పిఎంఎంఎస్ శర్మ ప్రత్యేక గదులను డైరెక్టర్ టీవీ ప్రసాద్ ప్రారంభించారు.

# నేటి నుంచి హాంపీ ఎక్స్‌ప్రెస్‌కు అనంతలో స్టాపింగ్

**గుంతకల్లు రైల్వే, మార్చి 12 ప్రభాతవార్త** తమ అవసరాలకై నిత్యం బెంగుళూరు, మైసూర్‌లకు రాకపోకలు సాగించే అనంతపురం వాసులకు/ప్రయాణికులకు సౌకర్యార్థం రైల్వే శాఖ, హుబ్లీ-మైసూర్-హుబ్లీల మధ్య తిరిగే నెంబర్ 16591/92 హంపి ఎక్స్‌ప్రెస రైలు సర్వీసులకు నేటి (ఈ నెల 13 బుధవారం) నుంచి అనంతపురం పట్టణంలో రెండు నిమిషాల పాటు ప్రయోగాత్మకంగా స్టాపింగ్ హాల్టింగ్ కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. హుబ్లీ నుంచి మైసూర్ వెళ్లె నెంబర్ 16591 హంపీ ఎక్స్‌ప్రెస్ అనంతపురంలో ప్రతిరోజు తెల్లవారుజామున 01-03/05 అనంతపురం నుంచి బయల్దేరి మైసూర్ వెళ్తుంది. తిరుగు ప్రయాణంలో మైసూరు నుంచి హుబ్లీ వెళ్లే న ఎంబర్ 16592 హంపి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి రోజు తెల్లవారు జామున 02-08/10లకు అనంతపురం నుంచి బయల్దేరి హుబ్లీ వెళ్త ుంది. కాగా మిగిలిన రైల్వే స్టేషన్ల వేళల్లో ఎలాంటి మార్పు లేదని రైల్వే వర్గాలు తెలిపాయి.

# కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో వచ్చే విద్యాసంవత్సరానికి దరఖాస్తుల స్వీకరణ

**విజయవాడ.మార్చి12,ప్రభాతవార్త:** ఏపీలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 352 కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో(కేజీబీవీ) 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు గాను దరఖాస్తులు మొదలయ్యాయి. 6,11వ తరగతుల్లో కొత్తగా ప్రవేశాలు,7,889 తరగతుల్లో మిగిలిన సీట్లును భర్తీ చేసేందుకు మార్చి12 నుంచి ఏప్రిల్ 11 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. అనాథలు,బడిబయట పిల్లలు, డ్రాపౌట్స్ (మధ్యలో బడిని మానివేసిన పిల్లలు).పేద, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు,కేజీబీవీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు స్వీకరిస్తారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.2 లక్షలు,పట్టణ ప్రాంతాల్లో రూ.1.4లక్షలు మించరాదు. మార్చి12 నుంచి ఏప్రిల్11 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆరు, ఏడు,ఎనిమిది,తొమ్మిదో తరగతుల విద్యార్థుల సెలక్షన్ జ-ాబితా ఏప్రిల్15 నాటికి సిద్ధమవుతుంది. ఏప్రిల్ 16 నుంచి 18 వరకు వెరిఫికేషన్ చేసి, ఏప్రిల్ 19న జాబితాను విడుదల చేస్తారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్‌లో సమాచారం ఇస్తారు. ఏప్రిల్ 19 నుంచి 24 వరకు సంబంధిత కేజీబీవీల్లో ప్రిన్సిపాళ్ళ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేస్తారు.

# బంధుగణానికి శివపార్వతుల వీడ్కోలు

## - గిరిప్రదక్షిణకు పోటెత్తిన భక్తజనం


గిరిప్రదక్షిణకు వెళుతున్న స్వామి అమ్మవార్లు, పాల్గొన్న నాయకులు

**శ్రీకాళహస్తి, మార్చి 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం గిరిప్రదక్షిణ భక్తిశ్రద్ధలతో జరిగింది. ధర్మకర్తల మండలి నియామకం రెండవసారి కూడా జరిగింది. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులతో కలసి నడుస్తుండగా సభ్యులుగా నియమించి పంతులు నాలుగుమాడావీధుల్లో రోడ్డుపై పూలు చల్లుకుంటూ ముందుకు సాగారు.

**పరవశించిన కైలాసగిరులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిసు -న్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబందించి మంగళవారం ముక్కంటీశుడు తన కళ్యాణానికి పిలుచుకోని వచ్చిన కైలాసగిరుల్లోని ముక్కోటిదేవతలను మళ్ళీ వదిలిపెట్టడానికి గిరిప్రదక్షిణ నిర్వహించారు.సంక్రాంతి సందర్భంగా కనుమపండుగ రోజు నిర్వహించే కైలాసగిరి ప్రదక్షిణను స్వామిఅమ్మవార్ల కళ్యాణానికి పిలుపుగా అభివర్ణించారు.అలాగే శివరాత్రి తరువాత గిరిప్రదక్షిణను వివాహానికి వచ్చిన దేవతలను మళ్ళీ తీసుకెళ్ళి వదిలి పెట్టడమని అంటారు. ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను ఎంతో ముచ్చటగా అలంకరించి రుద్రాక్ష పల్లకిలో ప్రతిష్ఠించారు. బోయిలు మోసుకుంటు,మేళాతాళాలు,తప్పెట్ల మోతతో గిరిప్రదక్షిణ ప్రారంభించారు.స్వామి అమ్మవార్లను ఎంతో చక్కగా అలంకరించారు. ఉత్సవాల్లో ప్రత్యేకాకర్షణ గిరిప్రదక్షిణం.ఈ ఉత్సవానికి పట్టణానికి చెందిన పలువురు హాజరౌతారు.సుమారు21 కిలోమీటర్లు దూరం నడిచి వెళ్ళె ఉత్సవానికి వేలాది మంది హాజరౌతారు. మనిషికి నడక ఎంతో ముఖ్య మంటారు. ఈ నేపథ్యం లో స్వామి అమ్మ వార్లతో కొం దరు ముం దు గానే మరి కొందరు కొండ చుట్టు సాగిస్తారు. ఇలా ఉదయం బయలుదేరి సాయంత్రం వరకు కొండల్లోని కోనల్లో గడుపుతూ వస్తారు. ముఖ్యంగా కొండచుట్టులో వేయిలింగాల కోన, దక్షిణకాళిమాత ఆలయానికి సంబందించి విశిష్టత ఉంది. కొండకోనల్లో గాలి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తోందంటారు.ఈ ప్రదక్షిణంలో స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆయన కుటుంబసభ్యులు,ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.వి.నాగేశ్వరరావు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, సూపరింటెండెంట్ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, విజయసారధి, సుదర్శనం నాయుడు, ఉభయదారులు బియ్యపు మధుసూధనరెడ్డి దంపతులు పాల్గొన్నారు. సాయంత్రం వరకు గిరిప్రదక్షిణం సాగి రాత్రి శ్రీకాళహస్తి చేరుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం గిరి ప్రదక్షిణం జరిగింది.ఈ సందర్భంగా అంజూరు వారి మండపం వద్ద ప్రతి ఏడాది మాతయ్య భక్తులకు బోయిలకు భోజనాలు చేశారు.

# మూడు పార్టీల నేతలు సమన్వయంతో పనిచేయాలి

## టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

### - కష్టపడేవారికి గుర్తింపు, సూపర్‌సిక్స్‌పథకాలకు విస్తృత ప్రచారం చేయాలి !!

**కుప్పం, మార్చి 12 ప్రభాతవార్త** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా, జనసేన, బిజెపి పార్టీలు కూటమిగా పోటీ చేస్తాయని ఎన్నికల కోసం మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఎన్నికల్లో విజయానికి పని చేయాలని తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు సూచించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు సుమారు 36వేలమందితో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. తెదేపా,జనసేన, బిజెపి ప్రభుత్వం అధికారంలో రాగానే అమలు చేసే సూపర్ సిక్స్‌పథకాల గురించి మరింత విస్తృత ప్రచారం చేయాలని చంద్రబాబు పార్టీ శ్రేణులను ఆదేశించారు. ప్రజల్లో ఈ పథకాలపై ఎలాంటి స్పందన వస్తోందని అడిగి తెలుసుకున్నారు.

**శ్రీ అంకాలమ్మ దేవాలయం**
గోనుమూకులపల్లి (గ్రా), వి.యన్.పల్లి (మం), కడప జిల్లా.
e-Procurement Tender
NIT NO. P/COE/312/2024-8 Dt: 26.02.2024
దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : ధర్మకర్త

# రైల్వే అభివృద్ధే కేంద్ర సర్కార్ లక్ష్యం

## - రూ.85 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు శంకు స్థాపనలు.. ప్రారంభోత్సవాలు..


గుంతకల్లులో జరిగిన వందేభారత్ రైళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం

**గుంతకల్లు రైల్వే, మార్చి 12 ప్రభాతవార్త** భారతీయ రైల్వేల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని వక్తలు పేర్కొన్నారు. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ పశ్చిమ రైల్వేలోని అహ్మదాబాద్ కేంద్రం నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వర్చువల్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పనులను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపనలు చేయడంతోపాటు వివిధ ప్రాంతాలలో తాజాగా ప్రవేశ పెట్టిన పది వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ గంగాభవాని, అదనపు డిఆర్ఎం సుధాకర్, రైల్వే ఉన్నతాధికారులు వంగాచార్యులు, వీరయ్య, వైపి సింగ్, క్యాప్టల్ అరోరా, రామస్వామి, ప్రిన్సిపాల్ మధుసూధన్‌రావు, బి.ఎస్.మిత్రా, మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు వనగొంది విజయలక్ష్మి, బిజెపి నేతలు విశ్వనాథ్, బండారు క్రిష్ణమూర్తి, పసుపుల హరినాథ్, వనగొంది కిరణ్, గుర్రం సూర్య నారాయణ, మంజుల వేంకటేష్, రంగన్న, కేశన్న ప్రభుతులు మాట్లాడుతూ.. 2004-14 దశాబ్ద కాలంలో రైల్వే అభివృద్ధిని, 2014-24 దశాబ్దాలకాలంలో రైల్వే శాఖ సాధించిన అభివృద్ధిని, పురోగతిని విశ్లేషించాల్సిన పరిశీలించవలసిన అవసరం ఉందన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను దేశ వ్యాప్తంగా ప్రవేశ పెడుతున్నా మన్నారు.

వార్త


రేపటి భయాలను గురించి విచారిస్తూ కూచుంటే ఈనాటి ఆనందాలు చేజారిపోతాయి.

-డబ్ల్యు.ఎమర్సన్

# కాందిశీకులకు మేలు!

మేం ఏం చెపుతామో అదే చేస్తాం. నాలుగేళ్లలో మేం ఇచ్చిన హామీల్లో మూడు అమలుచేసాం అన్నట్లుగాఉంది ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వ ధోరణులు. ప్రతిష్టాత్మకంగా అయోధ్యలో రామమందిర నిర్మాణం ఒకటి అయితే జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే 370వ అధికరణం రద్దు రెండోది. ఇక మూడోది పౌరసత్వ సవరణ చట్టం అమలుకు తెస్తామని ప్రకటించిన ఎన్డీయే పాలకులు ఎన్నికలకుముందు హఠాత్తుగా అమలుకు తెచ్చారు. ఈవారంలోనే ఇందుకు సంబంధించిన గజిట్‌ను కూడా విడుదలచేసారు. 2014కు ముందు నివసించిన పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌ల నుంచి వలసవచ్చిన ముస్లిమేతర ప్రజలకోసం ఈ సవరణ చట్టాన్ని ఎన్నికలముందు అమలుకు తీసుకురావడం వెనుక రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయని ప్రత్యేకించి చెప్పాల్సినపనిలేదు. అబ్ కీబార్ చార్‌సౌపార్ అన్న నినాదంతో ముందుకు పోతున్న ఎన్డీయే కూటమికి ఈ చట్టం అంతో ఇంతో మేలు చేస్తుందని నిస్సందేహంగా చెప్పాలి. పార్లమెంటులో ఆమోదం పొంది నాలుగేళ్లుగా మూలన పడి ఉన్న ఈ చట్టాన్ని హడావిడిగా ఇప్పుడు అమలుకు తెచ్చింది. ఈప్రకారం ఈమూడు దేశాలనుంచి వలసవచ్చి భారత్‌లో స్థిరపడిన కాందిశీకులకు భారత పౌరసత్వం లభిస్తుంది. అదికూడా ఆన్‌లైన్‌ప్రక్రియ సత్వరమే జారీ చేసేవిధంగా ఏర్పాట్లు పూర్తిచేసింది. దీనివల్ల అధికారంలోని బిజెపి కూటమికి మరింతగా లాభంచేకూరుతుందని విశ్వసిస్తోంది. అక్రమ వలసలు కట్టడిచేయడంతోపాటు సుదీర్ఘకాలంగా ఇక్కడే స్థిరనివాసం ఏర్పాటుచేసుకుని జీవిస్తున్న ముస్లిమేతరులు అంటే హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, క్రైస్తవులకు నివాస అర్హతను కల్పిస్తోంది. వారు ఇకపై భారత పౌరసత్వం లభించడం వల్ల దేశంలో ఎక్కడికైనా రాకపోకలు సాగించుకోవచ్చు. ఆస్తులు కొనుగోలు చేసుకోవచ్చు. భారత్‌లో తప్ప మరెక్కడా ఆశ్రయం లభించనివారికి ఈచట్టం రక్షణ కల్పిస్తున్నట్లు కేంద్రం చెపుతూ వస్తోంది. వాస్తవానికి ఈ పౌరసత్వ సవరణ చట్టం 2019లోనే అమలుకు తీసుకురావాలని భావించారు. పెద్దఎత్తున నిరసనలు పెల్లుబికాయి. బిజెపియేతర రాష్ట్రాల్లోని అధికార పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో అయితే పౌరసత్వ సవరణ బిల్లు, జనాభా రిజిస్టరు, జాతీయ పౌరపట్టికలను కూడా నిలిపివేసాయి. భారీఎత్తున నిరసనలు పెల్లుబికి రావడం, పైగా కరోనా మహమ్మారి దేశాన్ని అతలాకుతలం చేసినతరుణం కావడంతో అప్పట్లో ఈ బిల్లును అమలుకు తీసుకురాలేదు. నాలుగేళ్లుగా పెండింగ్‌లోనే ఉంది. ఎన్నికల ముందు ఒక్కసారిగా భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం అమలులోకి తీసుకురావడం వెనుక ఓటుబ్యాంకు పెంచుకోడానికేనని విపక్షాలు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్నా, మేం ఒకటి చెప్పామంటే అదిచేసి చూపిస్తాం అన్నట్లుగా బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే సర్కారు అమలుకు తెచ్చింది. ఈదేశాల్లోని పౌరులు తమ దేశరాయబార కార్యాలయం నుంచి ఏదేని ధృవపత్రం. ఆదేశంలో జీవించిన పౌరులుగా ఏ ఒక్కపత్రం ఉన్నా సరిపోతుంది. దశాబ్దాలుగా భారత్‌లో స్థిరనివాసం ఏర్పరుచుకున్నట్లుగా ధృవీకరణ పత్రం ఉన్నా వారికి భారతీయ పౌరసత్వం లభిస్తుంది. కొత్తచట్టాన్ని ఒకసారి పరిశీలిస్తే పైనపేర్కొన్న మతాలవారు చట్టవ్యతిరేక వలస దారులుగా గుర్తించరు. అంతేకాకుండా భారతపౌరులుగా గుర్తించేందుకు వీలుగా వారిని 1946 విదేశీయుల చట్టం, 1920నాటి పాస్‌పోర్టు చట్టాలనుంచి మినహాయించారు. కొత్తగా తెచ్చిన సవరణ చట్టంప్రకారం చూస్తే వారికి దేశంలోని పౌరసత్వం ఇచ్చేందుకు 30జిల్లాల కలెక్టర్లు, తొమ్మిదిరాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులకు అధికారాలు ఉన్నాయి. అస్సాం, పశ్చిమబెంగాల్‌లలో పరిస్థితుల దృష్ట్యా అక్కడ అధికారాలు ఇవ్వలేదు. కాగా ఈదరఖాస్తులపై నిర్ణయాధికారం మాత్రం జనాభా గణనవిభాగం డైరెక్టర్‌కే ఉంటాయి. వలసదారులకోసం తెచ్చిన ప్రత్యేక చట్టంగా చెపుతున్న ఈ చట్టంలో ఇప్పటివరకూ 11 ఏళ్లపాటు స్థిరనివాసం ఉండాలి. ఇప్పుడు ఈమూడు దేశాలకు ఈ నిబంధనను కూడా సడలించి ఐదేళ్లకు కుదించారు. ఒకసారి పౌరసత్వం మంజూరైన తర్వాత అక్రమవలస దారులుగా వారిపై నమోదైన కేసులన్నింటినీ రద్దు చేస్తారు. రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూలులో చేర్చిన అస్సాం మేఘాలయ, మిజోరమ్, త్రిపుర రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాలు, బెంగాల్ ఈశాన్య సరిహద్దు నియంత్రణ 1973 చట్టం కింద నోటిఫైచేసిన ఇన్నర్‌లైన్‌కు ఈ సిఎఎను వర్తింప చేయబోమని ముందే ప్రకటించినా ఈప్రాంతాల్లో నిరసనలు మాత్రం తగ్గడంలేదు. ప్రత్యేకించి ముస్లిమేతర శరణార్థులు ఈ చట్టం అమలుపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్పటికీ ముస్లిం వర్గాల్లో మాత్రం తీవ్ర నిరసన వ్యతిరేకత వెల్లడవుతుందన్నది నిర్వివాదాంశం. ఎంతభారీ బందోబస్తు ఏర్పాటు చేసినా ఈశాన్యంలోని రాష్ట్రాల్లో సిఎఎ ప్రతుల్ని కాల్చివేసిన సంఘటనలు ఉన్నాయి. హర్తాళ్ పాటించేందుకు బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా విపక్షాలు సిద్ధం అవుతున్నాయి. కేవలం ముస్లిమేతర వర్గాలకోసం మాత్రమే తెచ్చిన ఈచట్టంపై కొన్ని వర్గాలు ఇప్పటికీ ఆగ్రహంతోనే ఉన్నాయి. ఈ మూడు దేశాల నుంచి స్వాతంత్రోద్యమ కాలం నుంచే వలసవచ్చిన ముస్లిం జనాభా పరిస్థితి ఏమిటన్నది వారు ప్రశ్నిస్తున్నారు. మూడుదేశాల్లోని ముస్లిం కాందిశీకులకు కూడా ఈ చట్టాన్ని వర్తింపచేస్తే ఎన్డీయేకు వచ్చిన నష్టమేమిటన్న ప్రశ్నలకు ఇప్పుడు కేంద్రమే జవాబుదారీ అవుతుంది.

సంపదకి అహంకారం తోడైతే అన్ని దుర్గుణాలూ వరుసగా, ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనమే.



గోల్డ్‌స్మిత్

సోమరిలా, బలహీనంగా నూరేళ్లు బతకడం కన్నా దృఢసంకల్పంతో కొద్ది కాలమైనా జీవించడం ఉత్తమం.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



## నమ్మకంపై దెబ్బ

**ఎన్నికల** ముంగిట్లో ఎన్నికల కమిషనర్ అరుణ్‌గోయల్ తన పదవికి రాజీనామా చేయడంఆశ్చర్యకం. ఇంకా మూడేళ్ల పదవీకాలం ఉండగా మున్ముందు ప్రధాన ఎన్నికల అధికారిగా అయ్యే అవకాశం ఉండగా హఠాత్తుగా ఆయన వ్యక్తిగతకారణాలు చెప్పిరాజీనామా చేయడం అనుమానాస్పదం. ఇంకోవారంలో సాధారణ ఎన్నికలప్రక్రియ ప్రకటించబడుతున్న వేళ ముగ్గురు సభ్యుల కమిషన్‌లో ఒక్కరే మిగలడంఅసాధారణం. ఎన్నికల సన్నాహాలు ఊపందుకున్నాయి. ఇప్పుడు కొత్తగా ఇద్దరు సభ్యులుఎంపిక కావాలి. ఇద్దర్నీ ప్రభుత్వమే ఎన్నుకున్నట్ట వు తుంది. ఎందుకంటే ఆ ప్రక్రియలో న్యాయమూర్తి పాత్రను తొలగించి ప్రధాని, మరో కేంద్ర మంత్రి, ప్రతి పక్ష నాయకుడు ఉండేలా పార్లమెంటు చట్టం చేసింది. ముగ్గురు సెలక్టర్లలో ఇద్దరు అధికార పార్టీ వారే కనుక వారి మాట నెగ్గుతుంది.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరంజిల్లా

## పివి కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలి

**కేంద్ర ప్రభుత్వం** ఒక మహామేధావి, దేశ ఆర్థిక సంస్కరణల ఆద్యుడు మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న పురస్కారంఇచ్చి అపూర్వంగా గౌరవించడం అత్యంత సంతోషదాయకం. ఇదేవిధంగా మన రాష్ట్రప్రభుత్వం ఆ తత్వవేత్త కాంస్య విగ్రహాలను డాక్టర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఆవరణలో శాసనసభ భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసి గౌరవించాలి. బహుభాషావేత్త పివిని గౌరవించడం అంటే తెలంగాణముద్దుబిడ్డను మనమే గౌరవించుకోవడమే. ఈ విగ్రహాలు ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్ తరానికి ఎల్లవేళలా గుర్తుగా ఉంటుంది. పి.వి కాంస్య విగ్రహాలను ట్యాంక్‌బండ్‌తోపాటు అన్నిజిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కూడా ఏర్పాటు చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయిన పల్లి

## అభివృద్ధి అంటే ఓటుబ్యాంకు కాదు

**అభివృద్ధి** అంటే ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మనుషులను కుల, మత, ప్రాంతాలవారీగా విభజించడం కాదు. లేనివాళ్లకు ఇవ్వడం, ఉన్నవాళ్ల దగ్గర పన్నులు వసూలు చేయడం. కులాలుగా విభజించి, వారి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రజలను విభజించి పరిపాలించడం బ్రిటిషువారి నైజం. ముందుగా విద్య, వైద్య, గృహ, సదుపాయాలు కల్పించడం ముఖ్యం.

-వి.వివేక్, విశాఖపట్నం

## వడ్డీల తగ్గింపుతో ద్రవ్యోల్బణం తగ్గదు

**కేంద్రప్రభుత్వం** ద్రవ్యోల్బణం పెరిగినప్పుడల్లా ధరల నియంత్రణ చర్యలు చేపట్టకుండా ఉరుము ఉరిమి మంగళం మీద పడినట్టు తరచుగా బ్యాంకు, పోస్టాఫీసుల్లో సామాన్యులు దాచుకున్న డిపాజిట్లపై ఇచ్చేవడ్డీలను తగ్గిస్తుంది. ఫలితంగా పెరిగిపోతున్న ధరలు, జీవన వ్యయంతో సతమతం అవుతున్న వీరికి మూలిగే నక్కమీద తాడిపండు పడినట్లుడిపాజిట్లపై తగ్గుతున్న ఆదాయం వల్ల మరొక నష్టం. అసలు ఈ ప్రభుత్వ సంస్థల్లో డబ్బుదాచుకునే వారిలో అత్యధిక శాతం ఎటువంటి ఆదాయం లేని, వ్యాపార వ్యవహారాలు తెలియని, స్థిరమైన ఆదాయం లేని సామాన్యులు, ప్రభుత్వ సంస్థల్లో రిటైరైన వారు, స్వచ్ఛంద పదవీ విరమణలు చేసిన పెన్షన్ సౌకర్యం లేని లక్షలాది మంది సీనియర్ సిటిజన్స్ ఉన్నారు. కనుక అటువంటివి నియంత్రించి, పొదు పుచేసుకునే వారిడిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచాలి.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

## ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టాలి

**వాతావరణంలో** జరుగుతున్న విపరీతమైన మార్పుల కారణంగా కొన్నిదేశాల్లో తుఫానులు, కొన్నిదేశాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. భూమండల ఉష్ణతాపం ప్రమాదకర స్థాయిని దాటిపోయి కొద్ది సంవత్సరాల తర్వాత భూగర్భజలాలు ప్రమాదకర స్థాయికి పడిపోతాయని అంచనా వేస్తున్నారు. ముందస్తు ప్రణాళికలు కరవైదప్పిక అయినప్పుడు బావితవ్వుకునే సంస్కృతి పెరిగి వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోలేక భూగర్భజలాల కోసం వంద అడుగులపైన బోర్లు తవ్వినా గుక్కెడు నీటి లభ్యత లేక, సాగునీటికి అవకాశమేలేక చాలాచోట్ల రైతులు క్రాప్ హాలిడేలు ప్రకటిస్తున్నారు, సామాన్యులు కిలోమీటర్ల కొద్దీ దూరంవెళ్లి తెచ్చుకుంటున్నారు. నీటిపొదుపు గురించి ప్రజలందరికి స్పష్టమైన అవగాహన కల్పించాలి. నీటి వృధాను అరికట్టాలి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## ఎవరికి ఏదీ శాశ్వతం కాదు

**కొన్ని ప్రభుత్వాలు** తమపాలనాకాలంలో ఎడతెగని అప్పులు చేసి, ఎడాపెడా అక్రమార్జనలను చేసి, ఎన్నికల్లో పంచేసి మళ్లీ తామే రాజ్యాలు ఏలాలనే వ్యర్థ ప్రయత్నాలు చేస్తూ ప్రజలను గుడ్డి, చెవిటి వారిలా అంచనాలు వేస్తుంటారు. నేటి ఏలికల కన్నా ప్రజలు తెలివిగా ఆలోచిస్తున్నారు. ఎవరికి ఏదీ శాశ్వతం కాదని చాలా మంది తెలియదు. కనుక ప్రభుత్వాలు మనుగడ సాగించాలంటే ప్రజా సమస్యలను ముందుగా పరిష్కరించాలి.

-ఆర్.కె. మూర్తి, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'నిధుల అవినీతి'కి కళ్లెం వేయలేమా?

**కార్పొరేట్ చందాలపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతించదగిన పరిణామమే అయితే అసలు సమస్య ఎన్నికల వ్యయం, దాని వెనుక ఉండేటటు వంటి అవినీతి, వ్యక్తిగత చందాల ద్వారా అవినీతి జరగదనే గ్యారంటీ ఏమీ ఉండదనేది వాస్తవం. ఎన్నికల వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి, రాజకీయ పార్టీలు కార్య కర్తల చందాల మీద మాత్రమే ఆధారపడే రోజులు ఎప్పుడో పోయాయి. అదే విధంగా ఓటర్లందరూ విద్యావంతులై, అవినీతి గురించి చైతన్యం కలిగిన వారైతే పరిస్థితి వేరేగా ఉంటుంది.అటు అవినీతికి కళెం పడుతుంది. ఇటు ఎన్నికల వ్యయం తగ్గిపోతుంది. కానీ ప్రస్తుత నేపథ్యంలో అవినీతికి దారి తీసే లొసుగులను చక్కదిద్దడం తక్షణావసరం.**



డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

సమయం దాటినా ఈరోజువరకు ఎస్‌బిఐపై ఎలక్టోరల్ బాండ్ల వివరాలు అందించనందుకు 'ధిక్కార చర్యలు' తీసుకోవాలని కోరుతూ ఎన్జీవోస్ అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ అండ్ కామన్ కాజ్ ప్రత్యేక పటిషన్‌ను దాఖలు చేసింది. దాఖలైన ఈ ప్రత్యేక పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఎలక్టోరల్ బాండ్ వివరాలను వెల్లడించడానికి మార్చి 4న ఎస్బిఐ వివిధ వనరుల నుండి డేటాను తిరిగి పొందడం, క్రాస్ రిఫరెన్స్ చేయడంలో సమయం తీసుకునే ప్రక్రియను ఉటంకిస్తూ ఎన్‌క్యాష్ చేసిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించడానికి జూన్ 30 వరకు పొడిగింపు కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే ఎలక్టోరల్ బాండ్‌ల విషయమై గత 26 రోజుల్లో మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?అని నిలదీసింది. మార్చి 12న పనివేళలు ముగిసేలోగా ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాల్సిందేనని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే మార్చి 15సాయంత్రం 5 గంటలలోపు సమాచారాన్ని తన అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచాలని కూడా సుప్రీంకోర్టు ఎలక్షన్ కమిషన్(ఈసి)ని కోరింది.ఎస్‌బిఐ సీల్డ్ కవర్‌ను తెరిచి, వివరాలను క్రోడీకరించి ఎన్నికల కమిషన్‌కు సమాచారం అందించాలి' అని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, బిఆర్ గవాయ్, జెబి పార్దీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. లేకపోతే కోర్టు ధిక్కారంగా పరిగణించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్బిఐని హెచ్చరించింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అత్యుత్సాహంతో అమలు చేసిన ఎన్నికల బాండ్ల పథకంపై సుప్రీం కోర్టు కొరడా ఝుళిపించింది. ఆ పథకం రాజ్యాంగ విరుద్ధమని 15 ఫిబ్రవరి 2024న చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించింది. ఈ పథకం సమాచార హక్కును ఉల్లంఘిస్తున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఐదుగురు సభ్యులుగల రాజ్యాంగ ధర్మాసనం ఏకాభిప్రాయ తీర్పులో స్పష్టం చేసింది.. ఈ కేసులో ప్రధానంగా రెండు అంశాలు ఉన్నాయి. కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా 'స్వచ్ఛందంగా' చెల్లించే చందాల సమాచారం గోప్యంగా ఉంచటం చెందుతుందా? తదనుగుణంగా ప్రజాప్రాతినిధ్య చట్టానికి, ఆదాయపు పన్ను చట్టానికి, కంపెనీల చట్టానికి చేసిన సవరణలు చెల్లుబాటు అవుతాయా? అనేది మొదటిది. ఇక రెండోది కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు 'అపరిమితమైన' చందాలు సమర్పించుకోవడానికి సంబంధించి కంపెనీల చట్టానికి చేసిన మరోసవరణ రాజ్యాంగ బద్ధత గురించి, రెండు అంశాల్లోనూ పథకానికి ప్రతికూలంగానే ఈ కోర్టు తీర్పు వెలువడింది. పౌరులు తమ 'ఓటుహక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలి అంటే రాజకీయ పార్టీలకు అందుతున్న నిధుల సమాచారం తెలుసుకోవడమనేది తప్పనిసరి అని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. కానీ ఈ పథకంలో పారదర్శకత లోపించడాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. రాజ్యాంగాల్లోని 19(1)(ఏ) అధికరణాన్ని ఇది స్పష్టంగా ఉల్లంఘిస్తున్నది అని ఆయన తేల్చి చెప్పారు. పార్లమెంటు



ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈతీర్పు బిజెపికి పెద్ద చెంపదెబ్బేనని చెప్పాలి. అంతేకాక ఎస్బిఐ ఈ బాండ్ల జారిని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. పైగా తీర్పు వెలువడే వరకు నగదుగా మార్చుకోని బాండ్లను పార్టీలు వెనక్కి తిరిగి ఇచ్చివేయాలని కూడా స్పష్టం చేసింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన 2019 ఏప్రిల్ 12 నుంచి మొత్తం అన్నిబాండ్ల వివరాలు సమర్పించాలని ఎస్బిఐని ఆదేశించింది. అదేవిధంగా, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు పొందిన రాజకీయ పార్టీల వివరాలను తెలపాలని పేర్కొంది. ఈ రెండు మార్చి 6వ తేదీలోగా జరగాలని గడువును కూడా విధించింది. నిర్ణీత పరిస్థితుల్లో కంపెనీలు రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చవచ్చునని కంపెనీల చట్టం (2013)లో 182వ నిబంధన అనుమతిస్తున్నది. అయితే 2017లో 'ఫైనాన్స్ చట్టానికి' సవరణలు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం అనేక మినహాయింపులను అమలులోకి తెచ్చింది. వీటి ఆధారంగా 2018 నుంచి ఎలక్టోరల్ బాండ్ల పథకం అమలులోకి వచ్చింది. 2018 నుంచి 2022 మార్చి వరకు జారీ అయిన మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 57శాతం అంటే రూ.5,271 కోట్లు బిజెపికి వెళ్లాయి. ప్రతిపక్ష కాంగ్రెస్‌కు 951 కోట్లు మాత్రమే దక్కాయి. అంటే పథకంలో ఉన్న మొగ్గును సూచిస్తుంది. రాజకీయ చందాలకు చట్టబద్ధమైన నిధులను నియంత్రిత బ్యాంకింగ్ మార్గాల ద్వారా సేకరించడాన్ని ప్రోత్సహిస్తున్నామని, చందాలు ఇచ్చుకునే వారు రాజకీయ వేధింపులకు గురికాకుండా ఉండేందుకు పేర్లను గోప్యంగా ఉంచడం అవసరమని ప్రభుత్వం చేసిన వాదనను ధర్మాసనం గతంలోనే తోసిపుచ్చింది. కంపెనీలు చందాలు ఇస్తున్నాయి అంటే బదులుగా ఏదైనా లబ్ధి పొందాలని ఆలోచన దాని వెనుక దాగి ఉండే అవకాశాలుంటాయని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. అంటే ఇచ్చిపుచ్చుకునే ధోరణి (క్విడ్ ప్రోకో) ఇక్కడ పనిచేస్తుందని స్పష్టం చేశారు. స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రక్రియకు ఈ ఇచ్చుకోవడం అనేది గొడ్డలిపెట్టు వంటిదని హెచ్చరించారు. బాండ్లు పారదర్శకతకు మసిపూస్తాయని గతంలో నవంబరులోనే ఈకేసు విచారణ సందర్భంగా ఆయన చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని చెప్పవచ్చు. పాలక పక్షంప్రాపకం కోసం పాకులాడని కార్పొరేట్ సంస్థ ఉంటుందా? అని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ వంటి ఆర్థికవేత్తలు సందేహాలు వ్యక్తంచేయడం ఈ సందర్భంగా మనం గుర్తుంచుకోవాలి. కార్పొరేట్ చందాలపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతించదగిన పరిణామమే అయితే అసలు సమస్య ఎన్నికల వ్యయం, దాని వెనుక ఉండేటటు వంటి అవినీతి, వ్యక్తిగత చందాల ద్వారా అవినీతి జరగదనే గ్యారంటీ ఏమీ ఉండదనేది వాస్తవం. ఎన్నికల వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి, రాజకీయ పార్టీలు కార్య కర్తల చందాల మీద మాత్రమే ఆధారపడే రోజులు ఎప్పుడో పోయాయి. అదే విధంగా ఓటర్లందరూ విద్యావంతులై, అవినీతి గురించి చైతన్యం కలిగిన వారైతే పరిస్థితి వేరేగా ఉంటుంది. అటు అవినీతికి కళెం పడుతుంది. ఇటు ఎన్నికల వ్యయం తగ్గిపోతుంది. కానీ ప్రస్తుత నేపథ్యంలో అవినీతికి దారి తీసే లొసుగులను చక్కదిద్దడం తక్షణావసరం. అదే సమయంలో ఎన్నికల వ్యయాన్ని అవినీతిని తగ్గించేందుకు సాంకేతికతను వినియోగించడం తప్పనిసరి. ఆధార్‌కార్డుతో ఓటును అనుసంధానించడం వంటి సాంకేతిక చర్యలద్వారా దీనికి పరిష్కారం లభిస్తుందేమోచూడాలి. తగ్గించిన వ్యయాన్ని కూడా పార్టీలు చట్టబద్ధమైన మార్గంలో పొందేందుకు న్యాయమైన విధానాలను ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ●

# మౌలిక సదుపాయాలు పెంచుతున్న ఎల్ఐసి

జి.కిషోర్ కుమార్

మై ఎల్ఐసి మై ప్రైడ్' అనే నినాదంతో మెగా బిజినెస్ డే పేరుతో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో మార్చి 13వ తేదీన దేశవ్యాప్తంగా లక్షలాది నూతన పాలసీలను ఒకే రోజు సమీకరించాలని 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంకల్పించింది. 75 సంవత్సరాల భారత గణతంత్ర సంబరాల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎల్ఐసిలో ఉన్న 8 జోనల్ కార్యాలయాల పరిధిలో ప్రతి జోన్‌లో 75వేల నూతన పాలసీలను మార్చి 13వ తేదీన చేయించాలనే కార్యాచరణ చేపట్టడం జరిగింది. భారతదేశంలో ఇన్సూరెన్స్ వ్యాపారాన్ని సరళీకరించకపోతే భారతదేశంపై సూపర్ 301 ఆంక్షలు విధిస్తామని యూఎస్ వాణిజ్య ప్రతినిధి కార్లహిల్స్ మూడు దశాబ్దాల క్రితం చేసిన ప్రకటనల నుండి నేటి వరకుప్రభుత్వ బీమారంగాన్ని పరిరక్షించేందుకు, అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి, ఆంక్షల నుంచి కాపాడుకునేందుకు సమరశీల పోరాట సంఘంగా 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు ఉన్న పరిణతితో కూడిన రాజకీయ అవగాహన, సైద్ధాంతిక నిబద్ధత, ముందుచూపు సంస్థలో సాధించిన అనేక విజయాలకు పునాది. ముఖ్యంగా కేంద్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ బీమా రంగంపై దాడి అధికమైనది. 2014 వరకు 26 శాతానికే పరిమితమైన విదేశీ పెట్టుబడిని 2015 నాటికి 49 శాతానికి పెంచారు. 2021లో బిజెపి ప్రభుత్వం దానిని 74 శాతానికి పెంచింది. గత దశాబ్దకాలంగా జాతీయ బీమారంగాన్ని బలహీనపరిచేందుకు ప్రైవేట్ బీమారంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పూనుకుంది. ప్రతికూల ఆర్థిక పరిస్థితులలో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలతో పోటీని ఎదుర్కొని ఇప్పటికీ జీవిత బీమా మార్కెట్లో పాలసీలలో 71.76 శాతం, ప్రీమియం ఆదాయంలో 62.58 శాతం మార్కెట్ షేర్‌తో లీడర్‌గా కొనసాగుతున్న ప్రభుత్వరంగ ఇన్సూరెన్స్ సంస్థ ఎల్ఐసి. ప్రభుత్వం తీసుకుంటున్న అనేక నిర్ణయాలు ప్రైవేట్ బీమా కంపెనీలను ప్రోత్సహించేవిగా ఉంటున్నాయి. వీటి నుంచి జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని పరిరక్షించుకో





వడానికి ప్రభుత్వ బీమా రంగ ప్రాధాన్యతను, ఎల్ఐసి పాలసీలకున్న ప్రభుత్వ గ్యారంటీను, ప్రజల పొదుపును ఎల్ఐసి కల్పిస్తున్న రక్షణ వంటి అంశాలు మరింత విస్తృతంగా ప్రజలకు వివరించాలి. దేశంలో బ్యాంక్ డిపాజిట్ల తర్వాత ప్రజలు పొదుపు చేసేది అత్యధిక శాతం లైఫ్ ఇన్సూరెన్స్ రంగంలోనే. ఇది దేశీయ మొత్తం పొదుపులో 52లక్షల కోట్లుగా అంటే సుమారు 17.2శాతంగా ఉంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా ప్రభుత్వరంగ ఎల్ఐసి 5.64 లక్షల కోట్లతో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. 2023 సంవత్సరానికి 'ఫార్చ్యూన్ గ్లోబల్-500'జాబితాలో 107వస్థానాన్ని 2024 సంవత్సరంలో అంతర్జాతీయంగా బలమైన బ్రాండ్‌ల జాబితాలో 23వస్థానాన్ని భారతదేశ ఫార్చ్యూన్-500 కంపెనీలలో 3వస్థానాన్ని కైవసం చేసుకుంది. ప్రపంచంలోనే 4వ అతిపెద్ద లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థగా ఎల్ఐసి ఆవిష్కృతమైంది. 31 మార్చి 2023 నాటికి దేశ ఆర్థికరంగాభివృద్ధికి ప్రజల శ్రేయస్సుకోసం 43,97,204.59 కోట్ల రూపాయల నిధులను పెట్టుబడులుగా ఉంచింది. ఎల్ఐసి మొత్తం పెట్టుబడులలో 17,49,886 కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలుగాను, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల, ప్రభుత్వ ఇతర గ్యారెంటీ 10,68,013 కోట్లు, హౌసింగ్ ప్రాజెక్టుల్లో 73,583 కోట్లు, విద్యుత్ రంగంలో 1,14,329 కోట్లు, నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధికి 696 కోట్లు, రహదారులు, పోర్టులు, బ్రిడ్జిలు, రైల్వేల అభివృద్ధికి 82,136 కోట్లు, టెలికం, ఇతర రంగాల అభివృద్ధికి 48,672 కోట్లు మొత్తంగా 31.03.2023 నాటికి 31,37,315 కోట్లు దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించడం అభినందనీయం. అన్ని వర్గాల ప్రజానీకానికి అందుబాటులో ఉండేలా 38రకాల ఆకర్షణీయమైన పథకాలను కలిగి ఉన్న ఎల్ఐసి, ఇటీవల కాలంలో ప్రజల ఆకాంక్షల మేరకు మరిన్ని నూతన పథకాల రూపకల్పనతో ముందుకు సాగుతోంది. వివిధ రకాల పథకాల కలయిక, పాలసీదారులకు నచ్చేవిధంగా నూతన పథకాలను ప్రవేశపెట్టడం, మెరుగైన సేవలందించడానికి డిజిటల్ టెక్నాలజీ వినియోగం, 13 లక్షల74వేల మంది సుశిక్షితులైన ఏజెంట్ మిత్రుల ద్వారా ఎల్ఐసి పథకాల పంపిణీపెట్టుబడులపై నాణ్యతతో కూడిన లాభాలు, నియంత్రణా వ్యవస్థల మార్పుకు తగినట్టుగా ఆర్గనైజేషన్ తీర్చిదిద్దే వ్యూహాలపై దృష్టి పెట్టడం కొనసాగుతోంది. దేశం మొత్తం పొదుపులో జీవిత బీమాను 3వ అతి పెద్ద పొదుపుసాధనంగా తీర్చిదిద్దిన ఘనత ఆరుదశాబ్దాలపైగా ప్రభుత్వరంగ ఎల్ఐసి చేసిన అవిరళ కృషిలో భాగమే. ●

# ఇంకా ఆధిపత్యధోరణి తగ్గని అమెరికా

కనుమ ఎల్లారెడ్డి

ఈ విశ్వంలోనే అమెరికా అత్యంత బలోపేతమైన దేశం అటు సాంకేతిక పరిజ్ఞానం లోను, ఇటు సైనిక సంపత్తిలోనూ తిరుగులేనిది. అంతరిక్షంలో ప్రయోగాలు ఏ దేశానికి సాధ్యం కాని కార్యాలను చేపట్టి విజయం సాధించటం అమెరికా సొత్తు. విశ్వమంతా ఏకమైనా అమెరికా కించిత్ కూడా తొణకదు. ఆ మాటకొస్తే ఏ దేశం కూడా దాని ముందు నిలవడానికి కూడా సాహసించదు. మాటలతో, విమర్శలతో అమెరికాపై దాడిచేస్తుంటాయే కాని ప్రత్యక్షంగా ఏమి చేయజాలవు. ఖండాలు ఏకమైన దుర్భేధ్యమైనా దాని కోట బీటలు వారదు. అమెరికా పౌరులకు కాని అమెరికాను సందర్శించడానికి వచ్చిన విదేశీ పౌరులకు కాని నష్టం వాటిల్లితే తగిన చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా అమెరికా పౌరులకు ఇతర దేశాల నుంచి పొరపాటున ఏమైనా జరిగితే మాత్రం దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. అందుకే పౌరులు భయభక్తులతో నడుచుకుంటారు. దేశాలను పైకి తేవాలన్నా అధఃపాతాళానికి తొక్కాలన్నా అది అమెరికాకే సాధ్యం. అందునిమిత్తం ఏదేశం కూడా అమెరికాతో పోరు సల్పడానికి సిద్ధంగా ఉండవు. ఒకవేళ ఏదైనా అమెరికాకు నష్టం వాటిల్లితే మాత్రం దాని పర్యవసానాలు తీవ్రాతితీవ్రం. ఉదాహరణకు జపాన్ ఉండబట్టలేక అమెరికాలోని పెరల్ హార్బర్‌పై దాడిచేసి చంకలు గుద్దుకుంటుంటే అమెరికా వేచి చూసింది. ఆదేశంలోని హీరోషిమ, నాగసాకి పై బాంబు దాడిచేసి, అమెరికా అంటే ఏమిటో రుచి చూపించింది. ఇప్పటికీ ఆ దాడిని చూసి, ఆ సంఘటన గుర్తుకు వచ్చి, ఆనాటి సన్నివేశాలను చూసి జపాన్ భీతిల్లి పోతోంది. అయితే జపాన్ పునర్నిర్మాణం కష్టం అనుకుంటున్న తరుణంలో, ఎవరికీ సాధ్యంకాని రీతిలో జపాన్ ప్రజలు కష్టపడి, తమ శక్తిసామర్థ్యాలను సాంకేతికతను అందిపుచ్చుకుని జపాన్‌ను ఒక అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దారు. అంటే అక్కడి ప్రజల నేర్పరితనం అటువం టిది. అమెరికా చేసిన గాయాలు ఇంకా మానిపోలేదు. అందుకే ఇప్పటికీ ఆమెరికాను పల్లెత్తు మాట జపాన్ అనదు అనలేదు కూడా. జపాన్ దారిలోనే ఎన్నోదేశాలు ఉన్నాయి. అమెరికాను ఏ దేశం కూడా కలలో కూడా దెబ్బ తీయలేదు. ఆసియా ఖండంలో చైనా, భారత్ పెద్ద దేశాలు అయినా అమెరికాతో సయోధ్యనే పెంచుకుంటున్నాయి. చైనా కొంచెం విర్రవీగి అది మాటల వరకే ఆ కోవలోకి ఉత్తర కొరియా కూడా వస్తుంది. చైనా, ఉత్తరకొరియా ఏకమైనా అమెరికా ముందు నిలవలేవు. ఆ సంగతివాటికి కూడా తెలుసు. అందుకే పాక్ ఈ రెండు దేశాల పంచన చేరుతుంది. అటు అమెరికాతో కూడా స్నేహం పెంచుకుంటుం ది. ఒకప్పుడు అమెరికాను ఎదుర్కోవాలి అంటే సోవియెట్ రష్యానే ధీటు అనే పేరు వినపడింది. అప్పట్లో ఆమెరికా, రష్యా కొన్ని ధీటైన కార్యకలాపాలు చేశాయి. ద్విధ్రువ ప్రపంచం అనేవిధంగా అమెరికాఉంటే, సామ్యవాద దేశంగా కమ్యూనిస్టు దేశంగా రష్యా రూపాంత రం చెందాయి. ఆ తరుణంలో అమెరికా పంచన కొన్ని దేశాలు, రష్యా పంచన కొన్ని దేశాలు చేరడం మొదలు పెట్టాయి. ఇక ఇండియా వంతువచ్చేసరికి అప్పటి నెహ్రూ అలీన విధానం ప్రకటించారు. దీనినే 'నామ్' అంటాం. తటస్థ విధానం అనుసరిస్తాం అన్నాడు. పాక్ విషయానికి వస్తే అది జిత్తుల మారి వైఖరి అనుసరించిందని చెప్పవచ్చు. అమె రికా, రష్యా వత్తిడి చేయడంతో అది గోడమీద పిల్లివాటం ప్రదర్శించింది. అది చూసి ఇండియా పాక్‌కు తెలుపు ఏదో నలుపు ఏదో తెలియని కబోది పాత్రను పోషించింది. అని వ్యంగ్యంగా అనడంతో పాక్ అమెరికా వైపు దూకేసింది. అప్పటినుంచి వాటి స్నేహంమొదలైయింది. ఈ తరుణంలో అంతర్జాతీయ రాజకీయాలు మారిపోయాయి. రష్యా, భారత్‌ల మధ్య అపురూప స్నేహం ఏర్పడటం, రష్యాకు బాసటగా భారత్, భారత్‌కు బాసటగా రష్యానిలిచాయి. ఇదే అదనుగా పాక్, అమెరికా బంధం బలపడింది. అనేక శిఖరాగ్ర సమావేశాలలో కాశ్మీర్‌మాదే అనే తప్పుడు మాటను తీసుకువచ్చి అదే పాట పాడుతోంది. ఇదంతా అమెరికా తన పక్షం ఉందనే మిషతో సాగింది. పాక్‌లో ఉగ్రవాదం పెట్రేగి పోవడంతో అదిభారత్‌పై నెట్టాలి అనిచూసి భంగపడింది. ఇదంతా అమెరికా గమనించింది. పాక్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా అయింది. అప్పుడప్పుడు చైనా, భారత్‌ను కవ్విస్తుండటంతో పాక్, చైనాకు దగ్గర అయింది. ఇప్పుడిప్పుడే ఉత్తర కొరియా, చైనా, రష్యా దగ్గరై అమెరికా ప్రభావం తగ్గించాలని చూశాయి. కాని అది సాధ్యపడలేదు. ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, బెల్జియం మొదలగు బలమైన దేశాలు అమెరికాకే మద్దతు. ఒక్క ఆసియాలో మాత్రం చైనా పాక్ దేశాలు ఒకటయితే భారత్, అమెరికా స్నేహం బలపడింది. అమెరికా, భారత్‌కు తోడు అవడంతో పాక్ మెల్లగా అమెరికా దగ్గర చేరింది. ఏనాడూ ఒకటికాని చైనా, ఉత్తరకొరియా, రష్యాలు కొన్నికొన్ని సందర్భాల్లో వాటి వైఖరి నచ్చక మిన్నకుండిపోయాయి. ఈదిశలో రష్యా, ఉక్రెయిన్ యుద్ధం సంభవించడం, ఉక్రెన్‌కు అమెరికా ఆయుధాలు సరఫరా, చేస్తుండటంతో, ఉక్రెయిన్ లొంగక ధీటుగా పోరాటం చేయడం ఆశ్చర్యం కలిగించింది. అమెరికా ఆయుధ సంపత్తి చూసి ఉక్రెన్ రెచ్చిపోతోంది. రష్యాకు అదే మింగుడు పడటంలేదు. అమెరికా ఆయుధాల ముందు రష్యా ఆయుధాలు డీలపడ్డాయి. ఉక్రెయిన్ తీవ్రంగా ప్రతిఘటిస్తూ ఉండటంతో పరోక్షంగా అమెరికాదే పై చేయి అనిపిస్తోంది. ఈ యుద్ధం అంతాచైనా, ఇటు ఉత్తర కొరియా గమనిస్తూ ఉన్నాయి. ఉక్రెన్‌కు అమెరికా క్షిపిణులు, ఆయుధాలు, డ్రోన్లు వచ్చిచేరడంతో యుద్ధం భీకరంగా సాగుతోంది. అందుకే చైనా, ఉత్తర కొరియాలు అమెరికాపై దాడిచేయకుండా కేవలం మాటల తూట ద్వారా దాడి చేస్తూ ఆనందిస్తున్నాయి. అమెరికా తలచుకుంటే ఉక్రెయిన్‌దే పైచేయి అవుతుంది కానీ రష్యాకింద కొన్ని దేశాలుచేరి అమెరికాపై దాడి చేయవచ్చు. కాని అమెరికాతో పెట్టుకుంటే కోలుకోలేని స్థితిలో ఉంటామని ఆయా దేశాలు గ్రహించి ఉండవచ్చు. అందునిమిత్తమే చైనా, ఉత్తర కొరియాలు కూడా మౌనంగా వుండిపోయాయి. అమెరికాతో పెట్టుకుంటే నాశనమే తప్పా ప్రయోజనం ఉండదు. ఎంతసేపు స్నేహ వైఖరితో సాగించాల్సిందే. ఒకవేళ ఆమెరికాను ఏకాకి చేయాలి అన్నా ఏ దేశముందుకురాదు. ఏదేశానికి లేని క్షిపిణులు, డ్రోన్లు, బాంబులు వీటికితోడు అత్యద్భుత టెక్నికల్ నేపథ్యం, మంచి నెట్‌వర్క్ అమెరికాకు సొంతం. అందరూ అంటారు అమెరికాతో పెట్టుకుంటే వినాశనమేనని. ఇటువంటి వ్యాఖ్యనే అమెరికా అధ్యక్షుడు బైడెన్ కూడా 'అమెరికాపౌరులకు ఎవరైనా, ఏదేశమైనష్టం కలిగిస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారు' ఈమాటలు సత్యం. ●

# హర్యానా సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్ రాజీనామా

### కొత్త సిఎంగా నాయిబ్‌సింగ్ సైనీ ముఖ్యమంత్రిగా రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం

### ఒబిసి తెగకు ప్రాధాన్యమిచ్చిన బిజెపి హైకమాండ్



**చండీఘర్, మార్చి 12:** హర్యానాలో బిజెపి రాజకీయాలు హటాత్తుగా మారిపోయాయి. ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతను గమనించిన బిజెపి హైకమాండ్ హటాత్తుగా ముఖ్యమంత్రిని మార్చేసింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మనోహర్‌లాల్ ఖట్టర్ రాజీనామా చేసారు. ఆయన మంత్రివర్గం కూడా రాజీనామాలను గవర్నర్‌కు అందచేసింది. రైతు ఆందోళనలు సర్దుబాటుచేయడంలో వైఫల్యంతో పాటు దుష్యంత్ చౌతాలతో పొడసూపిన అభిప్రాయ బేధాలు, ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుండటాన్ని బిజెపి హైకమాండ్‌తీవ్రంగా పరిగణించింది. ఈపరిణామాలు రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావంచూపిస్తాయని భావిస్తూ వెంటనే ముఖ్యమంత్రిని మార్చేసింది. హర్యానాలో ఎనిమిదిశాతం జనాభా ఉన్న సైని తెగను ఆకట్టుకునేందుకు బిజెపిలోనే ఉన్న ఒబిసి నేత, హర్యానా బిజెపి అధ్యక్షుడు నాయిబ్‌సింగ్ సైనీని ఎంపికచేసింది. ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఆయన మంత్రివర్గం తమతమ రాజీనామాలు సమర్పించిన తర్వాత ఈపరిణామాలు వేగంగా ముందుకు కదిలాయి. సైనీ సాయంత్రం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసారు. సైనీ ప్రస్తుతం కురుక్షేత్ర ఎంపిగా ఉన్నారు. రాష్ట్ర బిజెపి శాసనసభా పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ ఎమ్మెల్యేలు సుభాష్ సుధా, జెపి దలాల్‌లు నాయకుని ఎంపిక సమాచారం మీడియాకు వెల్లడించారు. మనోహర్‌లాల్ ఖట్టర్‌కు అత్యంత సన్నిహితుడిగా సైనీకి పేరుంది. ఈ ఏడాది అక్టోబరులోనే ఖట్టర్ పదవీకాలం పూర్తి కానుంది. అయినా కూడా బిజెపి హైకమాండ్ సీఎంనున బదలాయించాలని బలంగా విశ్వసించింది. గత ఏడాది అక్టోబరులోనే బిజెపి హైకమాండ్ ఒబిసి నాయకుడిగా ఉన్న సైనిని పార్టీ యూనిట్ చీఫ్‌గా నియమించింది. ఓంప్రకాష్ ధంకర్‌స్థానంలో సైనీ బిజెపి రాష్ట్రచీఫ్‌గా పని చేసారు. బిజెపి, జెజెపి కూటమిలో అభిప్రాయ బేధాలు పెరిగాయి. సీట్ల ఎంపికపరంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఈ అభిప్రాయబేధాలు మరింతపెరిగాయి. రాష్ట్రంలో బలీయంగా ఉన్న జాట్ మద్దతుతోనే బిజెపికి ఇప్పటివరకూ సానుకూలం అయింది. అయితే వీరి ఓట్లు ఇపుడు కాంగ్రెస్; జెజెపి, ఐఎన్‌ఎల్‌డిలమధ్య చీలిపోయాయి. అందువల్లనే సైనీ తెగకు చెందిన ఒబిసి నేతను ఎంపికచేసి ఆ చీలిక ప్రభావం రాకుండా జాగ్రత్తపడింది. హర్యానాలోని ఉత్తర జిల్లాలు అంబాలా, కురుక్షేత్ర, హిసార్ మరికొన్ని జిల్లాల్లో సైనీ తెగ ప్రభావం అధికంగా ఉంటుంది. ఖట్టర్‌కేబినెట్‌లోకూడా సైనీ 2014, 2019 మధ్యకాలంలో మంత్రిగాపనిచేసారు. 2019లో లోక్‌సభకు కురుక్షేత్రనుంచి ఎన్నికయ్యారు. బిజెపిలో సైనీ అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర బిజెపి కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శిగా చేసారు. బిజెపి జిల్లా యూత్‌వింగ్‌కు 2002లో ప్రధాన కార్యదర్శిగాపనిచేసారు. అంబాలా జిల్లాకు అధ్యక్షుడుగా ఎక్కువ కాలం కొనసాగారు. 2014లో నారాయణ్‌ఘర్ అసెంబ్లీ స్థానం నుంచి గెలిచారు. మొదటిసారి బిజెపి రాష్ట్రంలో పాలన పగ్గాలుచేపట్టిన ప్రభుత్వంలో సైని ఉన్నారు. ఇక 2019 లోక్‌సభ ఎన్నికల్లో సైనీ తన కాంగ్రెస్ ప్రత్యర్థి నిర్మల్‌సింగ్‌పై కురుక్షేత్ర స్థానంలో పోటీచేసి 3,84,591 ఓట్ల తేడాతో గెలిచారు.

అనంతరం రాష్ట్రగవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరడం, రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో సైనీ ముఖ్యమంత్రిగాప్రమాణం చేయడం జరిగిపోయాయి. బిజెపి నాయకులు కన్వర్‌పాల్, మూల్‌చంద్‌శర్మలు కూడా హర్యానా మంత్రులుగా ప్రమాణం చేసారు. మొత్తం నలుగురు బిజెపి ఎమ్మెల్యేలు ఒక స్వతంత్ర ఎమ్మెల్యే మంత్రులుగా ప్రమాణంచేసారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ మంత్రి అర్జున్ ముండా, బిజెపి జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్‌లు కూడా పాల్గొన్నారు.

# నేను అధికారంలోకి రాగానే.. ఆ 'బందీ'లను విడిపిస్తా: ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 12:** 2021లో కేపిటల్ హిల్‌పై జరిగిన దాడిలో భాగమై జైలుశిక్ష పడిన వారిని విడిపిస్తానని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. మరోసారి ఎన్నికైతే తాను తీసుకునే మొదటి చర్యల్లో అదీ ఒకటని వెల్లడించారు. ఈ సందర్భంగా జైలు శిక్ష అనుభవిస్తోన్న వారిని బందీలు అని అభివర్ణించారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 'సరిహద్దులను మూసివేయడం, అన్యాయంగా జైల్లో ఉంచిన జనవరి 6 బందీలను విడిపించడం మీ తదుపరి అధ్యక్షుడిగా నేను తీసుకునే తొలి నిర్ణయాలు' అని ప్రజలనుద్దేశించి పేర్కొన్నారు. 2021 జనవరి 6న ట్రంప్ తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించిన కొద్ది గంటలకే అమెరికా కేపిటల్ భవనంపై భీకర దాడి జరిగిన విషయం విదితమే. బైడెన్ విజయాన్ని ధ్రువీకరించేందుకు కాంగ్రెస్ సమావేశమైన వేళ, వేలాది మంది ట్రంప్ మద్దతుదారులు భవనంలోకి దూసుకెళ్లారు. ఈ ఘటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆ కేసులో ట్రంప్‌పై నేరాభియోగాలు నమోదయ్యాయి. కానీ ట్రంప్ వాటిని తోసిపుచ్చారు. ఉద్దేశపూర్వకంగానే డెమొక్రాట్లు తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా, ఆ రోజు దాడిలో పాల్గొన్నవారిని విడిపిస్తానని ట్రంప్ వెల్లడించడం ఇదే తొలిసారి కాదే. గతంలో కూడా ఈ తరహా వాగ్దానాలు చేశారు.

# హైతీలో సంక్షోభం.. ఆ దేశ ప్రధాని రాజీనామా!



**హైతీ, మార్చి 12:** హైతీలో గత కొన్ని వారాలుగా నెలకొన్న సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో సాయుధ గ్యాంగుల ఒత్తిడికి దేశాధినేత తలొంచారు. ప్రధాని పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు అరియల్ హెన్రీ ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన సలహాదారు జోసఫ్ జూనియర్ ధ్రువీకరించారు. సరికొత్త తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడే వరకు మాత్రం ఆయనే పదవిలో కొనసాగుతారని వివరించారు. సోమవారం గయానా అధినేత, కరేబియన్ కమ్యూనిటీ చైర్మన్ ఇర్ఫాన్ అలీ మాట్లాడుతూ హెన్రీ పదవిని వీడతారని వెల్లడించారు. కరేబియన్ దేశాల సమూహారమైన 'కారికామ్' భేటీ అయింది. హైతీలో ఎన్నికల కోసం అధికార మార్పిడికి కౌన్సిల్ ఏర్పాటు చేయడం, ఎన్నికల నిర్వహణపై చర్చించింది. అదే సమయంలో తాత్కాలిక ప్రధాని ఎవరన్న అంశంపై చర్చించారు. హైతీలోని సాయుధ ముఠాలతో పోరాడేందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా కార్యక్రమం సాయం తీసుకునేందుకు ప్రధాని అరియల్ హెన్రీ ఇటీవల కెన్యాకు వెళ్లారు. ఆ దేశం నుంచి వెయ్యి మంది పోలీసు అధికారు లను రప్పించి హైతీలో సాయుధ గ్యాంగులను అణచివేసేలా ఓ ఒప్పందంపై సంతకం చేశారు.

సరిగ్గా అదే సమయంలో దేశ రాజధాని పోర్ట్ ఓ ప్రిన్స్‌లో ఒక్కసారిగా అల్లర్లు చెలరేగాయి. ప్రధాన కారాగారంపై దాడి చేసి దాదాపు 4వేల మంది కరుడుగట్టిన ఖైదీలను సాయుధ గ్యాంగులు విడిపించాయి. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. వీరంతా కలిసి రాజధానిని పూర్తిగా తమ గుప్పిట్లోకి తీసుకొన్నారు. ప్రధాని రాజీనామా చేయాలని దుండగులు డిమాండ్ చేస్తున్నారు. జిమ్మీ చెరిజియర్ అలియాస్ బార్బెక్యూ అనే మాజీ పోలీస్ అధికారి ఈ అల్లలర్లకు ప్రధాన కారకుడని అనుమానిస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయాలు, ప్రధాన రహదారు, పోలీసు స్టేషన్‌పై సాయుధుల దాడులు పెరిగిపోయాయి. దీంతో ప్రధాని హెన్రీ అమెరికాలో నిలిచిపోవాల్సి వచ్చింది. మరోవైపు సుదీర్ఘకాలంగా దేశంలో ఎన్నికలు జరగనీయకుండా ఆయన వాయిదా వేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

# సిఎఎకు కొత్త పోర్టల్, వెబ్‌సైట్

### దరఖాస్తుల కోసం ఏర్పాటు

**న్యూఢిల్లీ, మార్చి 12:** సార్వత్రిక ఎన్నికలకు ముందు పౌరసత్వ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌ల నుంచి భారత్‌కు శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు మనదేశ పౌరసత్వాన్ని కల్పించడం లక్ష్యంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ క్రమంలోనే సిఎఎ కింద దరఖాస్తుల స్వీకరణ కోసం కేంద్ర హోం మంత్రిత్వశాఖ మంగళవారం కొత్త వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. దీంతోపాటు సిఎఎ 2019 పేరుతో మొబైల్ యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు కేంద్రం ఈ చట్టం తెచ్చింది. 2014 డిసెంబర్ 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి మనదేశానికి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఇవి వర్తిస్తాయి.

**పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలంటే..**

ఇందుకోసం కొత్తగా ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్‌కు వెళ్లాలి. ఇందులో సిఎఎ, 2019 కింద భారత పౌరసత్వం కోసం దరఖాస్తుల సమర్పణ బటన్‌పై క్లిక్ చేయాలి. మొబైల్ నంబరు, క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేస్తే తదుపరి పేజీ ఓపెన్ అవుతుంది. అక్కడ పేరు, ఈ మెయిల్ ఐడి ఇతర వివరాలను నమోదు చేసి సెక్యూరిటీ కోడ్‌ను ఎంటర్ చేయాలి. వివరాలన్నీ సరిచూసుకున్న తర్వాత సబ్మిట్ బటన్‌ను క్లిక్ చేసే ఈ మెయిల్, మొబైల్‌కు ఓటిపి వస్తుంది. ఓటిపిని వెరిఫై చేసిన తర్వాత అదనపు వెరిఫికేషన్ కోసం క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. వెరిఫికేషన్ పూర్తయిన తరువాత పేరుతో లాగిన్ అయి కొత్త దరఖాస్తు బటన్‌పై క్లిక్ చేయాలి. అక్కడ మీ బ్యాక్‌గ్రౌండ్, ఏదేశానికి చెందినవారు, భారత్‌కు ఎప్పుడు వచ్చారు? ఎప్పటి నుంచి ఇక్కడ ఉంటున్నారు? వంటి ప్రశ్నలకు సమాధానమిచ్చి పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలి. అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ ప్రభుత్వాలు జారీ చేసిన పాస్‌పోర్ట్, జనన ధృవీకరణ పత్రం లేదా ఇతర గుర్తింపు పత్రాలను పౌరులు సమర్పించాల్సి ఉంటుంది. దీంతోపాటు 2014 డిసెంబర్ 31కి ముందే భారత్‌లోకి ప్రవేశించారని రుజువు చేసే డాక్యుమెంట్లను ఇవ్వాలి. అంటే, దేశానికి వచ్చిన సమయంలో వీసా కాపీ, ఇమ్మిగ్రేషన్‌స్టాంప్, భారత్‌లో జారీ చేసిన రేషన్‌కార్డ్, ఇక్కడే జన్మిస్తే జనన ధృవీకరణపత్రం, రిజిస్టర్ రెంటల్ అగ్రిమెంట్, పాన్‌కార్డు, విద్యుత్ బిల్లులు, బీమా పాలసీలు, ఇపిఎఫ్, ఇఎస్ఐ, మ్యారేజీ సర్టిఫికేట్ ఇలాఏదైనా గుర్తింపు కార్డును సమర్పించాలి.

# సిఎఎ అమలుపై సుప్రీంకోర్టులో సవాల్

### పిటిషన్ వేసిన ఐఎంయూఎల్

### పలు రాష్ట్రాలలో నిరసనలు



**న్యూఢిల్లీ, మార్చి 12:** మోడీ సర్కార్ వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం అమలుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయడాన్ని ముస్లిం సంస్థ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పిటిషన్ వేసింది. సిఎఎ అమలును తక్షణమే నిలిపివేయాలని, ఇది రాజ్యాంగ విరుద్ధమైందని, ముస్లిం సమాజంపట్ల వివక్షతను చూపుతుందని పేర్కొన్నారు. డిసెంబరు 31, 2014లోపు బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘానిస్తాన్ నుంచి వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వాన్ని కల్పించేసవరణ బిల్లును 2019లో పార్లమెంట్ ఆమోదించింది. రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది. దీని ప్రకారం ఆ దేశాల్లో మైనార్టీలైన హిందూ, సిక్కు, పార్సీ, బౌద్ధ, జైన్, క్రైస్తవులకు భారత పౌరసత్వం లభిస్తుంది. అయితే ఈ సవరణ చట్టాన్ని 2019లో సవాల్ చేసిన పార్టీల్లో ఐయుఎంఎల్ ఒకటి. ఈ చట్టంలో ముస్లింలను చేర్చలేదని, రాజ్యాంగంలో సమానత్వపు హక్కు కల్పించే ఆర్టికల్ 14కు విరుద్ధమని వాదించింది. ఇంతకు ముందు చట్టం అమలులోకి రాదని కోర్టుకు కేంద్రం తెలిపింది. చట్టం రాజ్యాంగ చెల్లుబాటుకు వ్యతిరేకంగా పెండింగ్‌లో ఉన్న 250 పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చేవరకు సిఎఎ అమలు నిలిపివేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజ్యాంగపీఠిక భారత్‌లౌకిక దేశమని, అందువల్ల ఆమోదించిన ఏదైనా చట్టం మతానికి, తటస్థంగా ఉండాలని పిటిషన్‌లో పేర్కొంది. సిఎఎ అమలుపై కేంద్రం ప్రకటనతో దేశంలోని పలు ప్రాంతాల్లో వేడుకలు, నిరసనలు వెల్లువెత్తాయి. ఈ ప్రకటన తర్వాత బెంగాల్‌లోని మతువా కమ్యూనిటీ సభ్యులు, భోపాల్‌లో నివసిస్తున్న సింధీ శరణార్థులు వేడుకలు నిర్వహించారు. అయితే మరికొన్ని ప్రాంతాల్లో ప్రజలు భిన్నంగా స్పందించారు. సరిహద్దు రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున వలసలకు దారితీస్తుందనే కారణంతో సిఎఎను వ్యతిరేకిస్తూ అసోంలో నిరసనలు చెలరేగాయి. దేశంలోని ఇతర ప్రాంతాల్లో, ముస్లిం సమాజంపై చట్టం వివక్ష చూపుతుందని నిరసనకారులు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలకు కొద్దిరోజుల ముందు ఈ చట్టాన్ని అమలు చేస్తుండడంతో అధికార బిజెపిపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. అసోం, పశ్చిమబెంగాల్‌లో ఓటర్లను చీల్చడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఆరోపించారు. బిల్లును డిసెంబర్ 2019లో ఆమోదించిన సర్కార్ మూడు నుంచి ఆరు నెలల్లో అమలు చేయాలి. కానీ 4 సంవత్సరాల మూడు నెలలు తీసుకుంది. ఈ కాలంలో సుప్రీంకోర్టు నుంచి మోడీ ప్రభుత్వం తొమ్మిదిసార్లు పొడిగింపు కోరింది. గత రాత్రి నిబంధనలను విడుదల చేసింది అని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేశ్ ట్వీట్ చేశారు.

# ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్ల పెళ్లి.. 250 మంది పోలీసుల బందోబస్తు!



**న్యూఢిల్లీ, మార్చి 12 :** గ్యాంగ్‌స్టర్ సందీప్ అలియాస్ కాలా జాతేడి, మహిళా క్రిమినల్ అనురాధ చౌదరి అలియాస్ 'మేడమ్ మింజ్'ల వివాహం మంగళవారం ఢిల్లీలో జరిగింది. ద్వారకా సెక్టార్-3లోని సంతోష్ గార్డెన్, బాంక్వెట్‌హాల్ వీరి పెళ్లి వేదికగా మారింది. సందీప్ తరఫు న్యాయవాది రూ.51 వేలు చెల్లించి ఈ హాల్‌ను బుక్ చేశాడు. ఈ వివాహానికి సందీప్ కుటుంబం 150 మంది అతిధులను ఆహ్వానించారు. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న ఓ గ్యాంగ్‌స్టర్, బెయిల్‌పై ఉన్న ఓ మహిళా క్రిమినల్‌కు వివాహం నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఢిల్లీ పోలీ సులు వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించారు. గ్యాంగ్‌స్టర్‌కు ఉన్న నేరచరిత్ర, కేసులను దృష్టిలో పెట్టుకుని గ్యాంగ్‌వార్ జరిగే అవకాశం, లేదా కస్టడీ నుంచి నిందితుడు తప్పించుకునేందుకు తావివ్వకుండా ఢిల్లీ పోలీసులు పకడ్బందీ ఏర్పాటు చేశారు. ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్, స్పెషల్ స్టాఫ్, క్రైమ్ బ్రాంచ్‌ల బృందాలు రంగంలోకి దిగాయి. డ్రోన్లు, సిసిటివి కెమెరాలు, మెటల్ డిటెక్టర్లు, సాయుధ బలగాలు మొహరించాయి. 250 మందికిపైగా పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. వేదిక వద్ద రెండు డోర్‌ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్‌లను ఏర్పాటు చేశామని, వివాహానికి హాజరైన ప్రతిఒక్కరూ దాని గుండా వెళ్లాల్సి ఉంటుందని ఢిల్లీ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. కాగా హర్యానాలోని సోనిపట్‌కు చెందిన సందీప్ ఒకప్పుడు అతని తలపై రూ. 7 లక్షల రివార్డుతో వాంటెడ్ క్రిమినల్. తీహార్ జైలులో ఉన్న సందీప్.. పెళ్లి కోసం ఢిల్లీ కోర్టు ఆరు గంటల పెరోల్ ఇచ్చింది. ఇక 'రివాల్వర్ రాణి'గా పేరొందిన అనురాధ చౌదరి అనేక కేసుల్లో నిందితురాలిగా ఉంది. ప్రస్తుతం ఆమె బెయిల్‌పై ఉన్నారు. నాలుగేళ్లుగా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌కు సందీప్ అత్యంత సన్నిహితుడు. ఇతడిపై దోపిడీ, హత్య, హత్యాయత్నం వంటి కేసులున్నాయి.

# జైసల్మేర్‌లో కూలిపోయిన తేజాస్ యుద్ధవిమానం

### సురక్షితంగా బయటపడిన పైలట్



**జైసల్మేర్/న్యూఢిల్లీ, మార్చి 12:** శిక్షణ సమయంలో భారత వైమానిక దళానికి చెందిన తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ రాజస్థాన్‌లో జైసల్మేర్‌లోని ఓ విద్యార్థి హాస్టల్ కాంపౌండ్‌లో కుప్పకూలింది. అయితే ఆ ఎయిర్‌క్రాఫ్ట్‌లోని పైలెట్ మాత్రం పారాచూట్ సాయంతో సురక్షితంగా బయటపడ్డారు. పైలట్‌కు ఏమయినా గాయాలైన విషయం తెలియరాలేదు. 23 యేళ్ల క్రితం దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించి పరీక్షించిన తేజాస్ జెట్ ఎయిర్‌క్రాఫ్ట్ కూలిపోవడం ఇదే తొలిసారి. ఈ తేలికపాటి యుద్ధవిమానం తేజాస్‌ను 2016లో భారత వైమానిక దళంలో ప్రవేశపట్టారు. ఈ తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ మంగళవారం మధ్యాహ్నం జైసల్మేర్‌లోని లక్ష్మీచాంద్ సన్వాల్ కాలనీ సమీపంలో ఉన్న విద్యార్థుల వసతిగృహం ఆవరణలో కూలిపోయిందని భారత వైమానిక దళం తెలిపింది. అయితే ఈ ప్రమాదంలో పైలెట్ సురక్షితంగా బయటపడ్డాడని తెలిపింది. కాగా, ఈ సంఘటనపై వైమానిక దళం దర్యాప్తునకు ఆదేశించింది. జైసల్మేర్‌లో మంగళవారం శిక్షణ సమయంలో తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ గాలిలో చక్కర్లు కొడుతూ కూలిపోయిందని, ఈ ప్రమాదం నుంచి పైలెట్ సురక్షితంగా బయటపడ్డారని ఇండియన్ ఎయిర్ ఫోర్సు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వెల్లడించింది. ప్రమాదానికి గల కారణాలపై కనుగొనేందుకు కోర్ట్ ఆఫ్ ఎంక్వయిరీని ఏర్పాటు చేసినట్లు ఆ పోస్టులో పేర్కొంది. ఇదిలా ఉండగా కుప్పకూలిన తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ మంటలను ఆర్పివేశారు. రాజస్థాన్‌లో జరుగుతున్న యుద్ధ విన్యాసాల్లో భాగంగా ఈ యుద్ధ విమానాన్ని తీసుకెళ్లారా అనే విషయం స్పష్టం కావాల్సి ఉందని ఎయిర్‌ఫోర్సు తెలిపింది. ఓ ప్రత్యక్ష సాక్షి కథనం ప్రకారం.. తాను ఈ పక్కనే నిలబడి ఉన్నానని, అదే సమయంలో ఎయిర్‌క్రాఫ్ట్ నుంచి పారాచూట్ తెరుచుకురని పైలట్ సురక్షితంగా బయట పడ్డాడని అన్నారు. ఆ యుద్ధ విమానం భూమిపై పెద్ద శబ్దంతో కూలిపోయిందన్నారు. 45వ స్క్వాడ్రన్ అయిన తేజాస్ తేలికపాటి యుద్ధవిమానం 2016లో భారతవైమానిక దళంలో చేరింది. దీన్ని 'ఫ్లయింగ్ డాగర్స్'గా వ్యవహరిస్తారు. అలాగే నం. 18 స్క్వాడ్రన్ రెండో ఐఎఎఫ్ తేజాస్‌ను 2020లో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం 40 తేజాస్ ఎంకె-1 యుద్ధవిమానాలు భారత వైమానిక దళంలో ఉన్నాయి. రూ. 46వేల కోట్ల విలువైన ఒప్పందంలో భాగంగా 83తేజాస్ యుద్ధ విమానాలు భారత వైమానిక దళానికి సమకూరనున్నాయి.

# ఎన్నికల్లో తప్పుడు సమాచారానికి చెక్

## ఇసితో గూగుల్ జట్టు

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఎన్నికల సంఘంతో గూగుల్ జట్టు కట్టింది. ఎన్నికల సమయంలో తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకోవడంలో భాగంగా కొన్ని నిబంధనలు రూపొందించింది. అధీకృత సమాచారం మాత్రమే ప్రజల్లోకి వెళ్లేలా చేపట్టటంతోపాటు ఏఐని వినియోగించిన రూపొందించే వీడియోలకు లేబుల్ వేయాలని నిర్ణయించింది. ఎన్నికల్లో పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. ఓటరు పేరు ఎలా నమోదు చేసుకోవాలి? ఎలా ఓటు వేయాలి? వంటి సమాచారాన్ని సులువుగా తెలుసుకోవడం కోసం ఈసీతో జట్టుకట్టినట్లు గూగుల్ తెలిపింది. ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఈ సమాచారం లభిస్తుందని పేర్కొంది. ఏఐని వినియోగించి రూపొందించే కంటెంట్‌ను గుర్తించడం సులభతరం చేసినట్లు గూగుల్ తెలిపింది. డీప్‌ఫేక్ మార్ఫింగ్ చేసిన మీడియాను కట్టడి చేసినట్లు పేర్కొంది. యూట్యూబ్‌లోని ఏఐ ఫీచర్లతో క్రియేట్ చేసిన కంటెంట్‌కు ఇప్పటికే లేబుల్ వేయడం ప్రారంభించామని వెల్లడించింది. గూగుల్‌కు చెందిన ఏఐజెమినిపై విమర్శల నేపథ్యంలో గూగుల్ మరో నిర్ణయం తీసుకుంది. ఎన్నికలకు సంబంధించిన సమాచారం ఇవ్వకుండా గూగుల్ ఆంక్షలు విధించింది. యూట్యూబ్, గూగుల్ సెర్చ్‌లో ఎన్నికలకు సంబందించిన వార్తలు, సమాచారం ఇవ్వకుండా అధీకృత వేదికల నుంచే డిస్‌ప్లే అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.

# బాల్యవివాహాల రద్దును స్వాగతించిన ముస్లిం రాష్ట్రీయమంచ్



**గువాహతి, మార్చి 12:** రాష్ట్రంలోనిముస్లిం సంఘం ప్రభుత్వం బాల్యవివాహాల రద్దుకు మద్దతు పలికింది. వివాదాస్పదంగా మారిన అస్సాం ముస్లిం వివాహాలు, విడాకుల రిజిస్ట్రేషన్ చట్టం రద్దుకు ముస్లిం రాష్ట్రీయమంచ్ ఇందుకు పూర్తిగా మద్దతునిచ్చింది. ఆర్‌ఎస్‌ఎస్‌కు అనుబంధంగా ఉన్న ఈ సంస్థ దశాబ్దాలుగా కొనసాగుతున్న బాల్యవివాహాలకు ఈ చట్టం రద్దుతో తెరపడిందని పేర్కొంది. ముస్లిం బాలబాలికలు ఒక ప్రమాదంనుంచి బయటపడినట్లయిందని మంచ్ అస్సాం యూనిట్‌కన్వీనర్ అల్కాస్ హుస్సేన్ అన్నారు. ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని, ఐదారేళ్ల వయసున్న బాలికల వివాహాలను రద్దుచేయడం మంచినిర్ణయమన్నారు. 2026 నాటికి పూర్తిగా నిర్మూలన జరగాలనే ఆశిస్తున్నట్లు తెలిపారు. కొందరు ముస్లిం ఎమ్మెల్యేలు తమ బ్రాండ్ రాజకీయాలకోసం తపనపడుతున్నారని, ముస్లిం పిల్లలపట్ల వారంతా ఏనాడూ శ్రద్ధచూపించలేదని పేర్కొన్నారు. అయితే ఆలిండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ మాత్రం ఈ చట్టరద్దుపట్ల ఎలాంటి ప్రకటన చేయలేదు. విజయావకాశాలను బట్టే అస్సాంలోని 11 స్థానాలకు లోక్‌సభ అభ్యర్థులు ఎంపిక జరిగిందని, రాష్ట్రంలో మూడోవంతు జనాభా ఉన్నప్పటికీ ముస్లింలకు కేటాయించకపోవడం అనేది ఎంతమాత్రం సముచితం కాదని, విజయావకాశాలు బట్టే ఛాన్స్ లభిస్తుందన్నారు. బిజెపి మిత్రపక్షంగా ఉన్న అసోం గణపరిషద్ ముస్లిం మెజార్టీ ఉన్న నియోజకవర్గం ధుబ్రిలో ఒక ముస్లిం అభ్యర్థినే పోటీకి దించింది.

# రైలుపట్టాలపైనే జీవితాన్ని ప్రారంభించా.. ఆ కష్టాలు తెలుసు : ప్రధాని మోడీ



**గాంధీనగర్, మార్చి 12:** రైలు పట్టాలపై తన జీవితాన్ని ప్రారంభించానంటూ ప్రధాని నరేంద్రమోడీ గతాన్ని గుర్తు చేసుకున్నారు. అందుకే అక్కడ ఉండే కష్టాల గురించి బాగా తెలుసన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా రూ.85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు మంగళవారం మోడీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. దేశం కోసమే తప్ప, రానున్న ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకోవడం కోసం మా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. ఓట్ల కోసమే బిజెపి సర్కార్ ఈ చర్యలను చేపట్టిందంటూ కొందరు తప్పు పడుతున్నారు. అవన్నీ ఆరోపణలు మాత్రమే, నా జీవితాన్ని రైలు పట్టాలపైనే ప్రారంభించా. గతంలో మన రైల్వేల పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా ఉండేది. అందుకే ఆ కష్టాల గురించి నాకు బాగా తెలుసు. గత తరాలు అనుభవించిన బాధలను భవిష్యత్తు తరాలకు ఇవ్వకుండా ఉండడమే మోడీ గ్యారెంటీ అని అన్నారు. పదేళ్లుగా రైల్వేల అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం ఎంఠ కృషి చేసిందన్నారు. గతంతో పోలిస్తే ఆరింతల అధిక మొత్తాన్ని ఖర్చు పెట్టినట్లు తెలిపారు. కేవలం రెండు నెలల్లోనే రూ.11 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశామని మోడీ పేర్కొన్నారు. ప్రత్యేక రైల్వే బడ్జెట్‌ను నిలిపివేసి కేంద్ర బడ్జెట్‌లో చేర్చామని దీని వల్ల ప్రభుత్వ నిధులు రైల్వేల అభివృద్ధికి వినియోగించేలా తోడ్పడుతుందని అన్నారు. అయోధ్య కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 350 ఆస్తా రైళ్ల ద్వారా ఇప్పటి వరకు 4.5 లక్షల మందికి శ్రీరాముడి దర్శనం కల్పించామని అన్నారు.

# రూ. 480 కోట్ల డ్రగ్స్ పట్టివేత..ఆరుగురు పాకిస్థానీల అరెస్టు!

**అహ్మదాబాద్, మార్చి 12:** అరేబియా సముద్రంలో ఇండియన్ కోస్ట్‌గార్డ్, గుజరాత్ ఏటీఎష్ ఎటీఎస్ ఎన్‌సీబీ సంయుక్తంగా భారీ ఆపరేషన్ నిర్వహించింది. ఈ జాయింట్ ఆపరేషన్‌లో ఆరుగురు పాకిస్తానీ పౌరులను అదుపులోకి తీసుకోవడంతోపాటు పెద్ద ఎత్తున డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. ఈ విషయాన్ని ఎన్‌సీబీ అధికారులు సమాచారం అందించారు. అయితే, అరస్టయిన పాకిస్తానీల నుంచి రూ. 480 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. భారత్‌కోస్ట్ గార్డ్, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ సంయుక్తంగా అంతర్జాతీయ సముద్ర సరిహద్దురేఖకు సమీపంలోన అరేబియా సముద్రంలో జాయింట్ ఆపరేషన్ నిర్వహించనట్లు తెలిపారు. 11,12 మధ్యన రాత్రి ఈ జాయింట్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. పోరుబందర్‌కు 350 కిలో మీటర్ల దూరంలో అరేబియా సముద్రంలో భారత తీర రక్షణదళనౌకలు డోర్నియర్ ఎయిర్‌క్రాఫ్ట్ సమన్వయంతో సీ-ఎయిర్ ఆపరేషన్ పడవలను అడ్డగించినట్లు తెలిపారు. బోటు నుంచి ఆరుగురు సిబ్బంది, 80 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. దాని విలువ 480 కోట్లు ఉందని తెలిపారు. గత నెలలో ఆరేబియా సముద్ర ఎజెన్సీ నిర్వహించిన రెండో అతిపెద్ద యాంటీ నార్కోటిక్ ఆపరేష్ అన్నారు. ఫిబ్రవరి 26న పోరుబందర్‌లో ఐదుగురు విదేశీయుల మషీష్‌తో సహా 3,300 కిలోల మాదక ద్రవ్యాలతో పట్టుబడిన విషయం తెలిసిందే.

# ఉగ్రవాదుల రక్షణకు వీటోనా? ఇవేం ద్వంద్వ ప్రమాణాలంటూ నిలదీసిన భారత్!



**న్యూఢిల్లీ, మార్చి 12:** ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్న దుండగులను ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఉగ్రవాదుల జాబితాలో చేర్చకుండా అడ్డుకునేందుకుభద్రతామండలిలోని కొన్ని శాశ్వత సభ్యదేశాలు వీటోను వినియోగించడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో భారత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనాను లక్ష్యంగా చేసుకుని మాట్లాడుతూ ఉగ్రవాదులకు సంబంధించి సరైన ఆధారాలు సమర్పించిన సమయంలో ఉగ్రవాదుల జాబితాలో చేర్చకుండా ఏవేవో కారణాలతో అడ్డుపడుతూ ఉగ్రవాద నిరోధంపై కట్టుబడి ఉన్నట్లు మాట్లాడటం రెండు నాలుకల ధోరణికి నిదర్శనం అని దుయ్యబట్టారు. గతేడాది పాక్ ఉగ్రవాది సాజిద్ మిర్‌ను ఐక్యరాజ్యసమితి 1267అల్‌ఖైదా ఆంక్షల కమిటీ జాబితాలో చేర్చాలని అమెరికా ప్రతిపాదించింది. చైనా సాంకేతిక కారణాలను చూపుతూ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ లిస్టింగ్ చేసిన నిర్ణయాలు తెలుస్తాయని, కానీ నిరాకరించిన ప్రతిపాదనల వివరాలు మాత్రం బహిర్గతం కావడం లేదని కాంబోజ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక దళంలో అత్యధికంగా బలగాలను పంపిస్తున్న దేశం భారత్ అని కాంబోజ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. శాంతి పరిరక్షక బలగాలను సమ కూర్చేదేశాల ఆందోళనలను పరిశీలనలోకి తీసుకోవాలని కోరుతున్నాం. భద్రతామండలి అజెండాను పునఃసమీక్షించాల్సిన అవసరముంది. సంబంధంలేని అంశాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థలు కొందరికి అనుకూలంగా పని చేయడం, సంస్థ ప్రమాణాలకు విరుద్ధమన్నారు.

# రాష్ట్రంలో ఇళ్ల పట్టాల పంపిణీ చరిత్రాత్మకం

## ప్రతి కుటుంబంలో జరిగిన అభివృద్ధి చూసి వైఎస్సార్సీకి ఓటెయ్యండి : ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మార్చి 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అడ్డాగా మారిందని, రాష్ట్రంలోని ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాయని, ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఒక చారిత్రాత్మక



అందరికి ఇండ్లు పథకం లబ్ధిదారుల స్థలాలకు భూహక్కు పత్రాలను పంపిణీచేస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.

విషయమని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సోమవారం రాత్రి జరిగిన ఉత్తమ వాలంటీర్లకు పురస్కారాల బహూకరణ, నవరత్నాలు అందరికి ఇండ్లు పథకం లబ్ధిదారుల స్థలాలకు భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. పట్టణంలో ఎల్పిఎస్ లేఅవుట్లో 1,471 కుటుంబాలకు, ఎల్పి 1, ఎల్పి 2 జగనన్న కాలనీలో 728 మందికి సొంత ఇండ్లు భూహక్కు పత్రాలను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేటను సుందరీకరణ చేయటం, పట్టణ ఊరచెరువు గౌతమ సరోవరం అభివృద్ధి, టిటిడి కళ్యాణ మండప నిర్మాణం, హైవేపై ప్రత్యేక ఆర్టీసి బస్టాండ్, జాతి గర్వించే తిరంగా పార్కులో 150 అడుగుల ఎత్తున జాతీయ పతాకావిష్కరణ, చిల్లకల్లు జగ్గయ్యపేట ఫోర్లైనర్ రహదారి నిర్మాణం, అతి త్వరలో జగ్గయ్యపేటకు పాసింజర్ రైలు ఏర్పాటు, రోడ్డు-రహదారుల నిర్మాణాలు, నిరుపేదలకు సొంత ఇండ్లు వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి దశలవారీగా పూర్తిచేస్తున్నామన్నారు. దశాబ్దంపాటు ఎంఎల్ఏగా ఉన్న శ్రీరాం తాతయ్య అభివృద్ధి పనుల గురించి ఏమీ పట్టించుకోలేదని తాను నిరంతరం అభివృద్ధి గురించే ఆలోచిస్తూ, పనులు చేపట్టి పూర్తిచేయటం నిత్యం ప్రజలు గమనిస్తున్న విషయమేనని అన్నారు. కాగా సభలో విప్ ఉదయభాను-విమలాభాను దంపతులు, ఆర్టీసి జోనల్ చైర్మన్ పిన్నెల్లి మహేష్, నెడ్ కాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైస్‌చైర్‌పర్సన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, యార్డు చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, తహసీల్దార్ శేషగిరి, వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆకుల బాజీ, లాహోరి బద్దునాయక్, వైఎస్ఆర్‌సిపి మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

**గీతాంజలి ఘటనలో బాధ్యులను కఠినంగా శిక్షించాలి :** తెనాలి మహిళ గీతాంజలి మరణ సంఘటనపై మంగళవారం తీవ్ర విచారం వ్యక్తంచేసిన ప్రభుత్వవిప్ ఉదయభాను మాట్లాడుతూ సోషల్ మిడియా వేదికలపై వెంటాడి వేధించిన టిడిపి, జనసేన మూకలను గుర్తించి అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలన్నారు. పట్టణంలోని నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. గీతాంజలి మరణానికి కారకులైన వారిని అరెస్ట్ చెయ్యాలని నినాదాలుచేశారు.

**విజయవాడ-హైదరాబాద్ హైవే బస్టాండ్ ప్రారంభం :** జగ్గయ్యపేట ప్రాంత ప్రజలు ఎంతోకాలంగా నిరీక్షిస్తున్న విజయవాడ-హైదరాబాద్ హైవే బస్టాండ్‌ను కోటి రూపాయల నిధులతో నిర్మాణం కాగా సోమవారం ఆర్టీసి ఎండి ద్వార తిరుమలరావు చేతుల మీదుగా ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ప్రారంభించిరు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆకుల శ్రీకాంత్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఎపి ట్రాన్స్‌కోకు అంతర్జాతీయ గోల్డెన్ పీకాక్ అవార్డు

## ట్రాన్స్‌కోఅధికారులను అభినందించిన సిఎం జగన్



అంతర్జాతీయ గోల్డెన్ ఫీకాక్ అవార్డును సాధించిన ఏపీ ట్రాన్స్‌కో అధికారులను అభినందిస్తున్న సీఎం జగన్

**విజయవాడ,మార్చి12, ప్రభాతవార్త:** కృతిమ మేధో సంపత్తిని(ఎఐ సాంకేతికత)ని ఉపయోగించి విద్యుత్తును డిమాండ్‌ను ముందుగానే అంచనా వేసే డిమాండ్ ఫోరాకాస్టింగ్ మోడల్‌ను ఏపీ ట్రాన్స్‌కో రూపొందించింది. ఈ మోడల్‌కు అబుదాబిలో జరిగిన అంతర్జాతీయ వేదికపై గోల్డెన్ ఫీకాక్ అవార్డు లభించింది. ఈ మోడల్ ద్వారా ఏపీ ట్రాన్స్‌కో భారీగా విద్యుత్తును ఆదా చేసింది. ఈ అవార్డుతో అందుకున్న అధికారులు ఇంధనశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఇందనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, ట్రాన్స్‌కో జెఎండీ కెవిఎస్ చక్రధరబాబు తదితర అధికారులు మంగళవారం సీఎం జగన్‌ను కలుసుకున్నారు. అంతర్జాతీయ అవార్డు మన రాష్ట్రానికి రావడం పట్ల సీఎం జగన్ అధికారులను అభినందించారు. ఏ విజయమైన అంకితభావం, సమిష్టి కృష్టితోనే జరుగుతుందన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, అధికారులను సీఎం జగన్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# జననమరణ నమోదు సవరణ చట్టంపై అవగాహన ఉండాలి : సిఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ, మార్చి 12, ప్రభాతవార్త :** జనన మరణ రిజిస్ట్రేషన్‌కు సంబందించి సవరణ చట్టం పక్కాగా అమలు చేసేందుకు సంబందిత అధికారులు సిబ్బంది సదరు చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి సూచించారు. వెలగపూడిలోని సచివాలయంలో మంగళవారం జనన మరణ నమోదు సవరణ చట్టం-2023 అమలుపై అధికారులతో సిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనన మరణాల నమోదులో అక్రమాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. నకిలీ ధృవీకరణ పత్రాలను నిరోధించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో గ్రామ, మున్సిపల్, వైద్యశాలల్లో జరిగే జనన, మరణ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. నకిలీ పత్రాలను నిరోధించేందుకు పాత రికార్డుల డేటాబేస్ అంతా డిజిటలైజేషన్ చేయాలని అదేశించారు. ఈచట్టానికి సంబందించిన నిబంధనలు, మర్గదర్శకాలపై అధికారులకు అవగాహన కోసం పూర్తిసమాచారాన్ని అందించాలని సూచించారు. జననాలతోపాటు మరణాలను కూడా గ్రామ మున్సిపాలిటీస్థాయిలో ప్రభుత్వ ప్రయివేటు వైద్యశాలలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయివేటు, నెట్‌వర్క్ వైద్యశాలల్లో ఆరోగ్యమిత్రల ద్వారా జనన మరణాలు నమోదుకు చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను సిఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రవైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి యం.టి.కృష్ణబాబు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవరించిన జనన మరణ రిజిస్ట్రేషన్ చట్టం-2023 గురించి వివరించారు. ఈచట్టం గత ఏడాది అక్టోబర్ 1వతేదీ నుండి అమలులోకి వచ్చిందన్నారు. ఈనూతన చట్టం ప్రకారం విద్యాసంస్థల్లో ప్రవేశానికి, డ్రైవింగ్‌లైసెన్స్, ఓటుహక్కు పొందేందుకు, వివాహ రిజిస్ట్రేషన్, పాస్‌పోర్టు, ఆధార్‌కార్డు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగాలకు, స్థానిక సంస్థల్లో ఉద్యోగానికి పుట్టినతేదీ ధృవీకరణ పత్రం తప్పనిసరి అన్నారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, గ్రామవార్డు సచివాలయాల అదనపు డైరెక్టర్ అభిషేక్‌గౌడ, న్యాయశాఖ కార్యదర్శి జి.సత్యప్రభాకరరావు, అధికారులు పాల్గొన్నారు.

# దేవునిపై భక్తిభావంతోనే చిన్నపీట మీద కూర్చున్నా

## యాదాద్రి వివాదంపై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వివరణ

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట వివాదంపై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్పందిచారు. యాదాద్రి ఆలయంలో తాను కావాలనే చిన్న పీట మీద కూర్చున్నాననీ, దేవునిపై భక్తిభావంతోనే అలా చేశానని స్పష్టం చేశారు. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అవమానం జరిగిందని విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో మంగళవారం భట్టి విక్రమార్క స్పందించారు. బంజారాహిల్స్‌లో నిర్వహించిన సింగరేణి అతిథిగృహ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా భట్టి మాట్లాడుతూ యాదాద్రిలో ఫోటో చూసి తనకు అవమానం జరిగిందని కొంత మంది భావించారనీ, తనను ఎవరూ అవమానించలేదని స్పష్టం చేశారు. తనను ఎవరూ అవమానించలేదనీ, తాను ఎవరికీ తల వంచే వాడిని కాదన్నారు.

# కరవు జిల్లాలో అడుగిడిన తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, మార్చి 12 ప్రభాతవార్త** నిత్యం కరువు కాటకాలతో తల్లడిల్లే కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లా గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రంలో తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు మంగళవారం చేరుకుంది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అహ్మదాబాద్ నుంచి వర్చువల్ ద్వారా జరిగిన కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా అదనంగా మరో 10 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రారంభించారు. ఇందులో భాగంగా గుల్బర్గా-బెంగుళూరు-గుల్బర్గాల మధ్య ప్రారంభమైన తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కూడా ఉండటం విశేషం. గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే ప్రారంభోత్సవ వందేభారత్ రైలుకు గుల్బర్గా నుంచి గుంతకల్లు వరకు లోకో పైలెట్‌లు డిహెచ్ఎం బాబా, అరుణ్‌లు విధులు నిర్వహించగా, గుంతకల్లు నుంచి బెంగుళూరు మధ్య రవికాంత్‌కుమార్, అజాద్ నయీమ్‌లు తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును నడిపిన లోకో రన్నింగ్ సిబ్బందిగా చరిత్ర పుటల్లోకి ఎక్కారు. రైలు మధ్యాహ్నాం గుంతకల్లుకు చేరుకోగానే అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిఓఎం శ్రావణ్‌కుమార్ డిపిఓ క్యాప్రియల్ అరోరా, స్టేషన్ మేనేజర్ ఎంఎల్ మీనా, స్థానికులు ఘనస్వాగతం పలికారు.



ఫలపుష్పాలతో శ్రీకాళహస్తీశ్వరుని గుడిలో అలంకరణ

# సమయపాలన, సమయస్ఫూర్తితో ప్రధాన ఉత్సవాలు విజయవంతం

**శ్రీకాళహస్తి,మార్చి 12 ప్రభాతవార్త** ఉత్సవాల్లో సమయపాలన, పరిపాలనలో సమయస్ఫూర్తితో శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఉత్సవాలు విజయవంతం అయ్యాయి. కృషి, పట్టుదల, జవాబుదారి తనం ఉంటే ఎంతటి క్లిష్ట కార్యక్రమాల్ని అయినా సునాయాశంగా విజయవంతం చేయవచ్చునని ఆలయ కార్యనిర్వహాణాధికారి వి.యస్.నాగేశ్వరరావు నిరూపించారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలకు నెల ముందు వచ్చి బాధ్యతలు స్వీకరించిన ఆయన తన పట్టుదల, క్రమశిక్షణతో శివరాత్రి బ్రహ్మోత్సవాల్లోని ప్రధాన ఉత్సవాల్ని ఆయన ముందుగా ప్రకటించినట్లే 'నభూతో అన్నట్లు' నిర్వహించి పట్టణంలో శభాష్ నాగేశ్వరరావు అనిపించుకున్నారు. 'ఎట్టా జరుగుతాయబ్బా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలని బెంగపడిన వారు ఊపిరి పీల్చుకున్నారు. సిబ్బందిలో ఓ సందిగ్ధత చోటు చేసుకుంది. అయితే ఏ పని ఆలస్యం జరగకుండా చక చకా ఇంజనీరింగ్ విభాగం పనులు నిర్వహించారు. ఉత్సవాలకు సంబంధించిన ప్రతిదీ పూర్తి చేశారు. అయితే ఇఒకు దిశా దెశ నిర్దేశం చేస్తూ ఉత్సవాల్ని విజయవంతం చేసుకోవటంలో సహకరించారు..

**సంస్కరణలు సక్సస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వల్పవ్యవధిలో ఆయన తీసుకున్న సంస్కరణలు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లోని ప్రధాన ఉత్సవాల విజయానికి సహకరించాయి. ముఖ్యంగా మహాశివరాత్రి పర్వదినాన సుమారు 2 లక్షమందికి పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా 'సుదర్శనం' ఏర్పాటు చేశారనే మంచిపేరు వచ్చింది. ఇందుకు ఆయన తీసుకున్న నిర్ణయం ప్రతి భక్తుడూ క్యూలైన్లలో వెళ్ళటం. . సామాన్యభక్తుడైనా విఐపి, వివిఐపిలు ఎవరైనా ఒక్కటే అని ఆయన సుదర్శనంకు అవకాశం కల్పించి శభాష్ అనిపించుకున్నారు. అలాగే శివరాత్రి పర్వదినాన ప్రత్యేకంగా నిర్వహించే 'లింగోద్భవ అభిషేకంలో' కొందరు పోలీసుల అత్యాత్సహంతో గందరగోళంగా మారింది. ఇఒ డౌన్, డౌన్ అనే నినాదాలకుఅ వకాశం కల్పించింది. ఇక్కడ ఆయన ప్రదర్శించిన సమయపాలన, సమయస్ఫూర్తి ఎంతో ఉపకరించాయి. స్వామి అమ్మవార్లు నంది సేవ నుంచి వచ్చిన వెంటనే శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి భక్తుల్ని లోపలకు అనుమతించారు. దాంతో విఐపిలకు, సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్గింది. ఇక రథోత్సవం సందర్భంగా లక్షలాది మంది భక్తులు వచ్చినా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయనే స్వయంగా సమీక్షించారు. రథోత్సవం సాగిన మూడు గంటల పాటు ఆయన ఎంతో జాగ్రత్తగా పర్యవేక్షించారు. చివరకు రోడ్డుపైకి విస్తరించిన విద్యుత్ యాంగిల్స్‌ను కూడా ఆయన పర్యవేక్షించుకుంటూ ఉత్సవాన్ని సాగించారు. . స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా రాత్రంతా జాగరణ చేసి విమర్శలు ఆరోపణలకు ఫుల్‌స్టాప్ పెట్టారు.

**ఉత్సవాల నిర్వహణలో సమయపాలన:** ఉత్సవాల నిర్వహణలో ఆయన ప్రధానంగా బాధ్యతల్ని అప్పగించారు. ఆ బాధ్యతలో తప్పు జరిగితే జవాబుదారి తనం అప్పగించారు. దాంతో ఎవరి పరిధిలో వారు వ్యవహారించారు. ముఖ్యంగా ఉత్సవాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఉత్సవం ఉదయం పదిగంటలకు రాత్రి తొమ్మిది గంటలకు ప్రారంభించేందుకు టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్ చర్యలు తీసుకున్నారు. పూల కాంట్రాక్టర్, అలంకార గురుకుల్, ఉత్సవ మోత కూలీలకు టైం ఇవ్వటంతో వారు తమ పరిధిలో పని చేశారు. . సిబ్బందిలో జవాబుదారి తనం పెరిగింది. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తమ ఇంటి కార్యక్రమాలుగా నిర్వహించారు.

# కేన్సర్‌తో బాధపడుతున్న చిన్నారులకు ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఆర్థికసాయం



చిన్నారుల తల్లిదండ్రులకు ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మార్చి 12 ప్రభాతవార్త** చిన్నతనం నుంచే కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఇద్దరు చిన్నారుల వైద్య ఖర్చుల కోసం ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ చైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ తనవంతు సాయంగా ముప్పైవేల రూపాయలను అందించారు. కుప్పం మున్సిపల్ పరిధి తంబిగానిపల్లికి చెందిన సత్తి, నందిని అనే దంపతులకు ప్రవీణ్ (4), పవన్ (4) అనే కవలలు ఉన్నారు. ఈ చిన్నారులు చిన్నతనం నుంచే కేన్సర్ బారిన పడి చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ బాధిత కుటుంబానికి వారి ఇంటికెళ్లి పరామర్శించారు. తక్షణ సాయంగా ముప్పైవేల రూపాయలు అందించారు. సమస్యను తెదేపా అధినేత చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి మెరుగైన వైద్య సౌకర్యాలు పిల్లలకు అందేలా చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ తెదేపా అధ్యక్షుడు రాజ్‌కుమార్, కౌన్సిలర్ సెల్వరాజ్ పాల్గొన్నారు.

## ఏలూరులో గూడ్స్‌షెడ్ ఆధునీకరణ పనులను ప్రారంభించిన గవర్నర్ అబ్దుల్ సజీర్

ఏలూరు, మార్చి 12:ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం దేశంలో పలు రైల్వే ప్రాజెక్టులకు వర్చువల్ రీతిలో శంఖుస్థాపన చేసి జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏలూరు రైల్వే స్టేషన్ లోని గూడ్స్‌షెడ్ ఆధునికీకరణ పనులకు కూడా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా శంఖుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఏలూరు రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర గవర్నర్ ను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఏలూరు రేంజ్ ఐజి జివిజి ఆశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి, విజయవాడ రైల్వే డీఆర్ఎం నరేంద్ర, ఏ పాటిల్, ప్రభృతులు మర్యాద పూర్వకంగా కలిసి రవీంద్రనాద్, దక్షణ మధ్యరైల్వే ఏజిఎం ఆర్ ధనుంజయులు, ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖాజావలి ఉన్నారు.

# రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత: సిఎం జగన్

## - జువ్వెలదిన్నెలో రూ.239 కోట్లతో నిర్మించిన షిఫింగ్ పోర్టును వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ పలు ప్రయోజనకర కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాత్రనక, పగలనక సముద్రంపై కాలం గడిపే మత్స్యకార కుటుంబాల జీవన ప్రమాణం పెంచుతూ. పలు అభివృద్ధికార్యక్రమాలు అందుబాటులోకి తెచ్చిన ఘనత మన ప్రభుత్వానిదన్నారు. నెల్లూరు జిల్లా లోగోలు మండలంలో రూ.239 కోట్లుతో జువ్వెల దిన్నెలలో ఫిషింగ్ హార్బర్‌ను ఏపీ ప్రభుత్వం నిర్మించింది. దీని వలన 25వేల మత్స్యకార కుటుంబాలకు ఉపాధిపరంగా ప్రయోజనం లభిస్తోంది. ఈ హార్బర్‌ను మంగళవారం సాయంత్రం తన మజిలీ కార్యాలయం నుంచి సీఎం జగన్ ప్రారంభించారు. దీంతో పాటుగా భారీ పైపులైన్ ఏర్పాటుతో నష్టపోయినవారికి ఓఎన్‌జీసీ ద్వారా అయిదవ విడుతగా ఒకొక్కక్కరికి నెలకు రూ.11,500 చొప్పున 6 నెలలకుగాను రూ.69000లను కంప్యూటర్ బటన్ నొక్కి మత్స్యకార లబ్దిదారుల ఖాతాల్లో మొత్తంగా రూ.161.86కోట్లు ఆర్థిక సాయాన్ని నేరుగా వారి ఖాతాల్లో జమచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓఎన్‌జీసీ పైపు లైను ద్వారా ఉపాధి కోల్పోయిన ఇప్పటి వరకు నేడు అందించిన అయిదవ విడుత సహాయం కలిపి రూ.647.44కోట్లు సాయం అందించామన్నారు.





మత్స్యకారులకు ఓఎన్‌జీసీ అయిదవ విడుత నష్టపరిహారం నకలు చెక్కును ఆవిష్కరించిన సీఎం జగన్

మత్స్యకారులు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో మత్స్యకారుల ప్రయోజనాల కోసం 10 ఫిషింగ్ హార్బర్లను నిర్మిస్తున్నామన్నారు. ఇవన్ని అందుబాటులోకి వస్తున్నాయన్నారు. సముద్రంపై వేటకు వెళ్ళే మత్స్యకారుల స్దితిగతులను మెరుగుపరిచి, వలసలను అరికట్టే లక్ష్యంతో రూ.3,793 కోట్లుతో ప్రపంచ స్ధాయి ప్రమాణాలతో 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ లాండింగ్ కేంద్రాల నిర్మాణాన్ని చెపట్టామన్నారు. మత్స్య ఎగుమతులకు మరింత ఊతమిస్తూ సుమారు రూ.16,000కోట్లు వ్యయంతో 4పోర్టుల నిర్మాణం చేపట్టామన్నారు. శరవేగంగా నిర్మాణ పనులు జరుగుతున్నా యన్నారు. పోర్టుల నిర్మాణంతో పెద్ద ఎత్తున ఉపాధి తక్కువ రవాణా ఖర్చుతో ఎగుమతులు జరుగుతాయన్నారు. మత్స్యరంగానికి తమ ప్రభుత్వం గత 58 నెలల్లో రూ.4,193 కోట్లు వ్యయం చేసిందన్నారు. అందుబాటులోకి వచ్చిన జువ్వల దిన్నె ఫిషింగ్ హార్భరుతో 1250 మోటరైజ్డ్,.మెకనైజడ్ బోట్లు నిలుపుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఏడాదికి 41,.250 టన్నుల మేర సముద్ర మత్స్య ఉత్పత్తి చేసే అవకాశం లభిస్తుందన్నారు. కోల్డ్‌చైన్,.ఐస్‌ప్లాంట్లు, చిల్డ్ రూములు వంటి మౌలిక సదుపాయాల కల్పన, బోట్ రిపేర్ వర్క్‌షాపులు, గేర్‌పెడ్‌లు, నెట్ మెండింగ్ షెడ్ల ద్వారా మత్స్యకారులకు మెరుగైన లబ్ది కలుగుతుందన్నారు. మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాన గోపాలకృష్ణ(వేణు), పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి పాల్గొన్నారు.

# సికిందరాబాద్-విశాఖ.. మరో 'వందే భారత్' ఆరంభం

## రైలును జెండా ఊపి ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 12, ప్రభాతవార్త:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వార మంగళవారం సికిందరాబాద్...విశాఖపట్నం మధ్య రెండవ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాన మంత్రి నరేంద్రమోది లాంఛనంగా ప్రారంభించారు. రూ.1.06,000 కోట్ల విలువైన బహుళ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేసి దేశానికి అంకితం చేశారు. ఆ తరువాత కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో వందేభారత్ రెండవ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి పారంభించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వార ప్రధాన మంత్రి నరేంద్రమోది మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బహుళ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలతో విక్షిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో కీలకమైన ముందడుగు వేశామని చెప్పారు. అభివృద్ధి పనులు నిరంతరం విస్తరిస్తున్నాయని తెలిపారు. సుమారు రూ. 1లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో సుమారు రూ. 85,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను రైల్వేలకు అంకింతం చేయడం జరిగిందని చెప్పారు. 2014 సంవత్సరానికి పూర్వ ఈశాన్య రాష్ట్రాలలోని 6 రాజధానులకు రైల్వే అనుసంధానం లేదని 10వేల కంటే ఎక్కువ మానవ రహిత రైల్వే క్రాసింగ్‌లు ఉండేవని, కేవలం 35 శాతం రైల్వే లైన్లు ఉండేవన్నారు. నేడు రైల్వేల అభివృద్ధి ప్రధాన ప్రాధాన్యతలో ఒకటి అన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలల్లో రైల్వేల భారి పరివర్తన ఊహకు మించి ఉంటుందని హామి ఇస్తున్నానని చెప్పారు. వందేభారత్ వ్యవస్థ దేశంలోని 250 జిల్లాలకు విస్తరించిందని, ప్రజల ఆంకాంక్షలకు అనుగుణంగా మార్గాలను పొడగించడం జరుగుతుందన్నారు. 1300 కంటె ఎక్కువ రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి, భావి తరాల రైళ్లయిన వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ వంటి రైళ్లను ప్రారంభించడం, ఆధునీకరించడం, కోచ్ ఫ్యాక్టరీలను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ రైల్వే రైళ్లు, ట్రాక్‌లు, స్టేషన్ల నిర్మాణం మేడ్ ఇన్ ఇండియా పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తోందని ప్రధాని పేర్కొన్నారు. శ్రీలంక, మొజాంబిక్, సెనెగల్, మయన్మార్, సుడాన్ వంటి దేశాలకు మేడ్ ఇన్ ఇండియా లోకో మోటివీలు, కోచ్‌లు ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. భారతీయ రైల్వేలు ఆధునికత వేగంతో ముందుకు సాగుతూనే ఉంటాయని ఇది మోది హామి అన్నారు. అభివృద్ధి వేడుకలను కొనసాగించేందుకు ప్రజలు సహకరించాలని పిలుపు నిచ్చారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్లలో రైల్వేలు పెద్ద ఎత్తున అభివృద్ధిని సాధించాయని చెప్పారు. నేడు ప్రధాని రూ.85,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మన రాష్ట్రం లో మూడు వందేభారత్ రైళ్లను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 9 పీఎం గతి శక్తి కార్గో టెర్మినల్లు, 11 గూడ్స్ షెడ్లు, రెండు జన ఔషధి కేంద్రాలు, 3 రైల్వే కోచ్‌లు రెస్టారెంట్లను ప్రారంభించామని చెప్పారు. రూ. 700 కోట్లతో సికిందరా బాద్, రూ. 500 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్, ఎంఎంటీఎస్‌ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. త్వరలో చర్లపల్లి టెర్మినల్‌ను అందు బాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో విడియో కాన్ఫరెన్స్‌ద్వార సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, జీఎం అరుణ్ కుమార్ జైన్, సికింద్రాబాద్ డీఆర్ఎం భరతేష్ కుమార్ జైన్ పాల్గొన్నారు.

# ప్రధాని మోడీని మూడోసారి గెలిపించండి

## కాంగ్రెస్, బిఆర్ఎస్ అనివీతి పార్టీలే : కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 12, ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అవినీతికి పాల్పడ్డాయని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. సికిందరాబాద్ ఇంపీరియల్ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లకాలంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. అవినీతిని అంతం చేసిందన్నారు. దేశం సురక్షితంగా ఉండాలంటే ముచ్చటగా మూడో సారి మోడీని ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సోషల్ మీడియా కార్యకర్త నిరంతరం ఎంతో అప్రమత్తంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. 5 వందల యేళ్ల కలను సాకారం చేసిన ఘనత మోడీ సర్కార్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేయలేని పనిని ప్రధాని నరేంద్రమోడీ చేసి చూపించా రన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన ఘనత కూడా తమదేనన్నారు. త్రిపుల్ తలాక్ తీసేసిన వ్యక్తి కూడా మోడీనే అన్నారు. మహిళా రిజర్వేషన్, సిఎఎ నిర్ణయాలు చారిత్రాత్మకమన్నారు. సిఎఎను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిం దన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎంలు కుటుంబ పార్టీలేనని ఆయన ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయన్నారు. 12లక్షల కోట్ల అవినీతి కాంగ్రెస్ పార్టీ చేసిందని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధి చెందా లంటే మోడీతోనే సాధ్యమన్నారు. రాహుల్‌బాబా విశ్రాంతి కోసం విదేశాలకు వెళతాడని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో 2లక్షల కోట్లు ఖర్చుపెట్టారు. తెలంగాణకు మోడీ రూ 2లక్షల కోట్లకుపైగా ఖర్చు పెట్టారని గుర్తు చేసారు. సర్జికల్ స్ట్రైక్ చేసి ఉగ్రవాదం భరతం పట్టినట్లు తెలిపారు. ఇండియా అలయన్స్, బిఆర్ఎస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా బిజెపి గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. 400 స్థానాల్లో 12కంటే ఎక్కువ స్థానాలను తెలంగాణ నుంచి గెలుపొందాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్న అమిత్‌షా రాత్రికి ఢిల్లీకి వెళ్లనున్నారు.

### అమిత్‌షాకు బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం పలికిన కిషన్‌రెడ్డి

కేంద్రహోంమంత్రి అమిత్‌షాకు మంగళవారం మధ్యాహ్నం బేగంపేట విమానాశ్రయంలో కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డితో పాటు పలువురు పార్టీ నేతలు స్వాగతం పలికారు. అమిత్‌షా బేగంపేట విమానాశ్రయానికి గం 2.04నిలకు చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు తరుణ్‌చుగ్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్, డి.కె.అరుణ, బండి సంజయ్, మురళీధరరావు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, గరికపాటి రామ్మోహన్‌రావు, ఈటల రాజేందర్, మహేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వెంకటనారాయణరెడ్డి, రాంచందర్ రావు, రవికుమార్, సునీల్‌బన్సల్ ఘనస్వాగతం పలికారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26



# అంగరంగ వైభవంగా టిడ్కో సముదాయాల్లో గృహప్రవేశం

4900 మందితో గృహప్రవేశం చేయించిన సుబ్బారెడ్డి, ఆడారి -సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహణ





8లో

## మహిళా బ్యాంకు ఏర్పాటును సీఎం దృష్టికి తీసుకువెళతాను

రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి




8లో

## గాజువాక వైకాపా సమన్వయకర్తగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్



ముందే ప్రచురించిన 'ప్రభాతవార్త'
-చందూను పావుగా వాడుకున్న అధిష్టానం
-బకరా అయిన యాదవులు
-రగులుతున్న అసమ్మతి సెగలు..? -గెలుపు అంత ఈజీ కాదంటున్న పార్టీ శ్రేణులు..?

8లో

## వందేభారత్ రైళ్లను వర్చువల్ రీతిలో ప్రారంభించిన ప్రధాని నరేంద్రమోది

పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు -విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు రెండు వందేభారత్ రైళ్లు -విశాఖ నుంచి భువనేశ్వర్‌కు ఒక వందేభారత్ -వందేభారత్ రైలులో ప్రయాణించిన ఎంపీ రామ్మోహన్‌నాయుడు



8లో

# పేదల సంక్షేమం ఎజెండా... వైసీపీ జెండా

భీమిలి నియోజకవర్గంలో 14వ ఆవిర్భావ దినోత్సవం : ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు





8లో

## ఘనంగా వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా ఆడారి ఆనంద్‌కుమార్



8లో

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు : మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు



8లో

నగరానికి చేరుకున్న

## ఢిల్లీ క్యాపిటల్స్ ఐపీఎల్ క్రికెట్ టీమ్



8లో

## వైసీపీలో చేరిన టీడీపీ వార్డు సభ్యులు, కార్యకర్తలు

డిప్యూటీ సీఎం సమక్షంలో వైసీపీలో చేరిన 9 కుటుంబాలు



8లో

## సీఎం సహాయనిధితో బాధితులకు ఆర్థిక భరోసా

మృతుని కుటుంబ సభ్యులకు సీఎం సహాయ నిధి అందజేత -ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి



8లో

## వికసిత్ భారత్‌తో మరింత అభివృద్ధి

నగరంలో రెండు రోజుల పర్యటన -వైసీపీ నేతలు దోచుకున్న సొమ్మును కక్కిస్తాం.. -మళ్ళీ వచ్చేది ఎన్‌డీఏ ప్రభుత్వమే : రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్



8లో

## ఫిసరీస్ జేడీ లాల్ మొహమ్మద్ షేక్‌పై కేసు నమోదు

12లో

## అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి



8లో

## స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మహాయోగి వేమన విగ్రహాల ఆవిష్కరణ



8లో



8లో

## గీతాంజలి కుటుంబానికి న్యాయం చేయాలి

మహిళా దినోత్సవం రోజున మహిళకు అవమానం : ఈశ్వరి అనురాధ

మండలిలో ప్రభుత్వ విప్‌గా

## వరుదు కళ్యాణి



విశాఖసిటీ, మార్చి 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మండలిలో ఎమ్మెల్సీ గా కొనసాగుతున్నా వరుదు కల్యానికి మరో అవకాశం కలిగింది. రాష్ట్ర మండలిలో ప్రభుత్వవిప్‌గా గుర్తింపు ఇస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## వేసవిలోనూ గడప గడపకు జలధార

నాలుగు గ్రామాల్లో రూ.3.67కోట్ల జలజీవన్ పనులు ప్రారంభం : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



8లో

## దేవరాపల్లిలో కుమార్తె మరణం తట్టుకోలేక ఆగిన తల్లి గుండె

8లో

## వైసీపీలో చేరిన టిడిపి వార్డు సభ్యులు, కార్యకర్తలు

విశాఖపట్నం మార్చి 12, ప్రభాతవార్త

మండలంలోని తునివలస గ్రామానికి చెందిన టిడిపి వార్డు సభ్యుడు సమా 9 కుటుంబాల కార్యకర్తలు వైసీపీలో చేరారు. వీరిలో గూటల శ్రీను 5వ వార్డు మెంబర్ గూటల రాంబాబు గూటల చిన్నబాబు,శెట్టి ఈశ్వరరావు గూటల చిన్న అప్పలనాయుడు, గూటల సంతోషి, దొడ్డి దేవుడు, కొమ్మాన పల్లి ఆదినారాయణ పాతాళం రామునాయుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సమక్షంలో తునివలస గ్రామ సర్పంచ్ పడాల హైమ శ్రీను, వైసీపీ పార్టీ నాయకులు పడాల అప్పలనాయడు, ధర్మిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైసీపీ లో చేరగా వారికి వైసీపీ కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న పథకాలు మెచ్చి వైసీపీ పార్టీ ఆవిర్భవం రోజున ఇతర పార్టీ నుంచి నాయకులు కార్యకర్తలు వైసీపీలో చేరడం పై హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ వైసీపీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి..

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త



గత తెలుగుదేశం పార్టీ అధికారంలోవున్నప్పుడు నేను చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించండని మాజీ మంత్రి టీడీపీ నాయకులు చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. ఆదివారం రాత్రి గుమ్మడి గొండ గ్రామంలో నిర్వహించిన శంఖారావం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ తెలుగుదేశం పారస్టీ అధికారంలో ఉన్నప్పుడు గుమ్మడి గొండ గ్రామానికి 9కోట ల36లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని,మీ పిల్లల భవిష్యత్తు బాగుండా లంటేతెలుగుదేశం పార్టీ,జనసేన, బిజెపీ కూటమలను రాష్ఠంలో చంద్రబామబు నాయుడుని ముఖ్య మంత్రిగా ఆశీర్వదించదాలని ఆయన కోరారు. 2019వ సంవత్సరంలో నిరుద్యోగులను ఉద్యోగులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మోసం చేశారని, సిపిఎస్ రద్దు చేస్తానని, నేను అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్ ర్దు అమలు చేస్తానని మోసం చేశారని ప్రతినెల జనవరి నెలలో నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని హామీ ఇచి ఒక సంవత్సరంలో కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు మేము అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని అన్నారు. అలాగే గుమ్మడి కొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొత్స రాంబాబు మరో 14మంది కలిసి వైసీపసీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కరక సత్యనారాయణమూర్తి , నూజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలం అబ్బారావు మాజీ ఎంపీపీలు, పారుపల్లి, కొండబాబు నేతల విజయ్‌కుమార్, పారుపల్లి కొండబాబు మాజీ సర్పంచ్ సుర్ల వెంకటరమణ, చింతకాయల నాయుడు బాబు,ఇటముశెట్టి సీతారాం అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ్రు మరిడియ్య,అప్పన విజయ్, గ్రామ కమిటీ అధ్యక్షులు చింతకాయల ప్రశాంతే అధిక సంఖ్యలో ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## వేసవిలోనూ గడప గడపకు జలధార..

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

వేసవి కాలంలోనూ గ్రామీణ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు సహా అదనపు నీటి అవసరాల నిమిత్తం అత్యధిక నీటి సామర్ధ్యంలో కలిగిన వాటర్ ట్యాంక్‌లను కూడా ఏర్పాటు చేసి నీరు అందిస్తున్నామని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. అన్నమాట ప్రకారం ఇంటి ముందే కుళాయిలు ఏర్పాటు చేయడం పట్ల గృహిణులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాలలో నిర్మాణం పూర్తి చేసుకున్న పనులను ప్రజల సమక్షంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి మంత్రి ప్రారంభించారు. జి.కోత్తపల్లి గ్రామంలో 1.25కోట్ల రూపాయల నిధులతో పూర్తి చేసుకున్న వాటర్ ట్యాంక్ ఇంటింటికి కుళాయి పైపు లైను పనులను ప్రారంభించారు.జె బి పురం పంచాయితీ శివారు గ్రామం వరాహపురంలో 1.50కోట్ల రూపాయల నిధులతో పూర్తి చేసుకున్న వాటర్ ట్యాంక్ ఇంటింటికి కుళాయి పైపు లైను పనులను, తునివలస పంచాయితీ శివారు గ్రామం వింటిపాలెంలో 37లక్షల రూపాయల నిధులతో పూర్తి చేసుకున్న వాటర్ ట్యాంక్ ఇంటింటికి కుళాయి పైపు లైను పనులను ప్రారంభించారు. మంత్రి వెంట మండల వైసీపీ అధ్యక్షులు రాజబాబు స్థానిక ప్రజా ప్రతినిధులు నీటిపారుదల శాఖ అధికారలు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా బ్యాంకు ఏర్పాటును సీఎం దృష్టికి తీసుకువెళతాను

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

స్వయం సహాయక గ్రూపుల కోసం మహిళా బ్యాంకు ఏర్పాటు విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు రాజ్యసభ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి చెప్పారు. సిరిపురంలోని గురజాడ కళాక్షేత్రంలో చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ గృహలక్ష్మీ మ్యూచువల్లీ కోఆపరేటివ్ ఎయిడెడ్ సొసైటీ సభ్యులతో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రహమాన్ షిరీన్ రహమాన్ దంపతులు మహోన్నతమైన ఆశయంతో ఏర్పాటు చేసిన సంస్థ మహిళల జీవితాల్లో వెలుగులు నింపడం గొప్ప విషయం అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మహిళలకు చేయూత ద్వారా ఏ విధంగా సాయపడుతున్నారో డాక్టర్ షిరీన్ రహమాన్ కూడా మహిళ జీవితాల్లో మార్పును తీసుకువస్తున్నారని ఇది హర్షించదగ్గ పరిణామం అన్నారు. మహిళాభ్యున్నతికి చైతన్య స్రవంతి నడుం బిగించడం గొప్ప విషయం అన్నారు. 2006లో ప్రారంభించిన గృహలక్ష్మీ మ్యాక్స్ సొసైటీ రెండున్నర కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడం ముదావహమన్నారు. వీరికి బ్యాంక్ ఏర్పాటు చేయడం ద్వారా మహిళలకు మరింత మేలు జరుగుతుందని అన్నారు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పివిజివి ప్రసాద్‌రెడ్డి మాట్లాడు తూ స్వయం ఉపాధి కోసం ముఖ్యమంత్రిగా నాలుగేళ్లగా అనుక కార్యక్రమాలు అమలు చేసారని ఆయన ఆలోచనలకు అనుగుణంగా యూనివర్సిటీలో గొప్పగా అభివృద్ధి చేశామని యూనివర్సిటీలో చేరిన ప్రతివిద్యార్థికి జాబ్ వర్కు అన్నారు. త్వరలో శతాబ్ది ఉత్సవాలు .జరుపుకుంటూ మన నాక్‌లో అత్యుత్తమ ర్యాంకు సాధించగలిగామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చైతన్య స్రవంతి వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్ ఎ రహమాన్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చైతన్య స్రవంతి ఎన్నో విజయాలు సాధించిందని ముఖ్యంగా బీచ్ రోడ్డులో విస్తరించిన స్వయంగా మహిళలు చేతులు గ్లోజులు వేసుకుని తొలగించారని చెప్పారు. సామాజిక సమస్యలపై నిత్యం ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నాం మనీమాక్స్ సొసైటీకి బ్యాంకు ఏర్పాటు విషయమై సుబ్బారెడ్డి తన సహకారం అందివ్వాలని కోరారు. ఈసందర్భంగా మహిళా గ్రూపులను డివిడెండ్ పంపిణీ చేయడంతో పాటు సన్మానించారు ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి ప్రసాదరెడ్డిలను ఘనంగా సత్కరించారు ఈ కార్య క్రమంలో సుబ్బారెడ్డి ప్రసాదరెడ్డిలను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఏయూ స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఫణి ప్రకాష్ చైతన్య స్రవంతి కార్యదర్శి ఆశోక్ కుమార్ రిటైర్డ్ వైస్ ఛాన్సలర్ లజపతిరాయ్ మూసీడీ పీడీక వి పాపునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం ఎజెండా...వైసీపీ జెండా

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

వైసీపీ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ ముఖ్య అతిధిగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వైయస్సార్ పార్టీ స్థాపించి నేటికి 13 వసంతాలు పూర్తి చేసుకొని 14వ వసంతంలోకి అడుగుపెట్టింది. వాటి నుంచి నేటి వరకు అన్ని పరిస్థితుల్లో పార్టీకి అండగా నిలుస్తున్న కార్యకర్తలకు అభిమానులకు నాయకులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పేదల కళ్ళల్లో ఆనందం చూడటం కోసం ఎన్నో కష్టాలు మధ్య పుట్టి ఎంతో మంది కష్టాలు తుడిచి వారి జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ అని అంటున్న యువజన నింపిన పార్టీ అని యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివనందిష్ బాబు అంటున్నారు. అనంతరం కార్యక్రమంలో ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ఉమ్మడి ఏపీలో పాదయాత్ర చేసి ఎన్నో కష్టాలు మనో సంకల్పంతో కాంగ్రెస్ పార్టీని రెండు మార్లు విజయతీరాలకు చేర్చి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు బహుమతిగా రాజన్న అందిస్తే రాజన్న ఆకస్మిక మరణానంతరం ఆయన కుమారుడైన జగనన్నను అంతా ఏకమై అక్రమ కేసుల్లో ఇరికించి జైలు పాలు చేసినప్పుడు తండ్రి ఆశయాలకు అనుగుణంగా ఆయన పాలన స్ఫూర్తిని నిలబెట్టాలి నింపుకున్న జగనన్న 2011మార్చి నెలలో తూర్పు గోదావరి జిల్లాలో తన పార్టీ పేరును యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీగా ప్రకటించారు. అప్పటి నుంచి రాష్ట్రం అంతటా పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు నేరుగా తెలుసుకొని నేను ఉన్నాను నేను విన్నాను అని ఇచ్చిన మాట కు కట్టుబడి మ్యానిఫెస్టో పేస్ కు నా రెండు బైబిల్ ఖురాన్ భగవద్గీత గా భావించి నవరత్నాలు ప్రవేశపెట్టి ఇవ్వని హామీలను కూడ మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం లాంటి సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరి గడప గడపకు నేరుగా అందించడమే కాక, సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల వారికి అన్నింటా పెద్దపీట వేసి, రాజకీయ చరిత్రలో నేటి వరకూ ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పాలన అందించి పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం తన పాలను అనుసరించేలా చేసిన గొప్ప ఘనత జగనన్నకు దక్కుతుంది అంటూ జగనన్న స్థాపించిన ఈ వైసీపీ పార్టీ నేడు ప్రతి ఒక్కరికి ఓ జెండా గా కాకుండా సంక్షేమ ఎజెండా గా రూపకల్పన గావించి ప్రజల గుండెల్లో నిలిచింది.ఆయన స్థాపించిన కార్యకర్తల అభిమానుల నాయకుల కష్టంతో త్యాగం తో నిలబడిన వైసీపీ పార్టీ 14వ వసంతంలోకి అడుగుపెట్టడం చాలా సంతోషంగా ఉందని ఇది పార్టీ మాత్రమే కాదని ఇది పేద కుటుంబ అని, పేదల కళ్ళల్లో ఆనందం చూడటం కోసం పుట్టిన పార్టీ అని వైసీపీ పార్టీని రాబోయే ఎన్నికల్లో గెలిపించి ప్రియతమ నేత ఆయన జగనన్నను ముఖ్యమంత్రినిచేయడానికి మీరంతా కలిసికట్టుగా బాధ్యతతో పని చెయ్యాలని పిలుపునిస్తూ మాట్లాడారు ఈకార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివనందిష్ బాబు భీమిలి నియోజకవర్గం వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా టిడ్కో సముదాయాల్లో గృహప్రవేశం

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

అంగరంగ వైభవంగా టిడ్కో ఇల్లుల గృహ సముదాయాల గృహప్రవేశం అచ్చుమ నాయుడు లోవలోని టీడ్కో ఇల్లుల లబ్ద్దిదారులైన 4900మందితో గృహప్రవేశం రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ముందుగా ఉదయం నుంచి లబ్ధిదారులు సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అయిన తెలుగుదేశం ప్రభుత్వం టిడ్కో ఇల్లుల నెపంతో మోసం చేసిందని ఆయన విమర్శించారు 4900మందికి డాక్యుమెంటల్‌తో కూడిన ఇల్లపట్టాలను వాటితో పాటు ఇంటి తాళాలను కూడా అందజేయడం జరిగిందని అన్నారు. ఏడు కోట్ల రూపాయలతో గృహ సముదాయాలకు మంచి నీటి సదుపాయం కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం ఆడారి ఆనంద్‌కుమార్ లబ్ధిదారులకు వస్త్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ వార్డుల కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు సచివాలయం సిబ్బంది, అభిమానులు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మిగిలి ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తిచేసి మీరు సుఖంగా సంతోషంగా జీవించే విధంగా ఆడాలి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని వివిధ వార్డుల కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జిలు మండల పార్టీ అధ్యక్షులు సచివాలయ కన్వీనర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం...

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గంలో సమగ్ర జగనన్న ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని సంక్షేమ పథకాలను అభివృద్ధిని ఏకకాలంలో అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా చేద్దామని ఎంపీ, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పిలుపు నిచ్చారు విశాఖ తూర్పు నియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈమేరకు 59వ రోజు మంగళవారం ఇసుకతోట కెఆర్ఎం కాలనీ నుంచి వార్డు కార్పొరేటర్ మొల్లి లక్ష్మి అప్పారావుతో పాదయాత్ర నిర్వహించారు. ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో 58రోజులు నుంచి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని విశాఖ తూర్పు నియోజకవర్గంలో గత మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన వెలగపూడి రామకృష్ణబాబు నియోజకవర్గంలో అభివృద్ధి ఏమీ చేయలేదని అన్నారు అదేవిధంగా విశాఖ పార్లమెంటరీ అభ్యర్థిగా పోటీ చేసుత్న్న బొత్స ఝాన్సిని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన ఆమెను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటరీ అభ్యర్థిగా గెలిపించి విశాఖ అభివృద్ధికి దోహదపడాలన్నారు. ఈకార్యక్రమంలో 16వ వార్డు కార్పొరేటర్ మొల్లి లక్ష్మి అప్పారావు, తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, వివిధ సంఘాల నాయకులు మహిళలు, పార్టీ శ్రేణులు అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు, వివిధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధితో బాధితులకు ఆర్థిక భరోసా..

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

ప్రమాద బాధుతలకు ఎల్లప్పుడూ ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ అన్నారు. ఈమేరకు మంగళవారం స్థానిక జీవీఎంసీ 16వ వార్డు మద్దిలపాలెం కృష్ణ కాలేజీ సమీపంలో ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన తామాడ శ్రీను (41) కుటుంబ సభ్యులకు ఎంపీ ఎంవివి సత్యనారాయణ మృతుని నివాసమునకు వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయిన లక్షల 6.50వేలరూపాయల చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంవివి మాట్లాడుతూ పేదవర్గాలకు ఆర్థిక భరోసా కల్పించేలా ముఖ్యమంత్రి సహాయ నిధి తోడ్పాటు అందిస్తోందని అన్నారు. ఆరోగ్యశ్రీ జాబితాలోలేనివ్యాధులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందన్నారు. అయితే ఇటీవలే ఈ కుటుంబానికి వైయస్సార్ బీమా ద్వారా 5లక్షల రూపాయలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆందించరన్నారు ఈసందర్భంగా బాధితుల కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ఆధైర్య పడవద్దని ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు జెసిఎస్ కోన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులు మహిళలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## వికసిత్ భారత్‌తో మరింత అభివృద్ధి

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

తాను విశాఖ నుంచి పోటీ చేస్తానని పార్టీ అధిష్టానాన్ని కోరానని పార్టీ పెద్దలదే తుది నిర్ణయం అని రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్ స్పష్టం చేశారు పార్టీ ఎక్కడి నుంచి అదేశిస్తే అక్కడ నుంచే పోటీకి దిగుతానన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన ఆయన బీజేపీ జిల్లా కారా ్యలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. 2014కు ముందు ఆ పదేళ్ల తర్వాత బీజేపీ2 ప్రభుత్వం దేశాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసిందీ ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. నగరంలో వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొనడానికి విశాఖ వచ్చినట్లు తెలిపారు. దేశంలో ఎంతో అభివృద్ధి చేశామని ఏపీలో రూ. 1.10లక్షల కోట్లతో 40ప్యాకేజీల కింద జాతీయ రహదారులు అభివృద్ధి జరిగిందన్నారు. ఎయిర్ పోర్టుల సంఖ్య 145కి పెరిగిందని వ్యవసాయ మౌలిక సదుపాయాల రంగాల్లో అభివృద్ధి పేదరిక నిర్మూలనకు కృషి చేసామని వివరించారు. ప్రజల సూచనలు మేనిఫెస్టోలో పొందు పరిచి జిల్లా స్థాయి కమిటీలు ఏజెన్సీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికలల్లో ఆర్టికల్ 370 రద్దుతో ఎన్డీఏకి 400సిట్లు వచ్చేలా ప్రచారం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పచ్చి అబద్దాలు చెబుతున్నారని అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఏపీ సర్వతోముఖాభివృద్ధి చేస్తామనిఆయన హామీ ఇచ్చారు. ఏపీలో మందుబాబులు నుంచి దోచుకుంటున్నారని ప్రజలను మోసం చేయడమే జగన్ ధ్యేయం అని విమర్శించారు కడపలో స్టీల్‌ప్లాంట్ కోసం దీక్షలు చేశానని ఆయన గుర్తు చేశారు. టిడ్కో ఇళ్ళు పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రపంచంలో భారత్ ఐదో ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.మత్స్య కారులసమస్యలు కార్మికుల సమస్యలు వికసిత్ భారత కార్యక్రమంలో తెలుసుకున్నానని తెలిపారు.రానున్న ఎన్నికల్లో ఏపీలో వైసీపీ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సరేంద్రరెడ్డి ప్రకాష్‌రెడ్డి పార్లమెంట్ కన్వీనర్ రాము పాల్గొన్నారు.

## స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మహాయోగి వేమన విగ్రహాల ఆవిష్కరణ

విశాఖపట్నం మార్చి 12, ప్రభాతవార్త

సీతమ్మదారతాసిల్దార్ కార్యాలయం ఎదురుగా గల పార్కులో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు సమక్షంలో 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి దా వైఎస్ రాజశేఖర్‌రెరెడ్డి, మహాయోగి వేమన విగ్రహం ఆవిష్కరించారు ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా విశాఖ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సిలక్ష్మి హాజరై ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సుభిక్ష పాలన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలో గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన ఆశయ సాధనకై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆంధ్రప్రజల అభిమానాన్ని చురుగున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు జీవీరమణి, జెసిఎస్ కన్వీనర్ కర్రీ మురళి కృష్ణారెడ్డి గ్రామ పెద్దలు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్సిపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, మార్చి 12,ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతం వైఎస్ఆర్సిపీ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైసీపీ సపశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని ముందుగా దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. వైఎస్ఆర్సిపీ అంటే ప్ర.జల పార్టీ అని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అంటే పేదల పక్షపాతని ఆయన అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం మనందరం కలిసికట్టుగా పనిచేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యంగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు అధ్యక్షులు, ఇన్చార్జీలు, మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులుకార్య కర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

## దేవరాపల్లిలో కుమార్తె మరణం తట్టుకోలేక ఆగిన తల్లి గుండె

దేవరాపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

తల్లి బిడ్డల అనుబంధం మృత్యువును కూడా విడదీయలేకపోయింది. ఫిట్స్‌తో 18 ఏళ్ల కుమార్తె మరణించిన కొద్దిసేపటికే తల్లి కూడా గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. రిటైర్డ్ ఉద్యోగి నిమ్మకాయల శ్రీనివాసరావు, కుమార్తె సాయి మేఘన (18), భార్య ఉషారాణి (51), దేవరాపల్లిలోని ఒక అపార్ట్‌మెంట్లో నివాసం ఉంటున్నారు. మంగళవారం మధ్యాహ్నం కుమార్తె ఫిట్స్ వచ్చి తల్లి కళ్ల ముందే మృతి చెందింది. కళ్ల ముందే కుమార్తె గిల గిల కొట్టుకుని మృతి చెందడం తల్లి తట్టుకోలేకపోయింది. చుట్టుప్రక్కల వారు తల్లిని ఓదార్చుతుండగా హఠాత్తుగా తల్లి ఉషారాణి కొద్దిసేపటికే గుండెపోటుతో మరణించడంతో దేవరాపల్లిలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## గీతాంజలి కుటుంబానికి న్యాయం చేయాలి

విశాఖసిటీ, మార్చి 11 ప్రభాతవార్త

మహిళ అని కూడా చూడకుండా సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేయడంతో మహిళాదినోత్సవం నాడు ఒక మహిళను బలితీసుకున్నారని అనకాపల్లి జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు, జెడ్పిటీసీ మెంబర్ ఈర్ల అనురాధ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షచర్యలు సిగ్గు పడేలా ఉన్నాయని మహిళలకు పెద్దపీట వేస్తూన్నామని చెప్పి మహిళాదినోత్సవం నాడు జరగడం మహిళా లోకానికే సిగ్గుచేటు అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గీతాంజలి పై ఇటువంటి ట్రోలు చేసినవారిని గుర్తించి సరైన శిక్ష ను వేస్తేగాని మరో సారి ఇటువంటి చర్యలు పునరావృతం కావని ఆమె తెలిపారు. మహిళలకు కోసం రాజకీయపార్టీలు అందరూ పార్టీలకు అతితంగా పోరాటం చెయ్యాలని ఆమె కోరారు.

## వందేభారత్ రైళ్ళను వర్చువల్ రీతిలో ప్రారంభించిన ప్రధాని నరేంద్రమోది

విశాఖసిటీ, మార్చి 11 ప్రభాతవార్త

రెండు వందేభారత్ రైళ్ళను మంగళవారం ప్రధాని నరేంద్రమోది వర్చువల్ రీతిలో బుధవారం ప్రారంభించారు. విశాఖ రైల్వే స్టేషన్‌లో ఉదయం అట్టహాసంగా ప్రారంభమైన రైలుకు కూచిపూడి నాట్యంతో కళాకారులు కనువిందు చేశారు. రైల్వే సిబ్బంది వందేభారత్ రైలు పైకి పూలు జల్లుతూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రైల్వే డీఆర్ఎం తోపాటు అధికారులు జెండా ఊపీ రైలును ప్రారంభించారు. అదే రైలులో డీఆర్ఎంతోపాటు అధికారులు, కేంద్రీయ విద్యాలయపాఠశాల విద్యార్థులు , కొంతమందికి పాస్‌లు కూడా ఇచ్చి వారికీ కూడా వందేభారత్‌లో తీసుకొని వెళ్ళారు. ఎంపీ రామోహన్‌నాయుడు కూడా రైలు లో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా రామోన్‌నాయుడు మాట్లాడు తూ దేశం గర్వంచదగ్గ విషయం అని రైల్వే అభివృద్ధిలోమరో ముందడుగువేసిందని తెలిపారు. అనంతరం రైల్వే డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ మాట్లాడుతూ విశాఖ నుంచి భువనేశ్వర్, విశాఖ- సికింద్రాబాద్‌లకు వందేభారత్ రైళ్ళను ప్రధాని ప్రారంభించారని వీటతో పాటు ఇప్పటికే అందుబాటులో ఉన్న వందేభారత్ రైళ్ళు కూడా విశాఖకు అదనపు సౌఖర్యంగా ఉంటుందన్నారు. అలాగే కొత్తవలస నుంచి కోరాపుట్, కోరాపుట్ నుంచి రాయఘడల డబులింగ్ ప్రాజెక్టులను కూడా ప్రదాని మోది ప్రారంభించారని తెలిపారు. అలాగే టిట్లాఘర్ మూడో లైను ప్రాజెక్టు, వన్ స్టేషన్ వన్ ప్రాజెక్ట్ స్టాల్స్‌ను కూడా ప్రధాని భారత్‌కు అంకితం చేసారని డిఆర్ఎం ప్రసాద్ తెలిపారు. దేశంలో భారత్ రైల్వేలు 41 వందేభారత్ రైళ్లను నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ రైళ్ళు 24 రాష్ట్రాలు, 256 జిల్లాలను కలుపుతూ నడుస్తూన్నాయని వాల్తేర్ డివిజన్ 15 జనవరి 2023లో విశాఖకు వందేభారత్ రైలు సికింద్రాబాద్‌కు మంజూరు జరిగి ప్రజాదరణతో నడుస్తుందన్నారు. మరో వందే భారత్ రైలు కూడా సికింద్రాబాద్‌కు నడుపుతున్నామని దీంతో సికింద్రాబాద్‌కు రెండు వందేభారత్ రైళ్ళు నడుస్తూన్నాయన్నారు. రూ. 3.5 కోట్లతో దుమ్‌రిపుట్‌లో ఏర్పాటు చేసిన నూతన గూడ్స్‌షెడ్‌ను ప్రధాని ప్రారంభించారని. 2014-2023 మధ్య 25,871 కిలోమీటర్ల రైల్వే ట్రాక్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ట్రాక్స్‌లో 75 శాతం పురోగతి సాదించినట్టు ఆయన తెలిపారు. 2022-23లో రోజుకు రికార్డు స్థాయిలో 14 కిలోమీటర్ల ట్రాక్‌ను వేసినట్టు డిఆర్ఎం తెలిపారు. 2014లో 14,337 కిలోమీటర్ల రైల్వే లైను డబులింగ్ పనులు ప్రారంబించినట్టు తెలిపారు. అలాగే 5,750కిలోమీటర్ల పొడవు గేజ్ మార్పుల పనులు కూడా రేపు మోది ప్రారంబించనున్నారు. కోరాపుట్- కొత్తవలస-డబులింగ్ పనులను రూ. 123 కోట్లతో, కొత్తవలస-కోరాపుట్ డబులింగ్ లైను బొడ్డవర వరకు 7.3 కిలోమీటర్లు, సుమారు 47 కోట్లతో కోరాపుట్-రాయఘడ-బైగుడ డబులింగ్ లైను14.6 కిలోమీటర్లు,విజయనగరం-టిట్లాఘర్ మూడో లైను 9.2కిలోమీటర్ల పనులురూ. 142 కోట్లతో ఏర్పాటైన అన్ని ప్రాజెక్టులను మంగళవారం మోది ప్రారంబించనున్నట్టు డిఆర్ఎం ప్రసాద్ తెలిపారు. భువనేశ్వర్- విశాఖ-భువనేశ్వర్ (20841) వందేభారత్ రైలు సోమవారం మినహా అన్ని రోజులు నడుస్తుందన్నారు. ఈ రైలు భువనేశ్వర్‌లో ఉదయం 05.15 గంటలకు బయలుదేరి అదే రోజు ఉదయం 11 గంటలకు విశాఖ చేరుకుంటుందన్నారు. అలాగే ఈ రైలు తిరుగు ప్రయాణంలో (20842) విశాఖలో మద్యాహ్నం 3.30 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 9.30 గంటలకు భువనేశ్వర్ చేరుకుటుందన్నారు. సికింద్రాబాద్-విశాఖ వందేభారత్ రైలు (20707) సికింద్రాబాద్‌లో ఉదయం 5.05 గంటలకు బయలుదేరి అదే రోజు మద్యాహ్నం ఒంటిగంటన్నరకు విశాఖ చేరుతుందన్నారు. అలాగే విశాఖ నుంచి ఈ రైలు తిరుగు ప్రయాణంలో (20708) మద్యాహ్నం 2.35 గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 10.30 గంటలకు సికింద్రాబాద్ చేరుతుందన్నారు. ఈ రైలు వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోటల మద్య నిలుస్తుందన్నారు. భువనేశ్వర్ చేరుకున్నా వందేభారత్ రైలును అక్కడ నాయకులు సిబ్బంది స్వాగతం పలికారు.

## గాజువాక వైకాపా సమన్వయకర్తగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్

గాజువాక, మార్చి 12, ప్రభాతవార్త

గాజువాక వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్తగా ఏపీరాష్ట్ర ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను అధిష్ఠానం ప్రకటించింది. ఇప్పటివరకు అనకాపల్లి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి అమరనాథ్‌కు ఈ సారి ఎన్నికలలో అటు అనకాపల్లి గాని మరే ఇతర నియోజకవర్గంలో స్థానం లేకపోవడంతో ఈ సారి ఎన్నికలలో ఆయన సీటు గల్లంతే అని ప్రచారం జరుగుతున్న తరుణంలో గాజువాక సమన్వయకర్తగా అమర్‌ను అధిష్ఠానం ప్రకటించడంతో గాజువాక వైకాపా శ్రేణులు ఖంగుతిన్నారు. సామాజిక సమీకరణలలో భాగంగా ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న తిప్పల నాగిరెడ్డిని కాదని సమన్వయకర్తగా యాదవ సామాజిక వర్గానికి చెందిన 70వ వార్డు కార్పోరేటర్ ఉరుకూటి రామచంద్రరావు(చందు)ను అధిష్ఠానం ప్రకటించిన విషయం తెలిసిందే. చందూను సమన్వయకర్తగా ప్రకటించిన ఇది తత్కాలికమేనని, చివరినిముషంలో మార్పు తథ్యం అని దీని వెనుక మంత్రి అమర్ పావులు కదుపుతున్నాడని తాను లైన్ క్లియర్ చేసుకోవడానికి చందుని రంగంలో దించి చివర నిముషంలో అమర్ బరిలో నిలుచుంటాడనే వార్త ఆనాడే 'ప్రభాతవార్త' ప్రచురించింది. అనుకున్నట్లే మంగళవారం అధిష్ఠానం ప్రకటించింది. ఇదిలా ఉంటే తిప్పల దేవన్ రెడ్డిని మార్చి చందుని సమన్వయకర్తగా ప్రకటించిననాటినుంచి గాజువాకలో విభేదాలు, కుమ్ములాటలు, ఒకరిపై ఒకరు మాటల యుద్ధాలు జరుగుతూనే ఉన్నాయి. నేటికీ అసమ్మతి సెగలు చల్లారనే లేదు. తాజాగా అమర్‌ను సమన్వయకర్తగా ప్రకటించడంతో మరింత విభేధాలు భగ్గుమన్నాయి. కుల సమీకరణలో భాగంగా యాదవులకు గాజవాక టికెట్టు ఇస్తున్నట్లు అందుకే చందుని సమన్వయ కర్తగా అధిష్ఠానం ప్రకటించిందని ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్,రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి గతంలో ప్రకటించారు. దీంతో ఆ వర్గం తన పని తాను చేసుకుంటున్న సమయంలో చందూని తొలగించినట్లు తెలియడంతో ఆ వర్గం భగ్గుమంది. జిల్లా వ్యాప్తంగా యాదవులకు చోటు లేకపోవడంతో యాదవ సామాజిక వర్గం ఎంత వరకు సహకరిస్తుందో అర్ధంకాని పరిస్థితి నెలకొంది. అటు తూర్పులోను, ఇటు గాజువాకలోనే కాకుండా ఉత్తరాంధ్రలోనే అత్యధికంగా యాదవులు ఉన్న వారికి ఈ ఎన్నికలలో మొండి చెయ్యి చూపడంతో ఈ సారి ఎన్నికలలో యాదవులు వైకాపాకి గట్టి షాక్ ఇవ్వనున్నట్లు తెలుస్తు ంది. ఇదిలా ఉండగా 15ఏళ్ళుగా వైకాపా జెండాను మోసి, పార్టీని ఈ స్థాయికి తీసుకొచ్చిన సిట్టింగ్ ఎమ్మెల్యేని తనకే టికెట్ వస్తుందని ఎమ్మెల్యే నాగిరెడ్డి కేడర్‌కు భరోషా ఇచ్చారు. అయితే చివరి నిముషంలో అమర్ కు ప్లేస్‌మెంట్ ఇవ్వడంతో పార్టీలోని కొంత కేడర్ ఢీలా పడింది. తెలుగుదేశం, జనసేనా,బిజెపీ ఉమ్మడి అభ్యర్థిగా యాదవ సామాజిక వర్గంనకు చెందిన బలమైన నాయకుడు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు బరిలో దిగితే అదే సామాజిక వర్గంనకు చెందిన వ్యక్తి వైకాపా అభ్యర్థిగా బరిలో దిగితే తప్ప మరొకరు ఆయనను తట్టుకోవడం అసాధ్యం అని పార్టీ శ్రేణులలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. విజయం సాధించాలంటే యాదవ సామాజిక వర్గంనకు చెందిన వ్యక్తిని గాని, తిప్పల నాగిరెడ్డికి గాని టికెట్టు కేటాయించాలని, లేదంటే వైనాట్ 175లక్ష్యం నీరు గారినట్లేనని ఆపార్టీలోని కొంతమంది బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఏది ఏమైన బి ఫాం చేతికి వచ్చేవరకు బరిలో ఎవరు ఉంటారో....ఎవరు ఊడుతారో మరి కొద్దిరోజులు వేచి చూడాల్సిందే.


## నగరానికి చేరుకున్న ..

విశాఖసిటీ, మార్చి 11 ప్రభాతవార్త

ఈ నెల 31న వైఎస్ఆర్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్ మంగళవారం నగరానికి చేరుకున్నారు. ఢిల్లీనుండి విమానంలో వారు విశాఖవిమానాశ్రయం చేరుకున్నారు. వీరికి క్రికెట్ నిర్వహకులు స్వాగతం పలికారు. రోడ్డు మార్గాన వారు నగరంలో ఒక హోటల్‌కు చేరుకున్నారు. గురువారం నుండి వారు నగరంలో ప్రాక్టిస్ చేయనున్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాఖసిటీ, మార్చి 11 ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో బుధవారం సేవాదళ్ అధ్యక్షుడు దాడి రమేష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 13 వసంతాలు పూర్తి చేసుకుని మార్చి 12న 14వ సంత్సరంలోకి అడుగుపెడు తున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. శాసన మండలి సభ్యులు కుంభా రవిబాబు, మాజీ శాసన సభ్యులు చింతలపూడి వెంకటరమయ్య, పార్టీ కార్యాలయ పరిశీలకులు జి.రవిరెడ్డి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దామ సుబ్బారావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు అనూషపట్నాయక్, పేర్లవిజయ్‌చందర్, రాష్ట్ర అనుబంధ విభాగం ఉపాధ్యక్షులు ద్రోణం రాజు శ్రీవాత్సవ పేడాడ రమణికుమారి ఐహెచ్ ఫురుక్, జోనల్ ఇన్‌చార్జీలు వంకాయల మారుతీప్రసాద్, నమ్మి లక్ష్మణరావు, బయ్యావరపు రాధా, కోరాడ అప్పలస్వామి, వనసపల్లి ఈశ్వరరావు, మాజీ చైర్మన్ పిల్లా సుజాత సత్యనారాయణ, తదితరులుపాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ పీసీసీ అధ్యక్షురాలను కలసిన పాశర్ల

విశాఖసిటీ, మార్చి 11 ప్రభాతవార్త



కాంగ్రెస్‌పార్టీ పీసీసీ అధ్యక్షురాలును బుధవారం పాశర్ల ప్రసాద్ కుటుంబ సమే తంగా కలిసారు. హైదరాబాద్ లోటస్ పాండ్‌లో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నివాసంలో కలసిన ఆడివివరం మాజీ సర్పంచ్, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు పాశర్ల ప్రసాద్ సతీమణితో కలిపి వెళ్ళారు. ఈ సందర్భంగా భేషరతుగా షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరుటకు సుముఖత వ్యక్తం పాశర్ల దంపతులు, ఆప్యాయంగా అభిమానంగా ఆహ్వానించిన పీసీసీ అధ్యక్షురాలు విశాఖ జిల్లా అధ్యక్షులు గొంపగోవింద్ చేశారు.

## ఇందువతమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

### టెన్త్ విద్యార్ధులకు మెటీరియల్ పంపిణీ



జగదాంబ, మార్చి 12, ప్రభాతవార్త

శ్రీతమ్మినేని ఇందువతమ్మ చారిటబుల్‌ట్రస్టు సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొందుసీతారాం పేర్కొన్నారు. పదోతరగతి పరీక్షలకు సిద్ధపడుతున్న రరెండువేల మంది జిల్లాపరిషత్, మున్సిపల్, వివిధ సంక్షేమ హాస్టళ్ల, భవిత సెంటర్లు, ఎన్జీఒ హోమలకు చెందిన విద్యార్ధులకు ట్రస్ట్ సమకూర్చిన పరీక్ష అట్టలు, మెటీరియల్ పంపిణి కార్యక్రమం అక్కయ్యపాలెంలోనిఎన్జీజిఒ కాలనీ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో మంగళవారం ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిషన్ సభ్యుడు డా.గొందుసీతారాం, రాష్ట్రఅధ్యక్షుడు పప్పల రామ్మోహన్ చేతుల మీదుగా అందచేసారు. అనంతరం విద్యార్ధులనుద్దేశించి సీతారాం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఅసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం మాతృమూర్తి తమ్మినేని ఇందువతమ్మ పేరిట శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో కొన్నేళ్ళు క్రితం ప్రారంభమైన ఈ ట్రస్టు సేవలు బడుగు, బలహీనవర్గాల వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని లెక్కఉ మంచి విస్తృత సేవాకార్యక్రమాలు చేపడుతుందన్నారు.న ట్రస్టు నిర్వాహకులు తమ్మినేని సీతారాం, వాణి దంపతులు విశాఖ నగరంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఈ కార క్రమానికి విశిష్ట అతిధిగా హాజరైన అంతర్జాతీయ మానవ హక్కుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పప్పల రామ్మోహన్ మాట్లాడుతూ తమ్మినేని ఇందువతమ్మ చారిటబుల్‌ట్రస్ట్ ప్రోత్సాహంతో అందించిన మెటీరియల్‌తో పదోతరగతి విద్యార్ధులు మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్‌ప్రధానోపాధ్యాయిని లక్ష్మీనరస, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ చైల్డ్‌డెవపెమ్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్ రమణకుమారి, చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.శకుంతల, నగర కన్వీనర్ కె.ఎల్లయ్య, ఎవస్సార్ జిల్లా కన్వీనర్ బి.లవకుశ, కార్యదర్శి ఎం.హారీష్ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

జగదాంబ, మార్చి 12, ప్రభాతవార్త



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వఆవిర్భావ దినోత్స వంను మైనార్టీ అధ్యక్షులు ఎండి ముజీబ్‌ఖాన్ ఆధ్వర్యంలో మంగళవారం దక్షిణనియోజకవర్గం 39వ వార్డు సీనియర్ నాయకులు కదిరిఅప్పారావు చేతుల మీదుగా కేక్‌కటింగ్‌చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మత్స్యకార మహిళలకు చీరలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ముజీబ్‌ఖాన్ మాట్లాడుతూ దక్షజణ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వాసుపల్లిగణేస్‌కుమార్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించిజగనన్నకు బహుమతిగా అందిస్తామన్నారు. 175 స్థానాల్లో వైసిపి విజయం ఖాయమని, వాటిలో మొట్టమొదటిగా నిలిచేది తమ నియోజకవర్గమేనని ముజీబ్‌ఖాన్ జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో 39వ వార్డునాయకులు కమల్, ఆర్ సత్యరమణ, దూడతాతారావు,ఇబ్రహీం,రవి, అమీర్‌మామ, రత్నం,ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రాధాన్యం కల్పించే పార్టీకే మద్దతు



జగదాంబ, మార్చి 12, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో శెట్టిబలిజ, యాత, శ్రీశైన, గౌడ, ఈడిగ తదితర కులాలకు తగిన రాజకీ య ప్రాధాన్యంకల్పించే పార్టీలకే తమ మద్దతు ఉంటుందని గీతకార్మిక, సహకులాల సంఘం అధ్యక్షులు గుత్తుల మధు పేర్కొ న్నారు. సీతమ్మధార బాలయ్య శాస్త్రి లేఅవుట్‌లోని శెట్టిబలిజ భవనంలో శెట్టిబలిజ, యాత, శ్రీకశైన తదితర కులాల ఉత్తరాంధ్ర జిల్లాల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. సభాధ్యక్షతవహించిన సంఘం జిల్లాక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు గుత్తులమధు,చ బిసి మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ కట్టా మల్లేశ్వరరావు మాట్లాడు తూతమ కులవృత్తిద్వారా ప్రభుత్వానికి రూ.1.50 కోట్ల ఆదాయం వస్తున్నా,ఏ ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యకత ం చేసారు. ఈ సి_ఇలో ఏపార్టీ అయితే తమకు 30 శాతం వాటా గీతకార్మిక కులాలకు కేటాయిస్తుందో ఆపార్టీకే తమ మద్దతు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి పిల్లి జయరాం, సీమ్మఅప్పారావు, దుమ్మేటి నారాయణ మూర్తి, అప్పారావు, గుత్తుల తులసి, పార్వతి, జి.అప్పారావు, కొలుసు శ్రీనివాసరావు, చంద్రభూషణ్, గోవింద్ పాల్గొన్నారు.

## నథింగ్ ఫోన్ 2ఎకు సేల్స్‌ప్రారంభం

జగదాంబ, మార్చి 12, ప్రభాతవార్త

లండన్‌కు చెందిన టెక్ కంపెనీ నథింగ్ ఆ ఫోన్ (2ఎ) ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్, క్రోమా, విజయ్‌సేల్స, ఇతరప్రముఖ అవుట్‌లెట్స్‌లో కొనుగోలుచేయడానికి అందుబాటులో ఉందని ఉత్తేజభరితంగా ప్రకటిస్తోంది.మీడియా టెక్, ఫోన్ (2ఎ)తో సహ-ఇంజనీరింగ్‌చేయబడిన డైమెన్సిటి 7,200 ప్రోప్రాఫెసర్ కలిగి ఉండటం సాటిలేని పవర్‌సామర్థ్యం మరియు మెరుగువేగాన్ని నిర్ధారిస్తుంది.రామ్ బూస్టర్ టెక్నాలజీతో 20జిబి (12 జిబిప్లస్8జిబి) రామ్ ద్వారా మెరుగుపరచబడింది. స్మార్ట్‌క్లీన్, అడాప్టివ్ ఎన్ టిఎఫ్ఎష్ వంటి అనుకూలీకరణలతో, నథింగ్, మీడియా టెక్‌లు 10శాతం వరకు పవర్‌వినియోగాన్ని తగ్గించాయి. మెరుగుపరచబడినజీవితకాలంతో డివైజ్‌కు భారీ ఐదువేల ఎంఎహెచ్ బ్యాటరీ ఉంది. వేగవంతమైన పవర్‌అప్స్ కోసం 45 దబ్ల్యూ ఫాస్ట్‌చార్జింగ్‌కు మద్దతునిస్తుంది. ట్రూలెన్స్ ఇంజన్‌ద్వారా లోపరహితమైన డ్యూయల్ 50 ఎంపి రియర్ కెమెరా, 32ఎంపి ఫ్రంట్ కెమేరాతో, ఫోన్ (2ఎ) జీవితంలో మధురమైన జ్ఞాపకాలను ఎంతో ఖచ్చితంగా కాప్చర్‌చేస్తుంది. ఫోన్ (2ఎ) నథంగ్‌యొక్క విలక్షణమైన డిజైన్ వ్యక్తీకరణను చూపిస్తుంది.

## మార్చి 14న ప్రారంభం కానున్న క్లిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ ఐపిఓ

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

క్లిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ లిమిటెడ్ ఈక్విటీ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌కి సంబంధించిన బిడ్డింగ్, ఆఫర్ మార్చి 14గురువారం నాడు ప్రారంభమవుతుంది ఆఫర్‌లో భాగంగా రూ. 1,750,000 ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ప్రతి ఈక్విటీ షేరుకు ధర శ్రేణి రూ. 680నుంచి రూ. 715 వరకు నిర్ణయించబడింది. కనీసం 20ఈక్విటీ సేర్లకు ఆ తర్వాత 20 ఈక్విటీ షేర్ల గుణకా ల్లో బిడ్లు దాఖలు చేయొచ్చు ఆఫర్ ఫర్ సేల్ కింద క్రిస్టల్ ఫ్యామిలీ హోల్డింగ్స్ ప్రమోటర్ సెల్లింగ్ షేర్ హోల్డరకు లభిస్తాయి రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ కింద ఆఫర్ చేసే షేర్లు స్టాక్ ఎక్స్చేంజీల్లో లిస్ట్ చేయాలని కంపెనీ ప్రతిపాదిస్తోంది ఆఫర్‌కి సంబంధించి బీఎస్ఈ అధికారికస్టాక్ ఎక్స్చేంజీగా వ్యవహరిస్తుంది.

## వివేకానంద సంస్థకు కార్పొరేట్ స్కూళ్ళకు ధీటుగా అటాచ్డ్ కుర్చీలు అందచేత

జగదాంబ, మార్చి 12, ప్రభాతవార్త



లీడర్ పీపుల్స్ సర్వీసెస్ వ్యవస్థా పకులు వివి రమణమూర్తి వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్ధులకు కార్పొరేట్ స్కూళ్ళకు ధీటుగా చక్కని కుర్చీలు బహుకరించారు.చదువుకోవ డానికి, రాసుకోవడాఇకివీలుగా,అలాగే ప్రతి ఆది వారంకంప్యూటర్‌క్లాసులు అటెండ్ అవ్వడా నికి వీలుగా అటాచ్డ్ కుర్చీలను అందచేసారు. ఈసందర్భంగా రమణమూర్తిమాట్లాడుతూ వివేకాందన సంస్థవారు ఫ్రీ ట్యూషన్‌సెంటర ల్లో చదువుతున్న విద్యార్ధులు బాగాచదువుకొని ఉన్నతస్థాయికి రావాలని, సంస్థ ద్వారా నిర్వహిస్తున్న ట్యూషన్‌సెంటర్‌ను, కంప్యూటర్‌క్లాసులను వినియోగించు కోవాలన్నారు వివేకానంద సంస్థ గౌరవాధ్య క్షులు డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడు తూ, రమణ మూర్తి, కార్పొరేటర్ స్కూల్లో ఉండే విధంగా అటాచ్డ్ కుర్చీలను ,విద్యార్ధులకు సౌకర్యం గా ఉండే చక్కని కుర్చీలను అందించిన రమనమమూర్తి సంస్థకు చేదోడు,వాదోడుగా ఉంటున్నారని సంఘ సేవ కుడు, సంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టర్‌జహీర్ అహ్మద్ కొనియాడారు.ఈకార్యక్రమం లో ఎస్‌కెఎం ఎల్ దేవస్థాం చైర్మన్ కొల్లిసింహాచలం, టి.కృష్ణ, సంస్థ అధ్యక్షుడుసూరాడ అప్పారావు,మహిళా సభ్యులు నాగమణి,సుజాత,రత్న, ఉమాదేవి, భవాని,సావిత్రి, అచ్యుత్, ట్యూషన్ విద్యార్ధులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ'



### ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ఆరిలోవ, మార్చి 12, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు పరిధిలోగల రామకృష్ణాపురం, పైనాపిల్‌కాలనీ, జెఎన్ఎన్ యుఆర్ఎంబ్లాక్స్ తదితర ప్రాంతాల్లో మంగళ వారం వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మరావు ఆధ్వర్యంలో 'బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారం టీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం ఆయన వార్డులో ఇంటింటికి వెళ్ళి తాము అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు కరపత్రాలు ద్వారా తెలియజేసి వివరించారు. రానున్న ఎన్నికల్లో జగన్ అరాచకపాలనకు బుద్ధి చెప్పాలని, తెలుగు దేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మోజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు యల్లమిల్లి సురేష్, తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, వడిసేలు శ్రీను తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## విశాఖ దక్షిణ నియోజకవర్గంలో జనసేన బలపడింది

### సీతంరాజు సుధాకర్‌కి టికెట్ ఇవ్వాలి... గెలిపించి పవన్‌కళ్యాణ్‌కి రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

### జనసేన నాయకులు యర్రంశెట్టి సురేష్, లుక్స్ గణేష్, మెరుగు అర్జున్

విశాఖపట్నం మార్చి 12, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజకవర్గం లో జనసేన పార్టీ బలపడింది అని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు యర్రంశెట్టి సురేష్, లుక్స్ గణేష్, తెలుగు అర్జున్ లు పేర్కొన్నారు. దక్షిణ నియోజకవర్గం లో గల పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భ ంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో విశాఖ దక్షిణ నియోజకవర్గంలో బలమైన అభ ్యర్థి కి తమ అధినేత పవన్‌కళ్యాణ్ టికెట్ ఇవ్వాలి అని కోరారు. వలస నాయకులు కాకుండా స్థానికంగా ఉన్న నాయకులకు టికెట్ ఇవ్వాలి అని పొత్తులో భాగంగా దక్షిణ నియోజకవర్గంలో జనసేన అభ్యర్థిగా స్థానిక నేత సీతంరాజు సుధాకర్ ని బరిలో ఉంచితే భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. పవన్‌కళా ్యణ్‌కి గిఫ్ట్ ఇస్తాము అని వారు స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడ్డాము అని కాబట్టే బలమైన నేతకు టికెట్ ఇవ్వాలని కోరారు. దక్షిణ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్నారు ప్రజా బలం ఆర్థికబలం ఉన్న వ్యక్తికి టికెట్ ఇవ్వాలి అని, ప్రజలు పార్టీలు నుంచి మద్దతు ఉందన్నారు. ఆయన నియోజకవర్గంలో విస్తృ _తంగా పర్యటిస్తున్నారు. రానున్న ఎన్నికలలో విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి సీతంరాజు కు టికెట్ ఇవ్వాలి అని కోరారు. ఈకార్యక్రమంలో ఆంటోని, బెజవాడ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఏడున్నర అడుగుల అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి

జగదాంబ, మార్చి 11, ప్రభాతవార్త



జివిఎంసి 21వ వార్డు చినవాల్తేరు రెల్లివీధిలో డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహ స్థాపనకు తన వంతు కృషిచేస్తానని విశాఖ ఎంపి, వైకాపా తూర్పు సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఉదయం లాసన్స్‌బే కాలనీ ఎంపి క్యాంపు కార్యాలయం ఆవరణలో ఏడున్నర అడుగుల అంబేద్కర్ విగ్రహ విష్కరణకు సంబంధించిన పోస్టర్‌ను ఎంపి ఎంవివి సత్యనారాయణ విడుదల చేసారు. భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ ఆశయసాధనకోసం ప్రతీఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. విగ్రహనిర్వహణ కమిటీ కన్వీనర్లు చెన్నా తిరుమలరావు, చెన్నా సంగీతరావు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసమే వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావం : కెకె రాజు



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమంతో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయసాధనకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైయస్సా ర్ కాంగ్రెస్‌పార్టీ ఏర్పాటు చేశారని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకెరాజు అన్నారు. ఈ మేరకు వైయస్సా ర్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఉత్తరం నియోజవర్గం పార్టీకార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పార్టీశ్రేణులుకేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యాలయం ప్రాంగణంలో పారీ ్ట జెండాను కెకెరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ తన తండ్రి ఆశయసాధనకు 13 ఏళ్ళ క్రితం పేదలకు మేలు చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వరు ్యలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక సాధారణ నాయకుడిగా వైయస్సా ర్ కాంగ్రెస్‌పార్టీని స్థాపించారన్నారు. పార్టీని స్థాపించిన నాటి నుండి పాదయాత్ర చేస్తూ ప్రజల కష్టాలను నేరుగా తెల్సు కున్నారన్నారు. నేడు ముఖ్యమంత్రిగా భాధ్యతలు స్వీకరించి ఐదేళ్ళ వ్యవధిలో సంఓఏమంతోపాటుగా చేసి చూపించారన్నారు. అవినీతి రహిత పాలన అందించేందుకు సచివాలయ వ్యవస్థను స్థాపించి ప్రజల హృదయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రడ్డి సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాస్‌రావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లుశంకర్‌రావు, స్టాండింగ్ కమిటి సభ్యులు చల్లారజిని ఈశ్వరరావు, కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్‌రాజు, పాడపద్మరెడ్డి,సారిపిల్లిగోవింద్, ఆళ్ళ లీలావతి, శ్రీనివాస్, ఉషాశ్రీ, వావిలపల్లిప్రసాద్, రెయ్యివెంకట రమణ, ఒవియన్ శశికళ,డైరక్టర్‌స సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## అందరం ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్తున్నాం

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షు డు నారాచంద్రబాబునాయుడు స్వగృ హం ఉండవ ల్లిలో ముఖ్య నాయకుల తో జరిగిన సమావేశానికి తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యుడు బుద్ద నాగజగదీశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశానికి తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ రా ష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చన్ననాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈనెల 17వ తేదీన చిలకలూరిపేటలో జరిగే భారీ బహిరంగసభకు రాష్ట్రనలుమూలల నుండి పార్టీ శ్రేణులను తరలించడానికి రవాణా శాఖ కమిటీని 11 మంది సభ్యులతో ఏర్పాటు దానిలో ఉత్తరాంధ్ర నుండి నన్ను సభ్యులుగా నియమించారని నాగజగదీష్ తెలిపారు. సమావేశం అనంతరం రానున్న ఎన్నికలకోసం తెలుగుదేశం,జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యరిథగా ప్రకటించిన కొణతాల రామకృష్ణ సమీకణలు ఏవి ధంగా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారని,అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నా రని పార్టీశ్రేణులు అందరూ ఏకాభిప్రాయంతో ముందు వెళ్తున్నామని లోకేష్‌కు నాగజగదీశ్ వివరించారు.

## దిశా యాప్‌పై అంధుల పాఠశాల విద్యార్థులకు అవగాహన

ఆరిలోవ, మార్చి 12, ప్రభాతవార్త



నగర పోలీసు కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ఆదేశాలు మేరకు ఆరిలోవ సీఐ గోవిందరావు మంగళవారం సాగర్‌నగర్‌లో ఉన్న అంధుల పాఠశాలలో అంధ, చెవిటి,మూగ విద్యార్థులకు దిశా యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈవిటీజింగ్, ఆకతాయిలు అల్లర్లు, రౌడీమూకలు, భూ తగాదాలు తదితర అంశాలపై కరపత్రాలు పంచిపెట్టి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎటువంటి ఆపద కలిగిన మీరు వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లోగాని లేక 7337324466, 7337424422 నెంబర్లుకు ఫోన్ చేసి పిర్యాధి చెయ్యవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లారీ యూనియన్ ఆందోళనతో తమకు సంబంధం లేదు

### స్థానిక లారీలకు పని కల్పించటానికి ప్రయత్నం చేస్తాం

చింతూరు డిశంబర్ 12ప్రభాతవార్త



చింతూరు కలప డిపో ముందు లారీ యూనియన్ ఆధ్వర్యంలో గత 9రోజు లుగా చేస్తున్న ఆందోళనకు తనకు సంబంధం లేదని చింతూరు డిపో రేంజర్ కొండలరావు ప్రభాతవార్తకు తెలిపారు.డిపో ముందు జరుగుతున్న ఆందోళనపై ఆయనును కల్సి న ప్రభాత వార్త అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సున్నితంగా సమాధానం చెప్పారు.డిపోలో ఎటువంటి అవకతవకలకు అవకాశం లేదని, డిపోకు వచ్చి ఎవరైనా పాటపాడు కోవచ్చుని,వారు ఇచ్చిన అడ్రస్ ప్రకారం పరిమ్మిట్ ఇస్తామని,సొసైటిలతో వెళ్తున్న వెదురు అన్యాక్రాంతం అవుతుంది అన్న ఆరోపణలను ఆయన కొట్టివేశారు.స్థానికి లారీ యూనియన్ వారికే మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు.లారీ యూనియన్ వాళ్ళు తమ దృష్టికి విషయం తీసుకొని వస్తె చర్చించి పరిష్కరిస్తామని ఆయన అన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాల ముగింపులో జనసంద్రంగా మారిన శివాలయం

### 50 వేలకు పైగా జనమే (వాహనాలను జాతీయ రహదారి ప్రక్కనే నిలుపుదల : కిలోమీటరు దూరం చేరడానికి గంటల వ్యవధి : పోలీసులు భద్రతా విధులు)

రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో శతాబ్ధికాలం క్రితం స్వయంభూ వెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి నుండి నాలుగు రోజులు పాటు జరిగిన ఉత్స వాలు ఆఖరు రోజున ఆలయ ప్రాంగణ మంతా జనాలతో కిక్కిరిసిసోయింది. 11 తేదీ రాత్రి ఆలయ ప్రాంగణంలో జరిగిన పల్స ర్‌బైక్ ఝాన్సీ, రమేష్ కార్యక్రమాన్ని చూడటానికి కాకినాడ, తూర్పుగోదావరి, అనకాపల్లి, అల్లూరి జిల్లాలో గల వివిధ ప్రాంతాల నుండి జనాలు భారీగా వాహనాల్లో తరలివచ్చారు. జాతీయ రహదారి నుండి శివాలయ ప్రాంగణానికి కిలోమీటరు పరిధిలో బిటి రహదారి గుండా చేరుకోవడానికి గంటలు వ్యవది పట్టడంతో వాహనాలను జాతీయ రహదారి ప్రక్కనే వదిలి కార్యక్రమ ప్రాంతానికి చేరుకొన్నారు. వాహనాలను సభాప్రాంగణ ప్రాంతం వద్దకు వెళ్ళకుండా ముందస్తుగా వాహనాల కోసం కేటాయించిన స్థలంలో నిలుపుదల చేయడానికిరాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు, రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాథరావుల పర్యవేక్షణలో రెండు పోలీస్‌స్టేషన్లు, ఎపియస్ పోలీసులు కలిపి విధులను నిర్వహించారు. కార్యక్రమ ప్రాంతంలో కూడా ఏవిధమైన గొడవలు జరుగకుండా పోలీసులు విధులను నిర్వహించడం జరిగింది. ఆలయకమిటీ కూడా ప్రత్యేకంగా జాగ్రత్తలను తీసుకుని కార్యక్రమ విజయవంతానికి కృషి చేసారు. ఈకార్యక్రమానికి చూడటానికి వస్తున్న ఉర్లాకులపాడు గ్రామానికి చెందిన ఆవూరి అనిల్‌కుమార్ (22)సం.జాతీయ రహదారి పనుల వద్ద పడిపోయి గాయాలు కావడంతో జెడ్డంగి పిహెచ్‌సికి పోలీసులు తరలించారు. గడ్డం ప్రాంతంలో గాయాలు కావడంతో స్టాఫ్‌నర్స్ నాగలక్ష్మి ప్రాథమిక చికిత్స చేసారు. అనంతరం ఇంటికి చేరుకోవడం జరిగింది. మంగళవారం అనిల్‌కుమార్‌ను చూసానని గడ్డం ప్రాంతంలో గాయం వద్ద కుట్టుపడ్డాయని మారేడుబాక సర్పంచ్ తొంటా ఆదిరాజు అన్నారు. జెడ్డంగి శివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో తాను పాల్గొనడం వలన రాష్ట్రస్థాయిలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం వచ్చిందని పల్స ర్ బైక్ ఝాన్సీ అన్నారు. కార్యక్రమ ముగింపులో ఈవిషయాన్ని ఝాన్సీ వెల్లడించారు. ఆలయ ముఖద్వారం నుండి ఆలయ ప్రాంగణం, జల్లుఘట్టం, ద్వజస్థంబం, మూడు ఆలయాలు, రోప్‌వే వంతెన,, జలపాతాలు, ఆలయచరిత్ర, రోప్‌వే వంతెన విరాళదాతలు, బిటి రహదారికి తోడ్పాటు అందించిజాతీయ రహదారి ఎస్సా ర్సీ కంపెనీకి కమిటీ కృతజ్ఞతలను ప్రత్యేకంగా చిత్రీకరించి కార్యక్రమంలో ఎల్ఇడిపై జనాలకు చూపించడంలో ఇదే మండలం గొబ్బిలమడుగు ప్రాంతానికి చెందిన బద్రి, నాగేంద్ర, శివాజీ బృందాన్ని జనాలు, కమిటీవారు అభినందించారు. కార్యక్రమాన్ని లైవ్‌లో చూపించడంతో బాటు తీర్ధప్రాంతాన్ని కూడా ప్రేక్షకులకు చూపించారు. ఎప్పుడూ ఇంత జనాలను గిరిజన ప్రాంతంలో జరిగిన ఒక ఉత్స వంతో చూడలేదని పలువురు అన్నారు.



## ఎన్నో ఏళ్ళనాటి ఫార్మా నిర్వాసితుల కలలు నేడు సాకారం వైపు అడుగులు పడుతున్నాయి

అగనంపూడి, మార్చి 12, ప్రభాతవార్త



ఎన్నో ఏళ్ళనాటి ఫార్మానిర్వాసితుల కలలునేడు సాకారం అయ్యేలా అడుగులుపడు తున్నాయి..2010 నాటికి మేజర్ సన్స్ పట్టాలు సమీప గ్రామం ఎదురువానిపాలెం గ్రామానికి ఎఆర్డర్ ప్రకారం ఇచ్చారో,అలాగే మిగతా ఫార్మా నిర్వాసిత గ్రామాలకు చెందిన 2010 మేజర్ సన్‌స అర్హులైన వారికి ఇళ్ళపట్టాలు ఇవ్వాలని గౌరవ న్యాయస్థానం ఇచ్చిన ఆర్డర్ కాపీని గాజువాక శాసనసభ్యులు తిప్పలనాగిరెడ్డి, 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మిప్రసాద్, ఫార్మా నిర్వాసిత నాయకులు ఇల్లపువాసు కలిసి విశాఖ జిల్లాకలెక్టర్ డా.మల్లికార్జునకు కోర్టు ఆర్డర్ అందచేసారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన జిల్లాకలక్టర్ తక్షణమే మేజర్ సన్స్ ఎంక్వయిరీ నిర్వహించిన అర్హులైన అందరికి పట్టాలు మంజూరు చేయాలని జాయింట్‌కలెక్టర్, ఎపిఐఐసి ఎన్డీసికు ఆదేశాలుఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫార్మా నిర్వాసిత నాయకులు కిల్లిమల్ల హరిరామకృష్ణ, గొల్లవిల్లి రామకృష్ణ, సియాద్రి శ్రీను, చిమ్మిటి శ్రీనివాసరావు, కట్టారాజశేఖర్‌నిర్వాసితులు,పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ చేసిన విద్యార్ధిని అభినందించిన ప్రిన్సిపల్



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

డాక్టర్ వియస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్స రం చదవుతున్న హృసీకేష్ కళాశాల గ్రంథాలయానికి ప్రిన్సి పల్ ద్వారా పుస్తకారలు వితరణ చేశారు. ఈసం దర్భంగా చిరంజీవి యం హృసీకేష్ ను కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ ఐ విజయబాబు, వైస్ ప్రిన్సి పల్ డాక్ట ర్ పి జయ, జాతీయ సేవా పథకం అధికారులు డాక్ట ర్ పోలా ఉమామహేశ్వరరావు డాక్ట ర్ జివి ప్రతాప్ లైబ్రేరియన్ డాక్టర్ యం శ్రీనివాస్ ప్రసాద్, అధ్యాపకులు ,విద్యార్ధులు అభినంధించారు.


इंडियन बैंक
ఇండియన్ బ్యాంక్

విశాఖపట్నం శాఖ
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.30-03-2024న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖకు బకాయి మొత్తం ది.01-03-2024 నాటికి రూ.1,63,44,253/- (అక్షరాలా ఒక కోటి అరవై మూడు లక్షల నలభై నాలుగు వేల రెండు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) మరియు తేది.02.03.2024 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత: 1. మెస్సర్స్ క్వాలిటెక్, ప్రొప్రయిటర్ : శ్రీమతి జె. అనూరాధ, 50-102-17, ఎన్ఇ లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530017 (ఋణగ్రహీత). 2. శ్రీమతి జక్కుల అనూరాధ, భర్త : జక్కుల అఖండరావు, జిఎఫ్-1, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం.63, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013 (ఋణగ్రహీత). 3. శ్రీ జక్కుల అఖండ రావు, తండ్రి : సుబ్రమణ్యం, జిఎఫ్-1, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం.63, డాక్టర్స్ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013 (హామీదారు). 4. శ్రీమతి ఎమ్. అమలెందు, భర్త : జె. రమేష్, ఎమ్ఐజి-161, నార్త్ ఎక్స్‌టెన్షన్ లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం - 530017 (హామీదారు & తనఖాదారు).

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు జివిఎమ్‌సి ఏరియా పరిధి, మద్దిలపాలెం గ్రామ సర్వే నెం.2/పి, సీతమ్మధార డాక్టర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ యొక్క టి.పి. నెం.67/79, ప్లాట్ నెం.63 లోని 510 చ॥గ॥లు లేదా 426.43 చ॥మీ॥ల మొత్తంలో 51 చ॥గ॥లు లేదా 42.64 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలో నిర్మించిన భాగ్యవతి ఎన్‌క్లేవ్ నాల్గవ అంతస్తు నందు 1620 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో సహా) విస్తీర్ణంతో మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రదేశంతో గల ఫ్లాట్ నెం.4ఎఫ్-2 ఆస్తి. హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.64, పడమర : ప్లాట్ నెం.62, దక్షిణం : 40 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.55. కొలతలు : తూర్పు : 90 అ॥లు లేదా 27.53 మీ॥లు, దక్షిణం : 51 అ॥లు లేదా 15.54 మీ॥లు, పడమర : 90 అ॥లు లేదా 27.53 మీ॥లు, ఉత్తరం : 51 అ॥లు లేదా 15.54 మీ॥లు., నాల్గవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.4ఎఫ్-2 హద్దులు : తూర్పు : ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, దక్షిణం: కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, ఉత్తరం : ఓపెన్ స్పేస్. | రూ. 104.00 లక్షలు (అక్షరాల ఒక కోటి నాలుగు లక్షల రూపాయలు మాత్రమే) | రూ. 10.40 లక్షలు (అక్షరాల పది లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే) | 30-03-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG422 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.29.03.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 11-03-2024

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ, విశాఖపట్నం

# సీతంలో రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు



మాధవధార, మార్చి 12, ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో రామకృష్ణ పరమహంస 188వ జయంతి వేడుకలు కాలేజీ సెంట్రల్ లైబ్రరీలోని జరుపుకున్నారు. ఈ వేడుకని ఉద్దేశిస్తూ రామకృష్ణ పరమహంస వారి జీవితంలో జరిగిన ముఖ్య సంఘటనలు, వివేకానందుని జీవితంలో ముఖ్యమైన ఆత్మ జ్ఞానము, అతని గొప్ప వ్యక్తిత్వ వికాసానికి ముఖ్య కారణం అయిన పరమహంసబోధనలు కోసం అలాగే గురు శిష్యులు మధ్య ఉండే గౌరవ అనుభందం కోసం నేటి విద్యార్థులకు గురు ఆవశ్యకతను ప్రధానోపాధ్యాయులు డా.ద్వివేదుల రామమూర్తి తెలిపారు. అలాగే వైస్ ప్రిన్సిపల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి చలపాక వెంకటలక్ష్మి ఈ కార్యక్రమాన్ని జరిపించినందుకు సీతం కళాశాల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, వైస్ ప్రిన్సిపల్ మెకానికల్ విభాగాధిపతి శ్రీమతి చలపాక వెంకటలక్ష్మి, ఇతర టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండకరకం గ్రామంలో సీతం

## ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ప్రత్యేక శిబిరం



మాధవధార, మార్చి 12, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ప్రత్యేక శిబిరం కొండకరకం గ్రామంలో నాలుగవరోజు కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, గ్రామ సచివాలయ పరిధిలో మొత్తం వివిధ రకాల 70 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సతేశ్వరరావు, గ్రామ సచివాలయ అధికారులు, గ్రామ ప్రజల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి కళా శాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్, ఎన్.ఎస్.ఎస్.క్యాడెట్స్, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు హాజరయ్యారు.

# గిరిపుత్రులకు గుణాత్మకమైన విద్యను అందించండి

## గిరిజన విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దండి -విద్యార్థుల ఆరోగ్యపై శ్రద్ధ పెట్టండి -రెగ్యులరైజేషన్‌కు ఎవరికి డబ్బులు ఇవ్వవద్దు : ఐటీడీఏ పీవో వి.అభిషేక్



పాడేరు, మార్చి12, ప్రభాతవార్త

గిరిపుత్రులకు గుణాత్మకమైన విద్యను అందించాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2023 రెగ్యులరైజేషన్ చట్టం 30 సమర్ధవంతంగా అమలు చేసి సిఆర్‌టిను రెగ్యులరైజేషన్ చేసిందని చెప్పారు. రెగ్యులరైన 61 మంది సిఆర్‌టిలతో మంగళవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో సమావేశమై సిఆర్‌టిలను స్కూల్ అసిస్టెంట్లగా నియమిస్తూ నియామక ఉత్తర్వులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 మంది సిఆర్‌టిలకు రెగ్యులర్ చేయడానికి సర్వీసులో కొంత వ్యత్యాసం ఉందని అందరికి రెగ్యులర్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. రెగ్యులర్ చేయడానికి ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని ప్రభుత్వం చట్టం ప్రకారం రెగ్యులర్ చేస్తుందన్నారు. ఎవరైనా వసూళ్లకు పాల్పడితే క్రమశిక్షణా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. మొదటి విడతలో 61 మందికి రెగ్యులర్ చేశామని రెండవ విడతలో మరో వంద మందికి రెగ్యులర్ అయ్యే అవకాశం ఉందన్నారు. అర్హతలు ఉన్న మేరకు అందరికి రెగ్యులర్ చేస్తామని చెప్పారు. రెగ్యులరైన సిఆర్‌టిల వివరాలు నిధి పోర్టల్లో నమోదు చేయడం జరిగిందన్నారు. రెగ్యులరైజేషన్ చట్టం 30,ప్రభుత్వం జి.ఓ. నెం.114ను పకడ్బందీగా అమలు చేస్తామని చెప్పారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. అదే విధంగా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, రెగ్యులరైజ్ చేసిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావం సందర్భంగా పాఠశాలలో

# విద్యార్థులకు ప్లాంకులు పంపిణీ



పాడేరు, మార్చి12,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గ హుకుంపేట మండల కేంద్రంలో డా.వై.ఎస్.ఆర్.టి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 14 ఆవిర్భావం సందర్భంగా హుకుంపేట మోడల్ స్కూల్లో ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ సురేష్ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తేడబరికి సురేష్‌కుమార్ పదో తరగతి విద్యార్థులకు ప్లాంకులు, పెన్నులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా పదో తరగతి పరీక్షలు రాయాలని ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతమైనటువంటి లక్ష్యాన్ని కోరుకోవాలని ఆ లక్ష్యాన్ని చేరింతవరకు అహర్నిశలు కృషి చేస్తూ ఉన్నతమైనటువంటి శిఖరం అధిరోహించాలని చదివే జీవితాన్ని మార్చే ఆయుధమని ప్రతి ఒక్కరు కూడా గుర్తుపెట్టుకోవాలని సురేష్ కుమార్ అన్నారు. అలాగే డా.వైఎస్సార్ ఆశయ సాధన కోసం డాక్టర్ వై.ఎస్.ఆర్ టి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేకమైనటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కోవిడ్ సందర్భంలో గిరిజన ప్రాంతంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహాలు అలాగే పారిశుధ్య కార్మికులకు సేవా కార్యక్రమాలు బ్లడ్ డొనేషన్ క్యాంపులో చాలా కార్యక్రమాలు ఇలా నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరు సేవ దృక్పథంతో ఉండాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనం నుంచే సేవ భావాన్ని అలవలుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట ఏ.టి.డబ్ల్యు రజిని, ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# అల్లూరి జిల్లాలో ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు

## గ్లకోమాపై ప్రజల్లో అవగాహన అవసరం -జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డా.టి.విశ్వేశ్వర నాయుడు

పాడేరు, మార్చి12, ప్రభాతవార్త

ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు సందర్భంగా ఈ నెల 10 నుండి 16వ తారీఖు వరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రజలలో పలు అవగాహన కల్పించుటకై పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అల్లూరి జిల్లా అంధత్వ నివారణ సంస్థప్రోగ్రాం మేనేజర్ డా.టి.విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా.విశ్వేశ్వరనాయుడు మాట్లాడుతూ గ్లకోమా అంటే ఏమిటి? గ్లకోమా అనేది కంటి నరాలకి హాని కలిగించే పరిస్థితుల సమితి అన్నారు. ఆప్టిక్ నాడి కంటి వెనుక భాగంలో ఉందనీ ఇది కంటి నుండి మెదడుకు సంకేతాలను ప్రసారం చేయడంలో సహాయపడుతుందన్నారు. ఆప్టిక్ నరాల దెబ్బతినడం వల్ల అంధత్వం ఏర్పడవచ్చన్నారు. గ్లకోమాలో, ఆప్టిక్ నరాల మీద అసాధారణంగా అధిక పీడనం తరచుగా దెబ్బతింటుందన్నారు. ఆప్టిక్ నరాలకి ఈ నష్టం అంతిమంగా అంధత్వానికి దారి తీస్తుంది. గ్లకోమా లక్షణాలు ఏమిటి? ఎలా ఉంటుందో ఆయన వివరించారు. దృష్టి కోల్పోవడం, మబ్బు మబ్బుగా కనిపించడం, నిరంతర తలనొప్పి, కళ్ళు ఎర్రబడటం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, తరచుగా దగ్గర చూపుకు కంటి అద్దాలు మార్చడం గ్లకోమా కారణాలుగా డా.వుస్వేస్వరనాయుడు వివరించారు. జన్యు పరమైన కారణాలు, పుట్టుకతో వచ్చే లోపాలు, తీవ్రమైన కంటి ఇన్‌ఫెక్షన్, కంటి లోపల రక్త నాళాలు అడ్డుపడటం, అరుదైన సందర్భాల్లో, మునుపటి కంటి శస్త్రచికిత్సలు కావున 40సం. దాటిన ప్రతి ఒక్కరూ దగ్గరలో ఉన్న ఏరియా ఆసుపత్రిలో గాని, జిల్లా ఆసుపత్రిలో గాని కంటి వైద్యులచే పరీక్షలు చేసుకోవాల్సిందిగా డా.విశ్వేశ్వరనాయుడు సూచించారు.

# అవినీతి రహిత పాలన జగనన్నకే సాధ్యం

## ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



చోడవరం, మార్చి 12, ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గంలో మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చొక్కాకుల వెంకటరావు తదితరులు పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకన్నపాలెం చోడవరం ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో విప్పు ధర్మశ్రీ మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతిరహిత పాలన అందించారని చెప్పారు. దేశంలో గల అన్ని రాష్ట్రాలు ఏపీలో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి చర్చించుకుంటున్నాయని ఇన్ని కార్యక్రమాలు అమలు చేయడం ఎలా సాధ్యమైందంటూ అంటున్నారని చెప్పారు. సంఖ్యామానికి అభివృద్ధికి పెద్దపెట్టవేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేవలం సంక్షేమానికే రెండు లక్షల 57000 ఖర్చు చేసిన ఘనత ఆయనకే తగ్గింది అన్నారు. చోడవరం నియోజవర్గంలో గతంలో ఎవరు చేయని విధంగా 3200 కోట్లు రూపాయలు వెచ్చించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అన్నం పెట్టే గోవాడ షుగర్స్‌కు గత పాలకులు కన్నం పెడితే, తమ ప్రభుత్వం ఆ కన్నాన్నిపూడ్చి 80 కోట్ల రూపాయలు గ్రాంట్ ను అందజేసి ఫ్యాక్టరీని నిలబెట్టిందని, రైతాంగానికి న్యాయం చేసిందని చెప్పుకొచ్చారు. అలాగే వాలంటరీ వ్యవస్థ ద్వారా సుపరిపాలన అందిస్తూ ప్రజల ముంగిటికే పాలన తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి దేనిని ఈ నేపథ్యంలో పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరు మరల ప్రతిన బూని రానున్న రానున్న ఎన్నికల్లో మరలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు నాయకులకు ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏదువాక సత్య రావు, ఎంపీపీ కాసులమ్మ, ఉపాధ్యక్షుడు ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు డి వెంకట్రావు, నాయకులు బి.సూర్యనారాయణ చందు రాంబాబు, ఓరుగంటి నెహ్రూ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌష్టికాహార పక్షోత్సవం

## ట్యాగ్ లైన్ పౌష్టికాహార ఫలితాలను సంపూర్ణ పద్ధతిలో మెరుగు పరుద్దాం



పాడేరు, మార్చి12, ప్రభాతవార్త

పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా పాడేరు మండలం పరిధిలో ఉన్నగుత్తులపుట్టు, గబ్బంగి అంగన్వాడీ సెంటర్లో కేంద్రాల్లో పౌష్టికాహార పక్షోత్సవం ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీలు ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి, పాడేరు సీడీపీఓ ఝాన్సీరాణి, సూపర్‌వైజర్లు ఊర్మిళ, లక్ష్మి, ఎంఎస్‌కె అదర్శిని, స్థానిక అంగన్వాడీ పరిధి గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు తల్లులు పాల్గొన్నారు. ఈ సంద్భంగా పిడి సూర్యలక్ష్మి అంగన్వాడిలో అందించే సేవల గురించి, ఫోర్టిఫైడ్ రైస్ గురించి స్థానికంగా దొరికే ఆహార పదార్థాలతో పౌష్టికాహారం గురించి విలువల గురించివివరించారు. ఫోర్టిఫైడ్ రైస్‌లో ఉండే విటమిన్ బి12, ఫోలిక్ యాసిడ్ గర్భిణులలో రక్తహీనత ఎంతగానో తగ్గిస్తుందని గర్భిణీలకు, బాలింతలకు అందించే ఆహారంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ అని మైదాన ప్రాంతంలో కంటే అధికమోతాదులో 22 ఏజెన్సీ మండలాలకు అందించడం జరుగుతుందని వివరించారు. ప్రీ స్కూల్ ద్వారా 3 నుండి 6సం. విద్యను ఆటపాటలలో కూడిన విద్యను, పిల్లలలో అస్సెస్మెంట్ కార్డును అందించడం, రైమ్స్ ఆంగ్లంలోను, తెలుగులోనూ, ప్రీ స్కూల్ కిట్స్ ద్వారా కండరాల అభివృద్ధి శారీరాకాభివృధి, భాషాభివృద్ధి, మేధాభివృధి, సృజనాత్మకత, సామాజికాభివృద్ధి పిల్లలలో ఎలా జరుగుతాయో పీడి వివరించారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు సహకరించండి

## నామినేషన్ ఫైలింగ్‌లో జాగ్రత్తలు తీసుకోండి -కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయ సునీత



పాడేరు, మార్చి12,ప్రభాతవార్త

రానున్న పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియామావళి పక్కాగా పకడ్బందీగా అమలు చేస్తామని, అందుకు అన్ని రాజకీయ పార్టీల వారు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.విజయ సునీత విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణంలోనైన వచ్చే అవకాశం ఉందని, నోటిఫికేషన్ జారీ ఐన తక్షణం నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావాళి అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. 24గం.ల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో రాజకీయ పార్టీలకు చెందిన అంశాలు తొలగించాలని, 48గం.ల్లో పబ్లిక్ ప్రదేశాలలో, 72గం.ల్లో ప్రవేట్ ప్రదేశాలలో తొలగింపులు జరగాలని వివరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎన్నికల కమిషన్‌కు నివేదించి వారి ఆదేశాల మేరకు అదనపు భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మూడు నియోజకవర్గాలకు మూడు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలు గుర్తించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అరకు నియోజక వర్గంలో అరకు తహశీల్దార్ కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పాడేరు నియోజకవర్గంలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్, రెసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, తలారిసింగి (పాడేరు) ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఆయా కేంద్రాలలో అరకు పార్లమెంటరీలోని అసెంబ్లీ సిగ్మెంట్ల కౌంటింగ్ కూడా జరుగుతుందని స్పష్టం చేశారు. జనవరి 22న తుది జాబితా ప్రచురణ నాటికి 7,61,255 మంది ఓటర్లు ఉండగా ప్రస్తుతం జరుగుతున్న సవరణలు, కొత్తగా నమోదైన ఓటర్లు సోమవారం నాటికి ఆరు వేల వరకు పెరిగాయని, మరో 1300 దరఖాస్తులు పెరిగే అవకాశం ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు నామినేషన్ ప్రక్రియపై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని, నామినేషన్ ఫైలింగ్‌లో తప్పులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పార్టీపరంగా నామినేషన్ వేసేవారు ఫారం బి సమర్పించాలని లేకుంటే ఇండిపెండెంట్‌గా పరిగణించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గుర్తులు కేటాయింపు గురించి వివరించారు. ఈ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్ పి.అంబేద్కర్, ఎన్నికల కోఆర్డినేషన్ పర్యవేక్షకులు అరుణ కుమారి, కాంగ్రెస్ పార్టీ తరుపున కే.బాలకృష్ణ, డి.కళ్యాణ్, బిజెపి తరుపున కే.ఆనందరావు, ఎస్.త్రినాథ్, వైఎస్ఆర్‌సిపి తరుపున ఎస్.మంగ్గన్నదొర, టిడిపి తరుపున కే.కృష్ణారావు, బీఎస్‌పి తరుపున ఎస్.అప్పారావు, ఆప్ తరుపున ఎం.వంశీకృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం..



యలమంచిలి, మార్చి 12, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయం వద్ద మంగళవారం వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఘనంగా నిర్వహించారు. వైసీపీ పార్టీ ఆవిర్భవించి 13సం.లు పూర్తి చేసుకుని 14వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసమే పార్టీ స్థాపించారని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందించడంలో ముందంజలో ఉన్నారని భారత దేశంలోనే ఎవరు చేయలేని అటువంటి సంక్షేమ పథకాలను పేద బడుగు బలహీనవర్గాలకు అందజేశారని అన్నారు. అనంతరం మెయిన్ రోడ్ ఆర్టీసీ కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త మార్కెట్ కమిటీ చైర్మన్ దొర మున్సిపల్ కౌన్సిలర్లు వైసిపి నాయకులు, గంధం శివ గోపి దాసరి కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎ.పి గిరిజన విలేకర్ల సేవసంఘం ఆధ్వర్యంలో

# సుజన కోట గంగమ్మ తల్లి ఆలయంలో అన్న సంతర్పణ

## -గిరిజన పాత్రికేయులకు భక్తులు అభినందనలు



ముంచంగిపుట్టు, మార్చి 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు మండలంలో గల గిరిజన పాత్రికేయుల అధ్వర్యంలో పాత సుజనకోట శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముంచంగిపుట్టు గిరిజన ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కూడా మోహన్ రొయ్యల నాగభూషణ్‌లు మాట్లాడుతూ ఏపీటిఆర్ఎస్ అల్లూరి జిల్లా గిరిజన విలేకరుల సేవా సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకారసితులై వారి అడుగుజాడలు నడవాలని ఆలోచన కలిగి మొదటిసారిగా సుజన కోట గంగమ్మ తల్లి జాతర మహోత్సవ సందర్భంగా భక్తులకు ముంచింగిపుట్ గిరిజనవిలేకరుల సేవా సంఘం ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించామని వారు అన్నారు. ఇకపై నుండి మండలంలో పలు సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రణాళిక రూపొందించామని ఆ దిశగా అడుగులు వేసేందుకు కృషి చేస్తున్నామని వారు అన్నారు. ఈ అన్న సంతర్పణ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున స్వీకరించారు. గిరిజన విలేకరులు చేసిన సేవా కార్యక్రమానికి మరెన్నో కార్యక్రమాలు గిరిజన పాత్రికేయులకు అధ్వర్యంలో జరగాలని భక్తులు అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా గిరిజన జర్నలిస్టుల నాయకులు కె.దుర్గ చెండా మత్స్య రాజు, జీ.కోటేశ్వర రావు కె.ఈశ్వర్ కె.అనిల్ పి.భాస్కరరావు కె.రాంబాబు, ఎస్.శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 14వ వైకాపా ఆవిర్భావ దినోత్సవం




గాజువాక, మార్చి 12,ప్రభాతవార్త

గాజువాక వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సమక్షంలో వైకాపా 14వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 13 సంతాలు పూర్తి చేసుకుని 14వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి జెండా ఆవిష్కరణ చేసి,తదనంతరం కేక్ కటింగ్ చేశారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ఆదర్శవంతమైన పరిపాలన అందించిన పార్టీ వైసీపీ అని చెప్పారు. వైఎస్సార్ ఆలోచన, స్ఫూర్తితో వైఎస్ జగన్ పార్టీని స్థాపించారని ఎన్నో ఇబ్బందులు పడి తండ్రి ఆశయం కోసం పోరాడారన్నారు. వైఎస్ జగన్ పోరాటానికి నిదర్శనమే 2019 ఎన్నికల ఫలితాలని పేర్కొన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ అమలు చేశారన్నారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన నాయకుడు, మేనిఫెస్టోను ఇంత పక్కాగా అమలు చేసిన నాయకుడు ఎవరూ లేరని అన్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు తిప్పలదేవన్ రెడ్డి, వార్డు కార్పొరేటర్లు భూపతి రాజు సుజాత, కేబుల్ మూర్తి, మాజీ డిసిఎం ఎస్.పల్లా చినతల్లి, యువశ్రీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు శుభవార్త

## మంత్రి అమర్నాథ్ చొరవతో రూ.5 కోట్ల బకాయిల విడుదల



అనకాపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు ప్రభుత్వం నుంచి వారికి రావలసిన బకాయిల కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. కార్మికుల ఇబ్బందులు తెలిసిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఈ విషయంలో చొరవ తీసుకున్నారు. కార్మికులకు రావాల్సిన బకాయిల విడుదలకు సంబంధించిన అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు ప్రభుత్వం చెల్లించవలసిన ఐదు కోట్ల 18 లక్షల రూపాయలు విడుదల చేశారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని మంత్రి అమర్నాథ్ మింది క్యాంపు కార్యాలయంలో ఫ్యాక్టరీ ఎండి పర్మినెంట్, దినసరివేతన కార్మికులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. వారు మంత్రి అమర్నాధుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో దంతులూరు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి కళాకారుడికి స్ఫూర్తిని ఇస్తుంది




గాజువాక, మార్చి 12,ప్రభాతవార్త

ప్రకృతిని చూసి ప్రతి కళాకారుడు ఉత్తేజితుడు అవుతాడని, తన సృజనాత్మకతను ప్రదర్శిస్తాడని ప్రముఖ చిత్రకారుడు ద్వారపూడి శ్రీనివాస్ మనోహర్ అన్నారు. మల్కాపురం క్రాంతి నగర్‌లోని సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ వన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ చిత్రలేఖనంలో ప్రతి రంగుకు ఒక అర్థం ఉందని అన్నారు. పరిశీలన, అనుకరణ నూతన విషయాల సృష్టికి ఎంతో అవసరమని అన్నారు. అనంతరం చిత్రలేఖనంలోని మెళకువలను సవివరంగా తెలిపారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రముఖ పాత్రికేయులు ఎస్.చలపతిరావు మాట్లాడుతూ పత్రికలు దేశ సమస్యలను సవివరంగా తెలుపుతాయని, పత్రికలు చదవకపోతే దేశం పట్ల అవగాహన ఉండదని అన్నారు. వివిధ పత్రికల ప్రాధాన్యతను తెలిపారు. యువత తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి ఎన్నికల సంస్కరణలపై ప్రసంగించారు. జాతీయ సేవా పథకం యూనిట్-3 ఆధ్వర్యంలో త్రినాధపురంలో నిర్వహిస్తున్న సేవా శిబిరంలో మంగళవారం బృంద చర్చలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మహిళలు రిజర్వేషన్లు అనే అంశంపై ప్రోగ్రాం అధికారి వి.అంజలీదేవి ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు ఆలపించిన గీతాలు ఆహుతులను అలరించాయి.

# ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



గాజువాక, మార్చి 12,ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి రోజూ గ్రంథాలయాలను సందర్శించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని శాఖా గ్రంథాలయ రీజినల్ సెక్రటరీ వెంకట్రావు అన్నారు. మల్కాపురంలోని ప్రకాష్ నగర్‌లో గల శాఖా గ్రంథాలయంలో సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించి, మాట్లాడుతూ గ్రంథాలయాలను సక్రమంగా ఉపయోగించుకుంటే విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణం సులభతరం అవుతుందని అన్నారు. ఉద్యోగాన్ని పొంద దానికి, జ్ఞానాన్ని ఆర్జించడానికి, ఆత్మీయ బంధాలకు గ్రంథాలయాలు ఉపయోగపడతాయని ఆయన అన్నారు గ్రంథాలయంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వలంటీర్లను ఆయన ప్రశంసించారు. అనంతరం 50 మంది వాలంటీర్లు గ్రంథాలయంలో స్వచ్ఛభారత్ ను నిర్వహించి, పుస్తకాలను పరిశుభ్రంగా, వరుసక్రమంలో ఉంచారు. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో జాతీయ సేవాపథక కార్యక్రమాలపై సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి ప్రసంగించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్, ప్రముఖ రచయిత కె. సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరిన టీడీపీ శ్రేణులు



అనకాపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ శ్రేణులు మంగళవారం వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. జీవీఎంసీ 84వ వార్డులో వార్డు ఇంచార్జ్ కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో కరణాల వీధి తెలుగు దేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు శేఖర్ మంత్రి లక్ష్మణరావు. బాబు తన అనుచరులు 25 మందితో తెలుగుదేశం పార్టీనీ వీడి అనకాపల్లి సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ చేతుల మీదుగా వైఎస్సార్ పార్టీ కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో జాయిన్ అయినవారు శేఖరమంత్రి శ్రీకాంత్, బలివాడ సంతోష్, మూర్తి, విష్ణుమూర్తి, సురేష్, రమణ, ఎస్.లక్ష్మి, బి.పద్మావతి, ఎస్.పాపా, జి.గోవింద్, బి.గోవింద్, బి.కమల ప్రియ, రమాదేవి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, గొన్నబత్తుల వెంకటరమణ, పిల్లల శివ అప్పారావు, కేతిరెడ్డి ప్రసాద్, ఉమ్మన పైడ్రాజు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహించడమే జగనన్న లక్ష్యం

## నక్కపల్లికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావాలి : ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఇటువంటి అవకాశాన్ని ఉపయోగించుకొని నక్కపల్లి బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ జాతీయస్థాయిలో ఉత్తమ క్రీడాకారులు తయారుచేసి క్రీడాకారులను మంచి పేరు తీసుకురావాలని రాజ్యసభ సభ్యులు, ప్రస్తుత శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు క్రీడాకారులకు పిలుపునిచ్చారు. నక్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోజిల్లా స్పోర్ట్స్ అథారిటి ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లా స్పోర్ట్స్ అధికారి ఎల్.వి.రమణ ఆధ్వర్యంలో ఆస్ట్రోటర్ఫ్ మినీ హాకీ గ్రౌండ్ ఏర్పాటు చేయుట కొరకు జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి స్పోర్ట్స్ సెస్ నుండి కోటి అరవై లక్షలు నిధులు మంజూరు చేసిన విషయం తెలిసినదే...! ఈ మేరకు మంగళవారం పాయకరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు గొల్ల బాబురావు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణల చేతుల మీదుగా పనులు ప్రారంభోత్సవానికి సంబంధించి ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్ర నుంచి ఆడే క్రీడాకారుల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలాడే విధంగా ప్రోత్సహించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. నక్కపల్లి హాకీ క్రీడాకారులు కష్టార్జితాన్ని గుర్తించి నక్కపల్లిలో ఒక క్రీడా కాంప్లెక్సును నిర్మించేందుకు నిధులు మంజూరు చేయగలిగారంటే అది వైఎస్సార్ ప్రభుత్వం గొప్ప విషయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో కష్టపడి నక్కపల్లికి హాకీలో జాతి స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. వీసం రామకృష్ణ మాట్లాడుతూ నక్కపల్లి బలిరెడ్డి హాకీ క్లబ్ దేశంలోనే ఒక మంచి గుర్తింపు తీసుకొచ్చారని, ఎక్కడో అట్టడుగునున్న నక్కపల్లిని ఈ హాకీ ద్వారా చాటి చెప్పారని ఆ విధంగా ముందడుగులు వేసిన నిర్వాహక్కులను అభినందించారు. ఎంపిపి ఏనుగుపల్లి రత్నం. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగ ఈశ్వరావు, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, మండల పార్టీ అధ్యక్షులు శీరం నరసింహ మూర్తి, ఉప సర్పంచ్ వీసం రాజు, పొడగట్ల పాపారావు, యలమంచిలి తాతబాబు, కొప్పిశెట్టి హరిబాబు, సురకాసుల గోవిందు, గొర్ల గోవిందు, సాదిరెడ్డి శ్రీను, రెడ్డి వరహాలు, మన బాలతాతారావు, గొర్ల బాబురావు, గొడుగులు బంగార్రాజు, అల్లాడ కొండబాబు, కొలనాటి నానాజీ, దేవవరపు వెంకట సత్తయ్య, కర్రి బాబ్జి, అల్లాడ రమణబాబు సిద్ధ బత్తుల నూకతాత, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాణి లలిత, కోచ్ రాంబాబు. బిఎస్ హాకీ ఫౌండర్ సూరిబాబు, కొల్నాటి తాతాజీ, రమణ, కొల్నాటి నానాజీ, పలువురు నాయకులు, క్రీడాకారులు, ఉన్నారు.



# వైఎస్సార్‌కు ఘన నివాళులు...



నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 14 వసంతాలు పూర్తిచేసుకుని 15వ సంతాల్లోకి అడుగు పెట్టిన సందర్భంగా దివంగత నేత వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పిస్తున్న రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణతోపాటు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతలు జయరత్నకుమారి, పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు, పొడగట్ల పాపారావు, పార్టీ నాయకులు వెలగా ఈశ్వరరావు, ఎల్లేటి సత్య నారాయణ, ముద్ద శ్రీను, దేవవరపు వెంకట సత్తయ్య మన బాల తాతారావు, జిల్లా బీసీ సెల్‌లో ఉపాధ్యక్షులు గొర్ల గోవిందు, సాదిరెడ్డి శ్రీను, నవర నూకరాజు శర్మ, పొడగట్ల వెంకటేశ్వరరావు, తల్లా భార్గవ్, గంట తిరుపతిరావు, అల్లాడ కొండబాబు, గొడుగులు బంగార్రాజు తదితరులు ఉన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ ఆవిర్భావ దినోత్సవం..



నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 14 వసంతాలు పూర్తిచేసుకుని 15వసంతా ల్లోకి అడుగు పెట్టిన సందర్భంగా దివంగత నేత వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా పార్టీ జెండా ఎగురవేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్ధిల్లాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా ఉండడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందని అన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి ఎంతమంది ఒకటైన సింగిల్‌గా సింహంలాగా ముఖ్యమంత్రిగా రెండోసారి ఎన్ని కావడం ఖాయం అని అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్క కార్యకర్త రానున్న ఎన్నికలకు కష్టపడి పని చేయాలని రామకృష్ణ పిలుపునిచ్చారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు, పొడగట్ల పాపారావు, పార్టీ నాయకులు వెలగా ఈశ్వరరావు, ఎల్లేటి సత్యనారాయణ, ముద్ద శ్రీను, దేవవరపు వెంకట సత్తయ్య మన బాల తాతారావు, జిల్లా బీసీ సెల్‌లో ఉపాధ్యక్షులు గొర్ల గోవిందు, సాదిరెడ్డి శ్రీను, నవర నూకరాజు శర్మ, పొడగట్ల వెంకటేశ్వరరావు, తల్లా భార్గవ్,గంట తిరుపతిరావు, అల్లాడ కొండబాబు, గొడుగులు బంగార్రాజు, జిల్లా విద్యార్థి విభాగం కన్వీనర్ కొప్పిశెట్టి హరిబాబు తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో అవసరమైన అన్ని సేవలు

మాకవరపాలెం, మార్చి 12, ప్రభాతవార్త



పశువులు ఆరోగ్యంగా ఉంటేనే రైతుకుటుంబాలు ఆర్థిక పరిపుష్టి సాధిస్తాయని దీనికి పశువైద్య చికిత్సాలయాలు ఎంతో దోహదపడ యాని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఈమేరకు మంగళవారం మండలంలోని వజ్రగడ గ్రామంలో పశువైద్యశాలతోపాటు రైతుబరోసా కేంద్రం హెల్త్క్లినిక్ సచివాలయాల నూతన భవనాలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటు ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటుతోపాలు పశువులకు వైద్యచికిత్సా లయాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎటువంటి అసౌకర్యం కలుగ కూడదని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అవసరమైన అన్నిసేవలు ఒకే దగ్గర అంబాటులోనికి తీసుకువచ్చారన్నారు. పేదలు, మద్యతరగతి వారికి సంపూర్ణ ంగా మేలు జరగాలంటే మరో సారి వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కావాలన్నారు. దీనికి ప్రజలు సిద్దంగా ఉన్నారని ప్రతిపక్షాలు ఎన్ని ఏకమైనా అంతిమ విజయం వైసిపి వరించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ వజ్రగడ సర్పంచ్ కాళ్ళగౌరీలక్ష్మి ఎంపిటిసి కె.అచ్చియ్యమ్మ మాజీసర్పంచ్ కాళ్ళ త్రినాద్ మండల వైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనువాసు మండల యూత అధ్యక్షులు పిల్లాశ్రీను పార్టీ సీనియర్ నాయకులు పెట్ల బద్రాచలం మూకల బాలకృష్ణ చిటికిల రమణ జె.కె.రాజు బొడ్డుగోవిందరావు అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో వారంరోజుల్లో అక్రమంగా కలిగిఉన్న

## ఆయుధాలను పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛందంగా అప్పగించాలి : వారం తర్వాత ఆయుధాలు కలగి ఉంటే కేసులు నమోదు :10 సం. జైలు శిక్ష : ఆయుధాలు స్వాధీనం కోసం ప్రత్యేక బృంధాలు ఏర్పాటు : అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

పాడేరు,మార్చి12,ప్రభాతవార్త:



అల్లూరిసీతారామరాజు జిల్లాలో ఉన్న పాడేరు,చింతపల్లి, రంపచోడవరం,చింతూరు పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో గల గిరిజనులు ,గిరిజనేతరుల వద్ద ఎవరికైనా తెలిసి నా గానీ, తెలియక గానీ జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా తుపాకులు డబల్‌బారెల్, సింగిల్ బారెల్,తపంగా తదితర ఆయుధాలు కలిగి ఉంటే వారం రోజుల్లో స్థానిక పోలీస్ స్టేషన్‌లలో స్వచ్ఛంధంగా అప్పగించాలని అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు.మంగళవారం అల్లూరి జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పత్రికా ప్రతినిధులతో ఎస్పీ తుహిన్ సిన్హా సమావేశం ఏర్పాటు చేసారు,ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూఅక్రమంగా ఆయుధాలు కలిగి ఉన్న వ్యక్తులు వారం రోజుల్లోగా ఆయుధాలను స్వచ్ఛంధంగా అప్పగించని యెడల వారం తర్వాత జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో స్పెషల్ ఆపరేషన్ నిర్వహించనున్నామన్నారు.ఈ ఆపరేషన్ కోసంప్రత్యేక బృంధాలను,టాస్క్ ఫోర్సు,స్క్వాడ్‌ల ద్వారా విస్తృతంగా తనిఖీలు చేపట్టనున్నామని ఎస్పి తుహిన్ సిన్హా వెల్లడించారు.వారం గడువు తర్వాత అక్రమంగా ఆయుధాలు కలిగి ఉన్న వారిపై ఇండియన్ ఆరమ్స్ యాక్ట్ 1950 కింద కేసులను నమోదు చేసి నిందితులకు 10 సంవత్సరాలు వరకూ జైలు శిక్ష విధించేలా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.మనుషులకు,జంతువులకు హానీ చేయాలనే ఉద్దేశ్యంతో అక్రమంగా తుపాకీలు,ఫైర్ ఆరమ్స్ కలిగి ఉన్నా ఉపయోగించినా వారిపై కఠినంగా పోలీస్ శాఖ వ్యవహారించనుందన్నారు.ప్రజలు రక్షణలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు.2003 డిసెంబర్ నెలలో పాడేరు ఘాట్ రోడ్డులో రాజాపురం సమీపంలో కిల్లో సుబ్బారావు అనే వ్యక్తి అక్రమంగా లైసెన్సు లేని తుపాకీ ఉపయోగిస్తూ కోతులను వేటాడే క్రమంలో తుపాకీని కాల్చగా తుపాకీలోని గుండు అదుపు తప్పి ఆటుగా బైక్‌మీద వెళుతున్న శరగడం శ్రీధర్ యువకుడు తలపై తగిలి అక్కడిక్కడే మృతి చెందాడని అలాగే అల్లూరి జిల్లాలో అక్రమ తుపాకీలు కలిగ ఇఉండటం వలన కొన్ని సంఘటనలు జరగడంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఎస్పీ తుహిన్ సిన్హా వివరించారు.అంతేకాకుండా వారం తర్వాత అక్రమంగా తుపాకీలు,ఆయుధాలు కలిగిఉన్న వ్యక్తుల వివరాలు సంబందిత పోలీస్ స్టేషన్‌లలో ప్రజలు ఎవరైనా సమాచారం అందజేస్తే వారి వివరాలు పోలీస్ శాఖ గోప్యంగా ఉంచుతుందని ఎస్పీ తుహిన్ సిన్హా హామీ ఇచ్చారు.అక్రమంగా ఆయుధాలు కలిగిఉన్న వ్యక్తుల వివరాలు టోల్ ఫ్రీ నంబర్-100 కు ప్రజలు సమచారం అందించాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచడమే కాకుండా వారికి రివార్డులు కూడా పోలీస్ శాఖ ఇవ్వనుందని ఎస్పీ తుహిన్ సిన్హా ప్రకటించారు.

# రమణమ్మ కుటుంబానికి నిత్యావసర వస్తువులు సహకారం

చోడవరం, మార్చి 12, ప్రభాతవార్త



చోడవరం రైతు బజార్‌లో నివాసముంటున్న పసుపులేటి రమణయ్య కుటుంబానికి మహిళ సమైఖ్య ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు సహకారాన్ని అందజేశారు. రమణమ్మ కుమారుడు చనిపోయిన కారణంగా ఆమె తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో మహిళ సమైఖ్య ఈ సహకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి గోవాడ కనకమహాలక్ష్మి, సోమగల దేవి, నడిగట్ల లక్ష్మీకాంతం, వరలక్ష్మి మరియు మహిళ సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం బాటిళ్లతో ఒకరు అరెస్టు

చోడవరం, మార్చి 12, ప్రభాతవార్త



చోడవరం మండలంలోని నర్సయ్యపేట గ్రామంలో అక్రమ కలిగి వున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మండలంలోని నర్సయ్యపేట గ్రామంలో దుండు వరహాలు వద్ద అక్రమ మద్యం బాటిళ్లు నిల్వ వున్నట్టు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 15మద్యం బాటిళ్లు పోలీసులు స్వాధీనం చేసుకుని వరహాలును అదుపులోకి తీసుకున్నారు. వరహాలు గ్రామంలో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. టిఫిన్ సెంటర్ నిర్వహిస్తూనే బెల్ట్ షాపు ద్వారా అక్రమంగా మద్యం వ్యాపారం చేస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందడంతో ఈ దాడి చేసి పట్టుకున్నారు. కేసు నమోదు చేసి మద్యం బాటిళ్లతో పట్టుబడ్డ వరహాలును పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# మళ్లీవచ్చేది వైసిపి ప్రభుత్వమే..పొత్తు శూన్యమే..!

## మహిళా పక్షపాతి సిఎం జగన్ -'చేయూత' కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు, మార్చి12, ప్రభాతవార్త



జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి,మరలా వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని, టిడిపి, జనసేన,బిజెపి పొత్తుఫలితం శూన్యమే నని, దీనిలో ఎటువంటి సందేహంలేదని పాడేరు ఎమ్మెల్యేకొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని రాజేంద్ర పాలెంలో వెలుగు ఎపిఎం, సిసిలు ఆధ్వర్యంలో డ్వాక్రామహిళలకు వైఎస్ఆర్ చేయూత 4వవిడత చెక్కులపంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ



మహిళా పక్షపాతిగా ఉన్న సిఎంజగన్ మహిళల కోసమే ఎన్నివ సంక్షేమ పథ కాలు అమలు చేస్తు న్నారన్నారు. వైఎస్ఆర్ చేయూత క్రింద 45-60సం.ల వయస్సుగల డ్వాక్రామహిళలకు ఏడాదికి రూ.18750లు చొప్పున నాలుగేళ్లు అందించడం జరిగిందన్నారు. 3910మందికి రూ.7.41కోట్ల రుణా లు అందించినట్టు తెలిపారు. మహిళలు ఆర్థికస్వావలంబన సాధించాలన్నదే సిఎంజగన్ ఉద్దేశ్యమన్నారు. సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రప్రజల ఆదరణను చూరగొంటున్న సిఎంజగన్‌ను ఎవరూ లేని ప్రతిపక్ష టిడిపి, జనసేన, బిజెపిలు అనైతికపొత్తుకు తెరతీసాయన్నారు. అయినా ప్రజలు ఆ పొత్తును విశ్వసించే పరిస్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో సిఎంజగన్‌ను ఆశీర్వదించాల్సిన బాధ్యత ప్రతి మహిళపై ఉందన్నారు. అంతకుముందు ఎంపిపి బడుగురమేష్ మాట్లాడుతూ-టిడిపి,జనసేన, బిజెపినేతలకు ప్రజలుబలలేదని, కేవలం ప్రభుత్వంపై బేనిపోని విమర్శలుచేస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నా రని, దీనిని ప్రజలు నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికసర్పంచ్ పీటా సింహాచలం, వైస్ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, చింతపల్లి ఎంపిచైర్మన్ జైతి రాజులమ్మ, వైసిపి మండల కన్వీనర్ బండిసుధాకర్,వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్‌మెంబరు రేమెల్లగంగాధర్, సర్పంచులు జంపారాజకుమారి, సత్యారావుసోమన్నదొర, నేతలు నర్సిరెడ్డి, సురబోయినసత్యారావు, తిరుపతి, నర్సింహామూర్తి, ఆగూరురాంబాబు, అలాగే వెలుగు ఏపిఎం ప్రసాద్, సిసిలు రమణమ్మ, అప్పలనరస, సిపిలు పాల్గొన్నారు.

# నోరూరించే 'పౌష్టిక' రుచులు.. అంగన్వాడి వంటకాలు..!

## ముగ్ధులైన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపిపి రమేష్, అధికారులు

కొయ్యూరు, మార్చి12, ప్రభాతవార్త



అంగన్వాడికార్యకర్తలు తయారుచేసిన నోరూరించే పౌష్టిక వంటకాలకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి, ఎంపిపి బడుగు రమేష్,వైస్ఎంపిపిలు అప్పనవెంకట రమణ, అంబటినూకాలమ్మ, పలువురు అధికారులు మంత్రముగ్ధులయ్యారు. మంగళవారం మండల కేంద్రంలో వైఎస్ఆర్ చేయూత 4వవిడత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కొయ్యూరు ఐసిడిఎస్‌ప్రాజెక్టు పరిధిలోని పలుఅంగన్వాడి కేంద్రాలకు చెందిన కార్యకర్తలు వివిధ పౌష్టిక పదార్థాలతో తయారుచేసిన వంటకాలను ప్రదర్శించారు. ఈ స్టాల్‌ను తిలకించిన ప్రజాప్రతినిధులు, అధికారులు వాటిని లొట్టలేస్తూ ఆరగించారు. వివిధ రకాలుగా తయారుచేసిన వంటకాలను తిలకించారు. ఇటువంటి పౌష్టికాహారాన్ని అంగన్వాడికేంద్రాల్లోని పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందించడంపట్ల హర్షం వ్యక్తంచేసారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కనకమహాలక్ష్మి, బాలామణి, అంగన్వాడికార్యకర్తలు ఆగూరుఅచ్చియమ్మ, జిపిరమ్యలత, వెంకట రమణమ్మ, రాజేశ్వరి, రత్నకుమారి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శం గ్రామసచివాలయ వ్యవస్థ

## కంఠారం సచివాలయం, ఆర్‌బికెలను ప్రారంభించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు, మార్చి12, ప్రభాతవార్త



గ్రామసచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అభివర్ణించారు. మంగళవారం మండలంలోని కంఠారం గ్రామసచివాలయ నూతనభవనాన్ని, రైతు భరోసాకేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ-గతంలో ప్రభుత్వపథకాలు అర్హులకు అందాలంటే ఎంతో సమయం పట్టేదన్నారు. కాని గ్రామసచివాలయ వ్యవస్థవలన ప్రజలకు చేరువగా ప్రభుత్వపాలన వచ్చిందన్నారు. దీనివలన ప్రజలకు ఆర్థికభారం తగ్గడమేకాకుండా సమయం కలిసివస్తుందన్నారు. అర్హులైన ప్రతీఒక్కరికి సంక్షేమపథకాలు అందుతున్నాయన్నారు. గ్రామసచివాలయ, వాలంటీర్‌వ్యవస్థను తీసుకువచ్చిన సిఎంజగన్‌నే మరలా సిఎంగా చేసుకోవాల్సిన ఆవశ్యకతుందన్నారు.

### ఘనంగా 14వ వైసిపి ఆవిర్భావ దినోత్సవం ..

మంగళవారం మండలంలోని కంఠారం గ్రామంలో ఘనంగా 14వ వైసిపి ఆవిర్భావదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా పాడేరుఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వైసిపిజెండాను ఆవిష్కరించి, అటుపై దివంగతనేత వైఎస్ఆర్ కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ-వైసిపి ఏర్పడి అనతికాలంలోనే అధికారంలోనికివచ్చి దేశంలో ఏ రాష్ట్రంలోలేని పాలన మన రాష్ట్రంలో అందిస్తుందని, దీనికై మరలా సిఎంగా జగన్‌నే గెలిపించుకోవాలని, దీనికి ప్రతీకార్యకర్త శ్రమించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, వైసిపిఅధ్యక్షులు జల్లిబాబులు, జెసిఎస్‌కన్వీనర్ బండిసుధాకర్, ఎగ్జిక్యూటివ్‌మెంబరు గంగాధదర్, మార్కెట్‌డైరెక్టర్ అచ్చుత్, వైసిపినేత గాడిసత్యనారాయణ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, సర్పంచులు పొట్టికశ్రీను, రీమెలశ్రీను, కూడారాజుబాబు, సోమన్నదొర, సుర్లచంద్రరావు. పాటిశేఖర్, జంపారాజకుమారి, ఎంపిటిసి సద్దా మల్లేశ్వరి, పొడుగురత్నం, అప్పనగజ్జయదొర. సత్యారావు, కృష్ణ, చిన్నారావు, తిరుపతి పాల్గొన్నారు.

# 112 ఆలయాలకు నిధులు మంజూరు

## ఆలయనిర్మాణాల శంఖుస్థాపనలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు, మార్చి12, ప్రభాతవార్త



పాడేరు నియోజకవర్గంలోని ఐదుమండలాల్లో 112ఆలయాల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరుచేసినట్టు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని కన్నంపేట, బాలారం గ్రామాల్లో ఆలయాల నిర్మాణాలకుగాను ఆమె శంఖుస్థాపనలు చేసారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ-ఒక్కో దేవాలయ నిర్మాణానికి రూ.10లక్షల చొప్పున మంజూరయ్యాయన్నారు. వాటిలో రూ.8లక్షలు ఆలయ నిర్మాణానికి, రూ.2లక్షలు విగ్రహప్రతిష్టకు వినియోగించనున్నట్టు వివరించారు. 112గ్రామాల్లో స్థానికుల అభీష్టంమేరకు రామాలయంగాని, శివాలయంగాని, గ్రామదేవతల ఆలయంగాని నిర్మించుకోవచ్చునన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల వినతులమేరకు నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, వైసిపిఅధ్యక్షులు జల్లిబాబులు,జెసిఎస్‌కన్వీనర్ బండిసుధాకర్, ఎగ్జిక్యూటివ్‌మెంబరు గంగాధదర్, మార్కెట్‌డైరెక్టర్ అచ్చుత్,వైసిపినేత గాడిసత్యనారాయణ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, సర్పంచులు పొట్టికశ్రీను, రీమెలశ్రీను,కూడారాజుబాబు, సోమన్నదొర, సుర్లచంద్రరావు. పాటిశేఖర్, జంపారాజకుమారి,ఎంపిటిసి సద్దామల్లేశ్వరి,పొడుగురత్నం, అప్పనగజ్జయదొర. సత్యారావు, కృష్ణ, చిన్నారావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తుపాకులను పోలీస్‌స్టేషన్లకు అప్పగించండి : రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల అన్ని గ్రామాలకు చెందినవారు నాటు తుపాకులు, లైసెన్స్ తుపాకులను కలిగి ఉంటేసమీప జెడ్డంగి, రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్లకు వారంరోజుల్లో అప్పగించాలని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సన్యాసినాయుడు తెలిపారు. జిల్లా ఎస్సీ తుహిన్ సిన్హా రంపచోడవరం ఎఎస్పీ జగదీష్ అడహాల్లి వారి ఆదేశాలుతో నిర్వహిస్తున్న ఈకార్యక్రమంలో ఎటువంటి లైసెన్స్ లేకుండా అక్రమంగా ఆయుధాలను కలిగి ఉండటం కూడా నేరమని అన్నారు. ఆయుదాలతో పట్టుకుంటే భారతీయ ఆయుధ నియంత్రణ చట్టం ప్రకారం కేసులను నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా తుపాకులు ఉంటే సమాచారాన్ని జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాథరావు రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య. సిఐ సన్యాసినాయుడు నెంబర్లుకు పోన్ చేసి తెలుపవచ్చునన్నారు.


# చికిలింత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 182 మందికి వైద్యసేవలు



రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత సచివాలయం వద్ద మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్నిసర్పంచ్ కోండ్ల సూరిబాబు ప్రారంబించారు. జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.యామినిప్రియ, చిన్నపిల్లల వైద్య నిపుణులు డా.జీవన్‌లు సంయుక్తంగా 182 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. 30 మందికి కంటిపరీక్షలను ఆప్తాలమిక్ అసిస్టెంట్ నానాజీ నిర్వహించారు. కంటి ఆపురేషన్ నిమిత్తం నలుగురుని కాకినాడ రిఫర్ చేయడం జరిగిందని డా.యామినిప్రియ తెలిపారు. సుగర్ 22 మంది, బిపి 45 మంది, ఆరోగ్య శ్రీ పథకంలో ఒకరిని రిఫర్ చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కోండ్ల సూరిబాబు, డా.యామిని ప్రియ,డా.జీవన్, నానాజీ, యంపిహెచ్ఇఓ కె.లక్ష్మణరావు, హెచ్‌వి బి.వి.రమణ, యం.యల్.హెచ్.పి మురళి,హెల్త్‌అసిస్టెంట్ కోండ్ల రాజబాబు, ఎఎన్ఎమ్ సింహాద్రి, యం.యల్.హెచ్‌పిలు సరస్వతి, లక్ష్మి, భవాని, కుమారి, ఆశవర్కర్లు కె.పద్మ, కె.కాంతం, జె.సత్యవేణి, కె.పార్వతి, యం.విజయలక్ష్మి, 104 పైలెట్ శివకనకరాజు, పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలతో నేడు ప్రజా సంక్షేమపాలన



## మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ

రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయాలతో స్థాపించిన వై.యస్.ఆర్ పార్టీ స్థాపించి 14 యేళ్ళు పూర్తయ్యిందని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. గాంధీబొమ్మ సెంటర్ వద్ద వైయస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి రామకృష్ణ పూలమాలలను వేసారు. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వైయస్ఆర్ ఆశయాలతో తనయుడు నేటి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంక్షేమ పాలన అందిస్తున్నారని అన్నారు. అవినీతికి తావులేకుండా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా పథక లబ్ధి వెళ్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, యువజన అద్యక్షులు నాగులపల్లి కుశరాజు, మండల మహిళా అద్యక్షురాలు చీడిపల్లి శాంతకుమారి, దూసరపాము సర్పంచ్ చీడి శివ, మండల వైసిపి ఉపాద్యక్షులు మంతెన ముసలయ్య, చింతలపూడి వెంకటరమణ, కనిగిరి వీరబాబు, బంటుపల్లి చంద్రరావు,అప్పాని సత్తిబాబు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉన్నతిలో ఉపాధికి 74 మంది ఎంపిక : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొ మ్మంగి మండల ఉపాధిహామీ మీటింగుహాలులో ఉన్నతి కార్యక్రమంలో నిర్వ హించిన ఉపాది అవకాశాలకు 100 మంది రాగా వారిలో 74 మంది ఎంపిక కావడం జరిగిందని యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు తెలిపారు. ఉపాధిహామీ ఏపిఓ సురేష్‌కుమార్, ఉన్నతి జాబ్ కోఆర్డినేటర్ ఎస్.బొజ్జయ్య (అరకు) నిర్వహించిన ఈకార్యక్రమంలో రిటైల్ సేల్స్ సూపర్‌వైజర్లుగా 12మంది, ఎలక్ట్రికల్‌కు 12మంది, డేటా ఎంట్రీ ఆపురేటర్లుగా 14 మంది, వేర్‌హౌస్‌కో ఆర్డినేటర్లుగా 12 మంది,డిగ్రీ పూర్తి అయిన తొమ్మిది మంది పుడ్‌అవుట్ మేనేజర్లు, హౌస్ కీపింగ్‌పీల్డ్ టెక్నీషియన్లుగా 14 మంది ఎంపికయ్యారని ఏపిఓ సురేష్‌కుమార్ వెల్లడించారు. ప్రతీ ఒక్కరూ వారికి నచ్చిన అంశాలల్లో శిక్షణ పొందేందుకు ఎంపిక చేసుకోవడం జరిగిందని సురేష్‌కుమార్ తెలిపారు. మూడు నెలలు పాటు విశాఖపట్నం, అనకాపల్లి, అరకు ప్రాంతాల్లో ఉచిత బోజనం, నివాస సౌకర్యాలతో శిక్షణ ఉంటుందని బొజ్జయ్య అన్నారు. శిక్షణ అనంతరం సర్టిపికెట్ తోబాటు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరావు, ఉన్నతి జాబ్ కోఆర్డినేటర్ ఎస్.బొజ్జయ్య, ఏపిఓ సురేష్‌కుమార్, ఇంటర్వ్యూకు వచ్చిన 74 మంది పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో పోషణ్ పక్వాడా ర్యాలీ

రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగిలో మంగళవారం పోషణ్ పక్వాడా ర్యాలీని సిడిపిఓ యల్.దేవమణి అద్యక్షతన జరిగింది, ఈసందర్భంగా సిడిపిఓ దేవమణి మాట్లాడుతూ ప్రతీ అంగన్‌వాడీ కేంద్ర పరిధిలో తల్లులు, గర్భవతులకు పోషకాహార సమస్య నివారణలో భాగంగా మనకు సహజంగా దొరికే బొప్పాయి, రాగి సిండి వంటలు, ములగాకు, ఆకుకూరలను ఆహారంగా వినియోగించు కోవడం వల్ల రక్తహీనతను నివారించవచ్చుననే అంశాలను అవగాహన కల్పించాలన్నారు. పోషణ్ పక్వాడా అంశాలపై మాట్లాడుతూ సహపోషణ్ పక్వాడాలో గ్రోత్‌మానటరింగ్, పోషకాహార, రక్తహీనతపై ఉన్నత పాఠశాల విద్యార్థులు క్విజ్, వకృత్వ పోటీలు, నీరు పారిశుధ్యంపై ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు పెయింటింగ్ పోటీలు, అంగన్‌వాడీ పరిసరాల పరిశుభ్రత, చెత్త వస్తువులకు పారవేయడం, చేతులు శుభ్రత, స్వదేశీ బొమ్మలను ప్రోత్సాహించడం, శిశుప్రదర్శన వంటి కార్యక్రమాలను నిర్వహిం చాలన్నారు. అనంతరం ప్రాజెక్టు కార్యాలయంలో జరిగిన సమావేశంలో బాల్య వివాహాల నిర్మూలనలో భాగంగా సచివాలయం, డ్వాక్రా భవనం, అంగన్‌వాడీ కేంద్రాలు వద్ద పోస్టర్లను అంటించాలని సిడిపిఓ వర్కర్లుకు సూచించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు అరుణలత, నాగజయలక్ష్మి, అమ్మిరాజు, అమ్మాజీ, యుడిసి సత్యకుమారి, సిబ్బంది చక్రవేణి, అంగన్వడీవర్కర్లు పాల్గొన్నారు..

# వంగవీట మోహనరంగా విగ్రహం ఏర్పాటును అడ్డుకున్న స్థానికులు



ఆరిలోవ, మార్చి 12, ప్రభాతవార్త

బీఆర్‌టీఎస్ రోడ్డు ఇరువైపుల ఉన్న గ్రీన్ బెల్ట్‌లో నేతలు విగ్రహాలు ఏర్పాటు చెయ్యదని స్థానిక 12వ వార్డు పెదగదిలి స్థానిక సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం రాత్రి జెసిబితో గ్రీన్ బెల్ట్ ఉన్న పచ్చని చెట్టును నరికివేసి వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని,ఏర్పాటు చేసేందుకు కొంత మంది కాపునాయకులు సిద్దమవ్వడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసి విగ్రహ ఏర్పాటును అడ్డుకున్నారు. గతంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం, దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఏర్పాటుకై సన్నాహాలు చేస్తే జీవీయంసీ అధికారులు అడ్డుకున్నారని, మరి ఇప్పుడు ఏవిధంగా నేతలు విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇచ్చారని స్థానిక సంఘాలు అవేదన వ్యక్తం చేశారు. దీంతో ఇరువర్గాల మద్య మాట మాట పెరిగి ఘర్షణకు దారితీయడంతో స్థానిక కార్పొరేటర్ అక్కరమాని రోహిణి అక్కడకు చేరుకొని సమస్యను సర్దుమనిగించే ప్రయత్నం చేశారు.

# అనుమతిలేని ఆయుధాలు కలిగి ఉన్న వ్యక్తులు పోలీసు స్టేషన్‌లో సరెండర్ చేయాలి

## చింతూరు ఎఎస్‌పి రాహుల్ మీనా

చింతూరు డిశంబర్ 12ప్రభాతవార్త



అనుమతి లేని తుపాకులు కలిగి ఉన్న వ్యక్తులు వాటిని తమకు అందుబాటులో ఉన్న పోలీసు స్టేషన్‌లో సరెండర్ చేయాలని చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా ఒక ప్రకటనలో కోరారు.జిల్లా యస్.పి.తూహీన్‌సిన్హా ఆదేశాల మేరకు తపంచా,నాటుతుపాకి, జంతువులను వేటాడే వంటి తుపాకులు ఎవరైనా కలిగి ఉంటె వారం రోజుల్లో ఠాణాల్లో అందజేయాలని,లేని పక్షంలో పోలీసు శాఖ తీసుకునే చట్టపరమైన చర్యలకు బాధ్యులు కావాల్సి ఆయన హెచ్చరించారు.ఎవరైనా రహస్యంగా తుపాకులు వాడుతున్నట్టు తమకు తెలిస్తె పోలీసు అధికా రుల కు తెలియజేస్తె తగిన పారితోషకం ఇవ్వటంతో పాటు వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

# ఆయుధాలు కలిగి ఉంటె సరెండర్ చేయాలి.. లేకుంటే చర్యలు తీసుకుంటాం

చింతూరు డిశంబర్ 12ప్రభాతవార్త



డొంకరాయి పోలీసు స్టేషన్ పరిధిలోని బుడ్డగండి తదితర ప్రాంతాల్లో ఎవరైనా వ్యక్తులు నాటుతుపాకులు,జంతువులను వేటాడే తుపాకులు కలిగి ఉంటె తక్షణం డొంకరాయి పోలీసు స్టేషన్‌లో సరెండర్ చేయాలని ,లేకుంటె కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా యస్.పి. తూహీన్‌సిన్హా ఆదేశాల మేరకు,ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి ,చింతూరు ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి,చింతూరు సిఐ గజేంద్రా ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎవరైనా తపంచా, నాటుతుపాకి ,జంతువులను వేటాడే వంటి తుపాకులు ఎవరైనా కలిగి ఉంటె వారం రోజుల్లో ఠాణాల్లో అందజేయాలని,లేని పక్షంలో పోలీసు శాఖ తీసుకునే చట్టపరమైన చర్యలకు బాధ్యులు కావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఎవరైనా రహస్యంగా తుపాకులు వాడుతున్నట్టు తమకు తెలిస్తె పోలీసు అధికారులకు తెలియజేస్తె తగిన పారితోషకం ఇవ్వటంతో పాటు వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

# రాగిపిండితో పౌష్టికాహార లోపాన్ని సరిదిద్దవచ్చు : ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య



చింతూరు డిశంబర్ 12ప్రభాతవార్త

రాగి పండితో పౌష్టికాహార లోపాన్ని సరిదిద్ద వచ్చని చింతూరు ఐటిడిఎ పిఓ కావూరి చైతన్య స్పష్టం చేశారు.మంగళవారం ఆయన ప్రభుత్వం బియ్యానికి బదులుగా ,ప్రతి తెల్లరేష్‌కార్డు దారుడికి ఒక కేజి రూ॥11 చోప్పన అందజేస్తుందని,ఈ సదవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని,రాగి పిండితో చేసిన జావ,ఆహారం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని,బరువు తగ్గటం,ఎముకలు బలంగా మారటం వంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.కాబట్టి చింతూరు డివిజన్‌లోని ఎటపాక,చింతూరు,కూనవరం,వి.ఆర్.పురం మండలాలకు చెందిన ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# 9వ రోజుకు చేరిన లారీ యూనియన్ ఆందోళన

చింతూరు డిశంబర్ 12ప్రభాతవార్త





చింతూరు కలప డిపోనుండి కలప తరలించటానికి తమ వాహనాలకు కాకుండా ,బయట నుంచి వచ్చే వాహనాలకు అవకాశం కల్పిస్తూ తమ పొట్టకొడుతున్నారని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ లారీ యూనియన్ నాయకులు చింతూరు కలప డిపో ముందు చేపట్టి ఆందోళన మంగళ వారం 9వ రోజుకు చేరింది.ఈ ఆందోళనలో నక్కా శ్రీను,బాబ్‌జి, వనారాయణ, రామదుర్గ, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

# నేడు అడ్డతీగలలో జరిగే చేయూత సభకు లబ్దిదారులు తరలిరండి

## ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలకేంద్రంలో 13 తేదీ బుధవారం జరిగే వైయస్ఆర్ నాలుగో విడత చేయూత కార్యక్రమ భారీ బహిరంగసభకు మండలంలో గల 2916 మంది లబ్ధిదారులు తరలి రావాలని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు కోరుతున్నారు. ఈకార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ముఖ్యఅతిధులుగా వస్తున్నారని యంపిడిఓ వెల్లడించారు.

## పెద్ద తీనార్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష



నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

పల్లెల్లో ప్రతిష్టాత్మంగా జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. గుడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగేశ్వర రావు, కార్యదర్శి అప్పలరాజు, ఏఎన్ఎం సత్యవతి, డి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు సత్కారం



నక్కపల్లి,మార్చి 12, ప్రభాతవార్త

గ్రామంలో ఉత్తమ సేవలు అందించిన గ్రామ వాలంటీర్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సత్కరించే కార్యక్రమంలో భాగంగా పార్టీ 14 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండలంలోని దేవవరం గ్రామంలో సర్పంచ్ గొర్ల రాఘవకుమారి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా రాజ్యసభ సభ్యులు, ప్రస్తుత శాసనసభ్యులు గొల్ల బాబురావు చేతుల మీదుగా సత్కరించారు. వార్డుల్లో ప్రజలకు అందిస్తున్న వాలంటీర్ సేవలను మర్చిపోలేని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, ఎలమంచిలి తాతబాబు, జిల్లా సచివాలయాల కో-కన్వీనర్ సురకాసులు గోవిందు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, పార్టీ నాయకులు గొర్ల బాబురావు, ముకుందరాజుపేట శ్రీను, దేవర సత్తిబాబు, అల్లు రమణ, బచ్చుల రాజు మన బాల దేవుళ్ళు, ఎరుపల్లి నగేష్, ముసలయ్య, గోవిందు కరణం ఈశ్వరరావు, మాజీ జెడ్పిటిసి నీలెంద్రేశ్వరరావుతోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## దుష్టశక్తులు ఎంతమంది ఒకటైన జగనన్నను ఏమీ చేయలేరు

### పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు



నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు దూరం చేయాలని ఎంతమంది దుష్టశక్తులు ఒకటైన ఒక్కడిగా సింహం లాగా ఎదుర్కొని ఈ రాష్ట్రానికి ప్రజలు కోరుకునే ముఖ్యమంత్రిగా రెండోదప వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నిక కావడం ఖాయమని, ఇందులో ఎటువంటి సందేహం లేదని రాజ్యసభ సభ్యులు, ప్రస్తుత శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు అన్నారు. మండలంలోని దేవవరం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు సిరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 14వ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆయన పార్టీ జెండాను సందర్భంగా మండలంలోని దేవవరం గ్రామంలో సర్పంచ్ గొర్ల రాఘవకుమార్ ఆధ్వర్యంలో ఎగురవేశారు. 2024 ఎన్నికల్లో ఎంతమంది ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్ మోహన్ రెడ్డి కావడం ఖాయమని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ప్రజలు జగన్ వైపు ఉన్నారని జగన్ చేసిన సంక్షేమ కార్యక్రమాలు శ్రీరామరక్షగా పనిచేస్తాయని బాబురావు అన్నారు. ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి విజయానికి పాయకరావుపేట నియోజకవర్గంలో తనను ఆదరించిన విధంగా కంబాల జోగులు కూడా ఆదరించి విజయానికి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, ఎలమంచిలి తాతబాబు, జిల్లా సచివాలయాల కో-కన్వీనర్ సురకాసులు గోవిందు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, పార్టీ నాయకులు గొర్ల బాబురావు, ముకుందరాజుపేట శ్రీను, దేవర సత్తిబాబు, అల్లు రమణ, బచ్చుల రాజు మన బాల దేవుళ్ళు, ఎరుపల్లి నగేష్, ముసలయ్య, గోవిందు కరణం ఈశ్వరరావు, మాజీ జెడ్పిటిసి నీలెంద్రేశ్వరరావుతోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు మూడు బంగారు పతకాలు ఒక సిల్వర్ పతకం



ఎటపాక,మార్చి 12 ప్రభాతవార్త

ఈనెల 9,10, 11వ తేదీలలో హైదరాబాదు చందానగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు మూడు బంగారు పతకాలు ఒక సిల్వర్ పతకం సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి తెలిపారు. 69 కేజీల విభాగంలో, మామిడి భూమికకు సిల్వర్ పతకం మాస్టర్ 274 కేజీల విభాగంలో మహంతి వెంకటకృష్ణా (సుధా జ్యూవెలర్స్ అధినేత)కి బంగారు పతకం, మాస్టర్ 483 కేజీల విభాగంలో గొర్రె దుర్గేశ్వరరావుకి బంగారు పతకం, మాస్టర్ 4 105 కేజీల విభాగంలో గాలి రామ్మోహన్‌రావుకి బంగారు పథకం సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను, భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ, జీవి రామిరెడ్డి, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల నాయకులు, పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి, సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు, తదితరులు అభినందించారు.

## లబ్ధిదారులకు సెంటు భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత



గాజువాక, మార్చి 12,ప్రభాతవార్త

జీవీఎంసీ 67వ వార్డు అశోక్ నగర్ జోగవాని పాలెం సాయిరాం నగర్ సచివాలయాల్లో నిరుపేద లకు నవరత్నాలు పథకాల్లో భాగంగా సెంటు భూమి రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. మంగళ వారం జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎం ఎస్ చైర్మన్, వార్డ్ వైకాపా ఇంచార్జ్ పల్లా చినతల్లి మాట్లాడుతూ వార్డులో 600 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం వైకాపా తోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, మండల కన్వీనర్లు పళ్ళ రజిని, రామకృష్ణ, అన్నపూర్ణ, సాహిద్, డైరెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవధాన్యాలు సాగుపై అవగాహన



గొలుగొండ, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలో పాకలపాడు గ్రామంలో నవధాన్యాలు సాగు నేలతల్లి బాగు అనే కార్యక్రమం నిర్వహంచారు. గ్రామంలో ముందుగా అవగాహనా కార్యక్రమం ర్యాలీ ద్వారా నినాదాలు వినిపించారు. అనంతరం స్టేట్ రిసోర్స్‌పర్సన్ దేవుళ్ళు మాట్లాడుతూ అనేక పోషకాలు కలిగిన నవధాన్యాలను పండించడం ద్వారా నేల అభివృద్ధి కాకుండా పుష్టికరమైన ఆహారం కూడా లభిస్తుందన్నారు. అందరికి అవగాహన కల్పించి పిఎండిఎస్ ఉపయోగాలు లాభాలు గురించి 365రోజులు గ్రీన్ కవర్ గురించి రైతులకు తెలిపారు. ప్రతీ ఒక్కరూ పిఎండిఎస్ సాగుకు అనుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గొల్లు మాణిక్యం, ఎస్ఆర్ పి.దేవుళ్ళు, ఎంటీకే వరలక్ష్మి, అప్పారావు, నూకరత్నం, ఐసిఆర్ పిఎస్ రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చర్మవ్యాధులు రాకుండా చర్యలు



హుకుంపేట, మార్చి 12, ప్రభాతవార్త

మన్యంలో ప్రతి పాఠశాలలో విద్యార్థులకు చర్మవ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ తెలిపారు. మండల కేంద్రంలో గల ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన చర్మవ్యాధుల ప్రత్యేక వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక విద్యార్థికి చర్మవ్యాధి ఉంటే తన చుట్టూ ఉన్న విద్యార్థులందరికీ సోకే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి గిరిజన ప్రాంతంలో గల ప్రతి పాఠశాలలో చర్మవ్యాధుల నిర్మూలనకు చర్యలు చేపడతామన్నారు. మన్యంలోగల పాఠశాలల విద్యార్థుల వ్యాధులపై పైలట్ ప్రాజెక్టు తయారుచేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులు ఎటువంటి చర్మవ్యాధుల గురికాకుండా ఉండేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. చర్మవ్యాధులు గల విద్యార్థులలో చదువుపై కనబరచడం లేదని వారిలో ఆత్మవిశ్వాసం నింపి ఎటువంటి లేకుండా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంచడానికి తగు చర్యలు చేపట్టనున్నట్లు న్న పేర్కొన్నారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేటట్టు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి సలహాలు సూచనలు ఇచ్చి ఆరోగ్యవంతులకు ఉంచే బాధ్యతలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ జమాల్ బాషా, ఎటిడబ్ల్యూఓ రజిని, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం తెదేపాతోనే..



గాజువాక, మార్చి 12,ప్రభాతవార్త

జీవీఎంసీ 61వ వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి సోమేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన, పశ్చిమ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి గణబాబు ప్రచారంలో భాగంగా మంగళవారం ప్రియదర్శని కాలనీ మసీదు వీధి, ప్రకాష్ నగర్, ఏడుగుళ్ళు జంక్షన్, బాబుజి కాలనీ, ఇండస్ట్రియల్ కాలనీ వరకు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు తెలిపారు. బీసీల డిక్లరేషన్ గురించి వివరిస్తూ, అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాల కోసం ప్రజలకు వివరించి, రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యేగా గణబాబుని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రతినిధి కాకి పోలిరెడ్డి, నాయకులు ఉరుకూటి దేవిడ్, చింతలపూడి సత్యనారాయణ, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## ముగిసిన మహాశివరాత్రి ఉత్సవాలు

### గాయకులు కళాకారులను సన్మానించిన ధర్మశ్రీ



చోడవరం, మార్చి 12, ప్రభాతవార్త

ఈనెల 6వ తేదీ నుంచి చోడవరం స్వయంభు గౌర విశ్వర స్వామి వారి సన్నిధిలో దేవాదాయశాఖ ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా శివరాత్రి ఉత్సవాలు సోమవారం రాత్రితో ముగిసాయి. చివరి రోజు స్వామివారికి పుష్పాంజలి సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనేక మంది భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీతోపాటు పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సినీ మ్యూజికల్ నైట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నేపథ్య గాయకులు ఇండియన్ ఐడియల్ కారుణ్యతో పాటు పలువురు టీవీ సినీ కళాకారులను విప్ ధర్మశ్రీ ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కారుణ్య ఆలపించిన గేయాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ప్రతి ఏడాది కూడా ఇక్కడ జరిగే శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే ధర్మశ్రీ ఆధ్వర్యంలో సినీ గాయకులను నటులను తీసుకొచ్చి సత్కరించడం జరుగుతుంది దాంట్లో భాగంగానే కారుణ్యత పాటు పలువురు నటులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చోడవరంలో నెలకొన్న ప్రసిద్ధ శివాలయంలో ఉత్సవాలు ఒక ప్రత్యేకతను సంతరించుకుంటాయన్నారు. మహిమగల శివుని ఆశీస్సులు అందరికి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గూనూరు సత్యనారాయణ, సభ్యులు పి.మల్లిక్, పుల్లేటి వెంకట రావు, బి.రామ్ నరేష్, పి.రవివర్మ, కందర్ప కృష్ణమూర్తి,ఉత్సవ ప్రోత్సాహకులు పి.జయదేవ్, ఈవో ఎస్వీ ఎస్ ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కే చలపతి, వెంకట్రావు, శ్రీను తదితరుల ఆధ్వర్యంలో స్వామివారికి పూజాది హెూమాధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## నాటు తుపాకులు వాడితే చట్టపరమైన చర్యలు తప్పవు



రంపచోడవరం, మార్చి 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు రంపచోడవరం సర్కిల్ పరిధిలో ఎవరైనా తెలిసి తెలియక జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా తుపాకులు గాని నాటుతుపాకులు కలిగి ఉన్నా తక్షణమే స్వచ్ఛందంగా మీ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లో వారం రోజు ల్లోగా అప్పగించవలెను అని లేనియెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో బడునని రంపచోడవరం సీఐ వాసా వెంకటేశ్వరావు తెలిపారు. అదేవిధంగా అక్రమంగా ఆయుధాలు కలిగి ఉన్న వారి సమాచారం తెలియజేసిన వారికి నగదు బహుమతి ఇవ్వబడును అని వారి వివరాలు గోప్యంగా ఉంచబడునని తెలిపారు.

## అరకులోయలో ఘనంగా వైఎస్సార్సీపీ అవిర్భావ దినోత్సవం

### రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ



అరకులోయ, మార్చి 12, ప్రభాతవార్త

అరకులోయలో మంగళవారం వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా రేగం మత్స్య లింగం అలాగే అరకులోయ నియోజకవర్గం చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. అక్కడ నుండి స్థానిక ఏరియా ఆసుపత్రికి చేరుకొని అక్కడ రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అనంతరం అరకులోయలో ప్రధాన రహదారిలో నూతనంగా వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంను ఆ పార్టీ అరుకు అసెంబ్లీ పరిశీలకులు శోభ హైమావతి దేవి చేతుల మీదగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేగం మత్స్యలింగం మాట్లాడుతూ జన హృదయ నేత, పేదల పెన్నిధి, సంక్షేమ రథసారధి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో గడిచిన 13ఏళ్లలో ఎన్నో సవాలను అధిగమించి, సంపూర్ణ ప్రజా బలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలును అమలు చేయడంతో పాటు, అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇలాంటి ప్రజా పరిపాలన కొనసాగాలంటే తిరిగి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అరకులోయ అసెంబ్లీ వైఎస్సార్సీపీ పరిశీలకులు శోభా హైమావతి మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు ఐకమత్యంతో రానున్న ఎన్నికలలో ఐకమత్యంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల జడ్పిటిసి శెట్టి రోషిణి, ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, అరకులోయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిల్లో రాజా రమేష్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శోభా సోమేశ్వరి, మండల పార్టీ అధ్యక్షుడు లోకోయి లక్ష్మణ్‌కుమార్, కార్తికో అరుణ కుమారి, పద్మాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత, సుక్ర, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, వివిధ ప్రభుత్వ నామినేట్ హెూదాలో ఉన్న పలువురు చైర్మన్లు, డైరెక్టర్లు వైఎస్సార్సీపీ స్టేట్, జిల్లా, మండల అన్నీ విభాగాల ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15న జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయండి

### కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు పొలమరశెట్టి ఆదిమూర్తి



మునగపాక, మార్చి 11, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 15న కాంగ్రెస్ పార్టీ తలపెట్టబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు పోలమరశెట్టి ఆదిమూర్తి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల విచ్చేయుచున్నారని కావున స్టీల్‌ప్లాంట్ను కాపాడుకుని బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న స్టీల్‌ప్లాంట్‌ను బిజెపి ప్రైవేటీకరణ చేయడం దీనికి వైసిపి సహకరించడం సరికాదన్నారు. ప్రజల గమనించి రానున్న ఎన్నికల్లో టీడీపీకి వైసీపీకి బీజపీకి బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయడంతో పాటు ప్రత్యేక హెూదా కూడా ఇస్తారని రాహుల్ గాంధీ మొదటి సంతకం ప్రత్యేక హెూదా మీద పెడతామని వాగ్దానం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ అభయం కింద ప్రతి పేద కుటుంబానికి ప్రతి నెల ఫస్ట్ తారీకున మహిళ అకౌంట్లోకి రూ.5 వేలు ఇస్తామని వాగ్దానం చేశారు. వైఎస్ షర్మిలమ్మ కనుక ప్రజలంతా గమనించి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు




పీఎం పాలెం, మార్చి 12, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాలో నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించడంలో పేరు గాంచిన నాయుడుతోటలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ప్రపంచ గ్లకోమా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రినుంచి వేపగుంట వరకు గ్లకోమా వ్యాధి అవగాహన దాని నివారణపై ఒక ర్యాలీని నిర్వహించారు. డా.టి.రవీంద్ర గ్లకోమా సీనియర్ నిపుణులు ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఆసుపత్రి డా.లక్ష్మి, మంజువల్లి, కవిత దేవి, సువర్ణ, శశి, ఉద్యోగులు పాల్గొన్నారు. డా.రవీంద్ర మాట్లాడుతూ గ్లకోమా అనేది నిశ్శబ్దంగా కంటి చూపును అపహరించే వ్యాధి అని, ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకుని వ్యాధి నిరోధానికి ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శంకర్ ఫౌండేషన్ అన్ని రకాల శస్త్ర చికిత్సలకు మెరుగైన వైద్యం అందించడంలో పేరు గాంచిందని పేర్కొన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు గ్లకోమా వ్యాధిపై దాని నివారణపై అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆసుపత్రి డిజిఎం కె.బంగార్రాజు తెలిపారు.

## మహిళలు పురుషులకు సమానంగా అన్ని రంగాల్లో రాణించాలి

### ఎం.ఇ.ఒ. వివి లక్ష్మీనారాయణ పిలుపు



వి.ఆర్.పురం, మార్చి 12,ప్రభాతవార్త

మహిళలు పురుషులకు సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని వి.ఆర్.పురం ఎం.ఇ.ఒ. వివి లక్ష్మీనారాయణ మహిళలకు పిలుపు నిచ్చారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, మంగళవారం యూ.టి.ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రం రేఖపల్లిలోని మినీ గురుకుల పాఠశాలలో సి.హెచ్ శాంత కుమారి, ఎం.విజయ కుమారిల అధ్యక్షతన మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కత్తిరించి ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎం.ఇ.ఒ లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ఆకాశంలో సగంగా ఉన్న మహిళలు సగర్వంగా తలెత్తి, జాతి, కుల, మత వ్యత్యాసాలను మరచి విద్యా, ఉద్యోగాలు, రాజకీయాలు అన్నింటా ఎదిగే సమయం ఆసన్నమైందన్నారు. జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు పాయం వెంకటలక్ష్మి మాట్లాడారు. మహిళలందరూ ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, బాలిక విద్యను ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వ రంగ వ్యవస్థలో మహిళలకు 50% రిజర్వేషన్ల కోసం పోరాడుదామని సాటి మహిళలకు ఆమె పిలుపు నిచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల మహిళలను చైతన్యవంతం చేసే విధంగా విద్యావంతులైన మహిళలు కృషిచేయాల్సిన బాధ్యతను ఆమె గుర్తుచేశారు. కార్యక్రమంలో టి.విజయ్‌కుమారి, ఎస్.విజయ్ కుమారి, ఎస్.రమణకుమారి, ఎస్.రమ్య, కె.శారద, వి.భవాని, శాంతికుమారి. ఎం.విజయ, వి.శాంతి, ఎస్.శాంతి, ఎం.సుబ్బలక్ష్మి, ఎం.సుబ్బమ్మ, జి.శ్రావణి, సత్యవతి, వరలక్ష్మి, ఎం.మీనా, కె.పోశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫిషరీస్ జేడీ లాల్ మొహమ్మద్ షేక్‌పై కేసు నమోదు

### లైంగికగా వేధిస్తున్నారని ఫిర్యాదు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

లైంగికగా తోటి ఉద్యోగినిని వేధిస్తున్నారని ఫిర్యాదు అందడంతో ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ లాల్ మొహమ్మద్ షేక్‌పై కేసు నమోదు ఆయన విషయం మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఫిషింగ్ హార్బర్ సమీపంలోని మత్స్యశాఖ విభాగంలో జాయింట్ డైరెక్టర్‌గా లాల్ మొహమ్మద్ షేక్ ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. ఇదే విభాగంలో జూనియర్ అసిస్టెంట్ ఫైలాల్ మొహ్మద్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్టు స్థానిక వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసులు విచారించి అతనిపై సోమవారం కేసు నమోదు చేశారు. లాల్ మొహమ్మద్ గతంలో నెల్లూరు, కాకినాడలో విధులు నిర్వహించే వారని, అక్కడ కూడా ఆయన మహిళా ఉద్యోగుల పట్ల ఇలాగే వ్యవహరించేవారని ఆరోపణలు ఉన్నాయి. గత రెండు నెలలుగా ఈయన విశాఖలోని ఫిసిరీస్ డిపార్ట్మెంట్లో జేడీగా విధులు నిర్వహిస్తున్నారు. లైంగిక వేధింపులు కేసు నమోదు కావడంతో, లాల్ మొహమ్మద్ వ్యవహారం ఫిషింగ్ హార్బర్‌లో చర్చనీయంగా మారింది. సిఐ భాస్కరరావు నేతృత్వంలో ఒకటో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### తుపాకులు కలిగి ఉన్న వారు అప్పగించకపోతే

## చట్టపరమైన చర్యలు :అడ్డతీగల సిఐ ఆర్.రవికుమార్



అడ్డతీగల, మార్చి12,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల పోలీసు సర్కిల్ పరిధిలోగల అడ్డతీగల, దుచ్చర్తి, వై.రామవరం గంగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామ ప్రజల ఎవరి వద్దనైన నాటు తుపాకులు గానీ, లైసెన్స్ లేనటువంటి ఆయుధాలు గానీ ఉన్నట్లయితే వారం రోజులలోపు సంబంధిత పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛందంగా అందచేయాలని అడ్డతీగల పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.రవికుమార్ తెలిపారు. అనుమతి లేకుండా అక్రమంగా ఆయుధాలు కలిగివున్నచో, వారం రోజులలోపు స్వచ్ఛందంగా సంబంధిత పోలీసుస్టేషన్‌లో అప్పగించిని యెడల వారిపై భారతీయ ఆయుధాల చట్టం ప్రకారం కేసులు నమోదుచేసి, చట్ట ప్రకారం వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎవరి వద్దనైనా అక్రమంగా ఆయుధాలు కలిగివున్న వారి సమాచారాన్ని తెలియపరచాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడినని సీఐ ఆర్ రవికుమార్ అన్నారు.

## చట్ట వ్యతిరేక ఆయుధాల వినియోగం నేరం

### ఆయుధాలు కలిగి ఉంటే రక్షణ శాఖకు అప్పగించండి -అనుమానిత వ్యక్తులతో ప్రజలు అప్రమత్తంగా ఉండండి : జీకేవీధి ఎస్ఐ అప్పలసూరి



గూడెంకొత్తవీధి, మార్చి 12, ప్రభాతవార్త

చట్టవ్యతిరేక నాటు తుపాకులు నాటు బాంబులు, ఇతర ఆయుధాల సామాగ్రి కలిగి ఉంటే తక్షణమే తమకు సమాచారం అందించి ఆయుధాలను అప్పగించాలని జీకేవీధి ఎస్ఐ అప్పలసూరి మండల ప్రజానీకానికి తెలిపారు. చట్ట వ్యతిరేక ఆయుధాల వినియోగం నేరమని పోలీసు శాఖ ఆదేశాలను ఉల్లంఘించి అనధికారికంగా ఎవరైనా నాటు తుపాకులు బాంబులు వినియోగిస్తూ పోలీసుల దాడులలో పట్టుపడిన లేదా సమాచారం తెలిసిన ఇండియన్ ఆర్మ్స్ యాక్ట్ ప్రకారం చట్ట పరంగా చర్యలు చేపట్టి శిక్ష విధించబడునని హెచ్చరించారు.అలాగే మండల పరిధిలో ఇటీవల కాలంలో ప్రజలకు భయభ్రాంతులకు గురి చేసే విధంగా అనుమానిత వ్యక్తులు గాని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం వస్తే తమ దృష్టికి సమాచారం అందించాలని పూర్తి నిర్ధారణ కాకుండా ఎవరు భయభ్రాంతులకు గురి కావద్దని ఎటువంటి తప్పుడు పుకార్లను వదంతలను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. అనుమానితులుగా ఎవరైనా వ్యక్తులు సంచరిస్తే 9440904236, 9440904235, 9440904234 నంబర్లకు సంప్రదించి సమాచారం అందించాలని కోరారు.

## వాలంటీర్లకు సత్కారం



నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలోని గొడి చెర్ల సచివాలయం పరిధిలో పనిచేసిన వాలంటీర్లు ఉత్తమ సేవలు అందించడంతో రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించి సత్కరించే కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ అల్లు పార్వతి, రమణలు కలిసి కార్యదర్శి శివలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు యందనపు రమణ, వైకాపా నాయకులు నల్లల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## మంచి ఫలితాలు సాధించాలి : అయినంపూడి బంగార్రాజు



నక్కపలి, మార్చి 12, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని గ్రామానికి పేరు తీసుకు రావాలని పిఏసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి బంగార్రాజు (మణిరాజు) విద్యార్థులకు సూచించారు. మంగళవారం ఉన్నత పాఠశాలలో అనంతలక్ష్మి సేవా సంఘం అధ్యక్షులు పెనుమత్స అప్పలరాజు ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన విద్యా పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తోపాటు ఉపాధ్యాయులు సేవా సంఘం ముందుకు వచ్చినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కల్లేపల్లి నాగరాజు, టిఎస్ఎన్ రాజు, చిన్న బాబు, బాజీరాజు సభ్యులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం



నర్సీపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ అధ్యక్షత జరిగింది. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, జనసేన పార్టీ కౌన్సిలర్ కూడా హాజరు కాలేదు. వైసిపికి చెందిన కౌన్సిలర్లు మొత్తం హాజరయ్యారు. చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశం ప్రారంభమైన వెంటనే 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి మాట్లాడుతూ అత్యవసర సమావేశం ఎందుకు ఏర్పాటు చేశారనే అంశంపై కమిషనర్ సమగ్రమైన సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఒక వైపు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాలేదని, ఈ పరిస్థితుల్లో అత్యవసర సమావేశం ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. కమిషనర్ రవిబాబు మాట్లాడుతూ మారిన ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా మున్సిపాలిటీ ఆమోదం కావాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభివఅద్ధి పనులకు సంబంధించి బిల్లుల మంజూరుకు మున్సిపాలిటీ ఆమోదం లేకుండా బిల్లులు మంజూరయ్యే పరిస్థితి లేకపోవడంతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించి తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని వివరించారు.

## గొడిచెర్లలో వివిధ కాలనీలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ



నక్కపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి మండలంలోని గుడిచర్ల గ్రామంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం విస్తృత ప్రచారం టిడిపి నాయకులు నిర్వహించారు. ఇదిలా ఉండగా కాలనీలోని ప్రతి ఇంటికి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే సూపర్ సిక్స్ పథకాలపై మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో వెంకటరమణ నాయకత్వంలో వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు.అల్లు చిన్న అప్పారావు, గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లు అప్పలకొండ, అల్లు దేముడు, బొడ్డప్ప బాబ్జి, కొరందాస్ బాబురావు, అల్లు రమణ, దేవర రమణ, కురం దాసు నూకరాజు, గొర్ల బాబురావు, కురం దాసు దుర్గ, బాబు, కొల్లు రాము తదితరులు ఉన్నారు.

## ఘనంగా 14వ వైకాపా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ఎస్.రాయవరం, మార్చి 12, ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఎస్.రాయవరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా రాజాం ఎమ్మెల్యే, పాయకరావుపేట నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కంబాల జోగులు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పార్టీ అని, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీ అని, కాబట్టి రానున్న ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతిఒక్కరు కష్టపడి మరలా వైకాపా పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, మరలా మన ప్రియతమ నేత జగనన్నను ముఖ్యమంత్రిగా చూడటమే మన అందరి ఏకైక లక్ష్యమని కాబట్టి ప్రతి ఒక్కరు పార్టీ విజయానికి శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాయవరం పార్టీ అధ్యక్షులు బొలిశెట్టి గోవిందరావు, ఎంపిపి కోన లోవలక్ష్మి, కొణతాల శ్రీనివాసరావు, మాతా గురునాధరావు, శ్రీపతి రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

## టిడిపి ఇన్‌చార్జ్ బంగార్రాజుకు అధిష్టానం న్యాయం చేయాలి పార్టీ మండల కమిటి వినతి

నెల్లిమర్ల, మార్చి 12 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజుకు పార్టీ అధిష్టానం న్యాయం చేయాలని, ఎంఎల్ఎ టిక్కెట్ ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని టిడిపి మండల కమిటి సమావేశం తీర్మానించింది. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. గత ఏడాది కాలంగా ఇన్‌చార్జ్ గా ఎన్నో శ్రమలకు ఓర్చిపార్టీ పటిష్టానికి కృషి చేసిన బంగార్రాజు విషయంలో పార్టీ పునరాలోచన చేయాలని, లేదంటే ప్రత్యామ్నాయం చూడాలని పార్టీ నాయకులు కోరారు. అధిష్టానం నిర్ణయానికి తాము కట్టు బడి ఉంటామని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయానికి తాము వ్యతిరేకం కాదని ,అయితే బంగార్రాజుకు న్యాయం చేయాలని కోరుతున్నామని అన్నారు. అధిష్టానం నిర్దేశించినట్లు జనసేన నాయకురాలు , అబ్యర్ధి అయిన లోకం మాధవి పూర్తి మద్దతునిచ్చిగెలిపించేందుకు అందరూ కష్టించి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ అధిష్టానం త్వరలో అభ్యర్దుల జాబితాలు ప్రకటించనున్న నేపథ్యంలో మరో నాలుగు రోజులు నిరీక్షించి ముందుకు వెళ్థామని, పార్టీ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, కూటమి అభ్యర్ధి లోకం మాధవిలను ఒకే వేదికపై ఉంచి వారి సూచనలను, సలహాలను పాటిద్దామని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, నగర పంచాయితీ క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి),మండల కమిటి ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బొంతు వెంకటరమణ, అధికార ప్రతినిధి తాడ్డి సత్యనారాయణ, మండల తెలుగుయువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, మండల అదికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

నెల్లిమర్ల, మార్చి 12 ప్రభాతవార్త



ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. మండలంలోని మల్యాడ గ్రామంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు, భయ బ్రాంతులకు గురికావద్దని సూచించారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకునే స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించామని, శత శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. కుల, మత, పేద, ధనిక, స్త్రీ పురుష బేధాల్లేకుండా అందరికీ సమాన అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు బూత్ స్థాయి అవగాహన గ్రూపులను ఏర్పాటు చేశామనిచెప్పారు. అలాగే ప్రతి పది పోలింగ్ కేంద్రాలకు ఒక సెక్టార్ అధికారిని, పోలిస్ శాఖ నుంచి కూడా మరో సెక్టార్ అధికారిని నియమించామని అన్నారు.ఓటు వేయడంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే గ్రూపు సభ్యులకు, సెక్టార్ అధికారులకు ఉన్నతాదికారులకు పిర్యాదు చేయవచ్చని అన్నారు. పోలింగ్ స్టేషన్‌లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పోలింగ్ కే ంద్రాల్లో అన్ని వసతులను ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని 85 ఏళ్ల వృద్దులు, దివ్యాంగులకు తమ ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని తొలి సారి కమిషన్ కల్పించిందని ఆమె వివరించారు. ముందుగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. జిల్లా ఎస్‌పి దీపికా ఎం.పాటిల్ మాట్లాడుతూ ఎన్నికలుప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అనుగుణ మైన వాతావరణాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని చెప్పారు. దీనిలో భాగంగా ఆయా గ్రామాల్లో ఇప్పటికే పోలీసు కవాతు నిర్వహించామని వివంచారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి మండ జావలి అల్ఫాన్స్, ఆర్‌డిఓ ఎం.వి సూర్యకళ, డిఎస్‌పి ఆర్.గోవిందరావు, సిఐలు ఎ.రవికుమార్, బివి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ దర్మరాజు, ఎంపిడీఓ రామారావు, ఎన్నికల డిటి మూర్తి, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, విఆర్ఓ, బిఎల్ఓలు పాల్గొన్నారు

## ఎపిటిఎఫ్ మండల కమిటి అధ్యక్షుడు శ్రీనివాసరావు



నెల్లిమర్ల, మార్చి 12 ప్రభాతవార్త

ఎపిటిఎఫ్ నెల్లిమర్ల మండల శాఖ అధ్యక్షుడు గా ఉండ్రు శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక రామతీర్థం జంక్షన్ ప్రాధమిక పాఠశాలలో మండల కార్యవర్గ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడుగా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కె.బాలకృష్ణ, గౌరవ అధ్యక్షుడుగా సిహెచ్ ఎర్రినాయుడు, అసోసియేట్ అధ్యక్షుడుగా వై.కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా కె.అప్పారావు, వి.శ్రీనివాస రావు,అదనపు కార్యదర్శిగా పి.మోహనరావు,కార్యదర్శులుగా వై.సుజాత, ఎన్.బాబ్జి, ఎస్.సింహాచలం, ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వహణ అధికారులుగా సంఘం జిల్లా అధ్యక్షుడు డి.ఈశ్వరరావు,రాష్ట్ర కార్యదర్శి ఎన్‌వి పైడిరాజు, కె.చిన్నంనాయుడు, ఎం.రామకృష్ణ తదితరులు వ్యవహరించారు

## వైసిపి నాయకుడు అచ్చింనాయుడు జనసేనలో చేరిక

నెల్లిమర్ల,మార్చి 12 ప్రభాతవార్త



మండలంలోని కొండవెలగాడ గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు గదల అచ్చింనాయుడు, రమణమ్మ దంపతులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.సోమవారం రాత్రి ఆ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వారి మెడల్లో జనసేన పార్టీ కండువాలు వేసి ఆ పార్టీ నియోజక వర్గ నాయకురాలు, టిడిపి, జనసేనకూటమి అభ్యర్ధి లోకం మాధవి వారిని పార్టీలోనికి ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా అచ్చింనాయుడు, రమణమ్మలతో పాటు వారిఅనుచరులు కూడా జనసేన పార్టీలోచేరారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ వైసిపి నుంచి వలసలు భారీగా జనసేన కు వస్తున్నాయని అన్నారు. వైసిపి అసమర్ధ పాలనకు ప్రజలు విరక్తి చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాని, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### కేంద్ర మాజీ మంత్రి అశోక్‌గజపతిరాజు



విజయనగరం అర్బన్, మార్చి 12 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేంద్ర మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు పి.అశోక్ గజపతిరాజు అన్నారు. నగరంలోని ఉల్లివీధిలోని చాంబర్ ఆఫ్ కామర్స్, రోటరీ క్లబ్ ఉమ్మడి సమావేశంలో మంగళవారం అశోక్ గజపతిరాజు మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని ఉన్నత స్థితిలో ఉంచారని అన్నారు. యువత ఉద్యోగాల కోసం విజయనగరం - విశాఖపట్నం మధ్యలో అనేక సాఫ్ట్ వేర్ కంపెనీలు తీసుకువచ్చారని ఆయన గుర్తుచేశారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ కంపెనీలన్నీ పారిపోయాయని ఆయన ఎద్దేవా చేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అదోగతి పాలయిందని అశోక్‌గజపతిరాజు విమర్శించారు. యువత కూడా ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు అని ఆయన పేర్కొన్నారు.నియోజకవర్గంలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి అభ్యర్ధి అధితి గజపతిరాజును గెలిపించాలని, అలాగే సిఎం చంద్రబాబునాయుడు విజయానికి భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.

## స్వంత ఇంటి కలను నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌దే : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం అర్బన్, మార్చి 12 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరి స్వంత ఇంటి కలను నెరవేరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రసా ్వమి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జొన్నవలస, మలిచర్ల, సుంకరి పేట, ప్రాంతాల లబ్దిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి 30లక్షల పైచిలుకు ఇళ్ల పట్టాలను అందజేసినట్లు చెప్పారు. స్వంత ఇంటి కల జీవితంలో ముఖ్యఘట్టమని అన్నారు. అటువంటి కలను నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదర్శ ్ర ప్రాయుడని అన్నారు. ముఖ్యమంత్రి గా మరోసారి గెలిపించినట్లయితే మిగిలిన ఉన్న అందరికీ ఇళ్ల పట్టాలను అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇళ్ల పట్టాలను అందించడమే కాకుండా ఒక లక్షా 80 వేల రూపాయిల ఆర్ధిక సాయాన్ని కూడా అందిస్తున్నట్లు గుర్తుచేశారు. అలాగే ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంటు, ఐరన్, ను రాయతీపై అందిస్తున్నట్లు చెప్పారు.స్వంత ఇల్లు ఎప్పటికైనాచెరగని ఆస్థి వంటిదని అన్నారు. కుటుంబంలో ధైర్యాన్ని స్థైర్యాన్ని స్వంత ఇల్లు ఇస్తుందని అన్నారు.నియోజక వర్గంలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలన్నదే తన ఆశయమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు బూటకపు మాటలతో అధికారంలోనికి వచ్చి ప్రజలను నట్టేట ముంచాడని విమర్శించారు. నీతి నిజాయితీలేని మనిషిగా చంద్రబాబు పేరుగాంచారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అవినీతి రహితంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. పార్టీలు చూడకుండా వర్గాలు చూడకుండా అర్హత ఉంటే అన్ని సంక్షేమ పథకాలు ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డియేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, జెడ్పిటిసి కెల్ల శ్రీనివాసరావు, మండ ల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, పిఏసిఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాధరావు, ఎంపిడీఓ గంటా వెంకటరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## వైసిపితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

### ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల, మార్చి 12 ప్రభాతవార్త



వైసిపితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని అలుగోలు గ్రామంలో నిర్మించిన కమ్యూనిటీ స్టేజిని ఆయన మంగళవారం లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు.అంతకు ముందు గ్రామంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ సారికి వైకుంఠంనాయుడు అధ్యక్షతన జరిగిన సభలో అప్పలనాయుడు మాట్లాడారు. వైసిపి అమలు చేసిన సంక్షేమ పథకాలు గతంలో ఏ ముఖ్యమంత్రి అమలుచేయలేదని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో వైసిపి కి ఓటేసి మళ్లీ అధికారాన్ని అప్పగిస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్దిలోనికి తీసుకువెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ ,సారికి వైకుంఠంనాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, మండల ఇంజినీరింగ్ అదికారి అశోక్, ఎంపీడీఓ రామారావు,సర్పంచ్ బంగారమ్మ, మాజీ ఎంపీటీసీ ఆదినారాయణ,గణపతిరావు, పంచాయితీ కార్యదర్శి రామ్‌జీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పురిటిపెంటలో రక్షిత మంచి నీటి పదకం ప్రారంభం

గజపతినగరం, మార్చి 12 ప్రభాతవార్త

స్థానిక పురిటిపెంట న్యూకాలనీలోని ఎస్‌సి కాలనీ సమీపంలో జల్‌జీవన్‌మిషన్ పథకం కింద 49 లక్షల రూపాయిల వ్యయంతో నిర్మించిన రక్షిత మంచి నీటి పథకాన్ని ఎంఎల్ఎ బొత్స అప్పలనర్సయ్య ప్రారంభించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా తాగునీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న ఈ కాలనీ వాసుల తాగునీటి కష్టాలు తీరాయి ఈ సందర్భంగా ఎంఎల్ఎ అప్పలనర్సయ్య మాట్లాడుతూ ఈ పథకం కింద ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని పని తాము చేసి చూపించామని అన్నారు. ఈ కార్య క్రమంలో జెడ్‌పిటిసి గార తవుడు, సర్పంచ్ ఎస్. విజయలక్ష్మి, ఉప సర్పంచ్ మండల సురేష్, ఎంపీటీసీలు మండల సూర్యకళ, రేగ లత, పిఎసిఎస్ అద్యక్షులు కరణం ఆదినారాయణ, మండల పార్టీ అధ్యక్షుడుబూడి వెంకటరావు,కనకల సుబ్రహ్మణ్యం, మాజీ సర ్పంచ్ మంత్రి నరసింగరావు, మాజీ ఎంపీటీసీ గొర్లె సత్యం అప్పలనాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ నానిబాబు తదితరులు పాల్గొన్నారు

## టిడిపి మహాశక్తి పధకాలు మహిళలకు వరం

### టిడిపి,జనసేన కూటమి అభ్యర్ధి శ్రీనివాస్

గజపతినగరం, మార్చి 12 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్ట్ రూపొందించిన మహాశక్తి పధకం మహిళలకు వరం వంటిదని టిడిపి,జనసేన కూటమి అబ్యర్ధి కొండపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకుడుకొండపల్లి కొండలరావు అన్నారు. మహాశక్తి పదకాలపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ఆరు పధకాలు మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేశాయని, ఈ విషయాన్ని ప్రతి మహిళ తెలుసుకోవాలని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, దాడులనునియంత్రించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, ఐటిడిపి జిల్లా సమన్వయకర్త విమలారాణి, మాజీఎంపీపీ కొండలరావు, కనిమెరక ఎంపీటీసి పడాల సుజాత, మాజీ ఎంపీటీసీ గొర్లె సత్యవతి, గరుడుబిల్లి మాజీ ఎంపీటీసీ శనపతి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి: టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ

శృంగవరపుకోట, మార్చి 12 ప్రభాతవార్త



పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమఫలితాలు సాధించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ అన్నారు. విద్యా సంకల్పం అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని కొట్టాం, ధర్మవరం, తిమిడి, వెంకటరమణపేట ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 361 మంది విద్యార్దులకు పబ్లిక్ పరీక్షలు రాసేందుకు గాను ప్యాడ్‌లు, పెన్నులు, ఇతర స్టేషనరీ మెటీరియల్ లను గొంప కృష్ణ వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఆయన మాట్లాడుతూ ఉత్తమ పలితాలు సాధించి తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అలాగే గణితంలో వంద మార్కులు సాధించిన విద్యార్దులకు తమకు నచ్చిన కార్పొరేట్ కళాశాలల్లో 50 శాతం పీజు తమ వంతు సహాయం చేయనున్నట్లు వివరించారు. అంతే కాకుండా నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్దులకు మండలంలోని మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి 50 శాతం ఫీజు సహాయం చేయనున్నట్లు ప్రకటించారు. విద్యార్దులు భవిష్యత్తుకు పదో తరగతి పరీక్షలే కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా అధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్ పార్టీ మండల కార్యదర్శి జుత్తాడ రామసత్యం, పట్టణ ముఖ్య కార్యదర్శి ఆడారి రమేష్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు మాదిబోయిన మంగరాజు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## టిడిపి,జనసేనలతోనే బిసిలకు న్యాయం : మాజీ ఎంఎల్ఏ కోళ్ల లలితకుమారి

శృంగవరపుకోట, మార్చి 12 ప్రభాతవార్త



టిడిపి జనసేనలతోనే బిసిలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎంఎల్ఎ కోళ్ల లలితకుమారి అన్నారు. మండలంలోని పోతనాపల్లి గ్రామంలో జయహో బిసి కార్యక్రమం మంగళవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో లలితకుమారి ముఖ్య అతిధిగా హాజరై మాట్టాడారు. రానున్న ఎన్నికల్లో టిడిపి,జనసేన పార్టీలో అధికారంలోనికి రాగానే ముందుగా బిసి డిక్లరేషన్ ను అమలుచేస్తారని అన్నారు. బిసిలకు 50ఏళ్లకే పింఛను అమలు చేస్తామని,ప్రస్తుత మూడు వేల పింఛనును నాలుగు వేల రూపాయిలకు పెంచుతున్నట్లు చెప్పారు. బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం అమలుచేస్తామని, స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో 34శాతం రిజర్వేషన్ లు కల్పిస్తామని ఆమెతెలిపారు. వైసిపి పాలనలో గడిచిన ఐదేళ్లలో సుమారు 300 మంది బిసిలు క్రూరంగా హత్యకు గురయ్యారని ఆమె విమర్శించారు. వైసిపి పాలనలో అవినీతి, దౌర్జన్యాలు, అక్రమాలు తప్ప అభివృద్ధి, సంక్షేమం లేదని అన్నారు. అందువల్ల రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన పార్టీలను అధికారంలోనికి వచ్చేలా అందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు జిఎస్ నాయుడు, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, పార్టీ నాయకురాలు భీశెట్టి అరుణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ కె.రాము,ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.కిరణ్, ఐటిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఎ.,చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల పని దినాలపై దృష్టి సారించండి



మెళియాపుట్టి, మార్చి 12 ప్రభాతవార్త

ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని మెళియాపుట్టి ఎంపీడీఓ జి.భాస్కరరావు అన్నారు. మంగళవారం జోడూరులో ఉపాధిహామీ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనులు వేగవంతం చేయాలని అన్నారు. అదే విధంగా 100 రోజుల పని దినాలపై దృష్టి సారించాలన్నారు. ప్రతిరోజు ఒక గ్రామంలో వంద మందికి తగ్గకుండా వేతనాదారులు పని చేయాలన్నారు. సమయపాలన పాటిస్తూ కొలతల ప్రకారం పనులు చేయాలని అదే విధంగా క్షేత్రస్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని అన్నారు. ఈసీ ఆదినారాయణ, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర రెడ్డిక కార్పోరేషన్ డైరెక్టర్‌గా కరణం శశిభూషణరెడ్డి

మెళియాపుట్టి, మార్చి 12 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం రెడ్డిక కార్పోరేషన్ డైరెక్టర్‌గా కరణం శశిభూషణ్‌రెడ్డిని నియమించింది. మంగళవారం చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసిన శశిభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ తనను డైరెక్టర్‌గా నియమించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే రెడ్డి శాంతికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉర్లాంలో జగనన్న కాలనీ ఇళ్లు ప్రారంభం

నరసన్నపేట, మార్చి 12 ప్రభాతవార్త



మండలం ఉర్లాం గ్రామంలో జగనన్న కాలనీలో మొత్తం 159 గృహాల ప్రారంభోత్సవ కార యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ ఇన్‌చార్జ్, నర సన్నపేట నియోజకవర్గం యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్యలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, పిఏసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు, పొందర కార్పోరేషన్ చైర్మన్ రాజపు అప్పన్న, మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి, ఉపాధ్యక్షులు బగ్గు రమణయ్య, సర్పంచ్ పోలాకి నరసింహమూర్తి, ఎంపీటీసీ నడిమింటి శాంతారావు, అటవీ శాఖ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, తోట భార్గవ్, జేసీఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు పాగోటి గోవిందరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సతివాడ రామినాయుడు, పోలాకి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవం

పాతపట్నం, మార్చి 12 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్ వద్ద వైఎస్సా ర్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సా ర్ సీపీ పార్టీ జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో పేదలకు మరింత మేలు జరిగిందని అన్నారు.

## మహిళల అభివృద్ధి కోసమే వైఎస్సార్ చేయూత

పాతపట్నం, మార్చి 12 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం నాలుగో విడత వైఎస్సా ర్ చేయూత నిధులు విడుదలైన సందర్భంగా పాతపట్నం మార్కెట్ కమిటీ ఆవరణలో మంగళవారం లబ్ధిదారులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి హాజరై మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం జగన్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. వైఎస్సా ర్ చేయూత ద్వారా మహిళలకు 18750 చొప్పున నాలుగు సంవత్సరాల్లో 75వేల రూపాయలు అందించారని పేర్కొన్నారు.

## నేడు బుడితిలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం

సారవకోట, మార్చి 12 ప్రభాతవార్త

మండలం బుడితిలో అయ్యప్పస్వామి గుడి ఎదురుగా ఉన్న ఎస్‌సిఆర్ కళ్యాణ మండపంలో బుధవారం జరగనున్న మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసీ సభ్యులు, ఉత్తరాంధ్ర బిసిజోనల్ ఇన్‌చార్జ్ మరియు నరసన్నపేట యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య హాజరవుతన్నారు. కావున ఈ కార్యక్రమానికి బూత్ కోఆర్డినేటర్లు, బూత్ మెంబర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ కోరారు.

## ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సోంపేట, మార్చి 12 ప్రభాతవార్త




వైఎస్సా ర్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోంపేట పట్టణంలో వైఎస్సా ర్ విగ్రహానికి పూలమాల వేసి వైఎస్సా ర్‌సీపీ పార్టీ జెండా ఆవిష్కరించి వైఎస్సా ర్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, సర్పంచ్ నగిరి ప్రభావతిలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోంపేట మండల వైఎస్సా ర్ సీపీ అధ్యక్షులు శిలగాన భాస్కరరావు, సోంపేట పట్టణం వైఎస్సా ర్ సీపీ అధ్యక్షులు జక్కం ఉదయ్‌కుమార్, వైస్ సర్పంచ్ సిర్మా, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, ముఖ్యనాయకులు, వైఎస్సా ర్ సీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నిధులు వినియోగంపై సామాజిక ప్రజావేదిక

సోంపేట, మార్చి 12 ప్రభాతవార్త



నిధులు వినియోగంపై సామాజిక తనిఖీలో భాగంగా సోంపేట మండలంలో నిర్వహించిన సభావేదికలో కవిటి, ఇచ్చాపురం, మందస, కంచిలి మండలాలకు సంబంధించి భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం బోర్డు ద్వారా 2018-19 మరియు 2019-20 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి కవిటి మండలంలో 17 మంది లబ్ధిదారులు, సోంపేటలో 63 మంది లబ్ధిదారులు, మందసలో 34 మంది లబ్ధిదారులు, ఇచ్చాపురం 18, వజ్రపుకొత్తూరు 11, కంచిలి 13 మంది లబ్ధిదారులకు తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ పి.సువర్ణ, ఎంపీడీఓ రామారావు, ఎస్‌టిఎం గౌరీశంకర్, ఎస్.ఆర్.పి దాసు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

13 -3pg 9.qxd OK:13 -3pg 9.qxd 1/1/02 7:14 AM Page 1




# వేసవిలో ఇవి పాటిస్తే అందం



వేసవికాలం వచ్చిందంటే, చెమట, ఉక్కపోత సమస్యలు మొదలు. విపరీతమైన ఎండ, చెమట కారణంగా చర్మ సమస్యలు, మొటిమలు, ముఖం ట్యాన్ మార్పులు కూడా చుట్టుముడతాయి.

**రోజంతా అధిక వేడి కారణంగా, తేమ తగ్గిపోతుందని చర్మ సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పాటించాలంటారు స్కిన్ కేర్ నిపుణులు.**



వాటర్ బేస్ట్ కూరగాయలు, పుచ్చకాయ, ద్రాక్ష లాంటి సీజనల్ పండ్లను ఎక్కువగా తీసుకోవాలి. పుచ్చ, దోస, టమోటా వంటి నీరు అధికంగా ఉండే కూరగాయల వల్ల చర్మం తేమగా మృదువుగా ఉంటుంది ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మ సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. అలాగే కొబ్బరి నీళ్లు, పల్చని మజ్జిగ లేదా లస్సీ తీసుకుంటే దాహార్తిని తీర్చడమే కాదు, ఆరోగ్యానికి మంచిది.

వేసవిలో వచ్చే అత్యంత సాధారణ సమస్య మొటిమలు చర్మంలోని బాక్టీరియా, నూనెలు చెమటతో మిళితం కావడం వల్ల రంధ్రాలు మూసుకుపోయి మొటిమలు ఏర్పడటం వల్ల జిడ్డు చర్మం ఉన్నవారు వీటితో ఎక్కువగా బాధపడతారు. హానికరమైన యువి కిరణాలకు గురైనప్పుడు, మెలనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. మెలనిన్ ఫోటోప్రొటెక్టివ్ లక్షణాలను కలిగి ఉంది. దీంతో చర్మం టాన్డ్‌గా మారుతుంది. ఇంకా దురద, దద్దుర్లు, చెమట పొక్కులు ప్రిక్లీ హీట్, సన్ బర్న్ లాంటి సమస్యలొస్తాయి.

.. **ఫేస్ ప్యాక్స్ :** పాలు, తేనె, ఆలోవెరా, పుచ్చ, బొప్పాయి, టమాటా, పసుపు లాంటి సహజమైన పదార్థాలతో ఫేస్ ప్యాక్ వేసుకోవాలి. ఈ ప్యాక్‌ను ముఖంపై 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై మృదువుగా చేతులతో మసాజ్ చేయండి. కొద్ది సేపటి తర్వాత సాధారణ నీళ్లతో ముఖాన్ని కడుక్కుంటే మెరిసే చర్మాన్ని పొందవచ్చు.

.. నీళ్లు, నీరు ఎక్కువగా ఉండే కూరగాయలు, పండ్లు... వీటితోపాటు వేసవిలో అన్ని సమయాల్లో నీరు ఎక్కువగా తాగాలి. ఎండలోకి వెళ్లేడపుడు సన్ స్క్రీన్ వాడాలి. కనీసం వారానికి రెండుసార్లు ఫేస్ స్క్రబ్ ఉపయోగించండి. హెవీ మేకప్‌కు దూరంగా ఉండాలి. జిడ్డులేని మాయిశ్చరైజర్ వాడాలి. కళ్లు, పెదవులు, పాదాలను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. హానికరమైన సన్‌రేస్ నుండి కళ్లను కాపాడుకునేందుకు ఎప్పుడూ సన్ గ్లాసెస్ ధరించండి. ఇంకా పెదాలు ఎండిపోకుండా ఉండాలంటే రాత్రిపూట పెదాలకు నెయ్యి, పగలు లిప్ బామ్, కళ్లు పొడిబారకుండా సురక్షితమైన జెల్ వాడాలి.

# మహిళలు సొంతకాళ్లపై నిలబడాలనే..

**పారిశ్రామిక వేత్తల కుటుంబంలో పుట్టలేదు. కానీ, ఓ కంపెనీని సమర్థంగా నిర్వహించే స్థాయికి ఎదిగారు. గ్రామీణ నేపథ్యమూ లేదు. అయితేనేం, సేంద్రియ వ్యవసాయం చేపట్టారు. చదివింది అకౌంటెన్సీ అయినా.. పాటలు కడతారు. సంగీతం సమకూరుస్తారు. రేపటితరం అంత్రప్రెన్యూర్స్‌కు దిశానిర్దేశం చేస్తారు. సామాజిక సేవకూ సమయం కేటాయిస్తారు. ఏకశిల కెమికల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీరజ గొడవర్తి బహుముఖ ప్రజ్ఞకు మూలాలేమిటి? ఆమె మాటల్లోనే ఆ విజయ రహస్యం తెలుసుకుందాం.**

నాన్న వ్యవసాయ రంగంలో పనిచేశారు. దీంతో జగిత్యాల, మెట్‌పల్లి, నిజామాబాద్, నల్గొండ, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో విద్యాభ్యాసం చేశాను. కామర్స్‌లో మాస్టర్స్ చదివాను. డిగ్రీ చదువుతున్నప్పుడే.. టైపిస్ట్ ఉద్యోగంలో చేరాను. క్రమంగా సీనియర్ అకౌంటెంట్ స్థాయికి వెళ్లాను. పారిశ్రామిక నేపథ్యం ఉన్న కుటుంబం కాకపోయినా.. అంత్రప్రెన్యూర్‌షిప్ గురించి చర్చించుకునే వాతావరణంలో పెరిగాను. ఆడపిల్లల నాలుగు గోడలకు పరిమితం కాకూడదనేవారు అమ్మానాన్న. మహిళల అభిప్రాయాలకు పెద్దపీట వేసే కుటుంబానికి కోడలిగా వెళ్లడం నా అదృష్టం. అప్పటికే మా వారు హైదరాబాద్‌లో ఏకశిల కెమికల్స్ పేరుతో పరిశ్రమ ప్రారంభించారు. ఆయనకు చేదోడుగా నిలవాలనే ఉద్దేశంతో నేనూ ఫ్యాక్టరీకి వెళ్లేదాన్ని. నా నైపుణ్యాలు, అకౌంటింగ్ సామర్థ్యాలను గుర్తించి కంపెనీలో ముఖ్య బాధ్యతలు అప్పగించారు. ఆయన మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నప్పటికీ ఇండస్ట్రీ వ్యవహారాల్లో అన్నిటికీ నేనే అన్నట్టుగా బాధ్యతలు భుజాన వేసుకున్నాను. అప్పటికే ఉన్న మల్లాపూర్ యూనిట్‌కు అదనంగా వైజాగ్‌లో కొత్త శాఖ ప్రారంభించాం. దేవరయాంజల్ ప్రాంతంలో ఆర్గానిక్ ఫార్మింగ్ చేపట్టాం. అదే సమయంలో ఓ గృహిణిగా ఇంటి వ్యవహారాలనూ చక్కబెట్టుకుంటాను.

**మహిళలకే సాధ్యం...**

ఇంటికి ఇల్లాలిగా, బిడ్డకు తల్లిగా, ఆఫీసులో ఉద్యోగినిగా.. ఇలా అన్ని బాధ్యతలనూ ఏకకాలంలో చక్కబెట్టే నైపుణ్యం ఆడపిల్లకు పుట్టుకతోనే అబ్బుతుంది. పుట్టినింట, మెట్టినింట ప్రోత్సాహం దొరికితే నాయకురాలుగా ఎదుగుతుందామె. ఆ అనుభవసారాన్ని మరింత మందికి అందించాలని అనిపించేది. ఆ ప్రయత్నంలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ అంత్రప్రెన్యూర్స్‌తో అనుబంధం ఎంతో ఉపకరించింది. అప్పటికే నా క్లాస్‌మేట్ రమాదేవి..కొవె ప్రెసిడెంట్‌గా ఉండటంతో నేనూ ఈ సంస్థలో అడుగుపెట్టాను. నిజానికి ఇక్కడికి వచ్చిన తర్వాతే నాలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఎంతోమంది అంత్రప్రెన్యూర్ల స్ఫూర్తితో ఏకశిల కెమికల్స్‌ను పూర్తి స్థాయిలో భుజాన వేసుకునే ధైర్యం వచ్చింది. ఆమె నేతృత్వంలో మహిళా సాధికారతకు పనిచేస్తూనే, బంజారాహిల్స్ రోటరీ క్లబ్ సెక్రటరీగానూ సేవలు అందిస్తున్నాను.



**చిన్నతనంలోనే గజ్జెకట్టి.....**

భరతనాట్యం అంటే తెలియని రోజుల్లోనే మా అమ్మ గాత్రానికి నృత్యం చేసేదాన్ని దీంతో పాఠశాల దశలో నృత్యకారిణిగా గుర్తింపు వచ్చింది. ఆటపాటల్లోనూ ప్రతిభ చూపేదాన్ని. ఇవన్నీ నాకు నాయకత్వ పాఠాలే. కర్ణాటక సంగీతమూ నేర్చుకున్నాను. సొంతంగా రాసుకున్న పాటలకు బాణీకట్టడం ఇష్టమే. కాబట్టే, ఐదుపదుల వయసులోనూ ఉత్సాహంగా ఉండగలుగుతున్నా. ఒక కళాకారిణిగా, సేంద్రియ రైతుగా, సాహితీ వేత్తగా గుర్తింపు సాధించాను. గత ఏడాది డా. సరోజినీ నాయుడు ఇంటర్నేషనల్ అవార్డునూ గెలుచుకున్నాను.

**సవాళ్లెన్నో.....** మహిళలు పారిశ్రామిక రంగంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారు. సాధారణ గృహిణి కనుక ఈ మార్గాన్ని ఎంచుకుంటే మరింత శ్రమించాలి. సొంతకాళ్లపై నిలబడాలనే కృతనిశ్చయం ఉన్న మహిళలకు నా వంతుగా ప్రోత్సహిస్తాను. అందుకే, బంజారాహిల్స్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అంత్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపడుతున్నాం. విద్యార్థి దశలోనే యువతులను అంత్రప్రెన్యూర్‌షిప్ దిశగా నడిపించే ప్రణాళిక రూపొందిస్తున్నాం.

**చెలి చిట్కా**

కరెంటు పోయినప్పుడు ఎక్కువవెలుగు కావాలంటే వెడల్పయిన గిన్నెలో కొవొత్తిని అంటించి నిలబెట్టిన తర్వాత నీళ్లుపోయండి. ఆ గిన్నెను అద్దం దగ్గర ఉంచండి.

# చర్మం నిత్య యవ్వనంగా..



చర్మం ఎప్పటికి కాంతి మంతంగా ఉండాలంటే మన ఇంట్లో మనం నిత్యం ఉపయోగించే వాటితో ఈజీగా పొందొచ్చు. ముఖ్యంగా కాల్షియం కోసం తాగే పాలతో ముఖాన్ని నిత్య యవ్వనంగా ఉండేలా చేసుకోవచ్చు. అంతేగాదు వార్థకధ్యపు లక్షణాలకు కూడా చెక్ పెట్టొచ్చు. పాలతో చర్మ సౌందర్యం పెంచుకునే సింపుల్ చిట్కాలేంటంటే..

**.. పాలతో చర్మ సౌందర్యం .**

◆. చర్మం కాంతిమంతంగా మెరవాలంటే క్రీమ్‌లు లోషన్‌లకు బదులు ఇంట్లో ఉండే పాలతో ప్రయత్నించి చూడండి.

◆. పచ్చి పాలలో దూదిని ముంచి మెడ, గొంతు, ముఖాన్ని తుడిస్తేచర్మం మీద పట్టేసిన మురికి (సబ్బుతో శుభ్రం చేసినప్పటికీ వదలని మురికి) వదిలిపోతుంది.

◆ రెండు టీ స్పూన్‌ల పచ్చిపాలలో టీ స్పూన్ శనగపిండి, రెండు చుక్కల తేనె కలిపి ముఖానికి పట్టించి ఆరిన తర్వాత కొద్దిగా నీటిని చల్లి వలయాకారంగా మసాజ్ చేస్తూ శుభ్రం చేయాలి.

◆ ముఖం మీద సన్నని గీతలతో చిన్న వయసులోనే వార్థక్యపు లక్షణాలు కనిపిస్తుంటే రోజూ మిల్క్ ప్యాక్ చేయాలి. ముఖాన్ని సబ్బుతో శుభ్రం చేసిన తర్వాత పచ్చిపాలలో దూదిని ముంచి ముఖం మీద అద్దాలి. పాలు ఆరిన తర్వాత చన్నీటితో శుభ్రం చేసి పెసరపిండి ప్యాక్ చేయాలి.

◆ రెండు టీ స్పూన్‌ల పెసర పిండిలో రెండుచుక్కల తేనె వేసి తగినంత నీటితో కలిపి ముఖానికి పట్టించి ఆరిన తర్వాత చన్నీటితో శుభ్రం చేయాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తుంటే చర్మం నిత్య యవ్వనంతో ఉంటుంది. వార్థక్య లక్షణాలు దూరమవుతాయి.

# పిసిఓఎస్ పరిష్కారానికి దాల్చిన చెక్క!

**సుగంధ ద్రవ్యాల్లో కీలకమైనది దాల్చిన చెక్క వంటకాలకు రుచినీ, చక్కటి ఆరోమానూ అందించే దీని వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలతో పాటు ఔషధగుణాలూ ఎక్కువే. మరి దీన్ని తీసుకుంటే కలిగే ప్రయోజనాలు తెలుసుకుందామా..**



□.దాల్చిన చెక్క వాతాన్ని తగ్గిస్తుంది. అజీర్తిని అదుపులో ఉంచుతుంది. ఇందుకోసం రోజూ ఉదయాన్నే కొద్దిగా తేనెలో చిటికెడు దాల్చిన చెక్క పొడి కలిపి తినండి. అజీర్తి తగ్గి, జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.

□. ఓ గ్లాసు గోరువెచ్చని నీళ్లలో చెంచా నిమ్మరసం, చెంచా తేనె, చిటికెడు దాల్చిన చెక్క పొడి వేసి తాగితే బరువు అదుపులో ఉంటుంది. వయసు పైబడిన మహిళల్లో ఎక్కువగా కనిపించే ఆర్థరైటిస్ సమస్య అదుపులో ఉంటుంది. కీళ్లనొప్పులూ తగ్గుతాయి.


□. దాల్చిన చెక్క శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. దీన్ని రోజువారీ ఆహారం లో కొన్నాళ్లు క్రమం తప్పకుండా తీసుకుంటే సరి. గుండె ఆరోగ్యంగానూ ఉంటుంది.

□ మధుమేహంతో బాధపడేవారు ఆహారంలో దాల్చిన చెక్కను వాడితే మంచిది. ఇది రక్తంలోని చక్కెర నిల్వల్ని అదుపు చేస్తుంది. ఇందులోని అలనిన్ అనే ఎంజైమ్ ఆహారం తిన్న వెంటనే శరీరం గ్లూకోజ్‌ను గ్రహించకుండా చేయగలదు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు జలుబుని తగ్గిస్తాయి.

□ దాల్చిన చెక్కలో ఉండే కౌమారిన్ అనే కాంపౌండ్‌కి సహజంగా రక్తాన్ని పలుచబరిచే గుణం ఉంది. దీన్ని తీసుకోవడం వల్ల రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టే సమస్యలు అదుపులోకి వస్తాయి. నోట్లోని సూక్ష్మ క్రిముల్ని నాశనం చేసి దుర్వాసనను అరికడుతుంది.

□. పిసిఓఎస్ సమస్యతో బాధపడేవారు దీన్ని తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారు. నెలసరి సక్రమంగా వస్తుంది. ఆ సమయంలో వచ్చే వికారం, కడుపునొప్పి వంటివి తగ్గుతాయి. నెలసరి సక్రమంగా వస్తుంది. ఆ సమయంలో వచ్చే వికారం, కడుపు నొప్పి వంటివి తగ్గుముఖం పడతాయి. ముఖ్యంగా మహిళల్లో సంతానోత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. ఇందుకోసం రోజూ ఆహారంపై పొడిలా చల్లుకుని తిన్నా మంచిదే.

# బంగారు బ్లౌజు



**అపర కుబేరుడు ముఖేష్ అంబానీ ఇంట్లో.. పెళ్లంటే మాటలా? పెళ్లే కాదు..** ఆ ముందు జరిగే వేడుకలూ అంతే వైభోగంగా జరిగాయి మరి. ఈ కార్యక్రమంలో వధూవరుల సంగతి అంటుంచితే, అంబానీల యువరాని.. ఈషా ధరించిన నవరత్నాల పసిడి బ్లౌజు అందరినీ భలే ఆకట్టుకుంది. ఇదేదో గోల్డ్‌కలర్‌లో ఎంచుకున్న డ్రెస్ అనుకునేరు. సన్నటి దారపు పోగులతో చేసిన ప్రత్యేక వస్త్రం మీద బంగారంతో చేసిన పెండెంట్లను పేర్చి హ్యాండ్ ఎంబ్రాయిడరీ చేసిన డిజైనర్ ఇది. దీన్ని ప్రముఖ డిజైనర్లు అబుజానీ–సందీప్ ఖోస్లారూపొందించారు. గోల్డ్ జరీ ఎంబ్రాయిడరీ లెహెంగాకు ఎరుపు రంగు బ్లౌజుని జత చేశారు పోల్కీ, రూబీ, వజ్రాలు, పచ్చలు, కెంపులు పొదిగిన పెండెంట్లను ఎంబ్రాయిడరీకోసం వాడారు. వీటిల్లో ఎక్కువ శాతం ఈషా వద్ద ఉన్నవే. మిగిలినవి రాజస్థాన్, గుజరాత్‌ల నుంచి తెప్పించి వినియోగించారు. ఆర్ట్‌వర్క్‌ని ముందుగా పేపర్‌పై గీసుకుని తుదిరూపు వచ్చాక బ్లౌజుపై ఉంచి గోల్డ్, సిల్వర్ జరీతో జర్దోసీ వర్క్ చేశారు. దీంతో దాని అందం రెట్టింపు అయ్యింది. భలే ఉంది కదూ!

# కలిసి నడుద్దాం..

**భార్యాభర్తల అనుబంధానికి ప్రత్యేక నిబంధనలంటూ ఉండవు. పరిస్థితులకు అనుగుణంగా సర్దుకోవాలి. ఒకరి ఇష్టాలను ఒకరు పంచుకోవాలి. ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ముందుకు సాగాలి. అప్పుడే జీవితం ప్రశాంతంగా ముందుకు నడుస్తుంది.**



◉ ఇరువురినీ వేరువేరు నేపథ్యాలు. భిన్న అలవాట్లు, అభిరుచులు ఉండొచ్చు. అలా అని నాకు నచ్చినట్లే ఉండాలంటే దాంపత్యంలో అవ్వదు. ముఖ్యంగా ఆర్థిక విషయాల్లో ఎక్కువ వివాదాలు జరుగుతుంటాయి. ఇద్దరి మధ్యా అలాంటివి రాకూడదంటే కలిసి ప్రణాళిక వేసుకోవాలి. అంటే.. అవసరం, ఆడంబరాల మధ్య తేడాలను గుర్తించి ఖర్చుల విషయంలో జాగ్రత్త పడాలి. అప్పుడు మాత్రమే చిన్న చిన్న సమస్యలను సులువుగా అధిగమించ గలుగుతాం. దీంతో ఆర్థిక అంశాలపై క్రమశిక్షణా పెరుగు తుంది.

◉ నమ్మకం, భరోసా.. ఒకరికొకరు జీవితాంతం ఈ రెండిటినీ సమన్వయం చేసుకుంటూ సాగాలి. కొన్నిసార్లు మనకు చిన్న విషయమే అనిపించొచ్చు. కానీ ఎదుటి వారిలో నమ్మకానికి భంగం కలిగే ప్రమాదం లేకపోలేదు. అందుకే పారదర్శకంగా ఉండాలి. అపార్థాలను అపోహలనూ తొలగించే ప్రయత్నం చేయాలి.

◉ కొన్నిసార్లు కోపంలో ఏవేవో నిర్ణయాలు తీసుకుంటా. అవి తీవ్ర అనర్థాలకు దారితీస్తాయి. కొన్ని విషయాలను ప్రేమతో మాత్రమే సాధించగలం. భాగస్వామిలోని తప్పులను చెప్పాలను కుంటే కోపం, ఆవేశంతో కాకుండా సున్నితంగా చెప్పడానికి ప్రయత్నించండి. లేనిపోని పంతాలకు పోతే ఇద్దరి మధ్యా మరింత దూరం పెరుగుతుంది. ఇరువురు ప్రేమను పంచుకంటూ, అర్థం చేసుకుంటూ అడుగులేస్తే జీవితం ఆనందంగా సాగిపోతుంది.

# దైవం తోడుంటే..



ఒక ధనికుడు తనకొక మంచి గురువును చూపమని రోజూ ప్రార్థించేవాడు. అతడోరోజు ఆలయం నుంచి వస్తుంటే చినిగిన బట్టలతో ఉన్న వ్యక్తి కనపించాడు. అతని ముఖంలో తేజస్సు, ప్రశాంతత చూసి.. ఇంత పేదవాడు ఎలాంటి అలజడీ లేకుండా శాంతంగా ఎలా ఉన్నాడని ఆశ్చర్యపోయాడు. అతడిలో ఏదో ప్రత్యేకత ఉంది, కొంత ధనమిచ్చి పేదరికం నుంచి బయటపడేస్తే సంతోసిస్తాడు అనిపించింది. ఇది నీకు చాలా మంచిరోజు. అందుకే నా కంట పడేలా చేశాడు దేవుడు. భగవంతుడు నా ద్వారా నీకు అదృష్టాన్ని ప్రసాదించదలచాడు అన్నాడు ధనికుడు కాస్త గర్వంగా. నాకు చెడు రోజంటూ ఎన్నడూ లేదే! నేను దురదృష్టవంతున్ని చెప్పానా? నాలో అలాంటి భావమే లేదు అని అతడంటే.. అది ప్రత్యేకంగా చెప్పాలా? నువ్వు బాధల్లో ఉన్నావని స్పష్టంగా తెలుస్తోంది. పోన్లే నీకిక భగవంతుడు నాద్వారా సంతోషాన్ని ప్రసాదిస్తాడు అన్నాడు ధనికుడు. దానికి పేదవ్యక్తి దైవాన్ని నమ్ముకున్నాను. నా జీవితంలో విషాదమనేది లేదు. అది నీ ఊహ మాత్రమే అన్నాడు. ధనికుడిలో సహనం నశించి, ఏం చూసుకుని నీకింత పొగరు? అన్నాడు. అతడు నవ్వి భగవంతుడు ఏం చేసినా.. అంతిమంగా అది మన మంచికే అని నమ్ముతాను. అందుకే నాకు కష్ట సమయంలోనూ సుఖమూ, అదృష్టమే అనిపిస్తుంది అన్నాడు. ధనికుడికి చిరాకేసి నీలాంటివాడు నరకానికే వెళ్తాడు అన్నాడు. అయితేనేం. వినయం, ప్రేమ అనే రెండు చేతులతో భగవంతుని ఆలింగనం చేసుకుంటాను. అప్పుడాయన కూడా నాతోపాటే ఉంటాడు. దైవం తోడుంటే నరకం కూడా స్వర్గమే. ఆయన లేకుంటే స్వర్గం కూడా నరకమే బదులిచ్చాడు పేద. దాంతో ధనికుడికి జ్ఞానోదయమైంది. భగవంతుడు నీ రూపంలో గురువును ప్రసాదించాడన్నమాట అన్నాడు.

ఆధ్యాత్మికం

# మనతో మనం..

**మనలో చాలామందికి ఒక్కరే ఉండాలంటే బోరింగ్.**

చేతిలో ఫోన్.. లేకుంటే ఎవరో ఒకరు తమతో మాట్లాడుతూ ఉండాలనీ, కబుర్లు చెబుతూ ఉండాలనీ అనుకుంటుంటారు. మీరూ అలానే ఆలోచిస్తున్నారా! ఇంటిపని, ఉద్యోగం.. ఏ పనులైనా సరే పరిపూర్ణంగా చేయాలంటే ఏకాంతం, పనిపై శ్రద్ధ ఉండాలి. ఇక ఈ డిజటల్ యుగంలో మన దృష్టిని మరల్చే సాధనలే ఎక్కువ. మరి వీటన్నింటినీ జయించాలంటే మనసు స్థిరంగా ఉంచుకోవాల్సిందే. యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా పరిశోధన ప్రకారం సృజనాత్మకంగా ఆలోచించేవాళ్లు ఒంటరిగా ఉన్నా బోర్‌గా ఫీలవకుండా, తమ ఆలోచనలపైనే దృష్టి పెడతారట. కొత్తగా ఏం చేద్దాం అని ఆలోచిస్తుంటారు. అందుకే కొవిడ్ సమయంలో పరిస్థితులు ఎక్కువమందికి ఒత్తిడి కలిగిస్తే.. వీళ్లు మాత్రం ఏ ఇబ్బందీ లేకుండా ఉండగలిగారట. ఈ టెక్ ప్రపంచంలో మనతో మనం సమయం గడపగలిగీ, ఆలోచనలపై దృష్టి పెట్టగలిగితే అనుకున్న లక్ష్యాలను తేలిగ్గా సాధించగలం.



# కిడ్డీపూల్ శుభ్రం చేయాలంటే..

స్విమ్మింగ్ పూల్ తరహాలోనే కొంతమంది పిల్లల కోసం కిడ్డీపూల్‌ని ఉపయోగిస్తుంటారు. వేసవికాలంలో పిల్లలు వేడి నుంచి తట్టుకోవడానికి, రకరకాల ఆటలు ఆడుకొని సేదతీరడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ క్రమంలో నీటిలో బ్యాక్టీరియా, పాచి పెరగకుండా పూల్స్‌ని శుభ్రం చేయడం చాలా అవసరం. లేదంటే ఇవి పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపుతాయి.

పూల్‌ని శుభ్రం చేయకపోతే అందులో ఉండే క్రిములు, బ్యాక్టీరియా, నీటిలో ఉండే పాచి, చెత్త, దోమ గుడ్లు.. మొదలైనవి పిల్లల ఆరోగ్యానికి హాని కలగజేస్తాయి. అంతేకాకుండా చంటిపిల్లలు విసర్జించే వాటివల్ల కిడ్డీపూల్ అపరిశుభ్రంగా తయారవుతుంది. కాబట్టి పూల్‌ని క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.

**బ్లీచ్‌తో క్రిములు నాశనం..**



కిడ్డీపూల్‌ని బ్లీచ్, బోరాక్స్‌తో శుభ్రం చేయవచ్చు. బ్లీచ్ దుస్తులపై ఉండే జిడ్డు మరకల్ని పోగొట్టి వాటిని తెల్లగా చేస్తుంది. దీన్ని బాత్‌రూమ్స్, కిచెన్‌ని కడగడానికి కూడా ఉపయోగిస్తారు. బ్లీచ్‌లో బలమైన బ్యాక్టీరిసైడల్ ధర్మాలుంటాయి. ఇవి కిడ్డీపూల్‌లో ఉండే హానికరమైన క్రిములను నాశనం చేస్తాయి. అవసరమైతే క్లోరిన్, ఆల్గేసైడ్ మొదలైనవి కలపచ్చు.

ప్రతివారం కిడ్డీపూల్‌ని శుభ్రపరచి, ఎండబెట్టి, తిరిగి నీరు నింపాలి. పెద్ద కిడ్డీపూల్స్‌లో అయితే.. నీరు నింపడానికి వాటి అవసరాన్ని బట్టి ఒక పంపు, ఫిల్టర్‌ను ఏర్పాటు చేయవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**

□ శుభ్రం చేయడానికి వాడే రసాయనాలను తగు మోతాదులో వాడాలి. పూల్ సరఫరా చేసే కంపెనీల సూచనలు పాటిస్తే మంచిది.

□ పిల్లలు పూల్‌లో ఆడుకుంటున్నప్పుడు మీ పర్యవేక్షణ చాలా అవసరం.

□ స్విమ్మింగ్ సీజన్‌కు ముందు పూల్‌ని చక్కగా శుభ్రపరచాలి. అలాగే పూల్‌లో అడుగుపెట్టే ముందు పిల్లల పాదాలను కూడా శుభ్రంగా కడగాలి.

□ ఒకవేళ నీరు మరికిగా ఉంటే..ఆ నీటిని పారబోసి, పూల్‌ని ఎండబెట్టి మళ్లీ నీరు నింపాలి.

## వైఎస్ఆర్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా

బొబ్బిలి:మార్చి12ప్రభాతవార్త



వైఎస్ఆర్‌పార్టీ 13వసంతాలు పూర్తి14వ వసంతం వచ్చిన సందర్భంగాఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు అద్యక్షతన వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మిగారి కోనేటి గట్టువద్దఉన్న రాజశేఖరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం పార్టీకార్యాలయంలో పార్టీ జెండా ఆవిస్కరించారు. అసందర్బంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి మెనిఫెష్టోలో పొందుపరిచిన హామీలు అమలు చేసి దేశంలో అత్తుమ ముఖ్యమంత్రిగా వైఎస్‌జగన్‌మోహనరెడ్డి నిలిచారని ఆయన కొనియాడారు.సుధీర్గపాదయాత్రచేసిన సిఎంగా నిలిచారని అన్నారు.ఎన్నోఆటుపోట్లు ఎదర్కోనిపార్టీని దిగ్విజయం గానడిపంచారు.తండ్రి ఆశయ సాధనకు కృష్టి పార్టీనడిపించిన వ్యక్తి వైఎస్‌జగన్‌మోనరెడ్డిఅని కొనియాడారు .ఈకార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ శంబంగి వేణుగోపాలనాయుడు ,మున్సిపల్‌చైర్మన్ సావు వెంకటమురలీకృష్ణారావు, మున్సిపల్ వైస్‌చర్మన్‌రమాదేవి, మరళీకృష్ణారావు,ఎంపిపి శంబంగిలక్ష్మి, జెడ్పీటీసి సంకిలిశాంతకుమారి,పట్టణ పార్టీఅద్యక్షులు చోడిగంజిరమేషనాయడు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి ఎంపి టికెట్ సామాజిక వర్గానికే

బొబ్బిలి:మార్చి12ప్రభాతవార్త




భారతీయ జనతాపార్టీ పార్లమెంట్ సీటును కొప్పలవెలమ సామాజిక వర్గానికే ఇచ్చే అవకాశం ఉందని భారతీయ జనతా పార్టీ బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌చార్జి మరిశర్ల రామారావు నాయుడు వెల్లడించారు. మంగళవారం పార్టీకార్యలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల పొత్తులు కారణంగా బీజేపి. తెలుగుదేశం, జనసేన పార్టీలు పొత్తులు పెట్టుకొన్న దృష్ట్యా జిల్లాలో తెలుగుదేశంపార్టీ అధిక శాతంలో ఉన్న సామాజిక వర్గం(కొప్పలివెలమ)కు ఎక్కడ టికెట్ ఇవ్వలేదని , పొత్తులు మూలకంగా బీజేపి టికట్ అయన కొప్పలవెలమ సామాజిక వర్గం మనసు నొప్పించక కేంద్ర, రాష్ట్ర పార్టీనాయకులు సమీకరణచేసి పార్టీ మరుగునపడ్డదాన్ని 4సంవత్సరాలు నుండి వైఎస్ఆర్‌పార్టీ కౌన్సిలర్‌పదవిని విడిచిపెట్టిపార్టీలో చేరిన నుండి కేంద్రప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఫథకాలు ప్రత్యేక శ్రద్దతో అందజేయడంలక్ష్యంగా చేసుకొన్నామని రామారావునాయుడు తెలియజేసారు. పార్టీ నాయకత్వం అన్ని కోణాలు నుంచి ఆలోచించి నాకు ఎంపిటికెట్ ఇచ్చి బొబ్బిలిలో మరోసామాజిక న్యాయం వచ్చేవిధంగా స్థానిక తెలుగుదేశం పార్టీనాయకత్వం కూడా అదిష్టానంకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. అధిస్థానం చెప్పిన ప్రతీ మాట శిరసావశిస్తానని అన్నారు.మాతమ్ముడు మంచి ఉద్యోగం వదలి బీజేపి పార్టీకి సేవసేస్తూన్నారని తెలియజేసారు. బీజేపి అధిస్థానంఅవకాశం ఇస్తే మాసామాజివర్గం సాయంతో పార్టీని అన్నివిధాలుగా ముందుకు తీసుకొని పోతానిని తెలియజేసారు. అనంతరం మల్లమ్మపేటకు చెందిన పలువురు కార్యకర్తలు బీజేపి పార్టీలో కండువాకప్పి స్వాగతించారు. ఈకార్యక్రమంలో బిజేపి కార్యదర్శి రెడ్డిశ్రవంతి, కోకన్వీనర్ పూడి జగదీశ్వరరావు ,లింగాలసూర్యానారయణ, రాబంర్కిశ్రీను .బొనుమద్దిరాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వందేభారత్‌కు మూడు హాల్టులు కల్పించడం విశేషం

ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త



దేశంలో ఎక్కడా లేని విధంగా వందేభారత్ ట్రైన్‌కు ఒక జిల్లా పరిధిలో మూడు హాల్టులు కల్పించడం గొప్ప విశేషమని శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్ విధానంలో విశాఖపట్నం నుంచి భువనేశ్వర్ మధ్య వందేభారత్ రైలును ప్రారంభించారు. ఈ రైలులో శ్రీకాకుళం నుంచి ఇచ్ఛాపురం వరకు ఎంపీ రామ్మోహన్‌నాయుడు పర్యటించారు. ఇచ్ఛాపురంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్, ఇతర శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. రైల్వేశాఖామంత్రి అశ్విని వైష్ణవ్ ఒరిస్సాకు చెందిన వ్యక్తి కావడంతో ఒడిశా ఉత్తరాంధ్రకు మేలు చేసే విధంగా వందే భారత్ రైలు కోసం డిమాండ్ చేశామని అన్నారు. ఇచ్ఛాపురం, పలాస, శ్రీకాకుళం రోడ్‌లో జిల్లా పరిధిలో 3 సార్లు హాల్టులు కల్పించారు. సోమవారం మినహా మిగిలిన రోజుల్లో రాకపోకలు సాగిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు. జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితర వైసీపీ నాయకులు కూడా వందే భారత్ రైలుకు స్వాగతం పలికారు. రైలు యూజర్స్ కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛాలిచ్చి అభినందనలు తెలియజేశారు.

## మున్సిపల్ వేలంపాటల నిర్వహణ

ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త



మున్సిపల్ వీధిగుత్త, బజారుగుత్త ఆశీల్ల వేలంపాటలు మరోమారు నిర్వహించారు. గతంలో ఆదాయం తగ్గిందని రద్దు చేసిన వేలంపాటలను కమిషనర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. వీధి, బజారు గుత్త గతంలో కేవలం వెయ్యి రూపాయలు పెంచగా 23లక్షల 15వేల రూపాయలకు పిట్ట బైరాగి దక్కించుకున్నారు. కమేశా పాటను 4వేల రూపాయలకు పెంచి లక్షా 25వేల రూపాయలకు పిట్ట బైరాగి దక్కించుకున్నారు. గత ఆర్థిక సంవత్సరం వీధి, బజారుగుత్త 28.90లక్షల రూపాయలు కాగా కమేశా పాట లక్షా 55వేల 500 రూపాయలుగా ఆదాయం వచ్చింది.

## ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త



వైఎస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్‌లో 14వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, నీలాపు లక్ష్మి, సుగ్గ ప్రేమ్‌కుమార్, పిలక విజయ్, నీలాపు ఢిల్లీ, పిన్నింటి ధనలక్ష్మి, టెంక లోకేష్, పల్లంటి మధుమూర్తి, ఉప్పాడ రాజారెడ్డి, పిలక సంతు, ప్రత్తి అన్వేష్, బోరుభద్ర పాపాయ్య, చల్ల దేవరాజు, దక్కత లోకనాధరెడ్డి, ఆశి పేరయ్య, రాంజీ, ఆశి శ్రీను, సాలిన ఢిల్లీ, రామ్మూర్తి, రెయ్యి నారాయణ, షఫీ, కంబాల భీష్మ, నందికి మదన్, చిత్రాడ సంతోష్, చిడిపోతు జగన్, లోపింటి ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు. లొద్దపుట్టి వైఎస్సార్ విగ్రహం వద్ద ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మలు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కారంగి మోహనరావు, ఆశి మందాకిని, ఆశి పురుషోత్తం, పిట్ట ఆనంద్, దక్కత నూకయ్య, కారంగి త్రినాధరెడ్డి, ఆశి కృష్ణారెడ్డి, ఆశి ఇంద్ర సేనారరెడ్డి, చిట్టిబాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండపల్లిలో అభివృద్ధి పనులకు భూమిపూజ

ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త



మండపల్లి పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ భూమిపూజ చేశారు. ఎం.తోటూరు 47లక్షల రూపాయలతో ఇంటింటికి కొళాయి పథకానికి శంకుస్థాపన చేశారు. చిదంబరేశ్వర ఎటలో 5లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం, భవానీపురం కాలనీలో 4లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ పిట్ట శశిరేఖ, లోపింటి దీనబందురెడ్డి, కారంగి మోహనరావు, పిట్ట మామయ్య, ఆశి మందాకిని కాళ్ల సత్యరాజుయాదవ్, కాళ్ల దేవరాజు, ఆశి పురుషోత్తం, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ఆర్థిక వితరణ



ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త

భగవతి స్వేచ్ఛావతి ఆటో యూనియన్ ఆటో కార్మికులకు ఆర్థికసహాయం అందించింది. వయోభారం వల్ల నడవలేని స్థితిలో ఉన్న ఆటో కార్మికులు ఆశి గోపాల్‌రెడ్డి, సాడి సాయిరాంలకు ఒక్కొక్కరికి 30వేల రూపాయలు చొప్పున ఆర్థికసాయం అందించారు. గతంలో కేవలం మృతి చెందిన ఆటోకార్మికులకు మాత్రమే ఆర్థిక సాయం చేసేవారు. ప్రస్తుతం రిటైర్ అయిన కార్మికులకు కూడా తొలిసారిగా 60వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉలాసి ఎర్రయ్యరెడ్డి, ముకుంద, రంగ, తులసి, మదన్, తిరుమల, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జిల్లా అధ్యక్షునిగా వేదుల సంతోష్‌కుమార్

ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త



నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ఇంజనీరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం జిల్లా అధ్యక్షునిగా స్థానిక టౌన్‌ప్లానర్ వేదుల సంతోష్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ మేరకు ఏలూరులో నిర్వహించిన సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పి.సంపత్‌కుమార్ విభాగాన్ని ఆవిష్కరించారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన జాతీయ సదస్సులో రాష్ట్ర అధ్యక్షునిగా ముని శ్రీనివాసరావును నియమించగా నియామక పత్రాలు అందించారు. 9 రాష్ట్రాల్లో 10వేల మంది పైబడి సభ్యులతో నీట్ ఆయోగ్ గుర్తింపుతో పని చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడివాడ కృష్ణకిషోర్, సత్యలక్ష్మి, బి.గిరిప్రసాద్, సతీష్‌కుమార్, ఆవుల చైతన్య, కుమార మంగళం, సంపత్‌కుమార్, ఎన్.వి.ఎస్.మూర్తి, గిలాని, రామ్మోహన్, మహంతి శ్రీనివాస్, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నట్లు చెప్పారు.

## పోలీసుల కవాతు

ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో భయాందోళనలు పోగొట్టి శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు కవాతు నిర్వహించారు. సిఐ ఇమ్మాన్యుయెల్ రాజు, రూరల్ ఎస్సై లక్ష్మణ రావు ఆధ్వర్యంలో టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి డైలీ మార్కెట్ జంక్షన్ మీదుగా బెల్లుపడ వరకు తిరిగి సురంగి రాజా మైదానం వరకు నిర్వహించారు. కేంద్ర పారా బలగాలతో కలిసి రూరల్, టౌన్, సర్కిల్ సిబ్బందితో ఈ కవాతు నిర్వహించారు.

## అభివృద్ధి పనులకు చైర్‌పర్సన్ భూమిపూజ

ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి భూమిపూజ చేశారు. 13, 15 వార్డు పరిధిలో 10లక్షల రూపాయలతో సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రత్తకన్న 18వ వార్డు కార్జివీధిలో 3.70లక్షల రూపాయలతో సీసీ డ్రైన్‌నిర్మాణం, సంతోషం వీధిలో 1.20 లక్షల రూపాయలతో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నీలాపు లక్ష్మి, చిడిపోతు జగన్నాయకులు, సుగ్గ ప్రేమ్‌కుమార్, పిలక సంతు, ప్రకాశరావు పట్నాయక్, నీలాపు ఢిల్లీ, పిలక విజయ్, టెంక లోకేష్, చాట్ల తిరుపతి, ప్రత్తి అన్వేష్, ఎఐ కామేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆవిర్భావంతోనే సామాజిక సాధికారిత విప్లవం

### ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం -ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆముదాలవలస, మార్చి 12 ప్రభాతవార్త



గతాన్ని మననం చేసుకుని వర్తమానాన్ని విశ్లేషించుకుని భవిష్యత్తులో మరింత మెరుగ్గా ప్రజలకు సేవ చేయడమే అజెండాగా తెలుగు నేలపై ఆవిర్భవించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సరికొత్త రాజకీయాలకు వేదికగా నిలిచిందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఇతర పార్టీలకు భిన్నంగా ప్రజాభ్యుదయమే అజెండాగా 13 ఏళ్ల ప్రస్థానం వైఎస్సార్ సీపీ పూర్తి చేసుకుందన్నారు. పార్టీ 14వ ఆవిర్భావ వార్షికోత్సవ వేడుకలు పట్టణంలో స్పీకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దివంగత సీఎం వైఎస్సార్ హఠాన్మరణం చెందినప్పటి నుంచి అధికారంలోకి వచ్చే వరకూ సుమారు పదేళ్ల పాటు దేశ చరిత్రలో ఏ పార్టీ ఎదుర్కోనన్ని సవాళ్లు, ఆటుపోట్లు, దాడులను వైఎస్సార్ సీపీ ఎదుర్కొందన్నారు. ప్రజల తరపున నిలబడి పోరాడి ప్రజల హృదయాలను గెలుచుకుని 2019 ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన పార్టీ పదేళ్ల పోరాటంలో ప్రజలకు చేసిన వాగ్దానాల్లో 99 శాతం అమలు చేసిందన్నారు. ప్రజాభ్యుదయం, రాష్ట్ర సమగ్రాభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. అలాగే అధికారంలోకి వచ్చిన 58 నెలలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, సరుబుజ్జిలి జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, దుంపల శ్యామలరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుసుమంచి శ్యాంప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పొడుగు శ్రీనివాసరావు, మామిడి రమేష్‌కుమార్, సంపదరావు రామారావు, కుప్పిలి సత్యన్నారాయణ, పొన్నాడ చిన్నారావు, దుంపల చిరంజీవి, చిన్నారావు, బొడ్డేపల్లి రమణమూర్తి, తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రహదారులకు అధిక ప్రాధాన్యత : శాసనసభాపతి తమ్మినేని



ఆముదాలవలస, మార్చి 12 ప్రభాతవార్త

పురపాలక సంఘంలో ఉన్న వార్డుల్నింటికీ పక్కా సీసీ రహదారులు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. మంగళవారం పురపాలక సంఘంలో బొడ్డేపల్లిపేట నుంచి పూజారిపేటకు సీసీ రహదారికి, కాలువలకు ఒక కోటి 15 లక్షలతో చేపట్టిన సీసీ రహదారులకు, కాలువలను తమ్మినేని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలతో ముందుకు పోతుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దళారులు లేని వ్యవస్థను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ వ్యవస్థను ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో లబ్ధిదారులందరికీ నేరుగా సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. పురపాలక సంఘంలో అన్ని వార్డులలో పక్కా రహదారులు కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని అనాు్రఉ. అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో పని చేసే ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రవి, నాయకులు బొడ్డేపల్లి రమేష్‌కుమార్, దుంపల శ్యామలరావు, చిరంజీవి, మామిడి ప్రభాకరరావు, రమేష్, స్పెషల్ క్లాస కాంట్రాక్టర్ పివిఎస్ సూర్యనారియణ, పొన్నాడ చిన్నారావు, బొడ్డేపల్లి రాజు, చింతాడ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్దే ముఖ్యమంత్రి లక్ష్యం

కోటబొమ్మాళి, మార్చి 12 ప్రభాతవార్త

మహిళల ఆర్థికాభివృద్దే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని, దేశంలో రాష్ట్రంలో జరగని విధంగా అక్క చెల్లెమ్మల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ గౌరవించడం జరిగిందని టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం పార్లమెంట్ అబ్యర్థి పేరాడ తిలక్‌లు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని 26లక్షల 39వేల 703 కుటుంబాల్లోని మహిళలకు జగనన్న చేయూత 14,110,62 కోట్లు అందించడం జరిగిందన్నారు. అర్హత ఉన్న లబ్ధిదారులకు 56వేల 250 రూపాయలు ఈ మూడేళ్లలో అందించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా అందించిన నిధులతో మహిళలు చిన్న వ్యాపారాలు ఇతర అవసరాలకు ఉపాధి కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నారన్నారు. అలాగే ప్రతి మండలానికి ఒక్క వైఎస్సార్ చేయూత మహిళ మార్టు ద్వారా తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు అందిస్తున్నారన్నారు. కొంత మంది మహిళలు కిరాణా షాపులు నడుపుతూ కుటుంబాన్ని మహిళల ఆర్థికాభివృద్ధి పెంచడానికి జగనన్న ఆకాంక్షని అలాంటి ముఖ్యమంత్రిని మళ్లీ ఓటు వేసి గెలిపించి ముఖ్యమంత్రిని చేయాలని వారు కోరారు. అనంతరం మహిళలకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా రామకృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్, ఎంపీటీసీలు బగాది మాధవి దివాకర్, పూజారి సత్యం, సర్పంచ్‌లు గురివెల్లి కేశవరావు, కోతి చిన్నారావు, కాళ్ల సంజీవరావుతో పాటు ఎంపీటీసీ బొడ్డు చెంచులు, సీనియర్ నాయకులు నేతింటి సింహాచలం, పొన్నాన మోహనరావు, ఏసీ శ్రీరాములు, ఏపీఎం కె.రాము తదితరులు ఉన్నారు.



# శ్రీకాకుళం వార్త



## విశాఖ-భువనేశ్వర్ వందే భారత్ రైలు ప్రారంభం

### శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌న నుంచి ప్రయాణించిన ఎంపీ రామ్మోహన్‌నాయుడు -రైలు మంజూరుతో పాటు జిల్లాలో మూడు స్టేషన్లలో హాల్టు కల్పించడంపై హర్షం

ఆముదాలవలస, మార్చి 12 ప్రభాతవార్త

జిల్లా ప్రజలకు అరుదైన అవకాశం లభించింది. ఎంపీ రామ్మోహన్‌నాయుడు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్న విశాఖ-భువనేశ్వర్ వందేభారత్ సెమీ హైస్పీడ్ రైలుకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించి 2 రోజుల క్రితమే ఉత్తర్వులు జారీ చేసిన రైల్వే శాఖ మంగళవారం ఉదయం రైలుని ప్రారంభించింది. ఈ మేరకు శ్రీకాకుళం రోడ్డు నుంచి ఇచ్ఛాపురం వరకు ఎంపీ రైలులో ప్రయాణించారు. పలాసలో టీడీపీ ఇన్‌చార్జ్ గౌతు శిరీష, ఇచ్ఛాపురంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్, నాయకులు రైలుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్ ప్రాంగణం కోలాహలంగా మారింది. ఎంపీ కృషి పట్ల ప్రయాణీకులు, రైల్వే అధికారులు అభినందించారు.

### జిల్లాలోనే మూడు హాల్టింగులు..

తాజా రైలుతో రాష్ట్రం నుంచి ప్రయాణిస్తున్న వందేభారత్ రైళ్ల సంఖ్య రెండుకు చేరుకున్నాయి. అయితే విశాఖ-భువనేశ్వర్ వందేభారత్ రైలుకు ప్రతి జిల్లాలో ఒక్క హాల్టింగ్ మాత్రమే ఇవ్వగా శ్రీకాకుళం జిల్లాలో మూడు రైల్వేస్టేషన్లకు అవకాశం కల్పించారు. దీనిపై కింజరాపు రామ్మోహన్‌నాయుడు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ప్రయాణీకులకు ఇదో అరుదైన అవకాశమని ఆనందం వ్యక్తం చేశారు. రైల్వేమంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్, రైల్వే బోర్డు చైర్‌పర్సన్, ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సరికొత్త భారతావని బిజెపితోనే సాధ్యం

ఆముదాలవలస, మార్చి 12 ప్రభాతవార్త



దేశానికి మౌళిక సదుపాయాలు, అభివృద్ధి, సంక్షేమం అందించడంలో భారతీయ జనతాపార్టీని మించిన పార్టీ దేశంలో లేదని రహదారులు విమానయాన రంగం ప్రపంచ స్థాయి రైల్వేలుతో పాటు చారిత్రాత్మక నిర్ణయాలు 370 ట్రిపుల్ తలాక్ సిఎఎ వంటివి బిజెపితో సాధ్యమని సూరపునాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం రోడ్డులో వందేభారత్ రైలుకు స్వాగతం పలుకుతూ మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా వెంకటేశ్వరరావు, సాధు కిరణ్, చింతాడ అప్పారావు, సాదు స్వాతి, కూర్మారావు, వాసు పాల్గొన్నారు.

## గిరిజనులను బెదిరించడం దారుణం



కంచిలి, మార్చి 12 ప్రభాతవార్త

మండలం కుంబరి నౌగాం పంచాయతీ తెంబురా గ్రామంలో దశాబ్దాల తరబడి సాగు చేసుకుంటున్న భూములకు నా భూములంటూ రవి సంతరాయి అనే వ్యక్తి అక్కడ ఉన్న గిరి జనులను బెదిరించి భయపెట్టే కార్యక్రమాలు చేస్తున్నాడని ఇది చాలా దారుణమైన విషయమని దీన్ని భారత కమ్యూనిస్ట్ పార్టీ పేర్కొంది. గిరిజనులకు అండగా భారత కమ్యూనిస్ట్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణస్వామి అన్నారు. సీపీఐ మండల నాయకులు ఐనింటి లోకనాధం, జన్ని సోమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు

కోటబొమ్మాళి, మార్చి 12 ప్రభాతవార్త



వైఎస్సార్ సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు కేక్‌ను కోసి అందరికీ పంచిపెట్టారు. పార్టీ జెండాను పార్టీ అధ్యక్షుడు ఎగురవేశారు. అలాగే ఆ ప్రాంతంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, కవిటి రామరాజు, స్థానిక సర పంచ్ కాళ్ల సంజీవరావు, సింగుపురం వినోద్, కొత్తపేట సర్పంచ్ ప్రతినిధి ఆర్.శివారెడ్డి, పేడాడ వెంకటరావు, సర్పంచ్ గురువెల్లి కేశవరావు, ఎంపీటీసీ ప్రతినిధి పంకు రాము, పూజారి సత్యం, బొడ్డు చెంచులు, తదితరులు ఉన్నారు.

## నాయీబ్రాహ్మణులకు సముచిత స్థానం



కోటబొమ్మాళి, మార్చి 12 ప్రభాతవార్త

ఇటీవల గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగిన జయహో బీసీ సభలో టీడీపీ జాతాయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయీబ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించడం స్వాగతించదగ్గ విషయమని నాయీబ్రాహ్మణుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నౌగాపు నాగరాజు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ సంస్థల స్థాయిలో సెలూన్‌లు ఏర్పాటుకు ప్రోత్సాహకాలు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పునరుద్ధరణ, దేవాలయాల్లో పని చేస్తున్న వాయిద్యకారులు, వృత్తిదారులకు ఉద్యోగభద్రత, దేవాలయాల్లో తల నీలాల వేలం పాటల్లో నాయీబ్రాహ్మణులకు మాత్రమే అవకాశాన్ని కల్పించడం, జిల్లా కేంద్రంలో బ్యూటిషియన్ కోర్సులు, సంగీత కళాశాలలు, దేవాలయాల్లో సాంప్రదాయ మంగళ వాయిద్య కార్యక్రమాలు, పోలీస్ బార్బర్, హాస్పిటల్ బార్బర్‌ల కోసం ఇచ్చిన జీఓ నెంబరు 26 అమలు, తదితర కార్యక్రమాలు అమలుకు ప్రకటన చేశారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పర్యటనకు వచ్చిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కుప్పిలి వెంకటరమణ సమస్యలు ఆయన దృష్టికి తీసుకు రాగా సమస్యల పరిష్కారానికి టీడీపీ విజయం అనంతరం కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. నాయిబ్రాహ్మణులంతా టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడుకు శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి రామ్మోహన్‌నాయుడుల విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన తెలిపారు.



శ్రీముఖలింగేశ్వర స్వామి ఆలయం సంప్రోక్షణ కార్యక్రమంలో మంగళవారం ఈఓ ప్రభాకరరావు, అర్చకులు శివ అప్పారావు, ఆలయ పురోహితులు ప్రభాకరరావు, భూషణ శర్మ, శేషాద్రి వెంకటాచలం పాల్గొన్నారు.
ప్రభాతవార్త-జలుమూరు

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

ఆన్‌లైన్ నెం. 1167/0001/LP/VMRDA/2024, తేది. 11-03-2024

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా శ్రీ మేడపాటి సుందర రాజేంద్ర రెడ్డి మరియు 6 మంది ఇతరులు, కొండకరకాం గ్రామం, విజయనగరం మండలం మరియు జిల్లా నందలి సర్వే సంఖ్యలు 107/1p, 126/17p, 18p, 19p, 128/2p, 4p, 129/1p, 2p, 2-A-2, 3, 4, 5, 6, 7, 130/1p, 2p, 3A p, 4A p, 5A p, 131/2p లలో ఎకరములు 5.2798 సెంట్లు గల భూమిని లేఔట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం.1167/0001/LP/VMRDA/2024 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది. సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

13-3pg10.qxd OK:13-3pg10.qxd 1/1/02 7:05 AM Page 1





# భారత్ జట్టు పాకిస్థాన్ వెళుతుందా?

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఇంటర్నేషన్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ జట్టు క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొనేందుకు పాకిస్థాన్ వెళుతుందా లేదా అనే విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ విషయంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కొత్త ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ తొందరలో ఒక క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. వచ్చే వారం దుబాయ్‌లో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో 2025లో పాకిస్థాన్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడుతుందా లేదా అనే విషయం గురించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ జైషాను పీసీబీ ఛైర్మన్ అడగనున్నట్లు సమాచారం. ఐసీసీ షెడ్యూల్ ప్రకారం పాకిస్థాన్ వేదికగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది.
ఇప్పటికే దీనిపై ఐసీసీ స్పష్టతనిచ్చింది. పాకిసాథన్‌లోనే ఈ టోర్నీని నిర్వహిస్తామని తేల్చిచెప్పింది. అయితే బీసీసీఐ మాత్రం పాక్‌లో పర్యటించేది లేదని తెగేసి చెబుతోంది. ప్రధానంగా సరిహద్దు సమస్యలు ఒక కొలిక్కి వచ్చేంత వరకూ దాయాది పాకిస్థాన్‌కు వెళ్లేది లేదని ఖరాకండీగా చెప్తోంది. దీంతో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రత్యమ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. టీమిండియా జట్టు లేకపోతే టోర్నీ కళ తప్పడమే కాకుండా, లాభాల్లో భారీగా గండి పడే అవకాశం ఉండటంతో ప్రత్యమ్నాయ ఏర్పాట్ల దిశగా దృష్టిసారించింది. 2023 ఆసియా కప్ టోర్నీ సమయంలోనూ భారత్, పాకిస్థాన్ దేశాల క్రికెట్ బోర్డుల మధ్య ఇదే గొడవ జరిగింది. పాక్ వేదికగా ఆసియా కప్ నిర్వహిస్తే భారత్ జట్టు పాల్గొనేది లేదని బీసీసీఐ తేల్చిచెప్పింది. దీంతో హైబ్రిడ్ మోడల్‌లో భారత్ మ్యాచ్‌లన్నీ శ్రీలకం వేదికగా జరిగాయి. అచ్చం 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ కూడా అలాగే జరుగుతుందా అనేది ఉత్కంఠత కలిగిస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడబోయే మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగా జరుగుతాయని సమాచారం. మొత్తం టోర్నీని తరలించడం కంటే భారత్ మ్యాచ్‌లు మాత్రమే దుబాయ్‌లో నిర్వహిస్తే సరిపోతుందని పాకిస్థాన్ క్రికెట్ బోరుడన భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## మరో ఘనత సాధించిన భారత్ యువ ఓపెనర్ జైస్వాల్



**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** భారత యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ మరో ఘనత సాధించాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో ఇరగదీసిన ఈ చిచ్చర పిడుగు ఫిబ్రవరి నెలకు గాను ప్లేయర్ ఆఫ్ ది మంత్ ఐసీసీ అవార్డును అందుకున్నాడు. మహిళల విభాగంలో ఆస్ట్రేలియా క్రికెటర్ అనాబెల్ నథర్‌లాండ్ విజేతగా నిలిచింది. దక్షిణాఫ్రికాతో జరిగిన ఏకైక టెస్టులో నథర్‌లాండ్ డబుల్ సెంచరీతో చెలరేగింది. దాంతో ఆమె యూఏఈ క్రికెటర్లను దాటేసి అవార్డును అందుకుంది. ఇక ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో 22 ఏండ్ల యశస్వీ పరుగుల వరద పారించాడు. రెండు డబుల్ సెంచరీలతో ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. ఓటింగ్‌లో కేన్ విలియమ్సన్, శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిస్సంకలను వెనక్కి నెట్టి మరీ యశస్వీ విజేతగా అవతరించాడు. కాగా యశస్వీ ఈ మధ్యే టెస్టుల్లో 1,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. తద్వారా చిన్న వయస్సులోనే ఈ మైలు రాయికి చేరిన రెండో భారత క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఈ చిచ్చర పిడుగు 16 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించగా, మాజీ ఆటగాడు వినోద్ కాంబ్లీ 14 ఇన్నింగ్స్‌ల్లో వెయ్యి రన్స్ కొట్టాడు. నయా వాల్‌గా పేరొందిన ఛతేశ్వర్ పూజారా 18 ఇన్నింగ్స్‌లో వెయ్యి పరుగులతో మూడో స్థానానికి పడిపోయాడు.

# ఐపిఎల్ నుండి సూర్య ఔట్

## రిషభ్ పంత్ రీ ఎంట్రీ

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్ ప్రారంభం కాకముందు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. మ్యాచ్‌లకు దూరంగా ఉన్న రిషభ్ పంత్ భారత జట్టులోకి రీ ఎంట్రీ ఇస్తుండగా, ఇదే సమయంలో టీ 20ల స్పెష లిస్ట్ సూర్యకుమార్ యాదవ్ వైదొలగుతున్నాడు. టీ 20 నెంబర్ వన్ బ్యాటర్, టీమిండియా సూపర్ స్టార్ సూర్యకుమార్‌యాదవ్ ప్రారంభ ఐపీఎలన మ్యాచ్‌లకు దూరం కానున్నారు. మొదటి రెండు మ్యాచ్‌కు ఈ టీ20 స్పెషలిస్ట్



అందుబాటులో ఉండడని తెలుస్తోంది. దీని ప్రకారం 24న గుజరాత్ టైటాన్స్‌తో తొలి మ్యాచ్, 27న సన్ రైజర్స్ హైదరాబాద్‌తో రెండో మ్యాచ్‌కు బెంచ్‌కు పరిమితం కాక తప్పదు. ఈ రెండు మ్యాచ్‌ల తర్వాత సూర్య అందుబాటులో ఉంటాడా అంటే అదీ చెప్పలేని పరిస్థితి. ఐపీఎల్ తర్వాత జూన్ 1 నుండి టీ 20 వరల్డ్ కప్ జరగనుంది. ఈ మెగా టోర్నీని దృష్టిలో పెట్టుకుని ఈ ముంబై బ్యాటర్‌కు రెస్ట్ ఇచ్చే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. అదే జరిగితే ముంబై ఇండియన్స్‌కు గట్టి ఎదురుదెబ్బ తగలడం ఖాయంగా కనిపిస్తోంది. చీలమండ గాయంతో ఇబ్బంది పడిన సూర్య 2024 జనవరిలో సర్జరీ చేయించుకున్నాడు. ప్రస్తుతం ఎన్‌సిఎలో పునరావాసం పొందుతున్నాడు. దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో భాగంగా చివరి మ్యాచ్ ఆడుతూ సూర్య గాయపడ్డాడు. ఈ క్రమంలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన టీ20 సరీస్‌కు దూరమయ్యాడు. మరోపక్క భారత స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ రీ ఎంట్రీ విషయంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసీసీఐ) కీలక నిర్ణయం తీసుకోవడంతో బరిలోకి దిగనున్నాడు. ఇప్పటి వరకూ అతని ఫిట్‌నెస్‌పై సందేహాలు వ్యక్తం చేస్తూ కాలయాపన చేస్తూ వచ్చిన బీసీసీఐ ఎట్టకేలకు రీ ఎంట్రీకి అవకాశం కల్పించింది. పంత్ ఫిట్‌నెస్ విషయమై నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సిఏ) వైద్య బృందం ఇచ్చిన నివేదికను పరిగణలోకి తీసుకుంది. ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్‌కు ఇచ్చిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను ఆధారంగా చేసుకుని ఇండియన్ ప్రీమియల్ లీగ్‌లో భారత్ జట్టులో స్థానం కల్పించింది. దీంతో పంత్ త్వరలోనే విశాఖపట్నంలో జరిగే ఢిల్లీ శిక్షణా శిబిరంలో టీమిండియా జట్టుతో కలువనున్నాడు.



# ఐపిఎల్ 2025కు మారనున్న జట్ల రూపురేఖలు

## 22 నుండి ఐపిఎల్ 2024 ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 సీజన్ 17 ప్రారంభానికి ముందు ఐపీఎల్ 2025కు సంబంధించి కీలక పరిమాణం చోటు చేసుకోబోతోంది. ఈ మ్యాచ్‌ల్లో అన్ని జట్ల రూపు రేఖలు మారనున్నాయి. ఐపీఎల్ 2025లో రిటైన్ చేసేది కేవలం నలుగురినే కావడం విశేషం. ఈ మేరకు దీనికి సంబంధించి ఇండియన్ ప్రీమియర్ లీగ్ అధ్యక్షుడు అరుణ్ ధుమాల్ ధృవీకరించారు. ఐపీఎల్ 2025 కోసం మెగా ప్లేయర్ వేలం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే మెగా వేలానికి ముందు ఒక్కో ఫ్రాంచైజీకి ముగ్గురు లేదా నలుగురు ఆటగాళ్లు రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అంటే మొత్తం 25 మంది ఆటగాళ్లలో 21 మందిని జట్టు నుండి తప్పించాల్సి ఉంటుంది. ఇక్కడ కూడా రిటైన్ చేసుకోవడానికి కొన్ని నియమాలు వర్తిస్తాయి. గతంలో ఉన్న ఐపీఎలన మెగా వేలం నిబంధనల ప్రకారం ఒక జట్టు నలుగురు ఆటగాళ్లను ఇక్కడ ఉంచుకోవాలంటే 42 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ముగ్గురుని రిటైన్ చేసుకోవాలంటే 33 కోట్ల రూపాయలు ఖర్చు తప్పనిసరి అవుతుంది. కేవలం ఇద్దరు ప్లేయర్లఉ మాత్రమే రిటైన్ చేసుకుంటే 24 కోట్ల రూపాయలు వ్యయం చేయాలి. ?ఇలా ఒక్కో ఆటగాడిని రిటైన్ చేసుకుంటే 14 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే జాతీయ జట్టులో ఆడని ఆటగాడిని అట్టిపెట్టుకుంటే 4 కోట్ల రూపాయలు తప్పనిసరిగా ఇవ్వానే నిబంధన ఉంది. తదుపరి మెగా వేలానికి కూడా ఇదే నిబంధన వర్తించే అవకాశం ఉంది. ఇక్కడ నలుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకుంటే మొదటి ఆటగాడికి 16 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 12 కోట్ల రూపాయలు, 3వ ఆటగాడికి 8 కోట్ల రూపాయలు, నాల్గవ ఆటగాడికి 6 కోట్ల రూపాయలు లభిస్తాయి. దీని ప్రకారం మొత్తం 42 కోట్ల రూపాయలు అవుతుంది. అలాగే ముగ్గురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే మొదటి ఆటగాడికి 15 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 11 కోట్ల రూపాయలు, మూడో ఆటగాడికి 7 కోట్ల రూపాయలు దక్కుతాయి. దీని ప్రకారం మొత్తం 33 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. అదే ఇద్దరు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకుంటే మొదటి ఆటగాడికి 14 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 10 కోట్ల రూపాయలు, చొప్పున మొత్తం 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అతేకాకుండా జాతీయ జట్టులో ఆడని ఒక్క ఆటగాడిని రిటైన్ చేసుకుంగే 4 కోట్ల రూపాయలు ఇస్తారు. అట్టిపెట్టుకున్న ఆటగాళ్లకు అందచేసిన మొత్తం వేలం నుండి తీసివేస్తుంటారు. అందువల్ల ఈ సారి ఐపీఏల్ ప్రదర్వనను బట్టి వచ్చే ఏడాది జట్టు నుండి ఎవరు ఎలిమినేట్ అవుతారనేది తేలిపోయే అవకాశం ఉంది.

**ఈ నెల 22 నుండి ఐపీఎల్ 2024**

కాగా ఈ నెల 22వ తేదీ నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ ఆరంభం కానుండగా, తొలి పోరు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఆర్సీబీ, సీఎస్‌కే జట్ల మధ్య జరగనుంది. ఐపీఎల్ 2024 ఈ హై వోల్టేజ్ మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. తదుపరి ఢిల్లీ జట్టు ఈ నెల 23న పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. తదుపరి 28న రాజస్థాన్ రాయల్స్‌తోను, 31న చెన్నై సూపర్ కింగ్స్‌తోను, ఏప్రిల్ 3న కోల్‌కతా నైట్ రైడర్స్‌తోను, 7వ తేదీన ముంబై ఇండియన్స్‌తోను మ్యాచ్‌లు జరగనున్నాయి. ఢిల్లీ జట్టు ఈ నెల 23న పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. తదుపరి 28న రాజస్థాన్ రాయల్స్‌తోను, 31న చెన్నై సూపర్ కింగ్స్‌తోను, ఏప్రిల్ 3న కోల్‌కతా నైట్ రైడర్స్‌తోను, 7వ తేదీన ముంబై ఇండియన్స్‌తోను మ్యాచ్‌లు జరగనున్నాయి.

# పేటిఎం బ్యాంకు సేవలకు కొన్ని రోజులే గడువు

**ముంబై, మార్చి 12:** పేటిఎంపేమెంట్స్ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విధించిన ఆంక్షలు మార్చి 15 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో కొన్ని రకాల సేవలు నిలిచిపోనున్నాయి. ఈ గడువును పొడిగించే ఉద్దేశమేదీ లేదని ఇప్పటికే ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్ల డించారు. ఒకవేళ మీరు ఇప్పటికే పేటిఎం పేమెంట్స్ బ్యాంకు సేవలను వినియోగిస్తుంటే, గడువు ముగియనున్న వేళ త్వరపడా ల్సిందే. మార్చి 15 తర్వాత పేటిఎం పేమెంట్స్ బ్యాంకు ఖాతాలో గానీ, వాలెట్‌గానీ నగదును జమ/లోడ్ చేయలేరు. క్యాష్‌బ్యాక్‌లు, రిఫండ్లు కాకుండా ఇతరుల నుంచి నగదును కూడా అందుకోలే రు. ఒకవేళఎవరైనా శాలరీ కోసం పేటిఎం పేమెంట్స్ బ్యాంకు ఖాతా ఇచ్చి ఉంటే, మార్చి 15 తర్వాత జమ చేయడం వీలుపడదు. కాబట్టి గడువులోగా మీ యజమానికి కొత్త బ్యాంకు ఖాతా ఇవ్వడం మంచిది. ఎల్పిజి సబ్సిడీ లేదా ఇతర ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలకు పేటిఎం పేమెంట్స్ ఖాతా ను ఇచ్చి ఉంటే వెంటనే మార్చుకోండి మార్చి 15 తర్వాత రాయితీలు, నగదు బదిలీలుఅందుకోవడం వీలు పడదు. పేటిఎం పేమెంట్స్ బ్యాంకులో ఒకవేళ ఏదైనా నగదు ఉంటే మార్చి 15 తర్వాత కూడా విత్‌డ్రా లేదా ట్రాన్స్ ఫర్ చేసుకోవచ్చు. డెబిట్ కార్డును కూడా వినియోగించు కోవచ్చు. రిఫండ్లు, క్యాష్‌బ్యాక్‌లు, పార్టనర్ బ్యాంకుల నుంచి స్వీప్-ఇన్ సేవలు, వడ్డీ మొత్తాలు మార్చి 15 తర్వాత కూడా అనుమతిస్తారు. మీ పేటిఎం పేమెంట్స్ బ్యాంకు ఖాతా ఆటో డెబిట్‌కు లింక్ అయి ఉంటే అందులో ఉన్న బ్యాలెన్స్ పూర్తయ్యే వరకు వినియోగించుకోవచ్చు. మార్చి 15 తర్వాత కొత్తగా డిపా జిట్లు మాత్రం అనుమతించరు. కాబట్టి ప్రత్యామ్నాయం చూసు కోవాల్సిందే. ఒటిటి సబ్‌స్క్రిప్షన్‌కూ ఇదే నియమం వర్తిస్తుంది.




బ్యాలెన్స్ ఉన్నంత వరకు మాత్రమే ఆటో డెబిట్‌కు అనుమతి స్తారు. మార్చి 15 తర్వాత కొత్తగా లోడ్ చేయడం కుదరదు కాబట్టి ఆటో డెబిట్‌లు నిలిచిపోయే ప్రమాదం ఉంది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు వాలెట్‌లో ఒకవేళ నగదు ఉంటే దాన్ని వినియోగించుకోవచ్చు. కావాలను కుంటే విత్‌డ్రా లేదా వేరే బ్యాంకు అకౌంట్‌కు ట్రాన్స్ ఫర్ చేసుకోవచ్చు. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు జారీచేసిన ఫాస్టాగ్‌లను కూడా బ్యాలెన్స్ ఉన్నంతవరకు వినియోగించుకోవచ్చు. ఆ తర్వాత ఫాస్టాగ్ చెల్లుబాటు కాదు. కాబట్టి కొత్త ఫాస్టాగ్ తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ ఫాస్టాగ్‌ను మూసివేయాలని భావిస్తే పేటిఎం పేమెంట్స్ బ్యాంకును అభ్యర్థించొచ్చు. రిఫండ్ కోరవచ్చు.

# ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరోసారి గడువు పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు మార్చి 14తో ముగియనుండడంతో 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' (ఉడాయ్) కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో మూడు నెలలు గడువు ఇస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్‌చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. తొలుత 2023 మార్చి 15 వరకు ఉన్న గడువును డిసెంబరు 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆధార్ తీసుకుని పదేళ్ల పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఉడాయ్ వెబ్‌సైట్‌లోకి లాగిన అయ్యి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడి, కిసాన్ ఫోటో పాస్‌బుక్, పాస్‌పోర్ట్ వంటివి




గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టిసి, మార్క్ సీట్, పాన్/ఇ-ప్యాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడతాయని తెలిపింది. విద్యుత్,నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను చిరునామా ధ్రువీకరణ పత్రంగా వినియోగించుకోవచ్చని ఉడాయ్ పేర్కొంది. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపింది.

# బైజూస్ ఉద్యోగుల వర్క్‌ఫ్రమ్ హోం!

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ ఆర్థిక కష్టాలు మరింత తీవ్రమయ్యాయి. ఈ నెల ఉద్యోగుల వేతనాలు కూడా పూర్తిగా చెల్లించలేకపోయింది. అద్దె భారం భరించలేక తాజాగా దేశ వ్యాప్తంగా ఆఫీసులను కూడా ఖాళీ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. దాదాపు 15వేల మంది ఉద్యోగులను పూర్తిగా ఇంటి నుంచి పనిచేయమని ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి బెంగళూరులోని ప్రధాన కార్యాలయం మాత్రమే పనిచేస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న కంపెనీ వర్గాలు వెల్లడించాయి. నిధుల కొరతతో సతమతమవుతున్న బైజూస్ గత కొన్నినెలలుగా అదే ఒప్పందాలను పునరుద్ధరించడం లేదని తెలుస్తోంది. క్రమంగా ఆఫీసుల న్నింటినీ ఖాళీచేస్తూ వస్తోందని సమాచారం. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఆరు నుంచి పదో తరగతి విద్యార్థుల కోసం కేటాయించిన ట్యూషన్ సెంటర్లు మాత్రం యథావిధిగా పనిచేస్తాయని వెల్లడించాయి. గత కొన్ని నెలలుగా బైజూస్ నిధుల కొరత ఎదుర్కొంటున్న విషయం విదితమే. దాదాపు 1.2 బిలియన్ డాలర్ల లోన్ విషయంలో రుణ దాతలతో న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటోంది. మరోవైపు కంపెనీ




ఆర్థిక పరిస్థితి రోజురోజుకీ దిగజారుతుండడంతో పలువురు ఇన్వెస్టర్లు తమ వాటాలను ఉపసంహరించుకుంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కంపెనీ బోర్డు డైరెక్టర్లుగా సిఇఒ రవీంద్రన్, ఆయన కుటుంబ సభ్యులను తొలగించేందుకు గత నెల ఇజిఎంలో మెజార్టీ వాటాదార్లు ఓటేశారు. మరోవైపు రవీంద్రన్ దేశం విడిచి వెళ్లకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆంక్షలు విధించింది.

# టాప్‌గేర్‌లో ప్యాసింజర్ వాహనాల సేల్స్

**ముంబై, మార్చి 12:** స్పోర్ట్స్ యుటిలిటీ వాహనాలకు డిమాండ్ అధికంగా ఉండడం వల్ల ఫిబ్రవరి నెలలో దేశీయ ప్యాసింజర్ వాహన అమ్మకాలు సంవత్సరానికి 11 శాతం పెరిగాయని సియామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. గత యేడాది ఇదే నెలతో పోలిస్తే 3.7లక్షల యూనిట్ల అమ్మకాలు జరిగాయని ఇది 10.8శాతం వృద్ధి అని సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేష్ మీనన్ అన్నారు. ఫిబ్రవరి నెలలో డీలర్లకు మొత్తం 3,70,786 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలను అందించగా, గత యేడాది కాలంలో ఇది 3,34,790 యూనిట్లుగా ఉంది. ద్విచక్ర వాహనాల విషయానికి వస్తే గత నెలలో అమ్మకాలు 35శాతం పెరిగి 15,20,761 యూనిట్లకు చేరుకున్నాయి. ఇది గత యేడాది ఫిబ్రవరి నెలలో 11,29,661 యూనిట్లుగా నమోదైంది. మూడు చక్రాల వాహనాల పంపిణీ గత యేడాది ఫిబ్రవరిలో 50,382 యూనిట్లు కాగా, ఇప్పుడు అది 54,584 యూనిట్లకు పెరిగింది. పెరుగుతున్న ఆదాయ పరిస్థితులకు అనుగుణంగా వాహనాల అమ్మకాల్లో వృద్ధి కనిపిస్తుంది. 2023-24 మూడవ త్రైమాసికంలో దేశం మొత్తం బలమైన జిడిపి వృద్ధి ఆటో రంగానికి సహాయపడింది. ప్యాసింజన్ వాహనాలు, ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల వాహనాల అమ్మకాలు గత యేడాదితో పోలిస్తే ఫిబ్రవరి 2024లో వృద్ధిని నమోదు చేశాయి. అయితే ఇదే సమయంలో వాణిజ్య వాహనాల అమ్మకాలు స్వల్పంగా క్షీణించినట్లు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (సియామ్) అధ్యక్షుడు వినోద్ అగర్వాల్ తెలిపారు.

# వాణిజ్యం

# మిశ్రమంగా ముగిసిన స్టాక్ సూచీలు

## భారీగా నష్టపోయిన రియాల్టీ

**ముంబై, మార్చి 12:** బెంచ్‌మార్క్ స్టాక్ సూచీలు మిశ్రమంగా ముగిసాయి. మంగళవారం స్టాక్ ట్రేడింగ్‌లో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 3.095 పాయింట్లు ఎగువన ట్రేడింగ్ ముగిస్తే ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 165.32 పాయింట్ల ఎగువన స్థిర పడింది. నిఫ్టీ 22,335.70 పాయింట్ల వద్ద ట్రేడింగ్ నిలిపివేస్తే సెన్సెక్స్ 73,667.96 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగిచింది. నిఫ్టీ 0.54శాతం పెరిగింది. ఇంట్రాడేలో గరిష్టంగా 22,452.55 పాయింట్లవద్దకు కూడా చేరింది. ఒకదశలో 0.68శాతంపెరిగి 74,004.16 పాయింట్లకుసైతం చేరుకుంది. ఎంపిక చేసిన రంగాల్లోనే స్టాక్ పెరగడం కనిపించింది. ఐటిరంగంలో ఎంపికచేసిన స్టాక్స్‌లో కొనుగోళ్లు ఇంట్రాడేలో కనిపించాయి. ఇంట్రాడేలో టెక్నికల్‌గా బౌన్స్‌బ్యాక్ అయిన నిఫ్టీ, సెన్సెక్స్‌లు ప్రతిఘటనను చవిచూసాయి. 22,450/74000 వద్ద కొంతమేర సవరణ జరిగింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్ వంటివి నిఫ్టీ50 సూచీలో లాభాలు ఆర్జించాయి. ఐటిసి లిమిటెడ్, భారతీయ స్టేట్‌బ్యాంకు, ఎల్‌అండ్‌టి, యాక్సిస్‌బ్యాంకు, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లు బెంచ్‌మార్క్ సూచీపై ఒత్తిడిని పెంచాయి. ఎన్‌ఎస్‌ఇలో 12 సెక్టార్లలో పదివరకూ క్షీణించాయి. నిఫ్టీ ఐటి సూచి మాత్రం పెరిగింది. రియాల్టీ రంగం భారీ నష్టాలను చవిచూసింది. ఇక బెంచ్‌మార్క్ బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచి 1.3శాతం, స్మాల్‌క్యాప్‌సూచి 2.11శాతం క్షీణించాయి. బిఎస్‌ఇలో 20 సెక్టార్లలో 19 సెక్టార్లుక్షీణించాయి. బిఎస్‌ఇ రియాల్టీ మూడు శాతం క్షీణించి అత్యధికంగా నష్టపోయిన రంగంగా నిలిచింది. బిఎస్‌ఇ టెక్ సూచి కొంతమేర లాభాల్లోనే ముగిసింది. మొత్తం 3220 స్టాక్స్ క్షీణించగా 675 కంపెనీల స్టాక్స్ కొంత లాభాల్లో నడిచాయి. 72 స్టాక్స్ మాత్రం యధాతథంగా స్థిరంగా కొనసాగాయి.




# పాపులర్ వెహికల్స్ ఐపిఒ షురూ..

**ముంబై, మార్చి 12:** కొచ్చి కేంద్రంగా పనిచేస్తున్న వాహన డీలర్ల సంస్థ పాపులర్ వెహికల్స్ అండ్ సర్వీసెస్ ఐపిఒ మంగళవారం ప్రారంభమైంది. ఈ నెల 14 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ధరల శ్రేణిని కంపెనీ రూ.280-295గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.602 కోట్లు సమీకరించనుంది. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,750తో 50 షేర్లను సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పబ్లిక్ ఇష్యూ పాపులర్ వెహికల్స్ రూ.250 కోట్లు కొత్త షేర్ల జారీ ద్వారా మరో రూ.352 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ కింద సమకూర్చుకోనుంది. కంపెనీ ఎండి నవీన్ ఫిలిప్ నేతృత్వంలోని ప్రమోటర్లు, కుత్తుకరణ్ ఫ్యామిలీ, బన్యన్ ట్రీ గ్రోత్ కేపిటల్ ఒఎఫ్ఎస్‌లో తమ వాటాల్లో కొంతభాగాన్ని విక్రయిస్తున్నారు. ఐపిఒలో అందుబాటులో ఉన్న షేర్లలో 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 15 శాతం సంస్థాగతేతరఇన్వెస్టర్లకు, అర్హతగల సంస్థాగత కొనుగోలుదారులకు 20శాతం కేటాయించింది. ఉద్యోగులకోసం 37,453షేర్లను రిజర్వ్ చేసింది. వారికి ప్రత్యేకంగా ఒక్కో షేరుపై రూ.28 రాయితీ ఇస్తోంది. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు పాపులర్ వెహికల్స్ వెల్లడించింది. ఈ కంపెనీని 1983లో స్థాపించారు. దేశవ్యాప్తంగా ఆటోమొబైల్ డీలర్‌షిప్‌లను నిర్వహిస్తోంది. వాహన సర్వీసులను అందిస్తోంది. విడిభాగాల విక్రయం, సెకండ్‌హ్యాండ్ వాహనాలఅమ్మకాలు, డ్రైవింగ్ స్కూళ్లు, థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్‌పాలసీల పంపిణీ వంటి వ్యాపారాలను కూడా నిర్వహిస్తోంది. 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 40శాతం పెరిగి రూ.4,892 కోట్లుగా నమోదైంది. పన్నేతర లాభం 90 శాతం పుంజుకొని రూ.64 కోట్లకు చేరింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.